ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
16-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 44, పేజీలు : 10+6 వెల : 6.50

ఎపి మెడికల్ సర్వీసుల రిక్రూట్‌మెంట్ బోర్డు 2లో

ఉల్లి రైతులను ఆదుకోవాలని 200 కి.మీ. ర్యాలీ



## 'జనసేన జెండా పవన్‌ది.. అజెండా చంద్రబాబుదే'

**సచివాలయం, మార్చి15, ప్రభాతవార్త:** జనసేన జెండా పవన్‌కల్యాణ్‌దే అయినప్పటికీ అజెండా అంతా టిడిపి అధినేత చంద్రబాబుదేనని రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. బుధవారం మీడియా పాయింట్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2014, 2109 వేరువేరు పార్టీలతో పొత్తులు పెట్టుకున్నారని సొంతంగా పోటీచేసి ధైర్యంగా ముందుకెళ్లే ధైర్యం పవన్‌కి లేదన్నారు. కులప్రస్థావన లేని పార్టీగా చెప్పుకుంటూ కులాన్ని తాకట్టుపెట్టేలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చేందుకు కాదని జగన్‌ను ఓడించేందుకు పార్టీకి ఓటు వేయాలలని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాజకీయ పార్టీ నడిపే లక్షణాలు, ఓర్పు, నేర్పు, జనసేన నేతకు లేవని తెలిపారు. అసెంబ్లీకి రావాలని ఉత్సాహం ప్రదిర్శిస్తున్నారని.. అంత ఉత్సాహం ఉంటే మేమే పవన్‌కు అసెంబ్లీ పాస్‌లు పంపిస్తామని వచ్చి చూసివెళ్లొచ్చన్నారు.

# అభివృద్ధిలో ఎపి అగ్రస్థానం

## వృద్ధాప్య పెన్షన్ వచ్చే జనవరి నుంచి రూ. 3వేలు

● రాష్ట్రంలో 14.02 శాతానికి పెరిగిన తలసరి ఆదాయం ● ఇచ్చిన హామీలు 95 శాతం పైగా అమలు ● నా ప్రయాణం పేదలతో, యుద్ధం పెత్తందారులతో.. ●అసెంబ్లీలో గవర్నర్‌కు ధన్యవాద ప్రసంగంలో సిఎం జగన్



బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం జగన్

**విజయవాడ.మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పరిపాలనలో, రాజకీయ వ్యవస్థలో గొప్పమార్పులను తీసుకుని వచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదని సిఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో 45 నెలల తమ ప్రభుత్వంలో అభివృద్ధి, అభ్యున్నతిలో స్పష్టంగా జగన్ మార్కు కన్పిస్తుందన్నారు. మన ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా (రోల్‌మోడల్)గా ఉందన్నారు. వరుసగా మూడో సారి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటి స్థానంలో నిలిచామన్నారు. పారిశ్రామిక రంగంలో తిరుగులేని మార్పును శ్రీకారం చుట్టామన్నారు. గతంలో లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయన్నారు. జిఐసి ద్వారా రూ.13.50 లక్షల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రం 2021-22 మధ్య 11.2శాతం ఆర్థిక వృద్ధి రేటుతో దేశంలోనే ఎపి నెంబరు వన్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం 14.02 శాతం జిడిపి పెరిగిందన్నారు.మన ప్రభుత్వం ద్వారా ప్రతి నెల 64లక్షల మంది పెన్షన్ అందుకుంటున్నారన్నారు.ఇప్పుడు వారికి ఒక్కొక్కరి రూ.2750 లభిస్తున్న పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నాటికి రూ.మూడువేలకు పెంచి అందిస్తామన్నారు. విద్యావిధానంలో వినూత్న మార్పులు తీసుకుని వచ్చామన్నారు.ఆరవ తరగతి నుంచే డిజిటల్ క్లాసులు ఉంటాయన్నారు. విద్యావిధానం ఆంగ్లమాధ్యమంతో పాటు సమాంతరంగా వారికి పాఠ్యంశాల పుస్తకాలను ఆంగ్లం, తెలుగులో ఇస్తున్నామన్నారు. కార్పోరేట్ ≫13

# వృద్ధిరేటు 16.2 శాతం

## భారత్ సగటు వృద్ధికంటే ఎక్కువ

### సామాజిక ఆర్థిక సర్వేను ఆవిష్కరించిన సిఎం జగన్



సామాజిక ఆర్థిక సర్వేను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో సిఎం ఛాంబర్‌లో 2022-23 సామాజిక ఆర్థిక సర్వేను సిఎం జగన్మోహనరెడ్డి బుధవారం విడుదల చేసారు. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి.ఈ నెల 16వ తేదిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశ పెడుతున్నారు.ఈ సందర్భంలోనే రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వేను సిఎం జగన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం అనంతరం మీడియాతో ఎపి ప్రణాళిక శాఖా కార్యదర్శి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రగతిలో ఎపి నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. అఖిల భారత సగటు వృద్ధి కన్నా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని కన్పరుస్తుందన్నారు. ఎపి అభివృద్ధి 16.2శాతం నమోదైనట్లు ప్రకటించారు. విద్య,ఆరోగ్య రంగాల్లో అనుహ్య అభివృద్ధి సాధించామన్నారు. శిశు మరణాలు గణనీయంగా తగ్గాయన్నారు. రూ.13.17కోట్లు జీఎస్డీపీ నమోదైందన్నారు. గతంతో పోల్చితే రూ.1,18 లక్షల కోట్లు జీఎస్డీపీ పెరిగిందని వివరించారు. వ్యవసాయంలో 13.18శాతం,పరిశ్రమలలో 16.36శాతం, సేవారంగంలో 18.91శాతం వృద్ధి నమోదైందన్నారు. 36శాతం కంట్రీబ్యూషన్ వ్యవసాయం నుంచి వస్తోందన్నారు. అన్ని రంగాల్లోను అభివృద్ధి కనిపిస్తోందన్నారు.ఆలిండియా యావరేజ్ కన్నా ఎపి తలసరి ఆదాయం ఎక్కువ అన్నారు. ఎపి అభి వృద్ధి 16.2శాతం నమోదైందన్నారు. 36 శాతం కంట్రీబ్యూషన్ వ్యవసాయం నుంచి వస్తోందన్నారు. విద్య, ఆరోగ్యరంగాల్లో అనుహ్య అభివృద్ధి సాధించామన్నారు. శిశు మర ≫2



## ఎపి జిఎని సమావేశాలకు పిలవండి

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్వహించే సమావేశాలకు సూర్యనారాయణ నేతృత్వంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని కూడా ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఉద్యోగుల బకాయిలకు సంబంధించి ఇటీవల చర్చలు జరిపిన మంత్రివర్గ ఉప సంఘం ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని ఆహ్వానించలేదు. ఎపిజిఎ అధ్యక్షుడు దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఉద్యోగులతో చర్చలకు ప్రభుత్వం తమను ఆహ్వానించలేదని ఫిర్యాదులో హైకోర్టుకు వివరించారు. ఉద్యోగులతో జరిపే చర్చలకు తమను పిలిచే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సూర్యనారాయణ వాదనలు పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ప్రభుత్వం ఎంప్లాయిస్‌తో నిర్వహించే సమావే ≫2



స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి సభ్యులు

# 12 మంది టిడిపి సభ్యుల సస్పెన్షన్

**వైఎస్సార్సీ రెబల్ అభ్యర్థి కోటంరెడ్డి, టిడిపి సభ్యులు రామానాయుడు, పయ్యావుల సమావేశాలు ముగిసేదాకా సస్పెన్షన్**

**మిగిలినవారు ఒక్కరోజు మాత్రమే**

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ బుధవారం రసవత్తరమైన పరిస్థితి నెలకుంది. వైఎస్సార్సీ రెబల్ అభ్యర్ది కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో సహా ఇద్దరు టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడులను అసెంబ్లీ సమావేశాలు జరిగినంత కాలం సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.వీరితో పాటు బెండాళం అశోక్, అచ్చెన్నాయుడు,ఆదిరెడ్డి భవాని,నిమ్మకాయల చిన రాజప్ప, గణబాబు, గద్దె రామ్మోహన్, రామరాజు, ఏలూరి సాంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి, రవికుమార్‌లను ఒక రోజు పాటు సస్పెండ్ చేసారు.దీంతో సభనుంచి 12 మందిని సస్పెండ్ చేసారు.సభను పక్కత్రోవ పట్టించినందుకు,సభా కార్యకలాపాలకు పదే,పదే అడ్డు తగిలినందుకు సస్పెండ్ చేస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారామ్ తెలిపారు. మొదట ఇద్దరు ≫2



నేను మూడోకన్ను

# తెరిస్తే..

## తెనాలి సభలో బాలకృష్ణ

**గుంటూరు, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** చలనచిత్రాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు.. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గుంటూరుజిల్లా తెనాలిలో జరిగిన కార్యక్రమంలో బాలయ్య ప్రసంగించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల నరసరావుపేట నియోజకవర్గంలోని ఒక తిరునాళ్లలో బాలకృష్ణ పాట వేసిన వైఎస్సార్సీ కార్యకర్తను స్థానిక ఎమ్మెల్యే దుర్భాషణలాడాడంటూ వచ్చిన టాక్‌పై బాలకృష్ణ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. సినిమా, రాజకీయం నాకు రెండుకళ్ల లాంటివన్నారు. తాను కానీ మూడోకన్ను తెరి చానా? అంటూ వ్యాఖ్యలుచేశారు. రాజకీయాల పరంగా రండిచూసుకుందామని, అంతేకానీ సినిమాల విషయాల్లోకి బాలకృష్ణ పాట అంటూ ఇంత నీచానికి దిగజారిపోయి ప్రవర్తించటం సరికాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా జాగ్రతపడండంటూ హెచ్చరించారు.

# 4,534 మందికి కాంట్రాక్టు ఉద్యోగాలు

## 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు శుభవార్త

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు కాంట్రాక్టు పద్దతిలో ఎస్‌జీటీలుగా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం జీవో నెంబరు 27న విడుదల చేసింది.ఈ ఉత్తర్వులను అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా 4,534 మంది క్వాలిఫైడ్ అభ్యర్థులు కాంట్రాక్టు పద్దతిలో నియామకం పొందనున్నారు.వీరందరికి కౌన్సిలింగ్ నిర్వహించి నియామకపు ఉత్తర్వులు ఇవ్వాలని కమీషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ నెలాఖరులోపు అభ్యర్థులందరికి నియామకపు పత్రాలు ఇవ్వనున్నారు.సీఎం జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ నెలాఖరులోపు అభ్యర్థులందరికి నియామకపు పత్రాలు ఇవ్వనున్నారు.ఇచ్చిన మాటను అనుసరించి 4,534 మందికి డీఎస్సీ 1998లో సాధించిన అర్హత కారణంగా ఉద్యోగాలు ఇచ్చినందుకు ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య చైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్య, ఆరోగ్య శాఖలో 1,610 పోస్టుల భర్తీ

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అవసరాలకు అనుగుణంగా మరో 1610 పోస్టుల భర్తీకి ఆమోదం తెలుపుతూ వైద్యారోగ్యశాఖ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా ఏర్పడేప 88 పీహెచ్‌సీలకు 1232 ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీలకు అనుబంధంగా ఏర్పాటు చేయనున్న 63 పీహెచ్‌సీల్లో 378 పోస్టుల భర్తీకి ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రజారోగ్య శాఖ పంచాలకులు డాక్టర్ రామిరెడ్డి తెలిపారు.ఈ జాబితాలో వైద్యులు,హెల్త్ సూపర్‌వైజర్ తదితర పోస్టులు ఉన్నాయి.ఎంపిక చేసిన పోస్టులకు జిల్లాలవారిగా నియామకాలు జరుగుతాయని వెల్లడించారు.కొత్తగా సృష్టించిన పోస్టులో 302 సివిల్ అసిస్టెంట్ సర్జన్, 264 స్టాఫ్‌నర్స్,151 ఎంపీహోచ్‌ఈవో/సిహెచ్‌వో ఇతర పోస్టులు ఉన్నాయన్నారు. ఇప్పటికే వైద్యశాఖలో ప్రభుత్వం 50వేలకు పైగా పోస్టులను భర్తీ చేసింది. కొత్తగా భర్తీ చేసే సిబ్బందితో వైద్యసేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయన్నారు. ≫2



**ఆందోళన చేస్తున్న కోటంరెడ్డిపై మండిపడిన మంత్రులు బుగ్గన, అంబటి**

**కూర్చుంటే సమస్యపై ప్రభుత్వం స్పందిస్తుందని నచ్చజెప్పిన స్పీకర్ తమ్మినేని**

# సభలో రభస

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు బుధవారం రెండవ రోజు కొనసాగుతున్నాయి. శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం వాడిగా వేడిగా సాగింది.శాసనసభ ప్రారంభం కాగానే స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రశ్నోత్తరాలకు అవకాశం కల్పించారు.తెలుగుదేశం పార్టీ శాసన సభా పక్ష ఉపనేత కింజరపు అచ్చెన్ననాయుడు ఉత్తరాంధ్రకు ప్రయోజనం కలిగించే సాగునీటి పథకాలకు నాలుగేళ్లుగా అన్యాయం జరుగుతుందన్నారు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు,మహేంద్ర తనయ ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు,పలాస,కాశీబుగ్గలకు సాగునీరు అందించాలన్నారు.వంశధార- నాగవళిని పూర్తి చేయాలన్నారు,ఈ సందర్భంలో ఆయనకు మంత్రి అంబటి రాంబాబు బదులిచ్చారు. ఆయన జవాబు ఇస్తున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని టిడిపి శాసనసభ్యులు కొందరు నినాదాలు చేసారు.ఈ అంశంపై స్పీకరు తమ్మినేని సీతారామ్ వారిని మందలించారు.ఉత్తరాంధ్రకు అన్యాయమే జరుగుతుందన్నారు.అధికార పార్టీ శాసనసభ్యులు చింతలరామచంద్రరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, అబ్బాయి చౌదరిలు అడిగిన ప్రశ్నలకు వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్దన్ బదులిస్తూ రాష్ట్రంలో వరికి ప్రత్యామ్నయ సాగుకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.బోరుల కింద వరిసాగు నిలిపివేయాలని కోరుతున్నట్లు మంత్రి తెలిపారు. తన నియోజకవర్గ ≫2

అధికార లాంఛనాలతో విజయ రామారావు అంత్యక్రియలు 13లో




బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయ, తదితరులు

# మూకుమ్మడిగా ఢిల్లీలో భారీ ర్యాలీ

## పార్లమెంటునుంచి ఇడివద్దకు తరలిన 16 విపక్షాల ఎంపీలు

### అదానీ గ్రూపుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్

**న్యూఢిల్లీ, మార్చి 15:** దేశంలోని ప్రధాన ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ సమిష్టిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌వద్దకు ర్యాలీతీసాయి. బుధవారం ఇడి డైరెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీతీసిన విపక్ష నేతలు అదానీ గ్రూపుపై విచారణచేపట్టాలని డిమాండ్‌చేసాయి. అవినీతి విధానాలు, మనీలాండ రింగ్, డొల్లకంపెనీలతో అవకతవకలపై సమగ్ర విచారణచేపట్టాలనికోరాయి. ఇడి డైరెక్టర్ ఎస్‌కె మిశ్రాకు పంపించిన ఇమెయిల్‌లో పార్టీలనాయకులు దర్యాప్తుసంస్థ తన పరిధిని కుదించుకోకూడదని, అలాగే పరిధిని అతిక్రమించడం కూడా మంచిదికాద న్నారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, జెడియు, ఎస్‌ఎస్‌యుబిటి, ఆర్జెడి, డిఎంకె, జెఎంఎం, ఆప్, ఐయుఎంఎల్, విసికె, కేరళకాంగ్రెస్ ఇతర పార్టీలనాయకులు మొత్తం సంతకాలుచేసారు. ర్యాలీలో విపక్ష నేతలను విజయ్‌చౌక్‌వద్దనే పోలీసులు నిలిపివేసారు. పార్లమెంటు హౌస్‌నుంచి ర్యాలీగా వచ్చిన వీరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు అదాని అంశంపై దర్యాప్తుచేయాలని ఫిర్యాదుచేసేందుకు వచ్చారు. రాజకీయ దురభిమానంతోనే ఇడి ఇటీవల అనేక కేసులు చేపట్టిందని, సెబి, సిబిఐ పరిధిని అతిక్ర మించి ఇడి వ్యవహరించడం కూడా మంచిదికాద న్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నియమించిన కమిషన్‌ను కూడా వారు గుర్తుచేసారు. ఇడి తన బాధ్యతలను అతిక్రమించకూడదని, పరిధిని మించకూడదని ఆయన సూచించారు. గడచిన మూడునెలలుగా అనేక కీలకమైన సాక్ష్యాధారాలు ఆదానిగ్రూప్‌పై పబ్లిక్ డొమైన్‌లో లభించినా ఇడి ఎందుకు చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ఇలాంటి కేసులను ఇడి నిష్పక్షికంగా దర్యాప్తు చేయాలని, కనీసం ప్రాథమిక దర్యాప్తును కూడా చేపట్టకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నా యని పేర్కొంటూ హిండెన్‌బర్గ్ సంస్థచేసిన ఆరో పణలు తీవ్రస్థాయిలో ఉన్నాయని వాటిపై ఎందుకు దృష్టిసారించలేదని పేర్కొన్నారు. అందువల్లనే సమి ష్టిగా ఈ ఫిర్యాదునుచేస్తున్నామని, ఆదానిగ్రూప్‌కు ఉన్న సంబంధాలు, ఆర్థిక వ్యవస్థపై వాటిప్రభావం, ప్రజాస్వామ్య వ్యవస్థపై చూపిస్తున్న ప్రభావం వంటి వాటిని పట్టించుకుని దర్యాప్తు చేయాలని సూచించారు. మొత్తం 16 విపక్షాలకు చెందిన ఎంపీలు అదాని స్కామ్‌పై దర్యాప్తుచేయాలని ఇడికి ఫిర్యాదులుచేసేమని, అయితే మమ్మల్ని ఇడి కార్యాలయానికి వెళ్లకుండా నిలిపివేసారని, అందు వల్లనే ఇమెయిల్‌ద్వారా ఫిర్యాదుచేసామన్నారు. ఇప్పటివరకూ అదానిగ్రూప్ వ్యవహారాలను పెద్ద ఎత్తున దుమారం చెలరేగినా ఇడి కనీసం పట్టించు కున్న సందర్భాలు లేవని విపక్షనేతలు ఆరోపిం చారు. ఆదానిగ్రూప్ వివిధ ప్రభుత్వరంగ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నదని, అలాగే 2021 సెప్టెంబరులో ముంద్రా పోర్టునుంచి రవాణా అవు తున్నట్లు అనుమానించినడ్రగ్స్‌ను పట్టుకున్నారని, ఆ పోర్టు నిర్వహిస్తున్న కంపెనీపై కూడా ఎలాంటి విచారణచేయలేదని విపక్షాలు ఆరోపించాయి.

# సభలో రభస

≫ సమస్యలపై అసెంబ్లీ వేదికగా నెల్లూరు గ్రామీణ ఎంఎల్ఎ,అధికార పార్టీ రెబల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో నిలబడి ఆందోళన నిర్వహించారు.ఆయన తన సీటు దగ్గర నిలుచుని ప్లకార్డుతో ఆందోళన తెలిపారు.దీంతో స్పీకర్ తమ్మినేని సీతారామ్ జోక్యం చేసుకుని ఆయన ప్రభుత్వానికి సమస్యలు చెప్పుకోవాలంటే తాను ప్రభుత్వానికి తెలియజేస్తానన్నారు.మీరు చేస్తున్న ప్రొటెస్టును హౌస్ తాను గుర్తించామన్నారు.మీరు కటినక్కంగా ఇలా చేయడం సరికాదు,మీరు కూర్చుంటే ప్రభుత్వం స్పందిస్తుందన్నారు.తన నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తేనే ఆందోళన విరమిస్తానంటూ నిరసన విరమిస్తానంటూ పట్టుబట్టారు.ఆయన సమావేశానికి హాజరయ్యే క్రమంలో బయట నిరసన తెలిపారు.తన నియోజకవర్గంలోని సమస్యల ప్లకార్డులను ప్రదర్శిస్తూ అసెంబ్లీకి పాదయాత్రగా వెళ్లారు.తరువాత అసెంబ్లీలో ఆయన ఆందోళన చేసారు.అంతేకాకుండా ఎంఎల్‌సీ ఎన్నికల్లో తన అంతరాత్మ ప్రబోధాన్ని అనుసరిస్తానని వెల్లడించారు.ఈ క్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఉద్వేగంతో మాట్లాడారు.కోటంరెడ్డిని ద్రోహి అని ఆరోపించారు. టిడిపి ఆడించినట్లు ఆడితే ఆడా పిచ్చిపోతు వేస్తే తగిన మూల్యం చెల్లిస్తావన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ కోటంరెడ్డి వైఖరిని మార్చుకోవాలన్నారు.శాసనసభా విధానాలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని హెచ్చరించారు.మంత్రి జోగి రమేష్‌కూడా కోటంరెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.టిడిపి సభ్యుడు సాంబశివరావు,సత్యప్రసాద్‌లు అడిగిన ప్రశ్నలకు విద్యామంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ టిడిపి హయాంలో 5వేల పాఠశాలలను మూసివేసారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడువేల స్కూల్స్ తెరిచామన్నారు. కిలో మీటరు పరిధిలో వున్న పాఠశాలలను విలీనం చేసామన్నారు. ఎక్కడా పాఠశాలలను మూసివేయలేద న్నారు. గతంలో ఐయిదు తరగతులకు ఒకే టీచరు ఉండేవారన్నారు.ఇప్పుడు మూడవ తరగతి నుండే ప్రత్యేకంగా వారికి ఉపాధ్యాయులను నియమించామన్నారు.తమ ప్రభుత్వంలో నాడు,నేడు కింద పలు సంస్కరణలను చేపట్టిన్నట్లు తెలిపారు.సిఎం జగన్ నేతృత్వంలో విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.నాడు,నేడు కింద పాఠశాలల రూపు రేఖలు మారాయన్నారు.ఈ దశలో టిడిపి ఎంఎల్‌ఏ డోల బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ మంత్రులు విద్యాశాఖాధికారులు సమస్యలుచెబుతున్నారు.విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నవంబర్ 10 సమీక్షలో ప్రభుత్వపాఠశాలల్లో 3.95లక్షల మంది తగ్గారన్నారు. తెలుగు దేశ ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో పాఠశాలలు పెడితే వాటిని తీసేసారన్నారు.మంత్రి అప్పలరాజు నియోజకవర్గంలో అనేక పాఠశాలలను మూసేశారన్నారు, ప్రపంచ బ్యాంకు నిబంధనలకు సంబంధించి పాఠశాలలను విలీనం చేసారని ఆరోపించారు.దీనికి బదులిస్తూ తీవ్ర స్థాయిలో బొత్స మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క పాఠశాలను మూసినట్లు నిరూపించినా తాను రాజీనామా చేస్తానన్నారు. ఏపీలో 102శాతం అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. శాసనసభ ఈ రోజు తొమ్మిది గంటల ప్రాంతంలో సమావేశమైంది. అక్కడ నుంచి సుమారు90నిమిషాలు ప్రశ్నోత్తర సమయం సాగింది.దాదాపు ఈ కార్యక్రమంలో అధికార విపక్షాల సభ్యుల పరస్పర వాద విమర్శలు చేసుకున్నారు. టిడిపి సభ్యులు గద్దె ప్రసాద్, అనగాని సత్యప్రసాద్,రాజప్ప తదితరులు స్పీకరు తమకు అవకాశం ఇవ్వడం లేదంటూ పలు పర్యాయాలు ఆరోపించారు.స్పీకరు తమ్మినేని సమన్వయంతో వ్యవహరించి,వాతావరణాలు తిప్పికొట్టారు.సభలో టిడిపి సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయంలో అవకాశం వచ్చినప్పుడు కొందరు మంత్రులు ఐదురుదాడులు లేరు,దాంతో వాటిని వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని ప్రకటించారు.దాంతో టిడిపి సభ్యులు మంత్రులను వ్యతిరేకంగా నినాదాలు చేసారు.వారు ఆందోళన చెందనవసరం లేదని,ఈ సెషన్‌లోనే వారి ప్రశ్నలకు మంత్రులతో సమాధానం చెప్పిస్తామని స్పీకరు ప్రకటించారు.దాంతో టిడిపి సభ్యులు శాంతించారు.

# సభ్యుల సస్పెన్షన్

≫ టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడును మాత్రమే సస్పెండ్ చేసారు.గవర్నర్ రసీదిగా అంశంపై సభలో చర్చ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పదే,పదే అడిగారు. ఆయనకు తోడుగా రామానాయుడు దిగ్గరగా నినాదాలు చేసారు, స్పీకరును ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యాను చేసారు.పోడియం వద్దకు వెళ్లి ఆందోళనచేసారు. వారిని ఈ సెషన్ మొత్తం శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సూచన మేరకు బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేసారు.ఈ క్రమంలో మిగిలిన టిడిపి సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్లి ఆందోళనకు దిగారు.ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా అంటూ స్పీకరుతో వాగ్వాదానికి దిగారు.తమపై ఈ చర్యలు ఏమిటని వారు పదే,పదే గుచ్చిగుచ్చి అడుగుతూ నినాదాలు చేయడంతో స్పీకరు తీవ్ర అసహనాన్ని ప్రదర్శించారు.సభా నిబంధనలకు విరుద్ధంగా గవర్నర్‌పై ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తారా? అంటూ మండిపడ్డారు.




బుధవారం న్యూఢిల్లీలో ఎస్‌సిఒ సభ్యదేశాల సదస్సుకు హాజరైన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

# పోలవరం ప్రాజెక్టు రిజర్వాయర్ ఎత్తు తగ్గింపునకు ఒప్పుకోవద్దు

## సిఎం జగన్‌కు మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావు లేఖ

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు వ్యయం తగ్గించడానికి రిజర్వాయర్ ఎత్తును +140 అడుగులకు కుదించడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించొద్దని సిఎం జగన్‌కు రాజ్యసభ మాజీ సభ్యుడు,కాంగ్రెస్ నాయకుడు కెవిపి రామచంద్రరావు సూచించారు.కేంద్రంతో రాజీపడితే రాష్ట్రానికి ద్రోహం చేసినట్లేనని పేర్కొన్నారు.ఆయన ఆ మేరకు సిఎం జగన్‌కు లేఖ రాసారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రం చేతిలో ఉన్నందున,ఎత్తు తగ్గించడానికి కేంద్రం ఎంత ఒత్తిడి చేసినా, ఇతర రాష్ట్రాల అభ్యంతరాలతో, భూసేకరణ,పునరావాస, పునర్ నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కావాలని కారణంగా చూపించినా అంగీకరించొద్దని విజ్ఞప్తి చేసారు.పునర్ నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కావాలని కారణంగా చూపించినా అంగీకరించవద్దన్నారు.పోలవరం పూర్తి స్థాయిలో తగ్గించిబట్టిన నిర్మించి రాష్ట్ర ప్రజలకు అందించడానికి కట్టుబడి ఉండాలని ఆశిస్తున్నట్లు కెవిపి రామచంద్రరావు సిఎం జగన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. మీ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ప్రాజెక్టు అథారిటీకి నిర్మాణ బాధ్యత అప్పగించారన్నారు.ఆయినప్పటికీ ఆశించిన విధంగా పనులు జరగడం లేదన్నారు. ప్రాజెక్టు పూర్తి ఖర్చు కేంద్రమే భరించాలన్నారు.రాష్ట్ర విభజన చట్టంలో 2017లో తాను హైకోర్టులో వ్యాజ్యం వేసిన న్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కౌంటర్ దాఖలు కానందున అది ఇంకా పెండింగ్‌లోనే ఉందన్నారు. ఏపి పునర్వ్యవస్థీకరణ చట్టం సెక్షన్ 90 ప్రకారం పోలవరం ప్రాజెక్టు పూర్తి ఖర్చు బాధ్యత కేంద్రానిదేనన్నారు. ప్రాజెక్టు ఎత్తు కుదించి ఖర్చు తగ్గించాలని కేంద్రం రచించే ప్రణాళికలను అనుమతించవద్దని కెవిపి సీఎం జగన్‌కు రాసిన లేఖలో కేవీపీ సూచించారు.

# పిలవండి

≫ శాలకు ఎపిజిఎని ఆహ్వానించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగలకు ఒకటో తేదిన వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ ఎపిజిఎ నాయకులు గవర్నర్‌కు ఫిర్యాదు చేసారు.ఈ అంశాన్ని ప్రభుత్వంతో పాటు ఇతర ఉద్యోగసంఘాలు తప్పుపట్టాయి. ప్రభుత్వం ఎపిజిఎని ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని నోటీసులు ఇచ్చింది.దీనిపై ఎపిజిఎ నాయకులు హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.ఈ క్రమంలో ఎపిజిఎని ఇటీవల మంత్రి వర్గ ఉపసంఘం సమావేశానికి దూరంగా పెట్టింది.తమను ప్రభుత్వ సమావేశాలకు పిలవాలంటూ ఏపీజీఏ హైకోర్టును ఆశ్రయించింది.

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 227723
2nd Prize Rs.7000/- 73528
3rd Prize Rs.3500/-
17367 19272 19586 24061 37591
43116 59210 66767 93063 95607
4th Prize Rs.200/-
0132 0314 1278 1838 7036 7299 7563
7996 8218 9875
5th Prize Rs.100/-
0285 1650 2828 3802 6139 7095 7314
8304 8755 9917
6th Prize Rs.50/-
0042 1715 2943 5065 6319 7490 8599
0064 1723 2974 5122 6452 7493 8765
0213 1729 3073 5248 6507 7548 8904
0366 1840 3091 5264 6537 7656 9031
0484 1893 3294 5355 6553 7726 9043
0557 1940 3309 5358 6599 7746 9045
0561 1972 3458 5424 6606 7810 9426
0716 1986 3524 5575 6734 7883 9659
1142 2179 3572 5581 6775 7989 9859
1239 2221 4012 5653 6836 8114 9879
1311 2457 4035 5693 6869 8196
1359 2537 4320 5730 6992 8200
1472 2644 4330 5763 7156 8273
1519 2774 4726 5906 7173 8311
1604 2856 4815 6234 7349 8378

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 296256
2nd Prize Rs.7000/- 24064
3rd Prize Rs.3500/-
06338 13900 21041 23790 35177
58263 60861 76928 86533 89884
4th Prize Rs.200/-
0208 0488 0839 2821 5544 9026 9323
9545 9658 9908
5th Prize Rs.100/-
1230 2091 2856 4578 5007 6489 6663
6695 7798 9111
6th Prize Rs.50/-
0036 1239 3229 4184 5415 6581 8936
0046 1378 3259 4364 5450 6787 8981
0164 1490 3269 4368 5686 6866 9069
0250 1547 3272 4411 5697 6911 9166
0254 2267 3295 4464 5959 7005 9289
0314 2274 3345 4572 5978 7024 9318
0412 2355 3519 4666 6011 7162 9516
0516 2508 3610 4724 6014 7238 9849
0549 2584 3704 4816 6068 7519 9901
0857 2794 3882 4853 6211 7547 9954
0898 2840 3896 5056 6243 8147
0958 2944 3909 5101 6266 8242
1009 2979 3960 5197 6356 8388
1176 3004 3987 5252 6376 8666
1227 3172 4123 5310 6448 8825

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 696574
2nd Prize Rs.7000/- 02733
3rd Prize Rs.3500/-
22945 25556 29701 46746 47243
60479 76948 78232 78659 79857
4th Prize Rs.200/-
1124 1522 1941 4235 5101 5547 5826
6815 7557 8697
5th Prize Rs.100/-
0332 0426 1993 4162 5440 6004 6404
7013 8106 9083
6th Prize Rs.50/-
0119 0908 1940 3975 6401 7577 9415
0141 0910 1951 4452 6415 7804 9494
0229 0941 2290 4455 6592 7942 9575
0287 1024 2320 4539 6604 8095 9581
0295 1098 2362 4574 6869 8252 9592
0392 1169 2521 4718 6898 8452 9648
0419 1367 2815 4891 6977 8499 9759
0563 1427 3049 4943 7149 8556 9834
0585 1514 3369 4985 7152 8654 9879
0674 1531 3386 4990 7153 8731 9920
0692 1615 3577 5596 7154 8824
0747 1741 3672 5690 7181 8894
0873 1794 3703 5765 7399 8940
0893 1867 3737 6013 7432 9126
0900 1908 3856 6189 7559 9216

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 875631
2nd Prize Rs.7000/- 92819
3rd Prize Rs.3500/-
07631 10912 14384 17914 40621
47712 65429 66649 73078 83444
4th Prize Rs.200/-
2172 3100 5053 5087 5130 5288 5908
7259 8084 9689
5th Prize Rs.100/-
0850 1046 1922 3402 4966 5621 5755
7819 8028 9839
6th Prize Rs.50/-
0055 1631 2496 4213 5407 7158 8786
0056 1662 2509 4281 5434 7224 9132
0103 1717 2594 4283 5440 7228 9165
0234 1726 2624 4333 5544 7284 9231
0386 1734 3287 4385 5722 7445 9304
0490 1735 3429 4517 5745 7515 9394
0624 1802 3456 4703 5771 7749 9477
0682 1814 3572 4832 5976 8074 9647
0785 1931 3760 4964 6011 8182 9824
0901 1980 3840 5008 6422 8368 9872
0970 2002 3890 5011 6531 8374
1117 2079 3990 5093 6667 8377
1174 2105 4005 5203 6781 8495
1348 2165 4058 5322 6798 8527
1448 2284 4066 5401 7123 8675

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 924845
2nd Prize Rs.7000/- 02822
3rd Prize Rs.3500/-
21288 56834 60356 67447 74589
82008 82171 91970 95186 97086
4th Prize Rs.200/-
3167 3647 3750 3756 4676 5174 6754
8619 9234 9847
5th Prize Rs.100/-
0403 0830 2243 3751 4199 5857 6583
8295 8925 9763
6th Prize Rs.50/-
0165 1745 2942 4207 5345 7225 9191
0174 1776 2975 4220 5662 7270 9316
0457 2072 3030 4374 5694 7278 9418
0494 2099 3084 4408 5715 7322 9655
0594 2190 3101 4471 5800 7355 9688
0606 2241 3130 4570 6010 7597 9703
0675 2285 3322 4672 6162 7943 9768
0827 2317 3503 4749 6282 7949 9881
1013 2353 3556 4771 6307 8112 9899
1040 2375 3616 4914 6316 8366 9989
1053 2452 3617 5065 6523 8712
1173 2474 3645 5095 6555 9106
1377 2545 3761 5142 6729 9111
1661 2642 4015 5265 7044 9112
1734 2647 4082 5339 7205 9149

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 316897
2nd Prize Rs.7000/- 85462
3rd Prize Rs.3500/-
34055 35978 36693 46613 52625
53713 60591 68723 70463 94036
4th Prize Rs.200/-
0109 1402 1712 1941 2138 4601 4776
5587 7873 8123
5th Prize Rs.100/-
1709 4044 4536 4604 4840 5125 5823
7317 7709 8048
6th Prize Rs.50/-
0072 1297 2409 4891 6318 7758 8973
0214 1299 2462 4926 6417 7849 9021
0217 1365 2815 5152 6433 7879 9208
0369 1699 3043 5160 6596 7970 9253
0422 1725 3084 5177 6636 8004 9264
0563 1745 3208 5220 6815 8015 9403
0764 1786 3489 5397 6915 8108 9560
0785 1804 3490 5667 6934 8251 9578
0798 1805 3925 5689 7220 8404 9619
0810 1841 4108 5900 7294 8434 9830
0825 1921 4167 5924 7373 8501
0872 2066 4264 5959 7381 8554
0938 2098 4749 5960 7491 8730
1031 2237 4859 6032 7503 8742
1054 2263 4877 6139 7511 8816

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 198964
2nd Prize Rs.7000/- 07077
3rd Prize Rs.3500/-
10304 10361 18900 34576 46753
47019 64544 71232 76337 90382
4th Prize Rs.200/-
2213 2260 2606 2954 3501 4098 5483
6797 9500 9860
5th Prize Rs.100/-
0233 0572 1447 3141 3403 3577 4143
7999 9153 9851
6th Prize Rs.50/-
0115 1392 2680 4585 6485 8087 9345
0170 1543 2714 4741 6507 8091 9391
0210 1605 2759 4829 6577 8097 9451
0358 1626 2822 5106 6711 8123 9494
0365 1713 2837 5190 6872 8152 9546
0456 1873 2903 5245 6931 8273 9563
0511 1912 2961 5562 6985 8525 9647
0625 1986 2979 5858 7004 8618 9772
0681 2011 2987 5895 7270 8686 9897
0725 2226 3197 5934 7368 8783 9982
0750 2265 3323 5965 7552 8922
0988 2365 3427 6066 7615 8936
1080 2484 3557 6126 7631 8969
1144 2566 3924 6224 7698 8985
1337 2629 4161 6394 7749 9154

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 434251
2nd Prize Rs.7000/- 44595
3rd Prize Rs.3500/-
01802 09679 11904 57758 70873
71168 81575 85851 87265 93270
4th Prize Rs.200/-
4489 5390 5500 5746 6362 7231 8112
8347 8875 9848
5th Prize Rs.100/-
0006 1275 2223 2977 3042 4147 4894
6275 8116 9633
6th Prize Rs.50/-
0072 1640 2794 4491 6132 7957 9051
0128 1669 2809 4567 6284 7960 9105
0326 1818 2870 4773 6380 7989 9545
0354 2134 3013 4945 6664 8144 9566
0465 2233 3049 4997 6773 8199 9710
0635 2296 3086 5005 7076 8261 9760
0671 2376 3374 5198 7208 8358 9832
0795 2445 3509 5228 7224 8487 9926
1081 2479 3730 5379 7359 8618 9955
1120 2490 3762 5484 7458 8636 9978
1218 2559 3802 5497 7459 8686
1299 2640 3999 5574 7602 8781
1359 2648 4148 5688 7735 8808
1465 2652 4194 5880 7805 8954
1612 2654 4263 6049 7889 9005

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 253734
2nd Prize Rs.7000/- 54839
3rd Prize Rs.3500/-
01441 03189 06549 17048 25779
35157 46853 55974 71338 92023
4th Prize Rs.200/-
0626 3718 5061 7593 7854 8166 8210
8491 9260 9389
5th Prize Rs.100/-
1206 1678 2892 3191 3830 3862 4731
4875 7555 9678
6th Prize Rs.50/-
0192 1173 2409 3731 5599 7274 8945
0212 1275 2536 3851 5605 7371 8950
0270 1529 2714 4520 5773 7381 8992
0379 1543 2834 4548 5875 7416 9115
0503 1562 2943 4684 5967 7492 9203
0553 1605 2984 4749 6077 7998 9427
0575 1950 2991 5000 6084 8244 9559
0583 2101 3043 5092 6126 8302 9671
0588 2127 3276 5205 6325 8521 9691
0608 2138 3304 5213 6476 8585 9874
0609 2248 3407 5218 6656 8723
0669 2251 3515 5233 6676 8737
0845 2347 3559 5399 6679 8812
0929 2366 3574 5430 6782 8844
1103 2380 3714 5466 7016 8936

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 348867
2nd Prize Rs.7000/- 73428
3rd Prize Rs.3500/-
07409 24022 27811 40533 41696
52066 57074 74175 76192 86118
4th Prize Rs.200/-
0044 1835 2264 3322 5539 7032 7727
8342 9773 9790
5th Prize Rs.100/-
1093 2491 2501 4347 4543 4830 5444
5866 6806 8094
6th Prize Rs.50/-
0069 1109 2826 4171 6016 7857 9092
0127 1178 2979 4184 6019 7912 9145
0185 1223 3040 4316 6191 7968 9253
0193 1390 3073 4371 6215 8065 9277
0282 1844 3249 4388 6294 8118 9386
0364 1918 3371 4895 6436 8127 9409
0383 1932 3581 5067 6475 8183 9446
0393 1979 3618 5169 6689 8263 9494
0496 2440 3637 5230 6850 8315 9733
0549 2441 3711 5503 6870 8472 9980
0669 2488 3714 5635 7129 8523
0671 2492 3720 5653 7370 8625
0822 2534 3818 5675 7516 8739
0965 2558 3821 5876 7714 8851
1090 2560 3940 5882 7844 8928

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:15/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 831546
2nd Prize Rs.7000/- 24237
3rd Prize Rs.3500/-
13594 14569 24746 35561 39561
43957 45370 69348 83625 95644
4th Prize Rs.200/-
3161 4108 4859 6053 7063 7309 7554
8141 8281 9777
5th Prize Rs.100/-
0417 2216 3139 5136 5585 6255 7304
8291 8807 9942
6th Prize Rs.50/-
0009 1628 2961 4701 6034 7319 8626
0155 1634 2977 4785 6042 7340 8805
0270 1656 2989 4855 6056 7450 8870
0542 1740 3005 4861 6104 7479 8949
0709 1821 3070 4948 6115 7489 8978
0934 1842 3244 5038 6149 7516 9049
0983 1853 3249 5424 6281 7520 9166
1067 2020 3584 5447 6641 7563 9274
1325 2028 3650 5532 6654 7630 9604
1333 2058 3692 5695 6702 7704 9726
1344 2133 3780 5746 6703 7801
1357 2164 3897 5787 6737 8164
1465 2286 4092 5833 6878 8254
1499 2511 4297 5891 6929 8332
1618 2746 4392 5944 7121 8364

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 685379
2nd Prize Rs.7000/- 96453
3rd Prize Rs.3500/-
18566 24576 24703 35143 49789
52343 74228 83752 84561 94648
4th Prize Rs.200/-
0258 0399 2094 4143 4712 5683 6372
7967 8863 9281
5th Prize Rs.100/-
0469 2377 2899 3068 3781 4614 4678
5913 5927 7703
6th Prize Rs.50/-
0086 2265 3648 5428 6739 8174 9109
0490 2287 3698 5473 6829 8240 9132
0711 2336 3751 5474 7139 8308 9381
0775 2385 3883 5977 7151 8386 9388
0800 2480 3901 6061 7196 8493 9450
1198 2870 3976 6070 7218 8517 9593
1282 3049 4026 6144 7244 8658 9600
1762 3069 4219 6311 7265 8717 9754
1828 3242 4350 6472 7305 8725 9781
1839 3292 4539 6479 7350 8749 9853
1850 3378 4871 6483 7541 8810
2081 3404 4967 6485 7565 8821
2083 3417 5147 6526 7577 8935
2154 3534 5181 6666 7585 8939
2222 3614 5225 6707 7900 9026

# ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య ఆరోగ్యశాఖలో ఇప్పటికే పలు సంస్కరణలు చేసింది.తాజాగా వైద్య ఆర్యోశాఖలో నియామకాలకోసం ప్రత్యేకంగా ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు (ఎపిఎంఎస్ఆర్‌బీ) ఏర్పాటు చేసింది.ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర,జోనల్,జిల్లా స్థాయిలో వైద్య ఆరోగ్యశాఖలో పోస్టుల భర్తీకి కొత్తగా ఎపిఎంఎస్ఆర్‌బీని ఏర్పాటు చేసారు.17 పోస్టులతో బోర్డును ప్రభుత్వం ఈ బోర్డును ఏర్పాటు చేసింది.బోర్డుకు చైర్మన్‌గా వైద్య,ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.మెంబర్ సెక్రటరీగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి, మెంబర్‌గా వైద్య,ఆరోగ్య శాఖ నుంచి జెడీ(అడ్మిన్) స్థాయి అధికారిని ప్రభుత్వం నియమించింది.ఇప్పటి వరకు వైద్యులు, నర్సులు,పారా మెడికల్ సిబ్బంది నియామకంలో రాష్ట్ర,జోనల్, జిల్లాస్థాయి అధికారులకు వెసులుబాటు కల్పిస్తూ ఎపి మెడికల్ సర్వీస్ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసింది.బోర్డు ఏర్పాటుతో హెచ్‌వోడి,జోనల్, జిల్లా స్థాయి ఆస్పత్రులపూ మరింత దృష్టిని కేంద్రీకరించే వీలుంటుంది.ఎప్పుడు ఎర్పడిన ఖాళీలను అప్పుడే నియమించేలా ఇప్పటికే సీఎం జగన్ ఆదేశాలిచ్చారు.అందుకు అనుగుణంగా ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూటమెంట్‌బోర్డు ఏర్పాటు చేసారు.

# 1,610 పోస్టుల భర్తీ

≫ ప్రభుత్వం వైద్యాన్ని ప్రజల ముగింటకు తీసుకుని వెళ్లే క్రమంలో 10వేల వరకు విలేజీ క్లినిక్ వ్యవస్థను తీసుకుని వస్తోంది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోంది.వీటి వలన వైద్యసేవలు ఇంటికి సమీపంలోనే అందు బాటులోకి వస్తాయి,ఈ క్రమంలో వ్యవస్థలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత్వం అదనపు పోస్టులను భర్తీ చేస్తోంది.

## వారం - వర్జ్యం

**16-3-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర
నవమి మ.01-04; పూర్వాషాఢ రా.01-44
వర్జ్యం మ.12-13 ల 01-43
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

# దేశానికి విద్యావంతుడైన ప్రధాని కావాలి

## మోడీనుద్దేశిస్తూ కేజ్రీవాల్ వ్యంగ్యాస్త్రాలు

**భోపాల్, మార్చి 15:** ప్రధాని మోడీనుద్దేశిస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశానికి చదువుకున్న ప్రధాని కావాలని కేజ్రీవాల్ అన్నారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ ర్యాలీలో కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. సిసోడియాను జైలుకు పంపిన రోజే ఈ దేశానికి విద్య ప్రాధాన్యత తెలిసిన వ్యక్తి ప్రధాని కావాల్సిన అవసరమున్నదని భావించానన్నారు. మధ్యప్రదేశ్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం తాము అధికారంలో ఉన్న ఢిల్లీ, పంజాబ్‌ల్లో వాటిని అమలు చేస్తున్నామని తెలిపారు. కేజ్రీవాల్‌తోపాటు పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ కూడా ర్యాలీలో పాల్గొన్నారు. మధ్యప్రదేశ్ ప్రజలు కాంగ్రెస్‌కు 45 యేళ్లు, బిజెపికి 30 యేళ్లు పాలించే అవకాశమిచ్చారు. తమ పార్టీకి ఓ అవకాశమివ్వాలని కేజ్రీవాల్ కోరారు. ఈ యేడాది చివరన మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. జైలుకు వెళ్లిన తమ మంత్రుల్లో ఒకరు ఢిల్లీలో విద్య కోసం, మరొకరు వైద్యం కోసం కృషి చేశారని కేజ్రీవాల్ అన్నారు. కరోనా సమయంలో ప్లేట్లు వాయించాలని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ..కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ప్రధాని స్థానంలో ఉన్న వ్యక్తి తక్కువ విద్యావంతుడు కావడం వల్లే ప్రజలకు అలాంటి సూచన చేశారని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. అందుకే తాను విద్యావంతుడైన ప్రధాని అవసరాన్ని చెబుతున్నానన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ప్రత్యర్థుల వల్ల సమస్యలు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగులకు శుభ యోగం.

**మిథునం:** రుణాలు లభిస్తాయి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**కర్కాటకం:** ఖర్చులు అధికం. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేయలేరు.

**సింహం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం వృద్ధి.

**కన్య:** సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**తుల:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** చోర భయం పొంచి వుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. దేశ సంచారం చేస్తారు.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం:** పాప కార్య చింతన మంచిది కాదని తెలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వృద్ధిరేటు 16.2 శాతం

≫ ణాలు గణనీయంగా తగ్గాయన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్ల 30.65లక్షల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి భారీ కేటాయింపులు,మౌలిక సదుపాయాల కోసం జగనన్న కాలనీలకు రూ.,32,900కోట్లు కేటాయించారు రైతు భరోసా కోసంరూ.27,063కోట్లు కేటాయించారు.పంటల బీమాకు రూ.6,872కోట్లు కేటాయించారు.ప్రతి నెలా ఒకటో తేదిన వైఎస్సార్ ఫింఛన్ కానుక కింద ప్రతి నెల 64,45లక్షల మందికి రూ.66,828.,79 కోట్లు పెన్షన్ పంపిణీకి కేటాయించారు. .వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు,81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీకి కేటాయించారు, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలుకు కేటాయించారు.జగనన్న చేదోడు ద్వారా 3,36లక్షల మందికి రూ.927,49కోట్లు పంపిణీకి కేటాయించారు.15.14 లక్షల ఎస్సీ 4.5 ఎస్టీ కుటుంబాలకు జగ్జీవన్ కింద200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నామన్నారు. శాసనసభలో రేపు ఆర్థిక ప్రణాళికను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెడతారు.ప్రభుత్వం బడ్జెట్‌లోసంక్షేమంతో పాటు వ్యవసాయం, విద్య,వైద్యరంగాలకు ప్రాధాన్యత ఉంటుందంటున్నారు. సిఎం జగన్‌కు ఇది పూర్తి స్థాయి చివరి బడ్జెట్ కావడంతో 2.60లక్షల కోట్లు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.ఈ సారి బడ్జెట్‌లో జీఐసీ ప్రస్తావన కీలకం కానున్నది,ఈ సామాజిక ఆర్థిక సర్వే కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,సిఎస్ జవహర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 17న మెట్లోత్సవం

### 18న సప్తగిరి సంకీర్తనా గోష్టిగానం

**తిరుమల, మార్చి 15ప్రభాతవార్త ప్రతినిధి:** తాళ్ళపాక అన్నమాచార్యుల 520వ వర్ధంతి వేడుకల సందర్భంగా తాళ్ళపాక, తిరుమల, తిరుపతిలో జరగనున్న కార్యక్రమాలకు సంబంధించి గోడపత్రికలను బుధవారం టిటిడి పరిపాలన భవనంలో ఆవిష్కరించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాలరావు, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణ శర్మ పాల్గొన్నారు. ఈనెల 18వతేదీ నుంచి 1వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో 17వతేదీ శుక్రవారం తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద ఉదయం 6గంటలకు మెట్లోత్సవం జరుగుతుంది. 18వతేదీ శనివారం సాయంత్రం తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో కళాకారులతో "సప్తగిరి సంకీర్తనా గోష్టిగానం"నిర్వహిస్తారు. తిరుపతిలోని అన్నమాచార్యకళామందిరంలో 18న సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం, 19నుంచి 21వరకు సాహితీసదస్సులు, సాయంత్రం సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి. 18నుంచి 21వరకు తాళ్ళపాకలోని ధ్యానమందిరం, 108అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద సాయంత్రం 6.30 గంటల నుంచి 9.30గంటల వరకు సంగీతం, హరికథ కార్యక్రమాలు జరగనున్నాయి.

## కాపు యువతను రెచ్చగొట్టి లబ్ధిని పొందాలనే భ్రమలో పవన్ -పేర్ని నాని

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** కాపు యువతకు రెచ్చగొట్టి లబ్ధిని పొందాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ భ్రమలో ఉన్నారని ఏపీ సమాచార శాఖ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు.బందరులో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో ఆయన ఏమీ మాట్లాడారో ఆలోచిస్తే ఆయన ఉద్దేశం ఏమిటో అర్థమైందన్నారు. పవన్ నిన్నా మొన్నటి దాకా తనకు కులం లేదంటూ చెప్పుకొచ్చారన్నారు.ఇప్పుడు ప్రత్యేకించి జెఎస్పీ ఆవిర్భావ సభలో కాపుకులాలను రెచ్చగొట్టే స్థితికి ప్రయత్నాన్ని విపరీతం చేసారని ఆరోపించారు. కాపులను చంద్రబాబుకు ఊడిగం చేయమని పరోక్షంగా చెప్పారన్నారు.అందరు ఏకమైనా తమ వైకాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేరన్నారు.,బీసీ కార్పోరేషన్లు ఏర్పాటును ఆయన తప్పుపట్టారన్నారు.పలు కులాల పేర్లు పలు పర్యాయాలు ఎత్తారన్నారు.ఆయన ఎవ్వరికి ఏమీ చేయడం లేదంటూ ప్రస్తావించిన కులాలన్నింటికి అండగా ఉందన్నారు.తమను సీఎం జగన్‌కు బానిసలన్నట్లు పవన్ మాట్లాడారన్నారు.ఆయన చంద్రబాబుకు ఊడిగం చేస్తున్నారా? అని ప్రశ్నించారన్నారు. కాపులకు జగన్ అండగా నిలబడ్డారన్నారు. 60శాతం కాపులు జగన్‌తోనే ఉన్నారన్నారు.

## పద్మావతి ఆలయంలో శాస్త్రోక్తంగా క్షీరాధివాసం

**తిరుమల, మార్చి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** చెన్నైనగరంలోని జిఎన్‌చెట్టి వీధిలో నూతనంగా నిర్మించిన పద్మావతి అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట, మహాకుంభాభిషేకంకార్యక్రమాల్లో భాగంగా బుధవారం సాయంత్రం క్షీరాధివాసం జరిపించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి విశేష అభిషేకాలు చేశారు. టిటిడి పాంచరాత్ర ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒలు గుణభూషణ్‌రెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.

# తీరని రిఫండ్ బెంగ!

## గది ఖాళీచేసి 21రోజులు కావస్తున్నా జమకాని నగదు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులు బసచేసే 50,100 రూపాయలు అద్దె గదులనుంచి ప్రముఖులు వసతిపొందే 6,800రూపాయలు అద్దెగదుల వరకు తిరుమల తిరుపతి దేవస్థానం కాషన్ డిపాజిట్ రూపంలో భక్తుల నుంచి డిజిటల్ పేమెంట్స్‌రూపంలో నగదు స్వీకరిస్తోంది. ఈ నగదును గదిపొందిన భక్తులు తిరిగి ఖాళీచేసిన 48గంటల్లోపే డిపాజిట్ మొత్తం భక్తులఖాతాల్లోకి జమకావాలి. అయితే ఈ కాషన్‌డిపాజిట్ విధానం పునరుద్ధరణ జరిగినప్పటినుంచి భక్తులకు డిపాజిట్ నగదు తిరిగి సకాలంలో జమకావడంలేదనే ఆరోపణలు, ఫిర్యాదులు అధికశాతం భక్తుల నుంచి వినిపిస్తోంది. 50,100 రూపాయలు అద్దె గదులకు సంబంధించి టిటిడి 500 రూపాయలు కాషన్ డిపాజిట్ వసూలుచేస్తుంది. ఆ పై అద్దెఉన్న గదులకు అంతే సమానంగా డిపాజిట్ స్వీకరిస్తుంది. గదిని ఖాళీ చేసిన సమయంలో భక్తులకు 48గంటల్లో ఈ డిపాజిట్ జమకావాలి. అయితే నెలరోజులు కావస్తున్నా భక్తుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం గతనెల 25న తిరుమలకు వచ్చారు. గదిని పొందారు. ఆ గదిని 26వతేదీ మధ్యాహ్నం ఖాళీచేసి వెళ్లారు. అయితే వీరికి ఇప్పటివరకు కాషన్‌డిపాజిట్ నగదు జమకాలేదనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా చాలామంది భక్తులకు రెండువారాలు అయినా డిపాజిట్ తిరిగి జమకాలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు వసతి కోసం బుక్‌చేసుకున్న గదులకు సంబంధించి నగదు రీఫండ్ విషయంలో భక్తులు అయోమయం చెందుతున్నారు. సామాన్యభక్తులకు సౌకర్యాల కల్పనలో పెద్దపీట వేస్తున్నా, తిరుమలేశుని దర్శనాలు సులభతరం చేసినా గదులు పొందిన భక్తులు డిపాజిట్ నగదు రీఫండ్‌కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తోందని అధికశాతంమంది భక్తులు చెబుతున్నారు. భక్తులు గదులు ఖాళీచేసిన 48గంటల్లో వారివారి బ్యాంకు ఖాతాల్లోకి (గదుల కోసం డిజిటల్ పేమెంట్స్ చేసిన ఏటిఎం (డెబిట్/క్రెడిట్‌కార్డు)కార్డు దారుల అకౌంట్‌కు నగదు జమ చేయబడుతుందని అధికారుల వివరణ. గదులు పొందిన భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకున్నాక 24గంటల్లో గదులు ఖాళీచేయడం జరుగుతుంది. 50,100,250 రూపాయలు గదుల అద్దెకు 500 రూపాయలు డిపాజిట్ స్వీకరిస్తుంటారు. ఈ డిపాజిట్‌ను గది ఖాళీచేసిన 48గంటల్లో సంబంధిత భక్తులకు తిరిగి జమచేయాలి. అయితే చాలావరకు భక్తులకు తక్కువ మొత్తంలో డిపాజిట్ నగదు కూడా వారంరోజులు , ఆపై రెండు వారాలు సమయం కూడా పడుతుందని భక్తుల నుంచి వినిపిస్తున్న విమర్శలు. భక్తులకు వీలైనంత త్వరగా డిపాజిట్ నగదు తిరిగి జమచేసేలా చూడాలని భక్తులు టిటిడిని కోరుతున్నారు.

# నేడే ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

**అనంతపురం, మార్చి 15 ప్రభాతవార్త బ్యూరో:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుండటంతో గెలుపు ఎవరిదన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికకు సంబంధించి 49 మంది ఎన్నికల బరిలో నిలిచారు. 6 జిల్లాల పరిధిలో 2,44,307 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి 24 టేబుళ్లను అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 12 మంది అభ్యర్థులు బరిలో నిలవగా 25,884 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా కౌంటింగ్ కోసం 14 టేబుళ్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 25, 884 మంది ఓటు హక్కు వినియోగించుకోవంతో గురువారం సాయంత్రం లోపు మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరైనా గెలిచారా లేదా అన్నది నిర్ణయం తేలే అవకాశం ఉంది. ఒకవేళ 50 శాతం ఓట్లు రాకపోతే ఎలిమినేషన్ ప్రక్రియ మొదలైనప్పటికీ ఒకరోజులోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం తేలనుంది. మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 2 నుంచి 3 రోజులు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగే అవకాశం కనిపిస్తోంది. అయితే పట్టభద్రులు స్థానానికి సంబంధించి వైఎస్సార్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి, టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి వైఎస్సార్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డితో పాటు, ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డిల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో రెండో ప్రాధాన్యత ఓట్లు గెలుపు ఓటములు నిర్ణయించే పరిస్థితి ఉండటంతో ప్రస్తుతం నిర్వహించిన ఎన్నికల్లో అభ్యర్థులు ముందుగా కేవలం మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎవరికి వారు తామే గెలుపొందుతామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సుదీర్ఘంగా జరిగే ఓట్ల లెక్కింపునకు సిబ్బందిని మూడు బ్యాచులుగా నియమించి నిరంతరాయంగా కౌంటింగ్ నిర్వహించేలా దాదాపు 400 మంది సిబ్బందిని పట్టభద్రుల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు రెండు బ్యాచులను ఏర్పాటు చేసి 167 మంది సిబ్బందిని కౌంటింగ్ కోసం నియమించారు.

# ఊహాజనిత జీవితంలోకి వెళ్లొద్దు


బుధవారం ఎఎన్‌యులో మాట్లాడుతున్న రామ్ గోపాల్ వర్మ

### లక్ష్యం చేరుకోవాలంటే ఇష్టంఉండాలి

### మీ తలరాతను మీరే రాసుకోండి

### ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ

### ఎఎన్‌యులో అకడమిక్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి15, ప్రభాతవార్త:** సంచలనాలకు కేంద్రబిందువుగా నిలిచే రామ్ గోపాల్ వర్మ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇచ్చిన సందేశాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. తన మాటలతో, సినిమాలతో, చర్చాగోష్టిలతో ప్రత్యేకతలను సంతరించుకుంటున్న తరుణంలో ఆర్‌జివి మాటలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అకడమిక్ ఎగ్జిబిషన్-2023ను బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఊహాజనిత జీవితంలోకి వెళ్లొద్దని సూచించారు. యదార్థవంతంగా జీవించాలంటే ముందు కోరికలను అదుపు పెట్టుకోవాలని సూచించారు. కష్టం కంటే ఇష్టంతో చేసే పనిలో విజయాలు ఉంటాయని విద్యార్థులు నిత్యం పుస్తకాలతో చేసే కుస్తీతో కొంచెం ఇష్టం కూడా పెంచుకోవాలన్నారు. తనకు ఊహల్లో బ్రతకడం ఇష్టం ఉండదని, వాస్తవ జీవితాన్ని తాను అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు. తన ఇష్టం వచ్చిన విధంగా జీవించాలంటే తనకు నచ్చినట్లు ఉండటం ఉత్తమం అన్నారు. ఈక్రమంలో తన జీవితంలో ఓటమి గురించి ఎప్పటికీ భయపడలేదన్నారు. రామాయణం, ఇతిహాసం, మార్క్సిజం వంటి అంశాలపై తనదైన శైలిలో విద్యార్థులతో మాట్లాడారు. అపారమైన కోరికలను కలిగినవారు మోక్షం గురించి ఆలోచించరని అన్నారు. మీ తలరాతలను మీరే రాసుకోవాలని పేర్కొంటూ విద్యార్థులకు అడిగిన ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వీసి ఆచార్య రాజశేఖర్ రామ్‌గోపాల్ వర్మను ఆధునిక తత్వవేత్తగా అభివర్ణించారు. తాను అనుకున్న విషయాలపట్ల సినిమాలు తీస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారన్నారు. సమాజ సంబంధ అంశాలపై ఎప్పటికప్పుడు స్పందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంలో 1984లో ఏఎన్‌యు అనుబంధ కళాశాలగా ఉన్న సిద్దార్థ ఇంజ నీరింగ్ కళాశాలలో పూర్తి చేసిన బి.టెక్ డిగ్రీ పట్టాను ఆర్‌జివికి అందజేశారు.

విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులు చొరవచూపాలని దేశ ప్రగతిని ప్రపంచం నలువైపులా విస్తరించేయాలని విద్యార్థులకు సూచించారు. అకడమిక్ ఎగ్జిబిషన్ కన్వీనర్ ఆచార్య కె.మధుబాబు మాట్లాడుతూ మానవత్వ సంక్షేమం కోసం ప్రపంచశాస్త్రం అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌లో సృజనాత్మక ధోరణి విద్యార్థుల్లో పెంపొందించడమే ముఖ్యఉద్దేశ్య మన్నారు. సమసమాజ నిర్మాణానికి అవసరమైన ఆవిష్కరణలు వెలుగులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు రోజుల ఈ ఎగ్జిబిషన్‌కోసం 180 స్టాల్స్ ద్వారా 850 ప్రదర్శనలు ఏర్పాటుచేసినట్లు వివరించారు. ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రో-వీసి ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలకు ఇటువంటి కార్యక్రమాలు నెలవుగా నిలుస్తాయన్నారు. అ కార్యక్రమంలో ఆయా కమిటీల కన్వీనర్లు, అధికారులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 3నుంచి వెంకన్నకు వసంతోత్సవాలు

### 4న ఉదయం స్వర్ణరథం, ఆర్జితసేవలు రద్దు

**తిరుమల, మార్చి 15ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగే నిత్య,వార,మాస,వార్షిక ఉత్సవ సేవల్లో అత్యంత విశిష్టమైన "వసంతోత్సవాలు" ఏటా నిర్వహిస్తారు. ఈ ఏడాది రానున్న ఏప్రిల్ 3వతేదీ సోమవారం నుంచి 5వతేదీ బుధవారం వరకు మూడురోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేలాగా ఆలయానికి పశ్చిమాన ఉన్న వసంతమండపంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. 3వతేదీ ఉదయం 7గంటలకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి నాలుగు మాఢవీధులలో ఊరేగుతూ వసంతమండపానికి చేరుకుంటారు. ఇక్కడ వసంతోత్సవ నివేదనలు పూర్తయిన తరువాత తిరిగి ఉత్సవమూర్తులు ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు ఏప్రిల్ 4వతేదీ ఉభయదేవేరులతో కలసి స్వామివారు ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాఢవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతమండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 5వతేదీ శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామితో బాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణీ సమేత కృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగిసాయంత్రం ఆలయానికి చేరుకుంటారు.

ఈ మూడురోజులు ప్రతిరోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు పాలు,తేనె, పెరుగు, చందనం, పసుపు, కొబ్బరిజలంతో స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6గంటల నుంచి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వసంతోత్సవంలో వసంతమండపాన్ని సహజసిద్ధ ప్రకృతి వనంగా తీర్చిదిద్దడంతోబాటు సుగంధపుష్పాలు, పండ్లు నివేదిస్తారు. ఈ ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో 4వతేదీ మంగళవారం అష్టదళపాద పద్మారాధన, 3వతేదీ నుంచి 5వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.



## వైఎస్సార్సీ కార్యాలయానికి న్యూఢిల్లీలో భూమి కేటాయించండి

### కేంద్రమంత్రి హార్‌దీప్ సింగ్ పూరీని కోరిన వైఎస్సార్సీ ఎంపీలు

**విశాఖపట్నం మార్చి 15, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నిర్మాణానికి న్యూఢిల్లీలో స్థలం కేటాయించాలని కేంద్ర హౌసింగ్, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హార్‌దీప్ సింగ్ పూరీని వైకాపా ఎంపీల బృందంకోరింది. రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి, లోక్‌సభ ఫ్లోర్‌లీడర్ మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో ఏంపీ బృందం బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి ఈమేరకు వినతిప్రతం అందించారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో ఎంపీలు సత్యవతి, ఎంవీవీ సత్యనారాయణ, మాధవ్, బెల్లన చంద్రశేఖర్. బ్రహ్మానంద రెడ్డి, తలారి రంగయ్య తదితరులు ఉన్నారు. అలాగే విజయసాయిరెడ్డి కేంద్ర న్యాయ మంత్రి కిరణ్ రిజిజుని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఎపికి సంబంధించి అనేక న్యాయపరమైన అంశాలపై చర్చించారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను కేంద్రమంత్రికి అందించారు.

## శాసనమండలిలో ఎమ్మెల్సీల సంతాప తీర్మానం

**సచివాలయం, మార్చి15, ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఇద్దరు ఎమ్మెల్సీల మృతికి శాసన మండలిలో శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు ఆమోదం తెలిపి వారిని గుర్తు చేసుకునేందుకు సభ్యులకు అవకాశం కల్పించారు. టీడీపీకి చెందిన బచ్చుల అర్జునుడు, వైఎస్సార్సీకి చెందిన చల్లా భగీరథ రెడ్డిలు అకాల మృతి చెందడం సభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం 10వ శాసనసభా వివరాలను సభ్యులుగా వివరించి శాసనమండలి కార్యక్రమాలను గురువారానికి వాయిదావేశారు.

**బలహీనవర్గాలు పెద్ద దిక్కును కోల్పోయారు: విప్ వరప్రసాద్**

పార్టీపరంగా టిడిపిలో ఉన్నప్పటికీ బచ్చుల అర్జునుడు బలహీన వార్గల సమస్యలపై ముందుండే వారని ఆయన మృతి బలహీనవర్గాలకు తీరని లోటుగా ఎమ్మెల్సీ, విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. అదే విధంగా చల్లా భగీరథరెడ్డికి చాలా రాజకీయ భవిష్యత్తు ఉండేదని మరి ముఖ్యంగా వైఎస్సార్సీకి భగీరథరెడ్డి మరణం తీరని లోటు అని.. గొప్ప నాయకుడిని కోల్పోయామన్నారు.

## ఇంటర్ పరీక్ష రాస్తుండగా గర్భిణికి పురిటినొప్పులు

### ఆసుపత్రికి తరలించిన నిర్వాహకులు

**పార్వతీపురం, మార్చి 15, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షకు హాజరైన రెడ్డి దేవి అనే యువతికి పురిటి నొప్పులు వచ్చాయి. ఇది గమనించిన నిర్వాహకులు 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం పట్టణానికి చెందిన రెడ్డి దేవి అనే యువతి ఇంటర్ బైపీసీ చదివి వెటర్నరీలో శిక్షణ పొందింది. మళ్లీ దానికి సంబంధించిన కోర్సును అభ్యసిస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటర్ పరీక్ష రాస్తుండగా కడుపులో నొప్పి వచ్చింది.

పరీక్షా కేంద్రం నిర్వాహకులు యువతిని 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. దేవికి వైద్యపరీక్షలు నిర్వహించిన ఆస్పత్రి సూపరింటెండెంట్ వాగ్దేవి పురిటినొప్పులు ప్రారంభమైనట్లు నిర్ధారించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమనే నిబంధనతో విద్యార్థులు ఉరకలు పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు రాసేవారిలో పెళ్లి అయిన మహిళలు కూడా ఉన్నారు. అయితే ఓ మహిళ 9 నెలల గర్భిణి పరీక్షకు హాజరైంది. పరీక్షా సమయానికి అందరినీ లోపలికి పంపారు. అంతా హడావుడిగా లోపలికి వెళ్లారు. ప్రశ్నాపత్రం తీసుకుని ప్రశాంతంగా పరీక్ష రాస్తున్న సమయంలో అనుకోకుండా ఆమెకు పురిటినొప్పులు రావడం మొదలయ్యాయి.

**అప్రమత్తమైన కళాశాల సిబ్బంది..**

పురిటి నొప్పులు రావడంతో దేవిని 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రి నుంచి తిరిగి పరీక్ష రాసేందుకు కళాశాలకు వెళదామనుకుంది. కానీ సూపరింటెండెంట్ వాగ్దేవి పరీక్షలు నిర్వహించి పురిటినొప్పులు ప్రారంభమైనట్టు నిర్ధారించారు. తక్షణమే ఆమెను ఆసుపత్రిలో జాయిన్ చేయాలని చెప్పారు. ఆమెతో పాటు భర్త జనసేన నాయకుడు కరుణకూడా వెంటే ఉండగా వైద్య సిబ్బంది చెప్పినట్లు ఆమెను దగ్గరుండి ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో మహిళా పోలీసు, వైద్య సిబ్బంది ఉన్నారు. ప్రస్తుతానికి ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారె సంప్రదాయం

## ధార్మికతకు పెద్ద పీట

### చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు


నల్లగంగమ్మకు సారె అందిస్తున్న చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు

**శ్రీకాళహస్తి,మార్చి 15 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి దక్షిణ భారత దేశంలో ఎక్కడ ఉత్సవాలు జరిగినా సారె అందించే సరికొత్త సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టినట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పట్టణంలోని బహాదూరుపేట నల్లగంగమ్మ అలయం జరుగుతున్న గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి సారె అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచభూత లింగాలు వెలసిన దివ్యక్షేత్రాలకు శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచిసారెను అందించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. గతంలో కేవలం ఆలయ పాలనకే పరిమిత మైనదని తాము గత మార్చి 1న బాధ్యతలు చేపట్టిన తరువాత కొత్త సంప్రదాయాలకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో జరిగే మహోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి పట్టువస్త్రాలను, సారె అందించే సత్ సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టామన్నారు. అంతేకాక పంచభూత లింగాల్లో ఒక్క వాయులింగేశ్వరుడు మాత్రమే అంధ్ర దేశంలో ఉందని మిగిలిన నాలుగు లింగాలు తమిళనాడులో వెలసి ఉన్నాయన్నాయని గత ఏడాదిగా అక్కడ జరిగే ఉత్సవాలకు పట్టు వస్త్రాలను శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి అందించి ఈ దివ్యక్షేత్రం ప్రాశస్త్యంను ఇనుమడింపజేయటానికి తమ వంతు కృషి చేసామన్నారు.

**శక్తి ఆలయాలకూ సారె:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే కాకుండా తిరుపతి జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న జాతరలకు సారె అందించే సంస్కృతి సంప్రదాయాలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రముఖ శక్తి ఆలయాలకు సారె అందించటం వల్ల ధార్మికతను విస్తృపరచటానికి మార్గం సుగమం అయ్యిందన్నారు.తనకు ధార్మిక సేవను నిర్వహించేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందనీయులన్నారు. అంతేకాక తన ధార్మికతను గుర్తించి స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి పోరాడి తనకు చైర్మెన్‌గా పదవి అవకాశం కల్పించారన్నారు. ఆయనకు మంచిపేరు తీసుకురావటానికి రెండు శివరాత్రి బ్రహ్మోత్సవాలను నభూతో అన్నట్లు నిర్వహింపజేసామన్నారు.నల్లగంగమ్మ ఆలయంలో సారెను అందించి మూలవిరాట్టుకు అలంకరింపజేసామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, వేదపండితులు వశిష్టశర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, పసల సుమతి, రమాప్రభ, లక్ష్మీ, ఆలయాధికారులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ దాము,సుదర్శనం రెడ్డి,నాగరాజులు పాల్గొని సారెను నల్లగంగమ్మ కమిటి చైర్మెన్ కంఠా రమేష్‌కుఅందజేసారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు స్వర్ణమూర్తి, పూల కృష్ణమూర్తి,నక్కా రాజేంద్ర, కొట్టే అనిల్ నరేష్,కొట్టే సత్యనారాయణ, పత్తిమణి తదితరులు పాల్గొన్నారు.

16-3Pg4 :Layout 1 3/16/23 1:02 AM Page 1



వార్త

ప్రజాస్వామ్యం, సోషలిజం రెండూ మార్గాలే కానీ గమ్యాలు కావు.

-నెహ్రూ

# అధికార వికేంద్రీకరణే పరిష్కారం!


గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలోకూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, విధులు, ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు చేశారు. రాజ్యాంగాన్ని కూడా సవరణ చేశారు. కానీ అవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. నిధులు, విధులు అనేవి స్థానిక సంస్థలకు అప్పగించడంలో ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డుతున్నారనే చెప్పొచ్చు. వాస్తవంగా చూస్తే పంచాయతీరాజ్ వ్యవస్థకు తొలినాళ్లలో ఎన్నో అధికారాలు, నిధులు ఉండేవి. కానీ రానురాను ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారనే చెప్పొచ్చు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు అధికారంలో ఉన్న పెద్దలు పదేపదే చెప్పుకుంటున్నారు. ఎన్నోకమిటీలు వేశారు. ఆ కమిటీలు దేశవ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గూర్చి పటిష్టమైన సిఫారసు చేశారు. కానీ అవన్నీ అటకెక్కించారు. పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుపెట్టినవారే. తమ అధికారాలకు ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతస్థాయికి ఎదిగిన కొందరు నాయకులు కూడా పంచాయతీలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం బాధాకరం. పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉంది. చంద్రగుప్తుడికంటే ముందు గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ కూడా ఎంతో ప్రాధాన్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒకరూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒకప్రతిపత్తి కల్పించారు. స్వాతంత్య్రం తర్వాత మన నేతలు కూడా ఆ వైపు దృష్టిపెట్టారు. 1952లో మొదటి పంచవర్షప్రణాళికలో కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ప్రారంభించింది. దాదాపు వంద గ్రామాలను సుమారు లక్ష జనాభాతో యూనిట్‌గా ఏర్పాటుచేసి సామాజిక అభివృద్ధికార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంతకాలం జరిగిన తర్వాత ఇవి ఏమేరకు లక్ష్య సాధనలో ఉపయోగపడుతున్నాయి? ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు ఏమైనా మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు 1957లో బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని వేశారు. ఆ బృందం దేశంలోని అనేక ప్రాంతాలు పర్యటించి సమగ్రంగా పరిశీలించిన అనంతరం 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం, స్వేచ్ఛ, స్థానిక సంస్థలకు ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని తదితర స్పష్టమైన సూచనలుచేసింది. ఆ సూచనల మేరకే మొదట రాజస్థాన్, ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామ పంచాయతీల చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత ఎన్నో కమిటీలు అధ్యయనాలు, నివేదికలను అందించాయి. దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలన్న ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30 తేదీ నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలని కొత్త పదవులు సృష్టించారు. ఒకపక్క వార్డుమెంబర్లు, సర్పంచులు, మండల అధ్యక్షులుండగా వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో? అసలు వారు ఏమి చేయాలో ప్రజలకే కాదు వారికి కూడా రెండున్నర దశాబ్దాలు దాటిపోయినా తెలియకుండాపోయింది. ఇది ఓవర్లాపింగ్ అవుతుందని ఎంతమంది చెప్పినా ఆనాటిపాలకుల తలకెక్కలేదు. ఇక 73వ రాజ్యాంగసవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలు కేటాయించడానికి చేతులు రావడం లేదు. మరోకపక్క విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, వనరుల రక్షణసమితులు అంటూ పంచాయతీలకుసమాంతరంగా ఏర్పాటు చేసి సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా మార్చారు. రాజ్యాంగం ప్రకారం వారికి కేటాయించిన 29 శాఖలకు సంబంధించి విధులు, నిధులు అప్పగించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఇన్నేళ్లయినా ఇప్పటికీ అందులో సగం శాఖలకు సంబంధించి నిధులు, విధులు, అధికారాలు అప్పగించలేదనే చెప్పొచ్చు. అప్పగించిన వాటిలో కూడా చాలావరకు కాగితాలకే పరిమితమయ్యాయి. ఫలితంగా సర్పంచులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొని నిధులు కేటాయించలేకపోతున్నారు. నిధుల కొరత సర్పంచులను అడుగుముందుకు వేయలేకుండా చేస్తున్నది. తాము పుట్టిన, పెరిగిన గ్రామానికి ఎంతో చేయాలనే తపన, ఆరాటంతో సర్పంచుగా ఎన్నికై, అప్పులు చేసి అభివృద్ధిపనులు చేపట్టి బిల్లులురాక, వడ్డీతోసహా అప్పులు చెల్లించాలనే ఒత్తిడులు పెరిగి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయంటే ప్రజాస్వామ్యవాదులందరూ ఆలోచించాల్సిన తరుణమిది.

అసూయతో అలమటిస్తున్నప్పటికీ, అభినందించడం తప్ప మార్గాంతరం లేని పరిస్థితిని కల్పించడమే అసాధారణ ప్రతిభకు చిహ్నం.



రోష్ షోకాల్డ్

ప్రతి జీవరాశి తన ఆదాయానికి మించి జీవించాలన్న విశ్వవ్యాప్తమైన అంతర్గత తపనే ప్రగతికి మూలం.



శామ్యూల్ బట్లర్

## ప్రజావాక్కు



### వెకిలి వ్యాఖ్యలు తగదు!

రాష్ట్రమంత్రి దాడిశెట్టి రాజాగారు కాపులు, బీసిలు చంద్రబాబు పల్లకి మోయాలాలని వ్యాఖ్యానించడం సరికాదు. తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయపార్టీ. ఆ పార్టీ విధానాలు నచ్చిన వారు వారికి మద్దతు ఇస్తారు. అలాగే నచ్చనివారు వ్యతిరేకిస్తారు. ఇక్కడ పల్లకీలు మోయడం ఏమిటి? అంటే దాడిశెట్టి రాజా జగన్ మోహన్‌రెడ్డి పల్లకీ మోస్తున్నారా? తునిలో రాజాకి ఓట్లు వేసినవారు రాజాపల్లకి మోస్తున్నారా? ప్రజలకు చేసింది ఏమీ లేక, ఇలా చచ్చు, పుచ్చు వ్యాఖ్యలతో ప్రజల్లో మరింత అభాసుపాలవుతున్నారు. ప్రజలు తగిన సమయంలో తప్పక గుణపాఠం చెబుతారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిశోధనలకు విద్యార్థులు దూరం

ఉన్నత విద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ-పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్యక్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారత స్థాయిలో ఉన్నత విద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లంచేస్తుంది. పిహెచ్‌డి చేసినవారికి సరైనఉద్యోగ అవకాశాలు లేనందువల్ల ఈకోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ కోర్సు పూర్తి చేసిన వారు నిరాశలోఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పలు విశ్వవిద్యాలయాల్లో సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. ఒకప్పుడు పిహెచ్‌డి సాధించడం గొప్ప గౌరవంగా భావించేవారు. ఇప్పుడు గౌరవంతోపాటు ఉపాధి కూడా ముఖ్యమైన భావనలో యువత ఉండటం వల్ల పరిశోధన చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం లేదు. ఈ విషయంలో యువతకు దిశానిర్దేశం చేసి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు నిపుణులు కృషిచేయాలి.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. అయితే ధరలు ఇలామండిపోవడానికి గత ప్రభుత్వాలతీరే కారణమని ప్రధానినరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని, ఇప్పుడుదేశంలోని మధ్యతరగతి ప్రజలుభారం మోయాల్సి వస్తోందని ఆయన అన్నారు. మరి ఆర్థిక పరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

### తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును కోరుతూ ఎన్నో ఏళ్లుగా తమతమ వ్యాపారాలను, కుటుంబాలను పక్కన పెట్టి అనేక ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించి అక్రమ కేసులు, బైండోవర్స్ అయిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జార్ఖండ్‌రాష్ట్ర ఏర్పాటుకోసం ఉద్యమించిన ఉద్యమకారులను జార్ఖండ్‌ప్రభుత్వం గుర్తించిసముచిత స్థానం కల్పించిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం కూడా అలాగే గుర్తించి ఉద్యమ కారులకు సముచిత స్థానం కల్పించాలి.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### వారసత్వం లేనిదెక్కడ?

తమతండ్రుల ద్వారా పరిచయమైన హీరోలు సినిమా రంగంలో చాలామంది ఉన్నారు. ఆ రకంగా వచ్చిన హీరోలు తెలుగు సినిమా రంగంలో నిన్నమొన్నటి వరకు నటించారు. ఇప్పటికి అడపాదడప నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉన్నారు. అలానే రాజకీయ రంగంలో నెహ్రూ కుటుంబానికి చెందిన వారుదేశాన్ని చాలా సంవత్సరాల పాటు పాలించారు. ఇప్పటికి కూడా నెహ్రూ కుటుంబానికి చెందిన వారు రాజకీయాలలో ఉన్నారు. వారిలానే ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో కెటిఆర్, జగన్, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌లు మరికొన్ని రాష్ట్రాలలో ఇలాంటి వారు ఉన్నారు. అయితే వీరంతా తండ్రుల ద్వారా ఆయా రంగాలకు పరిచయమయ్యారు. కాని మంచి పేరు సంపాదించుకున్నది ప్రజల అభిమానాన్ని చూరగొన్నది మాత్రం తమ ప్రతిభ సమర్థతలతోనే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అంబులెన్సుల నిర్వహణ లోపభూయిష్టం!

రాష్ట్రంలో 108 అంబులెన్స్ సేవలు నానాటికీ తీసికట్టుగా ఉంటున్నాయి. వాహనాలు మరమ్మతులకు నోచుకోక, నిర్వహణ సరిగా లేక మూలన పడుతున్నాయి. ప్రమాదాలకు లోనైనవారు వాహనాలు సమయానికి రాక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అంబులెన్స్ సిబ్బందికి వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వని దుస్థితి నెలకొంది. పాలకుల ప్రచారఆర్భాటంతప్పితే క్షేత్రస్థాయిలో సేవలుపూర్తిగా క్షీణించాయి. అసమర్థ, అవగాహనారాహిత్య పాలనతో ప్రజలు తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలను ప్రభుత్వాలు కల్పించినప్పుడే ప్రభుత్వాలపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రోడ్డు ప్రమాదాలకు కారకులెవరు?

**ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గడం లేదు. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల బతుకులు గాల్లో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారులు గల పరిసర ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రమాదాల నివారణ కోసం జాతీయ, రాష్ట్ర రహదారులపై రోడ్ సేఫ్టీ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసింది. అంతేకాకుండా లేజర్ గన్స్, స్పీడ్ గన్స్, బ్రీత్ ఎనలైజర్, ఫస్ట్ ఎయిడ్ వైద్యం సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. రోడ్డు భద్రతలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ నిత్యం వాహన తనిఖీలను చేస్తూ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నది. ఇలా చేయడం వల్ల గతం కంటే ప్రమాదాలను కొంతవరకు నివారించగలిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వమే కాకుండా వాహనదారులు ఎవరికి వారే స్వచ్ఛందంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవు.**

మోటె చిరంజీవి

అతివేగం హానికరం. భద్రతా నియమాలు పాటించు భరోసాగా జీవించు. ఏంటి కొటేషన్లు చెబుతున్నారు అనుకుంటున్నారా? రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ మాట చెప్పవలసి వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా యేటా రహదారి ప్రమాదాల్లో 13 లక్షలమంది చనిపోతుంటే, అయిదు కోట్లమంది క్షతగాత్రులవుతున్నారు. ప్రతి మూడు నిమిషాలకో మరణం జరుగుతోంది. ప్రపంచంలో అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరిగే దేశం మనదే. ప్రగతి భాగ్యరేఖలైన రహదారులు ప్రతిరోజూ నెత్తురోడ్డుతున్న దేశం మనది. దేశీయ రహదారుల పొడవు 47లక్షల కిలోమీటర్లు. 27 శాతానికిపైగా రోడ్డు ప్రమాదాలు నేషనల్‌హైవేల మీదనే నమోదవుతున్నాయి. రోజుకు పాతికమంది పెద్దనిమిదేళ్లలోపు పిల్లలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న దేశం మనది. రహదారి ప్రమాదాలు, రహదారి మీద సంభవించే ప్రమాదాలను రహదారి ప్రమాదాలు అంటారు. రహదారి ప్రమాదాలలో సాధారణంగా వాహనాలు ఒక దానికొకటిగాని, లేదా రహదారి మీద నడిచే పాదాచారుల్ని లేదా జంతువుల్ని ఢీకొట్టడం ద్వారా జరుగుతున్నాయి. రహదారి ప్రమాదాల వలన రహదారి మీద ప్రయాణించే ప్రయాణికులకు, జంతువులకు గాయాలు, కొన్ని సందర్భాలలో మరణాలు సంభవిస్తాయి. వాహనాలకు నష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయి. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడటం, హెల్మెట్ ధరించకపోవడం, సైలెన్సర్లు తీసేసి భారీ శబ్దంతో హారన్‌లు మోగించుకుంటూ ఆకతాయిల్లాగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ పోలీసులతో తగాదాకు దిగడం అలవాటైపోయింది. రహదార్లు బాగుండవు. సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా పనిచేయదు. పాదచారులకు కేటాయించిన ఫుట్‌పాత్ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రమాదాలకు గురవుతున్నారు. కేంద్ర రోడ్డురవాణా, రహదారుల మంత్రిత్వశాఖ ప్రతీ సంవత్సరం దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాలకు సంబంధించి ఒక నివేదికని విడుదల చేస్తుంది. లేటెస్ట్ ఆక్సిడెంట్స్ ఇన్ ఇండియా 2019 రిపోర్టు ప్రకారం 2019 సంవత్సరంలో దేశం మొత్తంలో 4,49,002 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. గత పది సంవత్సరాలతో పోల్చుకుంటే 2019లోనే ఈ సంఖ్య తక్కువగా ఉంది. 2019లో 63 శాతం నుంచి 73 శాతం రోడ్డు ప్రమాదాలకు, అలాగే 62 శాతం నుంచి 70 శాతం రోడ్డు ప్రమాదాల మరణాలకు అతివేగం కారణం. 2020-2023 మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాల మరణాల రేటు గతం కంటే మూడు శాతం నుండి ఐదు శాతం ఎక్కువ పెరిగింది. మద్యంసేవించి వాహనాలు నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, రెడ్‌లైట్ బ్రేక్ చేయడం, డ్రైవింగ్ చేస్తున్న సమయంలో మొబైల్ వినియోగం, మొదలైన ఇతర కారణాలు కూడా రోడ్ ఆక్సిడెంట్లకి దారి తీస్తున్నాయి. చాలా ప్రమాదాలు ర్యాష్ డ్రైవింగ్, మితిమీరిన వేగం వల్ల జరుగుతున్నాయి. పెరుగుతున్న జనాభా, వలసల కారణంగా నగరాల్లోని రోడ్లన్నీ వాహనాలతో దట్టంగా మారుతున్నాయి. ఇరుకైన రోడ్లు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల సమస్యపై ప్రభుత్వం తక్షణమే వ్యవహరిస్తుంది. అయినప్పటికీ టోల్ పెరుగుతూనే ఉంది. చాలా సందర్భాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వ్యక్తులే రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇరవై ఒకటవ శతాబ్దం ప్రారంభం నుండి భారతదేశంలో రోడ్లు సరిగా వేయబడ్డాయి. హైవేలు, ప్రధాన రహదారులు మంచి నాణ్యతతో



ప్రమాదాలు సంభవించే అవకాశాలు నివారిస్తాయి. అయితే అసాధారణమైన సందర్భాల్లో, ఇతర వైఫల్యాల కారణంగా వాహనాలు మీడియన్‌లు లేదా డివైడర్‌లను ఢీకొట్టి ప్రాణాపాయంకలిగిస్తాయి. రోడ్డు ప్రమాదాల జరగడానికి మద్యం తాగి వాహనాలు నడపడం మరో కారణం. ఈ బాధ్యతారహిత పౌరులు ప్రమాదాలకు కారణం కావడమే కాదు అదే సమయంలో వారు దాని బారినపడుతున్నారు. అనుభవం లేని వాహనాలు నడిపేవారు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇవి కాకుండా మనదేశంలో జరుగుతున్న మొత్తం ప్రమాదాల్లో దాదాపుయాభైశాతం ర్యాష్ డ్రైవింగ్ వల్లనే జరుగుతున్నాయి. ఓవర్ స్పీడ్‌వేగం పరిమితులు దాటి వెళ్లడం ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం. రోడ్డు ప్రమాదాల్లో 70 శాతానికిపైగా మితిమీరిన వేగం వల్లే జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల వల్ల 65శాతం మరణాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. రోడ్డు ప్రమాదాల మరణాలలో ఆరు శాతానికిపైగా క్రమశిక్షణారాహిత్యం కారణంగానే సంభవిస్తున్నాయి. డ్రైవర్ తన వాహనాన్ని తన సొంత లేన్‌లో ఉంచడం విఫలమైతే వారు ఇతర వాహనాలను ఢీకొట్టే ప్రమాదం ఉంది. జంపింగ్ రెడ్‌లైట్లు, ట్రాఫిక్ లైట్లు ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగ్గా నడిపించడంలో, ప్రమాదాలను నివారించడంలో సహాయ పడతాయి. కొంతమంది డ్రైవర్లు, సమయం లేదా ఇంధనాన్ని ఆదా చేసేందుకు, ట్రాఫిక్ లైట్ ఎరువు రంగులో ఉన్నప్పటికీ, వారి, ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టి డ్రైవ్ చేస్తూనే ఉన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు మరో ప్రధాన కారణం. డ్రైవింగ్‌కు చాలా ఏకాగ్రత, శీఘ్ర ప్రతిచర్యలు అవసరం. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మన ఇంద్రియాలు, అభిజ్ఞా సామర్థ్యాలు మొద్దుబారిపోతాయి. ప్రాణాంతకమైన కారు ప్రమాదాలు జీవితకాల వైకల్యాలకు కారణమవుతాయి. మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేస్తారు. దీనివల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఏదైనా ఇతర కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. ఫోన్‌లో మాట్లాడడం వల్ల ప్రమాదాలు జరగడం ఖాయం. యేడాదికి 1,50,000 మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, రానున్న రోజుల్లో మరణాలను తగ్గిస్తామని బ్రెజిలియా కన్వెన్షన్ తీర్మానంపై భారత ప్రభుత్వం సంతకం చేసింది. మరణాలను తగ్గించడానికే ఎం.వియాక్ట్-1988 సవరణ బిల్లును ముందుకు తెచ్చామని చెప్తున్న కేంద్రప్రభుత్వం రోడ్డు భద్రతకు సంబంధించి ఏ ఒక్క చాప్టర్‌ను అందులో చేర్చలేదు. వ్యక్తిగత వాహనాల సంఖ్యతగ్గించడానికి ప్రధానంగా ప్రజా రవాణా సంస్థను అభివృద్ధిచేయాలి. నిర్దిష్ట సమయాలలో ప్రజా రవాణా వాహనాలను మాత్రమే అనుమతించాలి. రోడ్ల సామర్థ్యానికి తగినట్లుగానే వాహనాలను నియంత్రించాలి. హైవేలన్నింటిలో రోడ్ల విభజన అమలు చేయాలి. యూటర్న్‌లు, లింక్ రోడ్స్ వద్ద బోర్డులు, ఇండికేటర్లు ఏర్పాటు చేయాలి. డ్రైవర్లకు ఒత్తిడి తగ్గించడానికి అధిక పనిగంటల నుండి నియంత్రణ ఉండాలి. హైవేలలో ప్రతి వంద కిలోమీటర్లు హోటళ్లు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలి. రోడ్డు భద్రతా ప్రాధాన్యత, ట్రాఫిక్ రూల్స్‌ను ఐదవ తరగతి నుంచి పాఠ్యాంశంగా చేర్చాలి. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గడం లేదు. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల బతుకులు గాల్లో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారులు గల పరిసర ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రమాదాల నివారణ కోసం జాతీయ, రాష్ట్ర రహదారులపై రోడ్ సేఫ్టీ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసింది. అంతేకాకుండా లేజర్ గన్స్, స్పీడ్ గన్స్, బ్రీత్ ఎనలైజర్, ఫస్ట్ ఎయిడ్ వైద్యం సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. రోడ్డు భద్రతలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ నిత్యం వాహన తనిఖీలను చేస్తూ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నది. ఇలా చేయడం వల్ల గతం కంటే ప్రమాదాలను కొంతవరకు నివారించగలిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వమే కాకుండా వాహనదారులు ఎవరికి వారే స్వచ్ఛందంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవు. ●

# నిర్బంధ శిబిరాలుగా మారుతున్న విద్యాలయాలు!

ఐ.పి.రావు

తల్లిదండ్రులు తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించే నిమిత్తం ముక్కుపచ్చలారని వయసులోనే అనగా నిండా మూడు సంవత్సరాల వయస్సు నిండకుండానే ప్రైవేట్ పాఠశాలల్లో చేరిపిస్తూ, రెండు ఇంగ్లీష్ మాటలు, నాలుగు రైమ్స్ చెబుతుంటే మురిసిపోతూ వేలు, లక్షల రూపాయలు కడుతూ చాలా మంది తమ జీవితాలను గడుపుతున్నారు. అమ్మనాన్నల ప్రేమ, అనురాగానికి చిన్నతనం నుంచే దూరం అవుతూ, బాల్యం నుంచే మార్కులు, గ్రేడులే లక్ష్యంగా జీవిత ప్రయాణం కొనసాగుతోంది. ఇక ఉన్నత విద్య, ఇంటర్మీడియేట్ విద్య వచ్చే నాటికి రోజుల్లో దాదాపు పెద్దనిమిది గంటలపాటు రెగ్యులర్ సిలబస్‌తోపాటు, రకరకాల ప్రత్యేక పరీక్షలు పేరుతో ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తారు. విద్యార్థుల మధ్య పోటీ మొదలవుతుంది. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది. అదే సమయంలో ఉపాధ్యాయుల ఒత్తిడి పెరుగుతుంది. మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చదువు అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. అనగా ఒక వ్యక్తి శారీరక మానసిక ఆరోగ్యం మీద, పరిసరాల మీద ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో అభ్యసనా ప్రక్రియలపై ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి. ఈ విషయాలు అందరు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గ్రహించాలి. ప్రస్తుతం చదువులు అన్ని మార్కులు, గ్రేడులే లక్ష్యంగా చేసుకుని సాగుతున్నాయి. దీనికోసమే చాలా మంది. పేద, మధ్యతరగతి ప్రజలు తమ ఆస్తులను సైతం అమ్ముకుని తమ పిల్లలను చదివిస్తున్నారు. ఈ పరిస్థితిని మంచి లాభసాటి వ్యాపారంగా ప్రైవేట్ విద్యాసంస్థలు సొమ్ము చేసుకుంటున్నారు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలకు విరుద్ధంగా అనేక నూతన బ్రాంచ్‌లు, చిన్నచిన్న ఇరుకు గదుల్లో, నగరాలు, పట్టణాలు నడిబొడ్డున నెలకొల్పుతున్నారు. ఆటస్థలాలు లేని ప్రైవేట్ విద్యాసంస్థలు ఎన్నో కనబడుతుంటాయి. ఏ ప్రభుత్వాలు వచ్చినా, ఇటువంటి ప్రమాణాలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై సరైన చర్యలు తీసుకోవడం లేదు. అదే సమయంలో హాస్టల్లో చేరిపించడం వల్ల విద్యార్థి ఆరోగ్య పరిస్థితిపై దృష్టి సారించకుండా, విశ్రాంతి లేకుండా రోజంతా చదివించే పరిస్థితి నెలకొంది. ఇదే ప్రస్తుతం అత్యంత ప్రమాదకరమైనదిగా మారుతుంది. నిర్బంధంగా చదివించే పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసం ఆనందం లేకపోవడం వల్ల తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారు. పోటీలు, ర్యాంకులు సాధన మధ్యే కొన్ని బాల్యజీవితాలు దుర్భరం అవుతున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువులు, కేవలం డబ్బు సంపాదించడం కోసమే అన్న ధోరణి నుంచి బయటపడాలి. ర్యాంకులు, గ్రేడ్‌లు అనే భావన నుంచి బయటపడాలి. ప్యాకేజీలు చూసి మురిసిపోతున్నారు. ఇది ఏమాత్రం శ్రేయోస్కరం కాదు. ప్రైవేట్ విద్యాసంస్థలు, హాస్టల్ నిర్వహణపై తరచూ తనిఖీ చేయాలి. అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితిపై దృష్టి సారించాలి. ప్రభుత్వనిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? లేవా? అని సరిచూడాలి.



పాఠశాలలు, కళాశాలలు పనిగంటలు, పని దినాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అధికారులు కూడా నూతన ప్రైవేట్ విద్యాసంస్థలు మంజూరు చేసే సమయంలో తూ.చ తప్పకుండా నిబంధనలు పాటిస్తూ, అనుమతులు మంజూరు చేయాలి. విద్యావైద్య అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు, జిల్లాశాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలి. దేశ భవిష్యత్తుకు యువతే ఆధారం. అటువంటి యువత విద్యాసంస్థల నుంచే ఉద్భవిస్తారు. కావున విద్యాలయాలు వికాసం కోసం పాటుపడేవిగా ఉండాలి కానీ విద్యార్థులకు నిర్బంధ నిలయాలుగా, జైళ్లగా ఉండరాదు. ఆత్మహత్యలకు నిలయాలుగా ప్రైవేట్ విద్యాసంస్థలు మారడం అత్యంత బాధాకరమైన విషయం. ఇదే సమయంలో ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా తనిఖీలు నిర్వహించాలి. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ఉండాలంటే విద్యాసంస్థలు యాజమాన్యాలు కూడా తగిన నిర్ణయాలు తీసుకోవాలి. ప్రభుత్వాలు, అధికారులు సరైన చర్యలు చేపట్టాలి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువులు, భవిష్యత్తుపై అత్యాశకు పోకుండా, వారి సామర్థ్యాన్ని బట్టి భవిష్యత్తు తీర్చిదిద్దుకునే అవకాశం కల్పించాలి. అప్పుడు మాత్రమే ఈ ఆత్మహత్యలు ఆగుతాయి అని గ్రహించాలి. విద్యార్థుల్లో కూడా ర్యాగింగ్ వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలి. సరైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. కొంతమంది రాజకీయ నాయకుల ఆధ్వర్యంలోనే కొన్ని పేరుపొందిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండటం వలన సరైన అజమాయిషీ చేయడానికి వీలులేని పరిస్థితులు ఉండటం గమనార్హం. ఏది ఏమైనా ప్రభుత్వాలు, అధికారులు విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని రకాల విద్యాసంస్థలను తరచూ తనిఖీలు నిర్వహించాలి. లోటుపాట్లు సరిచేయాలి. భవిష్యత్తులో భారత్ పట్టుకొమ్మలు మన విద్యార్థులే అని గ్రహించాలి. ●

# భాషతోనే మానవ మనుగడ వికాసం

బి.లలితానంద ప్రసాద్

మానవ పరిణామక్రమంలో భాషల ఆవిర్భావం, పురోగతి, వికాసంలో మనిషి సమగ్ర అభివృద్ధిలో ఇతోధికంగా దోహదపడ్డాయి. భావ పంపిణీ, మార్పిడి, వినియోగంలో భాషారహిత మానవ మనుగడ దుస్సాధ్యం. ప్రాణులన్నింటిలో మనిషి తన ప్రత్యేకతను, విశిష్ట ఆధిక్యతను ప్రదర్శించడంలో భాషదే కీలకస్థానం. మనిషి తన నిరంతర జిజ్ఞాసతో తన జీవనం అర్థవంత, ఆనందకర, ప్రయోజన, ప్రగతిశీలకై సృష్టించుకున్న కళలు, తత్వం, శాస్త్రం లాంటివన్నీ భాషా సమ్మిశ్రయాలే. అందువల్లనే ఆయా ప్రాంతాలలో, కాలాల్లో సంస్కృతుల్లో భాష అంతర్భాగం. విశ్వవ్యాప్తంగా భాష రెండు రకాలు. ఒకటి మౌఖికం. రెండోది లిఖితం. అలాగే మరో రెండు విభాగాలు. ఒకటి స్వభాష, మరొకటి పరభాష. స్వభాష మాతృభాష లేక అమ్మభాష. ఎవరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా ఈ మాతృభాష సరైనది. సమంకాగలిగింది లేదు. ఉండదు. మాతృమూర్తి, మాతృదేశంలో అనుసంధించబడి ఉండడం వలన ఎవరి మాతృమూర్తి భూమివారికి ఎంత ఉన్నా వారికి వారి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం అంత గొప్పది. మాతృభాష అటువంటిది. అది హృదయభాష. మాతృభాష ప్రతి ఒక్కరికి పుట్టక ముందు నుండే అబ్బుతుంది. తల్లి గర్భంలో ఉన్నప్పుడు తల్లి రక్తం, శ్వాసతోపాటు ఆ అమ్మ అమృతమయ భాషను అంతర్లీనంగా వించుకుంటాడు బిడ్డ. అంతర్లీన అమృతపు అంతర్జ్యోతిలో వెలుగులు ఎన్నడూ మృతం కావు. కాబట్టి ఏ బిడ్డ అయినా పసిప్రాయంలో మాతృభాష వాడకంలో ఎలాంటిప్రయాస లేకుండానే అలవోకగా మాట్లాడగలుగుతారు. జన్మతోపాటు తల్లి బిడ్డకు ఇచ్చే దివ్యవరప్రసాదం మాతృభాష. తల్లి స్తన్యం గ్రోలి పెరిగే ప్రతిబిడ్డ తల్లిభాషను అనుదినం గ్రోలుతుంటాడు. అందుకే అమృతతుల్యమైన మాతృభాష తల్లిపాల వంటిది. దీనికి మరేదీ సాటిరావు. పోటీపడి లేవు. ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో మాతృభాష వాడుక భాషగా తన ప్రత్యేకతను, ప్రాధాన్యతను ఎంతగానో ఎల్లప్పుడూ నిరూపించుకుంటుంది. దీని వాడుకకు ఎలాంటి శిక్షణలు, నైపుణ్యాలో అవసరం లేదు. కుటుంబ, పరిసరాల ప్రభావంతో అతి సునాయసంగా లేత ప్రాయంలోనే అబ్బుతుంది. కడవరకూ కొనసాగుతుంది. అన్ని కాలాల్లో అన్ని ప్రాంతాల్లోని సంస్కృతిలో మాతృభాష శిఖర ప్రాయంగా ఉంటుంది. ఆ సంస్కృతిని ఉద్దీపనంగా గావిస్తుంది. తనదైన ప్రత్యేక ప్రభావం కలిగి ఉంటుంది. ఆయా రూపాల్లో ఇంతటి కీలక స్థానంలో ఉండటం వల్లనే దేశీయ సంస్కృతిని విధ్వంసం చేయు ప్రక్రియలో మాతృభాషపై దాడికి అన్యులు పూనుకుంటారు. ప్రలోభపెడతారు. స్వదేశీయులు అప్రమత్తతో కాపాడుకొనకపోతే భాషా సంస్కృతులు అంతరించే ప్రమాదం ఎప్పుడూ పొంచి ఉంటుంది. మాతృభాషలో మధురిమల సరిగమలు అన్యభాషల్లో ఆస్వాదనకు ఆస్కారం తక్కువ. మాతృభాష వ్యక్తి శరీరంలో అణువణువునా నిండి ఉండడంతో దానికి సంబంధించిన ప్రతి అక్షరం తనివితీరా ప్రతికణమూ కమ్మగా కౌగిలించుకుని కలుకుతుంది. ప్రతిభాషా తనకే సొంతమైన నుడికారం, పలుకుబడులు, సొగసులు, వగైరాలు మన సామెతలు. పొడుపు కథలు, మాండలికాలు లాంటివి సొంత వ్యక్తిత్వాన్ని విశిష్టతను ప్రకటిస్తాయి. నిలబెడతాయి. తన స్వీయ ఔన్నత్యాన్ని ఎలుగెత్తి చాటుతాయి. ఉదాహరణకు మన జానపదాలు, నిజానికి అవి జనపదాలు. జ్ఞానపదాలు. అంతా మౌఖికం. తరం తర్వాత తరానికి నిరంతరంగా వీటి విన్యాస, విఖ్యాత విశేష, అశేష సొగసులు పరభాషలో ఎంత పాకులాడినా పట్టుబడవు. పరభాషా ప్రవీణులకవి కృత్రిమంగా ఉండొచ్చు. సహజసిద్ధంగా మాత్రం ఉండవు. మాతృభాషా పరిరక్షణ అంటే తప్పనిసరిగా జానపద సాహిత్యపరిరక్షణ, పోషణ, ప్రచారం కూడా. సృష్టిలో మనిషికి ప్రత్యేకమైనవి ఆలోచన, అనుభూతి, అభివ్యక్తులు. వీటి సమ్మిశ్రమంలో ఉన్న ప్రతి వ్యక్తి ఓ భావోద్వేగాల పుట్ట. ప్రతి సందర్భంలో సంఘటనలు, సన్నివేశాలు, స్పందనలు ప్రతి స్పందనలలో ఈ భావోద్వేగాలు పలుసార్లు అసంకల్పితంగా, అనూహ్యంగా బయటపడతాయి. వీరికి సరైన వాహిక మాతృభాషే. అప్పుడే అవి అత్యంత స్పష్టంగా, స్వచ్ఛంగా, స్వేచ్ఛగా, సహజాతి సహజంగా సముత్తమంగా, యధేచ్ఛగా నిండుగా, నిర్మలంగా, మనిషి మాట ఉంటుంది. వ్యక్తి అంటేనే వ్యక్తం చేయగలవాడు. అలాంటి అభివ్యక్తి పరిపూర్ణంగా పరిపుష్టంగా జరగాలంటే అందుకు అమృతం లాంటి అమ్మభాషా లేక మాతృభాష మమకార వినియోగం తప్పనిసరి. అది వ్యక్తికి విషయానికి స్వీకర్తకు సమగ్ర జీవజీవాలను ఇస్తుంది. కర్తవ్యదిశగా పురిగొల్పుతుంది. సమస్త సమాచార వ్యవస్థలో ముఖ్యమైన చదవటం, రాయడం, వినటం, చెప్పడం లాంటివి అద్భుతంగా చేయొచ్చు. సృజనలలో, స్వభావంలో, వృత్తిలో, ప్రవృత్తిలో సర్వత్రా సుహృద్భావ వాతావరణం ప్రోది చేయొచ్చు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సాంకేతిక పాలనాపర న్యాయ, విద్య, వైద్యవ్యవస్థలలో ఎంతగా మాతృభాష, మమకారంతో వినియోగం పెరిగితే అంతగా ఆయా రంగాలు పూర్తిసామర్థ్యాన్ని నిజాయితీగా నిరూపించుకునే అవకాశం ఉంటుంది. వ్యవస్థ లకు, వ్యక్తులకు మధ్య గల అడ్డుగోడలు తొలగించగలవు. సమస్త మానవ, సామాజిక కుటుంబ, వ్యక్తిగత, వృత్తిపర సంబంధాల పరిపుష్టికి మాతృభాష వినియోగం అన్నివిధాల తప్పనిసరిచేయాలి. అందుకు సంబంధిత అధికారులు తగు సత్వర చర్యలు గైకొనాలి. మాతృభాష విద్యార్థులకు అన్నింటా ప్రాధాన్యతనివ్వాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. మానవ మనుగడ వికాసానికి మొక్కుబడిగా కాక నిండు మనసుతో మమకారంతో మాతృభాష వినియోగం తప్పనిసరి చేయాలి. ●



## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి న్యూఢిల్లీలో భూమి కేటాయించండి

కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరీని కోరిన వైకాపా ఎంపీలు



7లో



భారత రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్న విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ (విశాఖపట్నం, ప్రభాతవార్త)



యూనియన్ లా మినిస్టర్ కిరణ్‌రిజిజును ఢిల్లీ క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఏపీకి సంబంధించి పలు విషయాలను చర్చించిన రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# పిట్ట కొంచెం కూత ఘనం అన్న చందంగా మంత్రి అమర్నాథ్

**-ప్రశంసల వెల్లువతో ముంచెత్తిన సీఎం జగన్మోహన్‌రెడ్డి -పెట్టుబడుల సదస్సు భారీగా విజయవంతం**

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

విశాఖలో రెండు రోజుల పాటు నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు ఊహించిన దానికన్నా భారీ విజయాన్ని అందించడానికి అహర్నిశలు కష్టపడి విజయవంతం చేసిన రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రశంసలతో ముంచెత్తారు. సబ్జెక్టు మీద పట్టును సంపాదించి చాలా అనర్గళంగా మాట్లాడి తన సత్తాను చాటుకున్న అమర్నాథ్. ప్రతిపక్షాలు విమర్శలకు ధీటుగా తనదైన శైలీలో సమాధానాలివ్వడంలో అమర్ దిట్టగా మారారు. ఆయన మాట్లాడుతూ వుంటే ప్రతిపక్షాలకు మతిపోయింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మాట రాకుండా వుండాలన్న ఉద్దేశ్యంతో మంత్రి అమర్నాథ్ ఈ సదస్సును సవాల్‌గా తీసుకున్నారు. వైసీపీ పార్టీ ప్రారంభం నుంచి పార్టీ అంటే విపరీతమైన అభిమానంతో ఎవరు ఏ విధంగా స్పందించిన వాళ్లకు కౌంటర్ వేయడంలో అమర్



ముందుంటారు. ఆయన మాట్లాడుతుంటే ప్రతిపక్షాలు నోరు వెళ్ల బెట్టాల్సిందే. మొన్న జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తగా పేరుగాంచిన ముఖేష్‌అంబానీ, కరణ్ ఆదానీతో పాటు బడా పారిశ్రామిక వేత్తలు రావడం రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు, ఉన్న అవకాశాలు స్వయంగా వ్యాపారవేత్తలే వివరించడంతో పలు దేశాలు విశాఖ సదస్సును ఆకర్షించడం జరిగింది. ఈ విషయంలో ముందుగానే రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అందరికీ వివరించారు. మా ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వం అని మాటలతోను అంకెల గారిడీతోను ఈ సమ్మిట్ వుండదని వివరించారు. అమర్నాథ్ కనీస పెట్టుబడులు రూ. 2లక్షల కోట్లుగా అంచనా వేస్తున్నామని ఆ తరువాత దేవుడు దయ ఉంటే మరిన్ని పెట్టుబడులు రావచ్చని పలు సందర్భాలలో ప్రకటిస్తూ వచ్చారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కి రాష్ట్ర సీఎం బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని పేర్కొన్నారు. ఈ సమ్మిట్ పూర్తిస్థాయిలో విజయవంతం కావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మిగతా 7లో

## ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)


విశాఖ నగరంలో నేడు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం జంక్షన్ పరిసర ప్రాంతంలో వాహనములు అధికంగా వుండే అవకాశం ఉన్నందున పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు జారీ చేశారు. కౌంటింగ్‌కి వచ్చే సిబ్బంది వారి వాహనములను బుల్లయ్య కాలేజీ నార్త్ గేటు (రేసపునివానిపాలెం) గుండా వెళ్లి వారికీ కేటాయించిన పార్కింగ్ స్థలంలో వెహికల్ పార్క్ చేయవలెను. ముఖ్యంగా టూ వీలర్స్ బుల్లయ్య కాలేజీ బాస్కెట్ బాల్ గ్రౌండ్ వద్ద పార్క్ చేయవలెను. స్వర్ణభారతి జంక్షన్ వద్ద రద్దీ దృష్ట్యా బుల్లయ్య కాలేజీ జంక్షన్ నుండి స్వర్ణభారతి జంక్షన్ వరకు సాధారణ వాహనములు అనుమతించబడవు. అలాంటి వాళ్ళు రామ టాకీస్ జంక్షన్ గుండా ప్రయాణించవలెను. మద్దిలపాలెం జంక్షన్ నుండి రామటాకీస్ జంక్షన్ వరకు రద్దీ ఎక్కవగా వుండు అవకాశం ఉన్నందున అత్యవసర వాహనములు ప్రత్యమయం మార్గాలు ద్వారా ప్రయాణించవలెను. ఇంటర్మీడియట్ పరీక్షలకు వచ్చే విద్యార్థులు సత్యం జంక్షన్ గుండా వచ్చి బుల్లయ్య కాలేజీ మెయిన్ గేటు వద్దకు చేరుకోవలెను. స్వర్ణభారతి స్టేడియం చుట్టూపక్కల ఎటువంటి వాహనం నిలుపరాదు. రామటాకీస్ నుంచి మద్దిలపాలెం వైపు నుంచి రామటాకీస్ వెళ్లవల్సిన వాహనాలు సత్యం జంక్షన్ మీదుగా ప్రయాణించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ అవసరం లేదు

**ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

స్కిల్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌ను రూపొందించే ప్రతిపాదనేదీ ప్రభుత్వం వద్ద లేదని కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రికి రాత పూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. నైపుణ్యలోపాలపై పేరెన్నికగన్న సంస్థలు చేపట్టిన అధ్యయనాల ద్వారా పలు రంగాలలో నైపుణ్యలోపాలపై పేరెన్నికగన్న సంస్థలు చేపట్టిన అధ్యయనాల ద్వారా పలు రంగాలలో నైపుణ్యాభివృద్ధి అవసరాలు, నైపుణ్య లోపాలకు సంబంధించిన సమగ్ర సమాచారం తమకు అందిందని చెప్పారు. ఈ సమాచారం ఆధారంగా ఎక్కడెక్కడ నైపుణ్య అవసరాలు, అవకాశాలు ఉన్నాయో అర్థం చేసుకునే వీలు కలిగింది అన్నారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీలు జిల్లాస్థాయిలో స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రణాళికలను రూపొందించి తద్వారా కింద స్థాయిలో డిసెంట్రలైజ్డ్ ప్లానింగ్ ఇంప్లిమేంటేషన్ ప్రక్రియను ప్రోత్సహించే వీలు కలుగుతుందని అన్నారు. డిఎస్‌డిపి (డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ప్లాన్స్) ద్వారా ఏఏ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయో నైపుణ్యాలకు



డిమాండ్ ఎక్కడ ఉన్నదీ గుర్తించవచ్చని మంత్రి తెలిపారు. ఉమ్మడి నిబంధనలు, నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేంవర్క్ అలము పరచడం స్కిల్ ఇండియా పోర్టల్‌లో డేటా విలీనం చేయడం ద్వారా వివిధ రంగాలలో గుర్తించిన నైపుణ్య లోపాలను పూరించడం కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వేర్వేరు కార్యక్రమాలు మిగతా7లో

## మేక మాంసం తిని 9మంది గిరిజనులకు అస్వస్థత

**అదే గ్రామంలో మరో చిన్నారి మృతి**

అరకులోయ, మార్చి 15 ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని గన్నెల పంచాయితీ తడక గ్రామంలో విషాదం నెలకొంది. చనిపోయిన మేక మాంసం తిని 9 మంది గిరిజనులు అస్వస్థతకు గురయ్యారు. అలాగే అదే గ్రామానికి చెందిన మరో చిన్నారి అనారోగ్యంతో మృతి చెందింది. చనిపోయిన మేకను తినడం వలన ఒకే కుటుంబానికి చెందిన 9 మంది అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే అరకులోయ మండలం, గన్నెల పంచాయితీ, తడక గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది మేక మాంసాన్ని తినడం వల్ల అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. తొమ్మిది మంది ఒకే కుటుంబానికి చెందిన వారు కాగా అదే గ్రామానికి చెందిన 5 ఏళ్ల బాలిక మామిడి మీనాక్షి మరణించినట్లు వైద్యులు తెలిపారు. అయితే చిన్నారి ఏ కారణం చేత మృతి చెందిందో తెలియాల్సి ఉందన్నారు. మంగళవారం ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది అస్వస్థతతో హాస్పిటల్లో చేరినట్టు వారికి ప్రథమ చికిత్స అందజేసినట్లు ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఐతే చిన్నారి మాత్రం మాంసం తినడం వల్ల మిగతా7లో

## విశాఖలో జరిగే భారత్ X ఆస్ట్రేలియా క్రికెట్ మ్యాచ్‌లో జియ్యని శ్రీధర్‌కు కీలక బాధ్యతలు



విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

ఈనెల 19వ తేదీన విశాఖపట్నం వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఏ.సి.ఏ వి.డి.సి.ఏ స్టేడియంలో భారత్ ఆస్ట్రేలియ జట్ల మధ్య జరగబోయే అంతర్జాతీయ 50 ఓవర్ల క్రికెట్ మ్యాచ్‌కి సంబంధించి ఆంధ్ర క్రికెట్ ఆటగాళ్లకు విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికేందుకు నగర డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ చేతికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అప్పగించిన బాధ్యతను సద్వినియోగం చేసుకుంటారని ఈ సందర్భంగా ఏపిఏ అధ్యక్షులు పి.శరత్ చంద్రారెడ్డి, సెక్రటరీ గోపినాథ్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



జగదాంబ, మార్చి 15, ప్రభాతవార్త

కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియేట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గంటకు ముందుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. మరి కొంతమంది పరీక్ష ప్రారంభసమయానికి పది మిగతా7లో

## లయన్స్ క్యాన్సర్, జనరల్ హాస్పిటల్‌కు రూ.25 లక్షలు విరాళం

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

ల్యారస్ ల్యాబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దావ సత్యనారాయణ రూ. 25 లక్షల రూపాయలు హైదరాబాద్ లో గల లారెస్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి సిఎస్ఆర్ కార్యకలాపాల క్రింద విశాఖపట్నం, సీతమ్మధారలో గల లయన్స్ క్యాన్సర్, జనరల్ హాస్పిటల్, లయన్స్ డిస్ట్రిక్ట్ 316ఎ వారి ద్వారా నడపబడుతున్న ఈ హాస్పిటల్ కు క్యాన్సర్ ట్రీట్మెంట్, రీసెర్చ్ సెంటర్ కు వైద్య పరకారాలు కొనగోలు ఇతర అభివృద్ధి కార్యకలాపాలకు, రోగులకు సహాయం నిమిత్తం ఈ విరాళం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్యాన్సర్ జనరల్ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ వి.ఉమామహేశ్వరరావు లారెన్స్ మిగతా7లో



## ప్లాంటేషన్ పనులు సకాలంలో పూర్తిచేయండి

**జీవిఎంసీ కమిషనర్ పి రాజాబాబు**

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

నగర సుందరీకరణ పనులలో భాగంగా ప్లాంటేషన్ పనులు సకాలంలో పూర్తి చేయాలని జివిఎంసీ కమిషనర్ పి రాజాబాబు అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన జి-20 సదస్సుకు జరుగుతున్న సుందరీకరణ పనుల పరిశీలనలో భాగంగా అప్పుఘర్ నుంచి





చేపలుప్పాడ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న సుందరీకరణ పనులు దాదాపు 80శాతం పూర్తి అయ్యాయని మిగిలిన పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డు పనుల సెంట్రల్ మీడియాకు రంగులు వేసి పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. రోడ్డు సెంట్రల్ మీడియాంలో ప్లాంటేషన్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని మిగతా7లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ పక్కదారులు

**-వైసీపీ తొత్తులుగా పోలీసులు: మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు వెల్లడి**

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ పక్కదారులు పట్టిందని అసలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఓటు వేశారా అంటూ ఎన్నికల్లో పోలీసులు వైసీపీ తొత్తులుగా వ్యవహరించారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ఆరోపించారు. బుధవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగిన పట్టభద్రుల ఎన్నికలు అందరూ చూశారని ఆ ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఓటు వేసేరా లేదా అని ప్రశ్నిస్తూ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత ఆయన విద్యార్థి కదా అని ఎద్దేవా చేశారు ఆయనకు అసలు ఓటు హక్కు ఉందా లేదా ఒకవేళ ఉంటే ఎందుకు నమోదు చేయించు కోలేదని అడిగారు విశాఖలో జరిగిన ఎన్నికల్లో ఒక పోలింగ్ బూత్‌లో వేరే పార్టీ కార్యకరత మిగతా7లో



## ఉప్మాక తీర్థంలో మసాలా సందడి

**- కొనసాగుతున్న తీర్థం..**

**- హోల్‌సేల్ ధరలకే సుగంధ ద్రవ్యాల విక్రయం**

6లో



## సెంట్రల్ జైలుకు ఓపెన్ ఎయిర్ జిమ్ విరాళంగా అందజేసిన సిఇఒ నరేష్‌కుమార్

**- 7 లక్షల విలువైన జిమ్ పరికరాల సెట్ అందజేత: సింబియాసిస్ సిఇఒ ఒ.నరేష్‌కుమార్**



విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

విశాఖ సెంట్రల్ జైల్ ఖైదీలకోసం సింబియాసిస్ సిఇఒ ఒ.నరేష్‌కుమార్ ఓపెన్ ఎయిర్ జిమ్‌ను విరాళంగా అందజేశారు. బుధవారం సెంట్రల్‌జైల్‌లో ఉదయం ఐజి శ్రీనివాస్, ఎస్పీ రాహుల్ సింబియాసిస్ సిఇఒ ఒ.నరేష్‌కుమార్‌తో కలిసి ఓపెన్ ఎయిర్ జిమ్‌ను ప్రారంభించారు. జిమ్ ఎక్విప్‌మెంట్‌లో దాదాపు 9 వ్యక్తిగత స్టాండ్ అలోన్, అవుట్ డోర్ ఎక్సర్‌సైజ్ మెషీన్‌లు దాదాపు 7 లక్షల విలువైన సమగ్ర సెట్‌ను మిగతా7లో



## పంచాయితీ స్థలం అమ్మకాలపై అధికారులు మౌనమేల

**స్థలం అమ్మకాలపై విచారణ**

**- అమ్మకందారులపై చర్యలు తీసుకోవడంలో జాప్యం**

పాయకరావుపేట, మార్చి15 ప్రభాతవార్త

పంచాయితీ పరిధిలో ఇటీవల ఓపంచాయితీస్థలం అమ్మివేసిన వైనం మరోపంచాయితీసైట్‌లపంచాయితీ బోర్డుపీకేసి అమ్మకానికి సిద్ధం చేసిన వైనం అందరికీ తెలిసిందే. దీనిపై అధికారులకు అందిన పిర్యాదుమేరకు పంచాయితీ అధికారి విచారణ నిర్వహించిన విషయకూడా తెలిసిందే. విచారణ నిర్వహించిన పంచాయితీ అధికారులు ఇప్పటివరకూ పోలీస్‌స్టేషన్‌ముందు అమ్మివేసిన సర్వేనెంబర్ 201/3ఎలో 360గజాలు స్థలం విషయంలో ఎలాంటి చర్యలతీసుకోలేదు. ఈ స్థలం విషయంలో స్థలం అమ్మినవారినుండి రూలక్షా 50వేలుపంచాయితీకి అందినట్లు తెలిసింది. అదేవిధంగా ఈస్థలం అమ్మకంలో సహకరించికొంతమంది బయట వ్యక్తులకు రూ75వేలు చేతులు మారినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే పంచాయితీలో కొంతమంది ప్రజాప్రతినిదులు ఈస్థలం అమ్మకాలపై ఉన్నతాధికారులకపిర్యాదుచేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో విచారణ



కూడా జరిగింది. ఈ స్థలఅమ్మిన ముగ్గురు వ్యక్తులు పంచాయితీ అధికారుల విచారణ నేపథ్యంలో మరికొంతమంది వ్యక్తులుఈస్థం అమ్మకంపై రచ్చచేస్తున్నారు. ఈ రచ్చ ఆగాలంటే తమకు కూడా డబ్బులు ఇవ్వాలడిమాండ్ చేస్తున్నట్లు స్థలం అమ్మిన వ్యక్తులు తమ అనూయవర్గాలు అన్నట్లు తెలిసింది. అయితే పంచాయితీ స్థలాలు కూడా ఇలా అమ్మివేస్తుంటే పంచాయితీ చూస్తూ ఊరుకోకుండఅమ్మిన పంచాయితీస్థలం మిగతా7లో

## ఘనంగా పందిరి రాట

**నక్కపల్లి, మార్చి 15 ప్రభాతవార్త**



నక్కపల్లి మండలంలో ఉపమాక మెరకవీది రామాలయం వద్ద బుధవారం ఉదయం గ్రామపెద్దలు చేతుల మీదుగా ఈనెల 30వ తేదీన శ్రీరామనవమి సంధర్భంగా పందిరి రాటవేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సిద్దాబత్తుల కృష్ణ, కొప్పిశెట్టిరమణ, చెరుకూరి వెంకటేశ్వరరావు, గరగ సూర్యనారాయణ, ప్రగడ వీరబాబు, కొప్పిశెట్టి జగదీశ్వరరావు, గోర్స శ్రీనివాస్, జోగేశ్వరరావు, తోలేటిశ్రీనివాస్, బద్ధిహరిబాబు, తోట అప్పారావు, నాగేశ్వరరావు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటిరోజు పరీక్షలకు 13 మంది గైర్హాజరు

### చీఫ్ సూపరింటెండెంట్ ఆర్.విజయ్‌మోహన్‌రావు



**రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామారాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఎపిఆర్ కళాశాల ఇంటర్ పరీక్షాకేంద్రంలో బుధవారం జరిగిన ఇంటర్ ప్రధమ సంవత్సర తెలుగు పేపర్.1 పరీక్షకు 13 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చీఫ్‌సూపరిండెంట్ ఆర్.విజయ్ మోహన్‌రావు తెలిపారు. రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల, అల్లూరి కళాశాల, ఎపిఆర్ కళాశాలల నుండి 305 మందికి 292 మంది మాత్రమే పరీక్షకు హాజరైనారని అన్నారు. పరీక్షాకేంద్రాన్ని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాజీలాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షాకేంద్ర ఆవరణలోకి సెల్‌ఫోన్లు అనుమతిలేదని చీఫ్ సూపరిండెంట్ అన్నారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.శ్రీదుర్గ ఆద్వర్యంలో వైద్యశిబిరాన్ని నిర్వహించారన్నారు.

## మహిళా సంఘ రుణవసూళ్ళకు గ్రామాల బాట

**రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో మహిళా సంఘాలకు ఇచ్చిన రుణవసూళ్ళపై వెలుగు సిబ్బంది, మండల సమైఖ్యలీడర్లు, విఓఏలు గ్రామాల బాట పట్టారు. బుధవారం జెడ్డంగి పంచాయతీ చిన్నయ్యపాలెం గ్రామంలో వివిధ రుణాలు తీసుకుని చెల్లించకుండా ఉన్న రూ.3 లక్షలను సకాలంలో చెల్లించి తిరిగి రుణాలను పొందాలని మండల సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన ఏపియం ఆదినారాయణ మహిళలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కొనకం వరలక్ష్మి, ఏపియం ఆదినారాయణ, సిసి సూర్యనారాయణ, విఓలు కోపూరి శ్రీనివాస్, దబ్బకోట చిన్నతల్లి, నెల్లిపూడి ఉమామహేశ్వరి, రత్నం, చక్కిరాల పద్మసుందరి పాల్గొన్నారు.

## స్పందనలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి 41 అర్జీలు

**చింతూరు మార్చి 15 ప్రభాతవార్త**



చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన స్పందన కార్యక్రమములో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరియాకు ప్రజలు 41 అర్జీలు అందజేశారు. వాటిలో భూ సమస్యలు పరిష్కరించాలని 7,ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇప్పించాలని 2,ఆర్వోయఫ్ఆర్ పట్టాలు ఇప్పించాలని 3,జీవనోపాధి కల్పించాలని 3,వెబ్లాన్డ్ సమస్యపై 2,కులధృవీకరణ పత్రాలు ఇప్పించాలని 2,విద్యుత్ మీటర్ ఇప్పించాలని 4,ఇతర సమస్యలపై 16 అర్జీలు వచ్చాయి. దాంతో స్పందించిన పివో సమస్యలు పరిష్కరించాలని యూనిట్ అధికారులను ఆదేశించారు.

## చిత్తురాట ఆడుతున్న ఐదుగురు అరెస్టు

### ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్

**రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి శ్రీరామ్‌నగర్‌లో 14 తేదీ రాత్రి చిత్తురాట ఆడుతున్న ఇదే గ్రామానికి చెందిన ఐదుగురిని పట్టుకుని వారి వద్ద నుండి రూ.1,450లు నగదుని స్వాధీనం చేసుకున్నట్లు రాజవొమ్మంగి ఎస్‌ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపారు. 9(1) గ్యాంబ్లింగ్ యాక్టు క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఐ సత్యనారాయణ, కానిస్టేబుల్లు బాలాజీ, చిన్నాలు దొర విధులను నిర్వహించారు.

## అగ్ని బాధితులకు దుస్తులు, నిత్యావసరాలు అందజేత



**కొయ్యూరు, మార్చి 15, ప్రభాతవార్త**

ఆకలితో తిన్నదే...కాని దానికి సేవచేయాలనే ఓ మంచి లక్ష్యం. నిత్యం ఏదోఒక సేవాకార్యక్రమంచేసే నలుగురికీ సహాయం అనిపించు కుంటున్న కొయ్యూరు గ్రామానికి చెందిన రెవెన్యూఉద్యోగి దుమంతి సత్యనారాయణ తాజాగా మరలా తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ శనివారం రాత్రి మండలంలోని అంతాడ పంచాయితీ, కొత్తపల్లిలో రెండుపూరిళ్లు అగ్నిప్రమాదంలో కాలిబూడిదవడంతో ముందుకువచ్చి బాధితులకు అండగా నిలిచారు. ఇది తెలుసుకున్న సేవాతత్పరుడు దుమంతి సత్యనారాయణ తనసతీమణి దుమంతిలక్ష్మి, తమ్ముడు దుమంతి రామకృష్ణలతో కలిసి తన బంధువులు సుంకరి రామలమ్మ, సుంకరి జాలేసులతో కలిసి అగ్నిబాధితులు రేమెల ఎర్రయమ్మ, రేమెల శ్రీనివాస్, రాటామంగ కుటుంబాలకు చెందిన సభ్యులందరికీ రెండవేలకుపైగా విలువైన దుస్తులు, దుప్పట్లు, లుంగీలు, కూరగాయలు, 25 కిలోల చొప్పున బియ్యం అందించి తనవంతుగా ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుర్జంద్రరావు, వైఎస్ఆర్‌సీపీ మండలనేత రేమెలనాగిశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఐదేళ్ల ఉండగా ఎక్కడ, ఎవరికి, ఏవిన్న ఆపదవచ్చినా ఇట్టేవాలిపోతూ, ఎటువంటి స్వార్థప్రయోజనాలను ఆశించకుండానే చేతనైన సాయంచేస్తున్న దాత రెవెన్యూఉద్యోగి దుమంతిసత్యనారాయణ స్థానికంగా పలువురి ప్రశంసలు పొందుతున్నారు.

## వెంకటనగరంలో సారా సీజ్

**పాయకరావుపేట రూరల్, మార్చి 15 ప్రభాతవార్త**

పాయకరావుపేట మండలం వెంకటనగరం గ్రామంలో 10 లీటర్ల సారాసీజ్ (ఐడి)చేయడంతో పాటుగా ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్ఓ ఎస్ఇబి ఎన్ఫోర్స్‌మెంట్ సిఐ తేజోవెంకటేశ్వరరావు తెలియజేశారు.

## వృద్ధులకు ఆర్థిక సహాయం చేస్తున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట

**అగనంపూడి, మార్చి 15, ప్రభాతవార్త**



పేదలకు ఆసరా కల్పిస్తున్న సర్వహిత చారిటబుల్‌ట్రస్టు సేవలు అభినందనీయమని ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ జివిఎంసి 65వ వార్డు అగనంపూడి కాలనీ పెదమడక సర్వహిత చారిట బుల్‌ట్రస్టు కార్యాలయం వద్ద ముఖ్య అతిధి బలిరెడ్డి సత్యనారాయణ ట్రస్టు తరుపున 75 మందికి నెలవారీ పింఛన్లు 200 రూపాయలు చొప్పున పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్స్ అందని పేదవారికి ట్రస్టు తరుపున పెన్షన్స్ అందజేయడం, పేదవారు ఎవరైనా మరణించినట్లయితే వారి దహన ఖర్చులకు సొమ్ము ఇవ్వడం.ట్రస్టు సొంత ఖర్చులతో పేద వృద్ధులకు వికలాంగులకు విహార యాత్రలు ఆధ్యాత్మిక పుణ్య క్షేత్రాలకు ప్రతి సంవత్సరం తీసుకెళ్ళడం జరుగుతుంది. ఇటువంటి ట్రస్టులకు ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు. సర్వహిత చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు గుడే సుశీల గణేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ఉపాధి ప్రభుత్వ పలసంక్షేమ పథకాలు అందని నిరాశ్రయులకు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశ్యంతోనే ట్రస్టు 13 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేయడం జరిగిందని, ట్రస్టు ఆవిర్భావం నుండి అన్ని విధాలుగా బలిరెడ్డి సత్యనారాయణ మాకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఆయన ఆగనంపూడి ప్రాంతం అభివృద్ధికి పురప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం ట్రస్టు తరుపున బలిరెడ్డి సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. ట్రస్టు చైర్మన్ గండ్రేటి నర్సింగరావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి శీరంశెట్టి గోవిందరావు, ట్రస్టు ప్రతినిధులు ఎం.మస్తాన్‌రెడ్డి, కడిమి హనుమంతరావు, పొన్నగంటి కొండలరావు, పిల్లా శ్రీనివాస్, గందోలి వరలక్ష్మి, పెన్షన్ లబ్ధిదారులు,వృద్ధులు ,వికలాంగులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసిన విద్యార్ధులు

### ప్రిన్సిపాల్ కె.ప్రేమ్‌కుమార్

**పాయకరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త**




పాయకరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ఇంటర్ మొదటిఏడాదికి సంభందించి 417మంది విద్యార్ధులు పరీక్షలు వ్రాసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రేమ్‌కుమార్ తెలిపారు. 435 మంది విద్యార్థినీ విద్యార్ధులు ఈ పరీక్షలు రాయాల్సి ఉండగా 417 మంది పరీక్షలకు హాజరైనట్లు చెప్పారు. 18మంది విద్యార్ధులు ఇంటర్‌మొదటిఏడాది ఈ రోజు జరిగిన పరీక్షలో పాల్గొనలేనట్లు తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ప్రశాంతవాతావరణంలో విద్యార్ధులు పరీక్షవ్రాసినట్లు ప్రిన్సిఫాల్ కెప్రేమ్‌కుమార్ ఈసంధర్భంగా తెలియజేశారు.

## సింగంపల్లి గ్రామంలో శిశుమరణంపై విచారణ

**రాజవొమ్మంగి, మార్చి 15, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ సింగంపల్లి గ్రామానికి చెందిన 3నెలల 14 రోజులు ఆడశిశువు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ 13 తేదీ రాత్రి చనిపోయిన విషయం తెలిసిందే. "సింగంపల్లికి చెందిన శిశువు మృతి" అంటూ వార్తలో 15 తేదీన వార్త వెలువడింది. ఈశిశుమరణంపై ఐసిడియస్ దూసరపాము సెక్టార్ సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి సింగంపల్లి గ్రామంలో 15 తేదీన శిశువు తల్లిని విచారించినట్లు ప్రభాతవార్తకు తెలిపారు. సింగంపల్లి గ్రామానికి చెందిన కేళెల బుల్లమ్మ మూడో కాన్పుగా గతేడాది నవంబరు 28తేదీ కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో 8నెలల్లోనే ఆపరేషన్ చేయగా 1.400 గ్రా.బరువు తక్కువ గల ఆడ శిశువుకి జన్మనిచ్చినట్లు తమ రికార్డులలో నమోదు కావడం .జరిగిందన్నారు. కాకినాడ, అడ్డతీగల ఆసుపత్రుల్లో శిశువు బరువు పెరగటానికి ప్రత్యేకంగా సేవలు అందించారన్నారు. సింగంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గత ఏడాది జూన్ 18 తేదీన బుల్లమ్మన నమోదు కావడం జరిగిందన్నారు. ఈనెల 13 తేదీన శిశువుకి అస్వస్థత చేయడంతో రాజవొమ్మంగి పిహెచ్‌సి వరకూ ఆర్టీసి బస్సులో తీసుకుని వెళ్ళారన్నారు. అక్కడ వైద్యులు పరీక్షలు చేసి ఆక్సిజన్ పెట్టి కాకినాడ రిఫర్ చేయగా అక్కడ వైద్యసేవలు పొందుతూ అదే రోజు రాత్రి 8.30ని. లకు చనిపోయిందని, శిశువు బరువు పెరిగిందని తల్లి నుండి ఇచ్చిన వివరాలను నమోదు చేసామన్నారు. శిశువు బరువు తక్కువగా పుట్టడంతో బాటు ఎదుగుదల లేదని సూపర్‌వైజర్ వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, హెచ్‌వి రమాబాయి, హెల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, అంగన్వడీ వర్కరు సరస్వతి, ఎఎన్ఎమ్ సన్యాసమ్మ, ఆశవర్కరు కోనా అమ్మిరాజు పాల్గొన్నారు.

## 19 నుంచి 23 వరకు బంగారుతల్లి తీర్థమహోత్సవాలు

### ఆలయ ప్రాంగణంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

**కొయ్యూరు, మార్చి 15, ప్రభాతవార్త**



మండలంలోని బాలారంలోని బంగారుతల్లి తీర్థమహోత్సవాలను ప్రతీఏడాదిమాదిరిగా ఈ ఏడాదికూడా ఈనెల 19 నుంచి 23 వరకు అత్యంతవైభవంగా నిర్వహించేందుకు ఉత్సవకమిటిసభ్యులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. గతమూడు సంత్సరాలుగా ఈ బంగారుతల్లి తీర్థమహోత్సవాలను కరోనా కారణంగా బాలారం సర్పంచ్ అప్పనశ్రీరాములు అకాలమృతిచెందడంతో నిర్వహించలేదు. దీనితో ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ఆలయ,ఉత్సవకమిటిసభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులోభాగంగా ఈనెల 19న ఎడ్లబండ్ల పోటీలను నిర్వహించనున్నారు. 21న కబడ్డీ, డ్యాన్స్‌పోటీలు నిర్వహించిన 22న వాలీబాల్ పోటీలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రతిరోజూ రాత్రి డ్యాన్స్, బుర్రకథలవంటి ప్రోగ్రాంలు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయకమిటి చైర్మన్‌గా ఉన్న అప్పన శ్రీరాములు అకాలమృతి కారణంగా అతని కుమారుడు అప్పన ఆనంద్‌కుమార్‌ను ఆలయకమిటిచైర్మన్‌గానూ, వైస్‌చైర్మన్‌గా గాదిరాజు లక్ష్మీరాజ్‌ను, కార్యదర్శిగా బంటునాగేశ్వర్రావును, అలాగే ఇతర సభ్యులతో కూడిన కమిటిని కూడా ఏర్పాటు చేసుకున్నారు. అమ్మవారి తీర్థమహోత్సవాల విజయవంతానికై ఇప్పటికే కరపత్రాలతో ముమ్మరప్రచారం నిర్వహిస్తున్నారు.

## 'నేనుసైతం' శివప్రసాద్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వోన్నత పాఠశాలకు వాటర్‌ప్లాంట్, ప్రింటర్ వితరణ



**కొయ్యూరు, మార్చి15, ప్రభాతవార్త**

అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటిమాధవి భర్త, నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.శివప్రసాద్ ప్రత్యేకచొరవతో భద్రాచలం పాల్‌రాజ్ ఇంజనీరింగ్‌కాలేజి యాజమాన్యం బుధవారం కొయ్యూరు ప్రభుత్వోన్నతపాఠశాలకు వాటర్‌ఫ్లాంట్, ప్రింటర్‌ను వితరణగా అందజేసారు. డా.పాల్‌రాజ్ ఇంటజనీరింగుకాలేజి చైర్మన్, సెక్రటరీ వరలక్ష్మి, కరస్పాండెంట్లతో కలిసి పాఠశాలను సందర్శించిన నేనుసైతం శివప్రసాద్ స్కూలుయాజమాన్యానికి వాటర్‌ఫ్లాంట్, ప్రింటర్ వితరణగా అందించారు. ఈ సంధర్భంగా నేనుసైతం శివప్రసాద్ మాట్లాడుతూ తాను పాల్‌రాజ్ ఇంజనీరింగుకాలేజి యాజమాన్యంతో కలిసి మండలంలోని కొన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలను గుర్తించి దత్తతతీసుకుని, అక్కడ అవసరతమేర కనీససౌకర్యాల కల్పనకు కృషిచేయనున్నట్టు వివరించారు.త్వరలో మరిన్ని పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు చర్యలుచేపట్టినట్లు వివరించారు. ఇందులోభాగంగా తొలిగా కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాలకు వాటర్‌ఫ్లాంట్, ప్రింటర్ అందించినట్టు వివరించారు. అటుపై మండలంలోని పలుపాఠశాలలను ఈ బృందం సందర్శించారు. కార్యక్రమంలో అరకుపార్లమెంటు ప్రధానకార్యదర్శి జల్లిసుధాకర్, హెచ్‌ఎం రామారావు, బిఎస్ఎన్ఎల్ అడ్వయిజరీకమిటిసభ్యుడు నర్సికిరణ్, ఎంపిటిసి వంతలబాబూరావు, కుడుములశేఖర్ తదితరులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

## చౌడుపల్లిలో 30 ఎకరాల జీడిమామిడితోటలు దగ్ధం

**కొయ్యూరు, మార్చి15, ప్రభాతవార్త**



మండలంలో ఏడాది ఇంకా వేసవిపూర్తిగా ప్రారంభంకాకముందే జీడిమామిడితోటల దగ్ధం పరంపర కొనసాగుతూఉంది. ఇటీవల మర్రివాడ పంచాయితీ పిడతమామిడి, నల్లగొండ పంచాయితీ వైఎన్‌పాకలు, అలాగే మూలపేటపంచాయితీలోనూ తదితరచోట్ల పలువురురైతులకు చెందిన జీడిమామిడితోటలు దగ్ధమైన విషయం తెలిసిందే. తాజాగా మండలంలోని బూదరాళ్ల పంచాయితీ చౌడుపల్లిలో గ్రామానికిచెందిన రైతులు సాగినరాజారావు, సాగిన రామన్నపడాల్, పి.చిట్టిబాబు తదితర రైతులకు చెందిన సుమారు 30ఎకరాల్లోని జీడిమామిడితోటలు కాలిపోయాయి. దీనితో చేతికందివచ్చే సమయంలో రైతులు తీవ్రంగా నష్టపోయినట్టయింది. ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వం నుండి తమకు ఆర్థికసాయమందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఉద్యోగ భద్రతకై వెలుగు విఒఎల నిరసన దీక్ష



**కొయ్యూరు, మార్చి15, ప్రభాతవార్త**

తమకు ఉద్యోగభద్రత కల్పించాలన్న ప్రధానడిమాండ్‌తో బుధవారం మండలకేంద్రంలోని వెలుగుకార్యాలయ ఆవరణలో వెలుగువిఒఎలు నిరశనదీక్ష చేపట్టారు. సిఐటియు,సిపిఎంనేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు నేతృత్వంలో చేపట్టిన ఈ నిరశనదీక్ష సంధర్భంగా విఒఎలు మాట్లాడుతూ విఒఎలకు హెచ్‌ఆర్ఎ కల్పించాలన్నారు. విఒఎలకు మూడుసంత్సరాల కాలపరిమితి రద్దుచేయాలని కోరారు. తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని అధికారులకు అందించారు. ఈ సంధర్భంగా పెద్దఎత్తున నినాదాలుచేసారు. కార్యక్రమంలో సిఐటియునేతలతోపాటు పలువురు విఒఎలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

**కొయ్యూరు, మార్చి15, ప్రభాతవార్త**



బుధవారం మండలంలోని కాకరపాడు గిరిజనసంక్షేమగురుకుల జూనియర్ కళాశాల కేంద్రంలో ఇంటర్మీడిట్‌పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు తెలుగుసబ్జెక్టు పరీక్షకు 171మంది విద్యార్ధులు పరీక్షకు మాజరుకావాల్సి ఉండగా 138మంది విద్యార్ధులు మాత్రమే పరీక్షకు హాజరవగా, మిగతా 33మంది విద్యార్ధులు గైర్హాజరైనట్టు వైస్‌ప్రిన్సిపాల్ పి.సూరిబాబు తెలిపారు. పరీక్షాకేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా కొయ్యూరు, మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. పరీక్షాకేంద్రంచుట్టూ పగడ్బంధీ చర్యలు చేపట్టారు.

## ఉప్మాకతీర్థంలో మసాలా సందడి....

### కొనసాగుతున్న తీర్థం... కొనసాగుతున్న భక్తుల ఆనవాయితీ...

### హెూల్ సేల్ ధరలకే సుగంధద్రవ్యాల విక్రయం....










**నక్కపల్లి, మార్చి 15 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా భక్తులు సందడి నిరంతర కొనసాగుతుంది. ప్రతిరోజు భక్తులు దర్శనాలతో ఉప్మాక వెంకన్న ఆలయం గోవింద నామ స్మరణతో మారుమవుతుంది. ఈ ఉత్సవాల్లో భాగంగా సుగంధద్రవ్యాలు మసాలా దినుసులు వ్యాపారం పెద్దఎత్తున కొనసాగుతుంది. ప్రతి ఏడాది భక్తులు కళ్యాణోత్సవాలు ముగిసిన రోజు నుంచి ఈ మసాలా దినుసులను సుగంధ ద్రవ్యాలను విక్రయించుకునే పనిలో కుటుంబాల సమేతంగా ఉత్తరాంధ్ర నలు మూల నుంచి రావడం ఆనవాయితీగా వస్తుంది. ప్రధానంగా మసాలా దినుసులకు కొనడానికి వచ్చిన మహిళలు ముందుగా బందరు సరస్సులో పుణ్యస్నాన ఆచరించి స్వామివారిని దర్శించుకున్న అనంతరం సంవత్సరంతో సరిపడిన సరుకులను వేలాది రూపాయలు ఖర్చుపెట్టి కొంటారు. ఈ ఉత్సవాల్లో ఈ సుగంధ ద్రవ్యాలు మసాలా దినుసులు కొనుగోలు చేస్తే సంవత్సరాంతం పాడవకుండా ఉంటాయని వాటి వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, ఒక నమ్మకంతో పూర్వీకుల నుంచి ఈ సరుకులను కొంటూ వస్తున్నారు. ఆ విధంగానే ఈ ఏడాది కూడా తండోపతండాలుగా భక్తులు సుగంధ ద్రవ్యాలను మసాలా దినుసులను కొనేందుకు ఎగబడుతున్నారు. ప్రతిరోజు లక్షల్లో వ్యాపారం జరుగుతుంది. ప్రధానంగా వ్యాపారులు కూడా హెూల్సేల్ పద్ధతిలోనే సరుకులను వారికి విక్రయిస్తున్నారు. ఉత్తరాంధ్రతో పాటు గిరిజన ప్రాంతాల నుంచి అటు రాజమహేంద్రవరం ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు సరుకులను కొనుక్కొని వెళ్తుంటారు. ప్రతి ఏడాది ఉత్సవాలు ప్రారంభమైన రోజునే కళ్యాణ ప్రాంగణం దగ్గరలోని తాత్కాలికంగా షెడ్ లో ఏర్పాటు చేసుకొని కొత్త అమావాస్య ఏ రోజుతోనైతే ముగుస్తాదో ఆ రోజు వరకు వ్యాపారులు ఈ మసాలా దినుసులను సుగంధ ద్రవ్యాల దుకాణాలను కొనసాగిస్తారు. అమావాస్య ముగిసిన అనంతరం ఈ షాపులు ఖాళీ అవుతాయి. అందువలన ఈ సరుకులను కొనుక్కునేందుకు పూర్వీకుల ఆచారం ప్రకారం వచ్చి కొనుక్కొని తీసుకెళ్తారు. ఇక్కడ ఈ సుగంధ ద్రవ్యాలు మసాలా దినుసులు కొనుక్కొని తీసుకెళ్లడం వల్ల ఎటువంటి వస్తువు కూడా పాడవకుండా ఉంటాయని, ప్రధానంగా పుణ్య కార్యక్రమాల కోసం పసుపు, కుంకుమ దీవెనగా ఉంటాయని సరుకులు వచ్చిన భక్తులు ప్రభాతవార్తకు తెలిపారు.

**నమ్మకం దేవుడు... దీవెనలు... ప్రముఖ వ్యాపారి కక్కిరాల శ్రీను**



ఎన్నో సంవత్సరాలుగా వ్యాపారులు అందరితో కలిసి స్వామివారి తీర్థంలో ఈ మసాలా సుగంధ ద్రవ్యాల వ్యాపారం చేస్తున్నానని, భక్తులు నమ్మకమే మా వ్యాపారాలకు ఆయుధంగా కొనసాగిస్తూ వస్తున్నామని, ప్రముఖ వ్యాపారి మండలంలోని ఉపమాక్కు చెందిన కక్కిరాల శ్రీను, ప్రభాతవార్తకు తెలిపారు. ఇక్కడ సరుకులు కొని ఇళ్లకు పట్టుకెళ్తే దేవుడు దీవెనలు సంవత్సరం మెండుగా ఉంటాయని, అపారమైన నమ్మకం ఆ నమ్మకాన్ని దృష్టిలో ఉంచుకొని హెూల్‌సేల్‌కు నాణ్యమైన సరుకులను వారికి అందజేస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



**విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త**

విశాఖ నగరంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించే ముందు విద్యార్థుల హాల్ టికెట్లను తనిఖీ చేసి, పరీక్షలు పారదర్శకంగా ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు మధ్య నిర్వహించారు.

## కొండకు నిప్పు పెట్టిన ఆకతాయిలు

**ముంచంగిపుట్టు, మార్చి 15 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల స్థానిక రామాలయం సమీపంలో ఉన్న కొండకు బుధవారం సాయంత్రం ఆకతాయిలు నిప్పు పెట్టారు. దీంతో మంటలు భారీగా చెలరేగాయి. దీనిని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గంటల కొద్దీ శ్రమించి మంటలను అదుపు చేశారు. కొండకు నిప్పు పెట్టడం ఆకతాయిలు పనిగా స్థానికులు భావిస్తున్నారు. మంటలను అదుపు చేయకపోతే కొండ ప్రాంతం అంతా ఎండలకు ఎండి ఉండడం వల్ల విలువైన చెట్లు, నీలగిరి తోటలు పూర్తిగా దగ్ధమై ఉండేవని వేలల్లో నష్టం వాటిల్లిందని రామాలయం వాసు వాపోయారు. గత నెల ఏనుగురాయి పంచాయితీ రాళ్ల పుట్టు గ్రామసమీపంలో కొండ ప్రాంతంలో జీడి సిల్వర్ తోటలకు సైతం ఆకతాయిలు నిప్పు పెట్టిన సంఘటన మరువక ముందే ముంచంగిపుట్టులో కొండ ప్రాంతానికి నిప్పు పెట్టడం స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకతాయిలు చేస్తున్న ఈ పనిపై పోలీసులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

## నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం




**అరకులోయ, మార్చి 15 ప్రభాతవార్త**

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ వారిచే 12వ ప్రణాళిక కాలంలో నేషనల్ యంగ్ లీడర్స్ ప్రోగ్రాం పేరుతో కేంద్ర ప్రభుత్వ పథకాన్ని ప్రవేశ పెట్టిందని ఈ పథకంలో భాగంగా నెహ్రూ యువకేంద్రం విశాఖపట్నం వారిచే జిల్లా స్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో బుధవారం కార్యక్రమం నిర్వహించగా ఈ కార యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. భరత్‌కుమార్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌వైకె ద్వారా చేసే సేవలు ప్రపంచంలో మరెక్కడా చెయ్యడం లేదన్నారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్‌వైకె యువతకు అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, పి.చలపతిరావు మాట్లాడుతూ సమాజంలో యువత అన్ని అంశాలపై అవగాహన సంపాదించాలన్నారు. రిసోర్స్ పర్సన్ పి.నాగబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ తృణ ధాన్య సంవత్సరం 2023 ఆవశ్యకతను వాటి యొక్క ఉపయోగాల గురించి వివరించారు. రిసోర్స్ పర్సన్ ఎన్.నాగేశ్వరరావు మాట్లాడుతూ జి-20 ఆవిర్భావం, ఈ సంవత్సరం డిశంబర్‌లో జరగబోయే జి-20 సమావేశానికి ఆతిథ్యమివ్వబోవు భారతదేశం (న్యూఢిల్లీ), ఈ సమావేశం ద్వారా భారతదేశం ప్రపంచ రీడర్‌గా ఆవిర్భవిస్తుందని తెలిపారు. రిసోర్స్ పర్సన్ ఎస్.వి.ఆర్.నాయుడు మాట్లాడుతూ యువత పెంపొందించుకోవాల్సిన నాయకత్వం, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ లక్షణాల గురించి వివరించారు. జిల్లా యూత్ ఆఫీసర్ జి.మహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్‌వైకె ఆవిర్భావం, ఎన్‌వైకె చేస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అతిధులను ఘనంగా సత్కరించారు. ఎన్ఎస్ఎస్ పీఓ వై.విజయలక్ష్మి, ఎన్‌వైకె వాలంటీర్లు గణేష్, అభినందన్, అధ్యాపకులు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.



కోరాపుట్-కొత్తవలస లైన్లను బుధవారం తనిఖీ చేస్తున్న ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ మనోజ్ శర్మ (ప్రభాతవార్త, విశాఖపట్నం

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి న్యూఢిల్లీలో భూమి కేటాయించండి

## కేంద్రమంత్రి హార్దీప్ సింగ్ పూరీని కోరిన వైకాపా ఎంపీలు

విశాఖపట్నం మార్చి 15, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కారాల్యలయం నిర్మాణానికి న్యూఢిల్లీలో స్థలం కేటాయించాలని కేంద్ర హౌసింగ్, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పూరీని వైకాపా ఎంపీల బృందం కోరింది. రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, లోక్‌సభ ఫ్లోర్‌లీడర్ మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ బృందం బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఈమేరకు వినతిపత్రం అందించారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో ఎంపీలు సత్యవతి, ఎంవీవీ సత్యనారాయణ, మాధవ్, బెల్లన చంద్రశేఖర్. బ్రహ్మానంద రెడ్డి, తలారి రంగయ్య తదితరులు ఉన్నారు. అలాగే విజయసాయిరెడ్డి కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజుని న్యూఢిల్లీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి అనేక న్యాయపరమైన అంశాలపై చర్చించారు. కలియుగదైవం తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను కేంద్రమంత్రికి అందించారు.

## పిట్ట కొంచెం కూత ఘనం అన్న చందంగా మంత్రి అమర్నాథ్

5వపేజీ తరువాయి

తనదైన శైలిని చూపించారని వ్యాపారవేత్తలు భారీ పెట్టుబడులు పెట్టడానికి చాలా జాగ్రత్తగా సీఎం వ్యహరించారన్నారు. అంతేకాకుండా అంబానీ వంటి ప్రముఖులు సదస్సు ప్రారంభమైనప్పటినుంచి తొలిరోజు షెషన్స్ ముగిసే వరకు పదేపదే పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించడమే కనిపించింది. దీంతో ఏకంగా రూ. 13.41 లక్షల కోట్లు పెట్టుబడులు రావడం, ఆపై ఆరులక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు లభించడంతో దేశ వ్యాప్తంగా విశాఖ సదస్సు అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ నేపథ్యంలో సీఎం అమర్‌కు అభినందనలు వర్షం కురిపించారు. అతి చిన్న వయస్సులో అందరి మన్ననలు పొందడం అంతా సులువు కాదని తమ సొంత పార్టీలో అందరిని మెప్పిస్తున్నారని కొనియాడారు. సీఎంకు పార్టీ ప్రారంభం నుంచి జగన్మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా వుండటం కష్టపడి పనిచేయడం ఆయన నైజంగా మార్చుకున్నారు. కష్ట పడిన వ్యక్తి ఎప్పటికైన గుర్తింపు వస్తుందనడానికి నిదర్శణంగా ఈరోజు అమర్నాథ్‌కు మంత్రి పదవి రావడం, మంత్రి వర్గ విస్తరణలో మొదటి సారి ఆయనకు అవకాశం వస్తుందని ఆశించినా ఆయన సీఎం మనస్సును చదివిన వ్యక్తిగా మౌనం వహించారు. రెండోసారి మంత్రి వర్గ విస్తరణలో ఆయన ఏ మంత్రికి ఇవ్వనన్ని శాఖలు ఆయనకు అప్పగించడంలో జగన్మోహన్‌రెడ్డికి ఆయన మీద ఉన్న నమ్మకం తేటతెల్లమవుతుంది. కొద్ది నెలల క్రితం విశాఖ వేదికగా నిర్వహించిన ప్రజా గర్జన విజయవంతం చేయడంలో ఆమర్ విశేష కృషి చేసి అందరి మన్ననలు పొందారు. ఈ విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పగించిన ఏ పనినైన విజయవంతం చేయడంలో అమర్ దిట్ట అని చెప్పకతప్పదు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లులో బిజీగా వున్నా, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కూడా సక్ స్స్ చేశారు. ఇంటింటికి వెళ్ళి గడపగడపకు మన ప్రభుత్వం కరపత్రాలను కూడా తానే స్వయంగా పంచారు. ఆ విధంగా ముఖ్యమంత్రి వద్ద మార్కులు

కొట్టేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలను తుచ తప్పకుండా పాటిస్తూ పెట్టుబడిదారులను ఆహ్వానించడం, వ్యాపారవేత్తలను కలిసి విశాఖ వచ్చేలా వారికి అన్ని సదుపాయాలు కల్పించడంలో అమర్ తనదైన మార్కు చూపించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకునే వ్యక్తిగా జగనన్న బాణంగా ప్రజలలో దూసుకుపోతున్నారు. ప్రతిపక్షాలు ఆయనతో మాట్లాడాలి అంటే దడ పుట్టేలా మాటల వర్షం కురిపించడంలో ఆయనదే పైచేయి. ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ఉత్తరాంధ్ర రాజకీయ టైగర్‌గా పేరుగాంచిన గుడివాడ గురునాధరావు కుమారునిగా, తన తాత మాజీ శాసనసభ్యులు గుడివాడ అప్పన్న మనవుడిగా అమర్ వారిని మించి ఇప్పుడు రాజకీయాల్లో రాణిస్తుండడం పట్ల గుడివాడ అభిమానుల్లో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతుంది.

## మేక మాంసం తిని 9 మంది గిరిజనులకు అస్వస్థత

5వపేజీ తరువాయి



చనిపోలేదని, వేరే ఇతర కారణాలు ఉండొచ్చని డా.కమల విలేకరులకు తెలిపారు. అస్వస్థతకు గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా గన్నెల పంచాయితీలోని తడక గ్రామంలో మేక మాంసం తిని 9 మంది గిరిజనులు అస్వస్థతకు గురయ్యారన్న వార్త మండలంలో చర్చనీయాంశం అయ్యింది.



## స్కిల్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ అవసరం లేదు

5వపేజీ తరువాయి

అలాగే ఇందులో భాగస్వామ్మ పక్షాలైన రాష్ట్ర ప్రభుత్వాలు పరిశ్రమల మధ్యసమన్వయం చేయడం శిక్షణ వాతావరణం కల్పించడం కోసం ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను అభివృద్ధి చేసి అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యాలల అభివృద్ధిలో వేర్వేరు దేశాలు భిన్నమైన బెంచ్ మార్కులను అనుసరిస్తాయని మంత్రి తెలిపారు. భారతదేశంలో నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ ఎనిమిది స్థాయిల్లో కూర్చబడిందని, ప్రతి స్థాయిలోనూ ఆస్థాయికి సంబంధించి అవసరమైన సామర్థ్యం ప్రదర్శించేందుకు అవగాహన దని అన్నారు. ఓఈసీడీ (ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోపరేషన్ అండ్ డెవలప్మెంట్) వరల్ డ ఇండికేటర్స్ ఆఫ్ స్కిల్ ఫర్ ఎంప్లాయిమెంట్‌ను అభివృద్ధి చేసింది. ఇది సందరోభచిత కారకాలు నైపుణ్య సాముర్జన, అవసరాలు, ఆర్థిక వాటి వలన కలిగే సామాజిక ఫలాలు వంటి 5ఏరియాల్లో మొత్తం 64ఇండికేటర్లు కలిగి ఉంటుందని తెలిపారు. డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయడంలో ఈ సూచికలు ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు.

## లయన్స్ క్యాన్సర్, జనరల్ హాస్పిటల్‌కు రూ.25 లక్షలు విరాళం

5వపేజీ తరువాయి

చారిటబుల్ ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. దీనివలన రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ పక్కదారులు

5వపేజీ తరువాయి

ఆ పార్టీ రంగు చొక్కా వేసుకొచ్చారని ఆయన చేత ఆ చొక్కా విప్పేంత వరకు ఒప్పుకోకుండా పోలీసు అధికారి ప్రవర్తించడం దారుణమని అన్నారు. పోలీసులు పోలీసులుగా వ్యవహారించందని ప్రభుత్వ తొత్తులుగా వ్యవహరించవద్దని సూచించారు. అవినీతి చేసి సంపాదించిన సొమ్ముతో గెలవాలని వైసీపీ చూస్తోందని ఆరోపించారు. ఒక ఎమ్మెల్సీ సీట్ గెలుపు కోసం వెండి బిళ్ళలు పంచారని ఆరోపించారు. 5, 6, 7, 8 తరగతులు పాసయినా వారికీ కూడా పట్ట భద్రుల ఎన్నికల్లో ఓట్లు వచ్చాయంటే అది జనగన్న డిగ్రీ కాలేజీ గొప్పతనం అని హేళన చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అవినీతిని ఓటర్లంతా గమనించారని త్వరలో ఆ పార్టీ బంగాళాఖాతంలో కలిసిపోతుందని జోస్యం చెప్పారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

5వపేజీ తరువాయి

నిమిషాల ముందు చేరారు. విద్యార్థుల హాల్ టిక్కెట్లను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి ఇతర చీటీలు జేబుల్లో లేకుండా, స్లిప్పులు,సెల్‌ఫోన్లు పట్టుకెళ్ళకుండా తనిఖీచేసి పరీక్షా కేంద్రంలోనికి పోలీసులు విదా ్యర్థులను అనుమతించారు. నగరంలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అంతేకాకుండా 144 సెక్షన్‌ను అమలు చేశారు. ఎక్కడా గ్రూపులుగా ఉండకుండా పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. ఎటువంటి కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు పర్యవేక్షించారు.

## ప్లాంటేషన్ పనులు సకాలంలో పూర్తి చేయండి

5వపేజీ తరువాయి

అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు పారిశుధ్య పనులు సంతృప్తి నిచ్చాయని ఇంకా మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలని బహిరంగ మలమూత్ర విసర్జన వ్యర్థాలు వేయకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి బి సురేష్‌కుమార్, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీర్ శ్యాంసన్ రాజు, డిసిపి పద్మజ ప్రజారోగ్య విభాగపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ జైల్‌కు ఓపెన్ ఎయిర్ జిమ్ విరాళంగా అందజేసిన సిఇఒ నరేష్‌కుమార్

5వపేజీ తరువాయి

కలిగి ఉందన్నారు. సింబియాసిస్ ఇంతకు ముందు రెండు వైద్యశిబిరాలను నిర్వహించిందని, కోవిడ్ సమయంలో ఖైదీలకు మందులు, ఫ్యాన్‌లను అందచేసిందని, ప్రస్తుతం ఈ ఓపెన్ ఎయిర్ జిమ్‌ను సింబియాసిస్ అందించినట్టు సెంట్రల్ జైలు ఎస్పీ రాహుల్ జైళ్ల ఐజికి తెలియజేశారు. జైళ్ళ ఐజి శ్రీనివాస్ చేసిన మంచిని సామాజిక ప్రపంచానికి తన అభినందనలు తెలిపారు. ఉదయ్ ఫౌండేషన్‌కు చెందిన ఉదయ్ కూడా మరిన్ని వైద్యశిబిరాలు నిర్వహించడానికి మరిన్ని హామీలు ఇచ్చారు.

## సాయి గణపతి విద్యార్థికి కాంస్యం పథకం




ఆనందపురం, మార్చి 15, ప్రభాతవార్త

మండలంలోని గిడిజాల సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి ఈశ్వర్ వర్ధన్ 100మీటర్ల పరుగుపందెంలో కాంస్యం పథకం సాధించారు. ఇటీవల హైదరాబాద్‌లో ఆల్ ఇండియా సౌత్ జోన్ పాలిటెక్నిక్ కళాశాల స్పోర్ట్స్ మీట్లో విద్యార్థి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు విద్యార్థిని బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ వెంకట్ రాజు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

## ఆస్కార్ అవార్డు పొందిన టీంకు అభినందనలు

భీమునిపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

ఆర్.ఆర్.ఆర్ సినిమాకు ఆస్కార్ అవార్డు పొందిన టీం అందరికీ చిట్టివలస జ్యూట్ కాంగ్రెస్ కార్మిక సంఘం అభినందనలు తెలిపారు. ఆర్.ఆర్.ఆర్.సినిమాను ఎంతో కష్టపడి చేసిన రాజమౌళి, కీరవాణి, జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్ ఈ సినిమాలో టీమ్ అందరు ఈ ఆస్కార్ అవార్డు సాధించడం ద్వారా తెలుగోడి సత్తా చాటారు. గతంలో ఎన్నడూ ఇటువంటి అవార్డు పొందలేదని ఇప్పుడు ఈ ఆర్.ఆర్.ఆర్. సినిమాలో నాట్ నాట్ పాటతో దేశంలోనే సంచలనం సృష్టించింది. దేశమంతటా పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకుంటున్నారు. ఇంతటి ఖ్యాతి సంపాదించిన ఆర్.ఆర్.ఆర్. సినిమాలో నటీ నటులందరికీ పేరుపేరునా కృతజ్ఞత అభినందనలు తెలియజేసుకుంటున్నామని చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు ప్రెసిడెంట్ జె.వి.కైలాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పల రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎం.ఆదినారాయణ రెడ్డి, సీనియర్ నాయకుల గుండెల అప్పారావు, టీ.కూర్మా రావు, సి.హెచ్.ఆదిరెడ్డి, జీ.రమణ, బి.రామారావు గోలగాని రాము తదితర కమిటీ సభ్యులు తెలిపారు.

## భాజాపా, వైకాపాలను ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైంది

### సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ

చింతపల్లి, మార్చి 15 ప్రభాతవార్త



కేంద్రంలో మతోన్మాద, రాష్ట్రంలో నియంతృత్వ పరిపాలన సాగిస్తున్న బిజెపి, వైకాపాలను ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అన్నారు. ఆ పార్టీ చింతపల్లి మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమితి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తున్న మతోన్మాద బిజెపిని, రాష్ట్రంలో నియంతృత్వ పరిపాలన చేస్తున్న వైకాపా ప్రభుత్వాలను 2024 సార్వత్రిక ఎన్నికలలో ఇంటికి సాగనంపేందుకు బిజెపి, వైకాపాయేతర పార్టీలన్నీ సమాయత్వం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. 13 లక్షల కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన అదానీని ప్రధాని నరేంద్ర మోడీ వెనకేసుకు రావడం విడ్డూరం అన్నారు. బిజెపి యేతర రాష్ట్రాలలో పరిపాలన సాగిస్తున్న వారిని లొంగదీసుకునే పనిలో ఈడీ, సి.బి.ఐ, ఇతర నిఘ వ్యవస్థలనే గాక, న్యాయ వ్యవస్థలను సైతం ప్రభావితం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని, అదే పందాలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా నియంతృత్వ పోకడతో పరిపాలన సాగిస్తూ నాడు విభజన చట్టంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని స్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లకు డబ్బులు ఆశ చూపడమే గాక, 6,7,8 తరగతులు చదివిన వారిని కూడా ఓటర్లుగా నమోదు చేయించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన ఘనత వైకాపాకే దక్కుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని గొంతు నొక్కే విధంగా జీవోలను తీసుకువచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష, లౌకిక పార్టీలన్నీ సమన్వయంతో ఎదురుకోవలసిన తరుణం ఆసన్నమైందన్నారు. ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు బిజెపి, వైకాపాల తీరుపై ప్రజలను చైతన్యవంతులను చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు సిగ్గే కొండలరావు, సుంకర విష్ణుమూర్తి, మొట్టడం రాజబాబు, జల్లి రాజబాబు, ఇంగువ రామారావు, గంజారి రమణ, అమర్, కొర్ర గోపాలరావు, కంకిపాటి సత్తిబాబు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 19న యూటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం



మోతుగూడెం/చింతూరు, మార్చి 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మార్చి 19న ఆంధ్ర తెలంగాణ, జిల్లాల విభజన అనంతరం మొట్టమొదటి సారిగా చింతూరు కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే జిల్లా కౌన్సిల్‌ను విజయవంతం చేయుటకు బుధవారం యు.టి.ఎఫ్.భవన్‌లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కన్వీనర్ పండా కిష్టయ్య మాట్లాడుతూ ఈ జిల్లా కౌన్సిల్‌కు 22 మండలాల జిల్లా కౌన్సిలర్లు, సి.పి.ఎస్.కమిటీ సభ్యులు మహిళా సబ్ కమిటీ ఆఫీసు బేరస్ యు.టి.ఎఫ్. సభ్యులు అందరు హాజరు అవుతారు. వారికి వసతి సౌకర్యాలు కల్పించాలని బాధ్యత అందరి పైన ఉందని కాబట్టి ఈ కౌన్సిల్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పి.కిషయ్య కన్వీనర్ ఎస్.నాగేశ్వరావుయు, వెంకటనారాయణ పి.విజయ్, పి.కన్నారావు బి.ముత్తయ్య ఎ.నాగేశ్వరావు కె.శ్రీనివాస్ దొర, ఎం.కవిత, పి.లలిత కె.కుమారి తులసి సుజాత భీమయ్య ఎన్.జగదీష్ గంగాదేవి భాస్కర్ పి.రాజారావు బుజ్జిబాబు కె.రత్తయ్య టి.రాము వాసు చైతన్య, సోమరాజు దొర అశోక్‌కుమార్ దొర పి.జోగరావు దేవి రెడ్డి బి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వాంతులు, విరోచనాలతో తాడ్డపల్లి గ్రామం



ముంచంగిపుట్టు, మార్చి 15 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలం వనభ సింగి పంచాయితీ కి చెందిన తాడ్డపల్లి గ్రామంలో గత రెండు వారాల నుండి చిన్నపిల్లలు పెద్దలకు వాంతులు విరోచనాలు జ్వరాలతో బాధపడుతున్నారని స్థానిక సర్పంచ్‌కి తెలియపరచగా పంచాయితీ చెందిన ఏఎన్ఎంలతో వైద్య సౌకర్యం అందిం చినప్పటికీ మరికొందరు వాంతులు విరోచనాలు జ్వరాలతో బాధపడుతున్నారని ఎంపిహెచ్ డబ్ల్యుతో ట్యాబ్లెట్ ఇస్తూ తడ్డపల్లి గ్రామస్తులు త్రాగే మంచినీరు కలుషితమై ఉండొచ్చని మంచినీరుని ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి.బాబుజి పరీక్షించారు. స్థానిక సర్పంచ్ వండడేబు లక్ష్మణ్ గ్రామ సిహెచ్ డబ్ల్యూ కొర్ర బోడమ్మ అంగన్వాడీ టీచర్ గ్రామ వాలంటీర్లు కె.శైలజ పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు తెదేపా నాయకుల పరామర్శ

ముంచంగిపుట్టు, మార్చి 15 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన తెలుగుదేశం పార్టీ నాయ కులు వివిధ రోగులకు పరామర్శించి డా.మౌనికని కలిసి రోగులకు వైద్య సేవలు అందే విధానం గూర్చి అడిగి తెలుసుకొన్నారు. ఆసుపత్రిలో వచ్చే రోగుల కు పూర్తి స్థాయిలో వైద్యం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డాక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరుకు టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు టీడీపీ మండల మాజీ అధ్యక్షులు నీలకంఠం పాత్రో మండల టిఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి చిరంజీవి మండల సిబిఎన్ యువ నాయకులు సుబ్రహ్మణ్యం ధనుంజయ్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు తెదేపా పరామర్శ



ముంచంగిపుట్టు, మార్చి 15 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలము కరీముఖిపుట్ పంచాయితీ గాదెలబంధ గ్రామాన్ని సందర్శిం చి తెలుగుదేశం పార్టీ నాయకులు ఇటీవల మరణించిన సుకీయ మోహనరావు కుటుం బాన్ని పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పా రు. ఇటీవల ఒడిస్సా రాష్ట్రం సోగోరు బలడ సమేపంలో బైక్ ప్రమాదంలో మరణించారు. మరొకరు సుకీయ గురు రెండు కాళ్ళు విరిగి పోయి ఒడిస్సా రాష్ట్రం కొరాపుట్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం తీసుకొంటు న్నారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో నీలకంఠం పాత్రో చిరంజీవి అర్జున్ ధనుంజయ గురుమూర్తి సుబ్రహ్మణ్యం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లను తరలిస్తున్న వ్యక్తికి రిమాండ్

యలమంచిలి, మార్చి 15 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో కొత్తపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా ఐదు మద్యం బాటిళ్లను తరలిస్తుండగా బుధవారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి ఐదు మద్యం బాటిల్లను సీజ్ చేసి వ్యక్తిని రిమాండ్ తరలించినట్లు టౌన్ ఎస్ఐ పాపి నాయుడు తెలియజేశారు. పెద్దపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద నుండి పట్టణంలోని పరమేశ్వరి థియేటర్ సమీపంలో ఆరు మద్యం బాటిల్సు అక్రమంగా తరలిస్తుండగా వ్యక్తిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలియజేశారు. చట్ట వ్యతిరేకంగా మద్యం తరలించిన లేదా విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టౌన్ ఎస్సై పాపి నాయుడు తెలియజేశారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

ఎటపాక, మార్చి 15 ప్రభాతవార్త



మండల పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ శివారు ప్రాంతంలో బోలోరో వాహనంలో చట్టికి అక్రమంగా తరలిస్తున్న సుమారు ఇరవై ఐదు క్వింటాల రేషన్ బియ్యాన్ని సమాచారం మేరకు స్థానిక డిప్యూటీ తహశీల్దార్ సుబ్బారావు పట్టుకొని వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

భీమునిపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులు పరీక్షా సమయానికి అరగంట ముందుగానే ఉండాలని సూచించడంతో విద్యార్థులు ఉదయం 8:30కే పరీక్ష కేంద్రం వద్దకు చేరుకున్నారు. కాలేజీ గేట్ వద్ద సిబ్బంది విద్యార్థులు హాల్ టికెట్స్ తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోనికి పంపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. సి.సి.కెమెరాల పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించారు.

## వరల్డ్ టిబి డే సందర్భంగా అవగాహనా ర్యాలీ

ఎస్.రాయవరం, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.రామ్ నాయక్ ఆధ్వర్యంలో టిబి ఓడాలి.. దేశం గెలవాలి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. టిబి నిర్మూలన కార్యక్రమ సూపర్‌వైజర్ అభిలాష్, ఆదినారాయణరావు ఆరోగ్య సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల వరిచేను దగ్ధం

ఎస్.రాయవరం, మార్చి 15 ప్రభాతవార్త



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల వరిచేను దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని చిన గుమ్ములూరు గ్రామానికి చెందిన కంటే బాబ్జి అనే రైతు వరిచేను బుధవారం మధ్యాహ్నం అగ్నికి ఆహుతయ్యింది. వరిచేను పక్కగా ఉన్నటువంటి హైటెన్షన్ విద్యుత్ వైర్లు వల్ల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి ప్రమాదం జరిగి ఉండవచ్చునని రైతులు తెలిపారు. సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లి ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

## ట్రాక్టర్ సీజ్



నక్కపల్లి, మార్చి 15 ప్రభాతవార్త

అక్రమంగా మండలంలోని పెద్దతీనార్ల శివారు దొండవాక గ్రామ సమీపంలో గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్‌ను నక్కపల్లి ఎస్సై శిరీష బుధవారం ఉదయం పట్టుకున్నారు. గ్రావిల్‌తో పట్టుకున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి తహశీల్దార్‌కు అప్పచెప్పారు.

## ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

మాడుగుల, మార్చి 15 ప్రభాతవార్త



మాడుగుల మండలం గొట్టివాడ అగ్రహారం, ముకుందపురం, కె.జె.పురం, ఎం.కోడూరు, కింతలి వల్లాపురం, దిబ్బూరు, తుమ్మవాని పాలెం, శంకరం పంచాయితీ రాజంపేట, పోతనపూడి గ్రామాలలోని బుధవారం 765 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని, ఇంతవరకు మండలంలో 7850 పశువులకు ఈ టీకాలు అందించినట్లు మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టినాయుడు తెలిపారు. పాడి రైతులందరు తమ గ్రామాలలోని రైతు భరోసా కేంద్రంలో ఉండే పశు వైద్య సహాయకుని సంప్రదించి పశువులన్నింటికి టీకాలు వేయించవలసిందిగా కోరారు.

## శ్రీ వెంకన్న ఆలయ, ఉత్సవ నూతన కమిటీలు ఎంపిక



అరకులోయ, మార్చి 15, ప్రభాతవార్త

అరకులోయలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఉత్సవ నూతన కమిటీలు బుధవారం ఎంపికయ్యాయి. మే నెలలో జరగబోయే వెంకన్న స్వామి ఉత్సవాలు సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ పెద్దలు, ఆలయ ఉత్సవ పాత కమిటీల సమక్షంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా ఆలయ, ఉత్సవ కమిటీల అధ్యక్షులుగా స్థానిక శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, పెదలబుడు పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబును ఆనవాయితీగా ఎన్నుకోగా, ఆలయ కమిటీ చైర్మన్‌గా వైసిపి సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ సమర్ధి రఘునాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా చందు పాడి, కోశాధికారిగా పొట్టా సురేష్ ను ఎన్నుకోగా, ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఎస్ అప్పల రాంను, ప్రధాన కార్యదర్శిగా జన్ని అర్జున్, కోశాధికారిగా కొర్రా రామారావు, సహాయ కోశాధికారిగా వెలగా సుబ్రహ్మణ్య గుప్త, సంయుక్త కార్యదర్శిగా పాంగి మోహనరావు (టీవీ 5)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఆలయ, ఉత్సవ కమిటీల కార్యవర్గం ఎన్నుకోవాల్సి ఉంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ఆలయ, ఉత్సవ కమిటీ నాయకులు మాట్లాడుతూ మరో సమావేశంలో పూర్తిస్థాయి కార్యవర్గము ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మే నెలలో జరగబోయే స్వామివారి కల్యాణ మహోత్సవాలను అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ ఘనంగా జరపుతామన్నారు. స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, సర్పంచ్ దాసు బాబు సలహాలు, సూచనలతో ముందుకు వెళ్తామని వారు తెలియజేశారు. తాము చేపట్టబోయే ఆలయ అభివృద్ధి, స్వామివారి ఉత్సవాలకు ప్రజలందరూ తమ సహాయ సహకారాలను అందించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చిట్టిబాబు, ఎల్‌బి కామేశ్వరరావు మాస్టారు సభ్యులు నారాయణ మాస్టారు, గంగరాజు మాస్టారు, లకే బొంజు బాబు, సింహాచలం నాయుడు, అప్పు, యూత్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ స్థలం అమ్మకాలపై అధికారులు మౌనమేల

5వపేజీ తరువాయి

తిరిగి స్వాధీనం చేసుకుంటే పంచాయితీకి పాలకవర్గానికి మంపేరు వస్తుంది. ఇది ఇలా ఉండగా పంచాయితీస్థలం అమ్మిన ముగ్గురు వ్యక్తులు మంపలుకుబడి ఉన్నవారు. ఈస్థలం అమ్మిన వారిపై కొంతమంది డబ్బులు డిమాండ్ చేస్తుండటంతఎటూ తేల్చకుండా మౌనంగా ఉండిపోతున్నారు. ప్రస్తుతం కొంతమంది డిమాండ్‌చేస్తునడబ్బులు ఇస్తే అక్కడితో సమస్య ఆగకుండా మరికొంతమంది ఈపంచాయితీ స్థలంఅమ్మకాలపై రాజకీయం చేసి డబ్బులు దండే అవకాశం ఉన్నట్లు వీరుఅభిప్రాయపడుతున్నటు తెలిసింది. ఇలా రోజూ డబ్బులు డిమాండ్లతో టార్చర్ పడి ప్రజల్లో బ్యాడ్ తెచ్చుకునేకంటేఅమ్మిన పంచాయితీస్థలం రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేయించుకుని తిరిగి పంచాయితీకి అప్పగిసేఎలా ఉంటుందని ఆలోచన పంచాయితీస్థలం అమ్మకందార్లు చేస్తున్నట్లు తెలిసింది.అదేవిధంగా రాజుగారిబీడు వెనుకవైపు సర్వేనెంబర్ 184, 185లో ఉన్న సుమారు 200గజాలపంచాయితీస్థలంలో కొంతస్థలం ఆక్రమించుకున్న కొంతమంది పంచాయితీ బోర్డుపీకేసివిషయం తెలిసిందే. దీనిపై పంచాయితీ వారికి పిర్యాదు ఈప్రాంతవారు చేసారు.ఈ పంచాయితీ కోసు స్థలం ఆక్రమించిన వ్యక్తులకు వారి స్థలానికి ఈస్థలం కలిపితే అదనంగఒకరోడ్డువచ్చి మంచి డిమాండ్ ఉన్న స్థలంగా తయారవుతుంది. ఈ నేపధ్యంలో పంచాయికోసు స్థలానికి ఈప్రాంతం వారితో మాట్లాడి కొంత అమౌంట్ చెల్లించి ఆఅమౌంట్‌ద్వారాపంచాయితీస్థలంలో ఉన్న సిద్దివినాయక కళ్యాణ మండపానికి స్లాబ్‌వేసే దిశగా ఆప్రాంతవాసుల్ని ఆకట్టుకునే పనిచేస్తున్నట్లు తెలిసింది. ఇది నిజంగా కాలనీవాసులు ఒప్పుకున్నప్పటికీనిభంధనలప్రకారం పంచాయితీ స్థలం అమ్మకం నేరం. పంచాయితీ అధికారులు ఏరోజుకైనా ఇలాంటిఆక్రమాలపై కఠినంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దయఉంచి లక్షలు పెట్టిసైట్లు కొనేవారుబ్రోకర్ల మాటలు నమ్మి ప్లాన్ కాగితాలు గోల్‌మాల్‌చేసిన పంచాయితీ స్థలాలను కొని మోసపోవద్దనిలేఔట్‌లో కొంతమందిని విచారణ చేసి స్థలాలు కొంటే మంచిదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## వాల్తేర్ డివిజన్ ద్వారా జెపిపి మొదటి కన్సైన్‌మెంట్ ప్రారంభం




విశాఖపట్నం, మార్చి 15 ప్రభాతవార్త

వాల్తేర్ డివిజన్ ద్వారా జెపిపి మొదటి కన్సైన్‌మెంట్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాల్తేర్ డివిజన్ ప్రాంతంలో సేవలందిస్తున్న భారతీయ రైల్వేలు, ఇండియా పోస్ట్‌ల సంయుక్త పార్శిల్ ఉత్పత్తి సేవ సోమవారం ప్రారంభించారు. విశాఖపట్నం నుంచి లోకమాన్యతిలక్ టెర్మినస్‌కు 2100 కిలోల ఎండుమిర్చి రవాణా చేశారు. ఈ పథకం కింద పార్శిల్‌ల మొదటి సరుకు విశాఖపట్నం–లోకమాన్య తిలక్ టెర్మినల్ ఎక్స్‌ప్రెస్‌లో లోడ్ చేశారు. ఇది విశాఖపట్నం స్టేషన్ నుంచి రాత్రి 11.20 గం.కు బయలుదేరిందని వాల్తేర్ డివిజన్, ఇండియా పోస్ట్ విశాఖపట్నం నుంచి సీనియర్ అధికారుల సమక్షంలో తొలిపరుగుకు గుర్తుగా అవినాష్ శర్మ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, పోస్టాఫీసు సీనియర్ సూపరింటెండెంట్ ఆర్.రాహుల్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ డబ్ల్యూ నాగాదిత్యకుమార్, రైల్వే పోస్టల్ చీఫ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రికి లారస్ లాబ్స్ భారీ విరాళం

### -మేనేజింగ్ ట్రస్టీ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు



మాధవధార, మార్చి 15 ప్రభాతవార్త

విశాఖపట్నంలోని ప్రఖ్యాత గాంచిన లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రికి లారస్ లాబ్స్ భారీ విరాళం ప్రకటించిందని ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ ప్రొఫెసర్ వి.ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని లారస్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున సంస్థ సిఈఓ డా.చావా సత్యనారాయణ లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రికి రూ.25లక్షలు విరాళం ప్రకటించారని తెలిపారు. లయన్స్ క్యాన్సర్, జనరల్ ఆసుపత్రి సర్వతోముఖభివృద్ధికి ఈ సీస్సార్ నిధులు ఉపయోగించాలని లారస్ లాబ్స్ సీఈఓ సత్యనారాయణ అన్నారు. క్యాన్సర్ చికిత్సలో సాధారణ వైద్య సేవల్లో అధునాతన వైద్య సదుపాయాలతో తమ ఆసుపత్రి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. భారీ విరాళం ప్రకటించిన సత్యనారాయణకు ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## గోదావరి వరద వండ్రు తెచ్చిన విపత్తు

### లంక భూముల్లో మూగజీవుల మృత్యుఘోష

వి.ఆర్.పురం, మార్చి 15, ప్రభాతవార్త



గోదావరినది తీరంలో మునుపెన్నడు చోటుచేసు కొని సంఘటనలు పశు పెంపకం దారులను కలవరపాటుకు గురిచేస్తున్నాయి. 1986 వరదల తరువాత అంటే, సుమారు 40 ఏళ్ళ తరువాత 2022 జూలై మాసంలో గోదావరి వరద తీర ప్రాం తాలను ముంచెత్తిన విషయం తెలిసిందే. గోదావరి వరద వండ్రు రూపంలో తెచ్చిన విపత్తు ఇప్పుడు మూగజీవుల పాలిట శాపంగా పరిణమించింది. వరదల సమయంలో లంక భూముల్లో మీటర్ల ఎత్తున మేటవేసిన వండ్రు కారణంగా, లంకపొగాకు తోటల్లో నేల మీటర్ల లోతున నెర్రెలు బారింది. తోటలు వీడుపోవటంతో ఆ వైపుగా మేతకు వెళ్తున్న మూగజీవులు మేత మేసుకుంటూ వెళ్ళి అట్టి నెర్రెల్లో కాళ్ళు పడిపోయి విరిగి అక్కడే కుప్పకూలిపోయి మరణిస్తున్నాయి.

**పదుల సంఖ్యలో పశువుల మృత్యువాత.......**

పొగాకు తోటలవైపు మేతకు వెళ్తున్న పశువులు నోళ్ళు తెరిచిన నెర్రెల్లో కాళ్ళు ఇరుక్కొనిపోయి కాళ్ళు విరిగి, ఎక్కడ చూసినా పదుల సంఖ్యలో పశువులు విగత జీవులుగా దర్శనమిస్తున్నాయని గొర్రెల కాపరులు చెప్తున్నారు. చూస్తుంటేనే మనసు చలించిపోయే కడుదయానియ పశువుల మృత్యుఘోష దృశ్యాలు లంక భూముల్లో నిత్య కృత్యమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరదల రూపంలో వచ్చిన ప్రకృతి విపత్తు వరదల కాలం వెళ్ళిపోయి సుమారు 7 మాసాలు గడుస్తున్నా మూగజీవులను వీడటం లేదు. నెర్రెలు చాచిన గుంతల్లో పడికొన్ని, వండ్రులో దిగబడి ఇరుక్కొని మరికొన్ని ఇలా ప్రతీ రోజులు పదుల సంఖలో మూగజీవుల మృత్యుఘోష లంక భూముల్లో కొనసాగుతుంది.

## చింతపల్లి ఐటిఐలో అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ కోర్స్‌కు దరఖాస్తులు స్వీకరణ

చింతపల్లి మార్చి15 ప్రభాతవార్త



భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న కౌశల్ వికాస్ యువజన పథకం ద్వారా చింతపల్లి ప్రభుత్వ ఐటిఐలో అదనంగా అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ కోర్సుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ రాజారావు తెలిపారు. ఇదివరకు డొమెస్టిక్ ఎలక్ట్రిషన్ సొల్యూషన్ కోర్స్‌కు దరఖాస్తులు పూర్తి అయ్యాయని, వారికి సెక్షన్ ప్రారంభిస్తున్నామని వాటితో పాటు అదనంగా అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ కోర్స్‌కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కోర్సుకు సంబంధించి మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఉంటుందని సర్టిఫికెట్ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తికర నిరుద్యోగులు పదవ తరగతి మార్కులు లిస్టు, ఆధార కార్డు, ఒక ఫోటో, బ్యాంక్ అకౌంట్, ఇ-మెయిల్ ఐడి, ఫోన్ నెంబర్‌తో ఈ నెల 20 తారీకు లోపల స్థానిక ఐటిఐలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఉద్యోగ కాల పరిమితి రద్దు చేయాలి : వెలుగు వివోఏ మండల అధ్యక్షుడు చిట్టిబాబు

చింతపల్లి మార్చి 15 ప్రభాతవార్త



వెలుగులో యానిమేటర్స్, వివోఏ ఉద్యోగుల కాల పరిమితి రద్దు చేయాలని వెలుగు (వివోఏ) మండల అధ్యక్షుడు పి.చిట్టిబాబు అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయం ఎదుట వెలుగు సిబ్బందితో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు వెలుగు సంస్థలో పనిచేస్తున్నామని తమ సిబ్బంది ప్రమాదవశాత్తు మరణిస్తే తమ కుటుంబానికి భరోసా లేకుండా పోయిందని, దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడవలసిన పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, వెలుగు ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ ఉద్యోగికి కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే తమ పోరాటం ఉధృతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు వివోఏలు పాల్గొన్నారు.

## ఎస్టీ జాతీయ కమిషన్ చైర్మన్‌కు జిఓ నెం.3 రద్దుపై ఫిర్యాదు

పాడేరు,మార్చి15,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల, ఆదివాసి ప్రజల సమస్యల పరిష్కారానికై న్యూఢిల్లీ వెళ్లామని జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి పేర్కొన్నారు. ఈ ఢిల్లీ పర్యటనలో భాగంగా సుప్రీంకోర్టు రద్దు చేసిన జీవో నెం.3 స్థానంలో షెడ్యూల్ ప్రాంతంలో అన్ని శాఖల ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్లు స్థానిక ఆది వాసులకు 100% రిజర్వేషన్ కల్పించే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టంను రూపొందించే ప్రక్రియను ప్రారంభించాలని, జీవో నెం.52 ద్వారా బోయ వాల్మీకి, బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు నియమించిన శామ్యూల్ ఆనంద్ ఏకసభ్య కమిషన్ కమిటీ నివేదికను ప్రభుత్వం పరిగణలోనికి తీసుకోకూడదని ఈ రెండు కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియను ఎస్టీ కమిషన్ ద్వారా అడ్డుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కమిషన్ సభ్యులు సంఘం అభ్యంతరాలను పరిగణలో తీసుకుంటామని తెలిశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచలి రామకృష్ణ ఎఐఎస్‌టిఈఎఫ్ నాయకులు సిహెచ్.శ్రీనివాస పడల్, ఎస్.సింహాచలం, ఎల్.వి.దొర, పి.నందో, ఎస్.గురుదొర, డి.సన్యాసిరావు ఎస్.శ్రీ రాములు తదితరులు పాల్గొన్నారు.




## అనుమానాస్పదంగా మహిళ మృతి

ఎటపాక, మార్చి 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్న సుందరయ్య నగర్ కాలనీ శివారు ప్రాంతంలో గుర్తు తెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుందరయ్య నగర్ శివారు ప్రాంతంలో ఉన్న ముళ్ళ పొదలలో బుధవారం గుర్తు తెలియని మహిళ మృతదేహం ఉందని స్థానిక పోలీస్‌లకు సమాచారం ఇవ్వడంతో సిఐ గజేంద్ర కుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## గిరిజన పల్లెల్లో విప్పపువ్వుల ఘుమఘుమలు

వి.ఆర్.పురం, మార్చి 15, ప్రభాతవార్త



ఏజన్సి ప్రాంతమైన వి.ఆర్.పురం మండలంలోని గిరిజన పల్లెల్లో విప్పపువ్వుల ఘుమఘుమలు ప్రారంభమయ్యాయి. ప్రతీ ఏటా విప్ప చెట్లు మార్చి రెండవ వారం నుండి పువ్వులు పూసి మొగ్గలు రాలుతుంటాయి. ఈ మొగ్గలను గిరిజనులు పిల్లలు, పెద్దలు, వృద్ధులనే తారతమ్యభేదం లేకుండా అందరు సేకరిస్తారు. ఇలా సేకరించిన మొగ్గలను ఇళ్ళ పెరట్లలో ఆరబెట్టి పూర్తిగా ఆరిన పిదప వాటిని వారాంతపు సంతలకు తీసుకొని వెళ్ళి విక్రయిస్తారు. పువ్వులు విక్రయించగా వచ్చిన డబ్బులతో వారికి కావాల్సిన నిత్యవసర సరుకులు కొనుకుంటారు.

**విప్పతో ఉపయోగాలు అనేకం........**

విప్ప పువ్వుతో అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయి. ఎండిన విప్ప పువ్వును పవిత్ర లడ్డు ప్రసాదాల్లోను వినియోగిస్తారు. దీన్ని షాంపూ తయారీ, సబ్బుల తయారీ, రంగుల తయారీల్లోను ఉపయోగిస్తారు. ఇక గిరిజనులైతే విప్పపువ్వును విప్ప సారాయి తయారీకి వినియోగిస్తారు. ఆదివాసీ గిరిజనులు విప్పపువ్వుతో వండిన విప్ప సారాయిని వివిధ పండుగ వేడుకల్లో తమ కులదేవతలకు దీపారాధన, నైవేద్యం పెట్టేందుకు ఎంతో పవిత్రంగా వినియోగిస్తుంటారు.

**విప్పపువ్వు సీజన్లో తేనె భలే రుచి........**

తేనె అంటే ప్రతీ ఒక్కరికి నోరు ఊరాల్సిందే. అదే తేనె విప్పపువ్వు సీజన్లో సేకరించినదైతే, ఆ తేనె రుచి మరింత రుచికరంగా ఉంటుంది. నిత్యం తేనెను స్వీకరించేవారు మార్చి మాసంలో విప్పపువ్వు సీజన్లో సేకరించిన తేనెను స్వీకరిస్తుంటారు. విప్ప ఉత్పత్తులతో అనేక రకాల ఉపయోగాలు ఉన్నందున ఏజెన్సీలోని ఆదివాసీ గిరిజనులు విప్పచెట్లకు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చి వాటిని పెంచుతుంటారు.

## క్రమబద్ధీకరణ లేకుండా నిలుపుదల చేస్తున్న ఆటోలు

### ఇబ్బందులు పడుతున్న ఆర్టీసీ డ్రైవర్లు... ప్రయాణీకులు



యలమంచిలి, మార్చి 15 ప్రభాతవార్త

ఆర్టీసీ బస్టాండ్ ఇన్, అవుట్ గేట్ వద్ద ఆటోలు ద్విచక్ర వాహనాలు ఇష్టం వచ్చినట్లు నిలిపి వేయడంతో ఆర్టీసీ బస్సులు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని డ్రైవర్లు, ప్రయాణీకులు వాపోతున్నారు. యలమంచిలి పట్టణంలో మెయిన్ రోడ్డు టర్నింగ్ బస్టాండ్ లోపలికి వెళ్లే మార్గంలో ఆటోలు ద్విచక్ర వాహనదారులు క్రమబద్ధీకరణ లేకుండా ఎక్కడపడితే అక్కడ నిలుపుదల చేయడంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్లు, ప్రయాణీకులు చాలా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తోందని వాపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి ఎక్కడబడితే అక్కడ వాహనాలను నిలుపుదల చేయకుండా చర్యలు తీసుకోవాలంటూ ఆర్టీసీ బస్సు డ్రైవర్లు కోరుతున్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో 45వ రోజు అన్న క్యాంటీన్

యలమంచిలి, మార్చి 15 ప్రభాతవార్త



యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా 45వ రోజు అన్న క్యాంటీన్ యలమంచిలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం టిడిపి ఎన్నారై మహి ళా విభాగం ఆర్థిక సహాయంతో ప్రగడ నాగేశ్వర రావు కృషితో మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు సూచనలతో నిర్వహిస్తున్నారు. రూ.5లకే తిన్నంత భోజనం అందించడం చాలా ఆనందంగా ఉందని ఈ పథకం 2015లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో నిర్వహించారని మరలా ఆయన ముఖ్య మంత్రి అయితే అన్న క్యాంటీన్ తెరుస్తారని ప్రజలు అనుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, క్లస్టర్ ఇన్‌చార్జ్ బోద్దప శ్రీనివాసరావు, గొర్లె బాబురావు, సాగర్ హుస్సేన, కోన హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు







యలమంచిలి, మార్చి 15 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొక్కిరాపల్లి గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9గం.ల లోపు చేరుకున్న విద్యార్థుల ను పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించారు. పరీక్షా కేంద్రాల ప్రధాన గేటు వద్దే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీచేసి లోపలికి అనుమతించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి గురి కాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పట్టణ ఎస్సై పాపినాయుడు యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన ద్వారం వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీచేసి లోపలికి పంపించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యలమంచిలి కొక్కెరాపల్లి సమీపంలో కొక్కిరాపల్లి గురుకుల పాఠశాలలో పరీక్షలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. యలమంచిలి పట్టణం నుండి కొక్కరాపల్లి గురుకుల పాఠశాలకు పరీక్షా కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు ప్రధాన అడ్డంగా ఉండే రైల్వే గేటు వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసినందుకు పట్టణ పోలీసులకు విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఈ రైల్వే గేట్ వద్ద ఎప్పుడు ట్రాఫిక్ సమస్య ఉండడంతో విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ సూచనలతో టౌన్ ఎస్ఐ పాపి నాయుడు రైల్వే గేటు దగ్గర సిబ్బందిని ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రానికి వెళ్లే విద్యార్థులకు ట్రాఫిక్ సమస్య లేకుండా చూడడం జరిగిందని తెలిపారు.

## రెండవరోజు కొనసాగిన డ్రైనేజీ పూడికతీత పనులు

యలమంచిలి, మార్చి 15 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలోని ప్రధాన మెయిన్ రోడ్డు వద్ద డ్రైనేజీ పూడికతీత పనులు రెండవ రోజు కూడా చేపట్టారు. ప్రధానంగా షాపులు ముందు కాలువలను మీద పలకలను కాలువలు తీయకుండా ఉండే విధంగా ప్లాస్టింగులు చేయడం వల్లే ఈ పూడికతీత పనులు ఆలస్యమయ్యాయని షాపులు ముందు డ్రైనేజీపై ఇకపై పూర్తిగా పలకులు వెయ్యరాదని మున్సిపల్ అధికారులు షాపు యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. పూడిక తీత పనులను దగ్గర ఉండి పూర్తిస్థాయిలో తీసే విధంగా పట్టణ ఆరోగ్య శాఖ అధికారి పల్లా శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

## మేలుకొలుపు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

పాడేరు, మార్చి15, ప్రభాతవార్త





ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల వాలంటీర్ ఆర్గనైజేషన్ ప్రతినిధి పి.శివప్రసాద్ మాట్లాడుతూ వస్తువు కొనుగోలులో మోసపోయిన వారు జాతీయ వినియోగదారుల పరిరక్షణ చట్టం-2019 ద్వారా వినియోగదారుల ఫోరంని ఆశ్రయించి చట్టబద్ధంగా తన నష్టానికి గల పరిహారాన్ని పొందవచ్చునని చెప్పారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్.శివప్రసాద్ మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణ చట్టం ఏవిధంగా ఆవిర్భవించింది. ఈ సంవత్సరం వినియోగదారుల హక్కుల (ఇతివృత్తం స్వచ్ఛమైన ఇంధన పరివర్తనల ద్వార వినియోగదారుల సాధికారత కల్పించడం)ను తెలిపారు. అదే విధంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ప్రతీనెల వినియోగదారుల చట్టం అవగాహన కొరకు ముద్రించి విడుదల చేయబోతున్న మేలుకొలుపు సంచిక గురించి తెలిపారు. శాఖాపరంగా ముద్రిస్తున్న సంచికకు వినియోగదారులు చందాదారులై అందులోని అంశాలపై చైతన్యవంతులు కావాలని వినియోగదారుల హక్కుచట్టం ద్వారా లబ్ధిపొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి షేక్ భాషా, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ బి.గణేష్ కుమార్, జిసిసి డివిజినల్ మేనేజర్ కె.పార్వతమ్మ, కన్స్యూమర్ ఆర్గనైజేషన్ సభ్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 17న అరకువేలీ ప్రభుత్వ ఐటిఐలో మినీ జాబ్ మేళా

పాడేరు, మార్చి15,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ, శిక్షణ శాఖ వారి సహకారంతో అరకువేలీ ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో మినీ జాబ్ మేళా 17న ఉదయం 10గం. నుండి నిర్వహించనున్నామని అల్లూరి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ బుధవారం పేర్కొన్నారు. మదర్ అండ్ ఫాథర్ హోమ్ కేర్ సర్వీసెస్, డెక్కన్ ఫైన్ కెమికల్స్, వైఎస్‌కె ఇన్ఫోటెక్, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమో రూ.10 వేలు నుండి రూ.15వేలు వరకు ఉంటుందని 18 నుండి 30 సం.లోపు స్త్రీ, పురుషులకు అర్హులని విశాఖపట్నం, కడప, ఆంధ్రప్రదేశ్‌లో ఉంటుందని ఆయన కోరారు.

## కాఫీ తోటలు ఏకీకరణపై సమగ సర్వే చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

పాడేరు మార్చి 15 ప్రభాతవార్త



కాఫీ తోటల ఏకీకరణపై సమగ్రమైన సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ ఆదేశించారు. కాఫీ రైతులకు ఎకరాకు 900 కాఫీ మొక్కలను గతంలో పంపిణీ చేసి నాటించడం జరిగిందని అన్నారు. ఎకరా భూమిలో 650 మొక్కలకు తక్కువ ఉన్న తోటల్లో సర్వే చేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. కాఫీ తోటలు పునరుద్ధరణకు చర్యలు చేపడతామన్నారు. బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో 11 మండలాల ఉద్యానవన అధికారులు, కాఫీ కన్సల్టెంట్లు, లైజాన్ వర్కర్లు, కాఫీ బోర్డు అధికారులతో కాఫీ కన్సలిడేషన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ రైతులు ఆదాయం పెరిగే విధంగా కాఫీ తోటలు పునరుద్ధరణ జరగాలన్నారు. లైజాన్ వర్కర్ల పరిధిలో 75 నుండి 100 ఎకరాలలో, రైతుల సమక్షంలో కాఫీ తోటల్లో పర్యటించి సర్వేచేయాలని సర్వే నమూనా పత్రాలను లైజాన్ వర్కర్లకు అందజేశారు. సర్వే ఏవిధంగా చేయాలో వివరించారు. 70 వేల మందికి అటవీ హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం రైతు భరోసా అందిస్తోందని ఆయా డబ్బును కాఫీ తోటల అభివృద్ధికి పెట్టుబడిగా ఉపయోగించుకోవాలని రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం రూ.13500లు రైతు భరోసాగా అందిస్తోదని దానిని వ్యవసాయం, ఉద్యాన వనపెట్టు బడులకు వినియోగించుకోవాలన్నారు. ఈనెల 20న ఆర్.వి.నగర్‌లో కాఫీ సాగుపై శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఉద్యానవన అధికారులు విధిగా హాజరు కావాలని అన్నారు. 52 నర్సరీలలో కాఫీ మొక్కలు పెంపకం డిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ 52 నర్సరీలలో కాఫీ పెంచుతున్నామన్నారు. ఈ ఏడాది మరో 16 వేల ఎకరాలలో కాఫీ తోటలుగా చేపట్టామన్నారు. పాత కాఫీ తోటలో పొదలు తొలగింపు, పూనింగ్ అవగాహన కల్పించాలన్నారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (పిటిజి) ఎం.వేంకటేశ్వరరావు, కాఫీ బోర్డు డిడి జయంతి ఘోష్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు, ఐటిడిఏ పిహెచ్ఓ ఎన్.అశోక్, ఎస్ఎల్ఓ విష్ణు, ఉద్యానవన అధికారులు, లైజాన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థి పవన్ కుమార్ రాజ్ ప్రతిభ



పాడేరు, మార్చి15,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ బి.పవన్ కుమార్ రాజ్ ద్వితీయ సంవత్సరం బీకాం రీజనల్ డైరెక్టరేట్ ఆఫ్ ఎన్ఎస్ఎస్ హైదరాబాదు, వైఎన్ కాలేజ్ అటానమస్ నరసాపురం వారు సంయుక్తంగా నిర్వహించిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో భాగంగా వివిధ సాంస్కృతిక పోటీలలో పాడేరు కళాశాల విద్యార్థి ప్రథమ బహుమతికి ఎంపిక అయ్యాడు. అలాగే వక్తృత్వ పోటీల్లో కూడా ప్రథమ బహుమతికి ఎంపిక అయ్యాడు. ఈ ఎంపికైన విద్యార్థికి కళాశాల ప్రిన్సిపాల్ డా.వనుము చిట్టి అబ్బాయి కళాశాలలో విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని సర్టిఫికెట్స్‌ను అందజేశారు. ప్రస్తుతం యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. బహుమతులు గెలుపొందిన విద్యార్థికి కళాశాల ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కళాశాల సిబ్బంది విద్యార్థులు అభినందించారు.

## జిఓనెం.3 రద్దు చేయాలని విజయసాయిరెడ్డికి వినతి

### స్థానిక ఆదివాసీలకు 100% ఉద్యోగాలు కల్పించాలంటూ ఢిల్లీలో గిరిజన ఉద్యోగుల సంఘం డిమాండ్

పాడేరు, మార్చి15, ప్రభాతవార్త



గిరిజన ఉద్యోగుల సంఘం ఢిల్లీ పర్యటనలో అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి నేతృత్వంలో గిరిజన ఉద్యోగుల సంఘం, ఏపీ ఆదివాసీ జేఏసీ, ఎఐఎస్‌టిఈఎఫ్ ప్రతినిధులతో వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆదివాసీలకు తీవ్రంగా అన్యాయం జరిగే శామ్యూల్ ఆనంద్ ఏకసభ్యకమిటీ నివేదికను పరిగణనలోకి తీసుకోరాదని, విజయసాయిరెడ్డిని కోరడం జరిగిందన్నారు. ఆదివాసీలకు ఎట్టి పరిస్థితుల్లోను అన్యాయం చేయమని విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారని అలాగే జిఓ నెం.3ని సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో స్థానిక ఆదివాసీలకు 100% ఉద్యోగాలు, ప్రమోషన్స్ కల్పించే విధంగా షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం ప్రక్రియను ప్రారంభించడానికి కృషి చేయాలని, అలాగే ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే జీవో నెం.3పై ప్రైవేట్ బిల్లు ప్రవేశ పెట్టాలని కోరామన్నారు. దీనికి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా ప్రవేశపెడతామని హామీ ఇచ్చారన్నారు. జీఓ నెం.3రద్దు తర్వాత ప్రభుత్వం ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదని ఎంపీ మాధవి అన్నారు. ఎంపీని కలిసిన వారిలో అఖిలభారతీయ గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోచలి రామకృష్ణ, జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర,నెహ్రూ, కె.బలరాం, ఎఐఎస్‌టిఈఎఫ్ రాష్ట్ర నాయకులు చిట్టపులి శ్రీనివాస్ పడాల్, సోమెలి సింహాచలం, శ్రీరామ్, ఎం.వినోద్ పాల్గొన్నారు.

## వైభవంగా నూకాలమ్మ విగ్రహ ప్రతిష్ట



గొలుగొండ, మార్చి 15 ప్రభాతవార్త

లింగంపేట గ్రామంలో నూతనంగా పునర్నిర్మించిన నూకాలమ్మ దేవాలయంలో బుధవారం నూకాలమ్మ పోతురాజు బాబుల విగ్రహాల ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఆలయ ట్రస్ట్ చైర్మన్ బొందల నూకరత్నం ఆలయ పూజారి గోలకొండ త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ట కోసం వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం 10గంటల సమయంలో విగ్రహ ప్రతిష్ట కావించారు. గొలుగొండకు చెందిన కీర్తిశేషులు కుంత్సం సత్యనారాయణ కుటుంబీకులు నూకాలమ్మ పోతురాజు బాబు విగ్రహాలకు రూ.3 లక్షలు విలువ చేసే రెండు వెండి కిరీటాలను బహుకరించారు. అలాగే లింగంపేట గ్రామానికి చెందిన అంబటి ప్రసాద్ అరతులం బంగారం ముక్కుపుడకను అమ్మవారికి బహుకరించాడు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రతిష్ట కార్యక్రమానికి చుట్టుపక్కల నుండి పలు గ్రామాల ప్రజలు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కనులారా వీక్షించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి పుట్టి పూర్వక చరిత్రను హరికథ ద్వారా భక్తులకు వివరించారు. అలాగే పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రతిష్టానంతరం సుమారు 4 వేల మంది భక్తులకు గోలకొండ కుటుంబీకుల సహకారంతో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొందల రాజు మండల వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ( బాబ్జి), స్థానిక సర్పంచ్ సంతోష్ కుమార్, ట్రస్ట్ మాజీ చైర్మన్ గోలకొండ లింగయ్య, ఎంపీటీసీ గొంతిన మహాలక్ష్మి తో పాటుగా పలువురు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మిరియాలకోతకు వెళ్లి చెట్టు నుంచి జారిపడి వ్యక్తి మృతి

చింతపల్లి మార్చి 15 ప్రభాతవార్త



మిరియాల కోతకు వెళ్లి చెట్టు నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చిన్నబరడ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చింతపల్లి మండలంలోని పెదబరడ పంచాయితీ పరిధిలోని చిన్నబరడ గ్రామానికి చెందిన మామిడి లక్ష్మణరావు(40) మిరియాలు కోతకు వెళ్లి ప్రమాదవశాత్తు మిరియాల ఉన్న చెట్టు ఎక్కి మిరియాలు కోస్తూ ఉండగా కాలుజారి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హుటాహుటీన లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ప్రథమ చికిత్స అందించారు. అప్పటికి లక్ష్మణరావు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. సంఘటనపై చింతపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉపాధి కల్పన పథకం సద్వినియోగం చేసుకోవాలి : ఖాదీ కమిషన్ బోర్డు ఏడి పద్మ

చింతపల్లి, మార్చి 15 ప్రభాతవార్త





ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఖాదీ కమీషన్ బోర్డు ఏడి వి.పద్మ అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి కల్పన పథకం, ఖాదీ కమిషన్ బోర్డు ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని ఈ ప్రాంత నిరుద్యోగ యువత ముందుకు వచ్చి చిన్న పరిశ్రమలు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆమె సూచించారు. ఈ పథకం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఎంతోమంది ఉపాధి అవకాశాలు పొందాలని గిరిజన ప్రాంతంలో చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే మైదాన ప్రాంతానికి దీటుగా అభివృద్ధి చెందడమే కాకుండా ఉపాధి పొందడం ఖాయమన్నారు. దీంతో గిరిజన ప్రాంతంలో నిరుద్యోగ సమస్య తొలగిపోతుందన్నారు. తయారు చిన్న పరిశ్రమల ప్రాజెక్టులు ఏర్పాటుకు నిరుద్యోగ యువత గరిష్టంగా సుమారు రూ.50 చెల్లించాలన్నారు. నిరుద్యోగ యువతకు 35 శాతం సబ్సిడీపై బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకుల నుండి రుణం పొందిన నిరుద్యోగ యువత తయారు చిన్న పరిశ్రమాలు యూనిట్ ఏర్పాటు చేసుకొని లాభ పడడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాది కమిషన్ బోర్డు జూనియర్ ఇన్‌స్పెక్టర్ సురేష్, జిల్లా డిఆర్డిఏ పిడి మురళి, లీడ్ జిల్లా మేనేజర్ రవితేజ, పరిశ్రమల శాఖ ఏడి నవీన్, కెవిఐసి ఆనంద్, స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజర్ సుమారు 300 మంది గిరిజన నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## మోతుగూడెంలో 50 కేజీల గంజాయి పట్టివేత

మోతుగూడెం, మార్చి15 ప్రభాతవార్త



అల్లూరి సీతా రామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సతీష్ కుమార్ వారి ఆదేశాలు మేరకు మోతుగూడెం ఎస్సై వాసంసెట్టి సత్తిబాబు వారి సిబ్బందితో కలిసి సుకుమామిడి గ్రామ శివారు వద్ద వాహనాల తనిఖీ చేయు సమయంలో సుకుమామిడి గ్రామం నుండి కన్నోడ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి 2 ప్లాస్టిక్ మూటలలో ఎం.హెచ్ 04 హెచ్.ఎన్ 5165 నెంబరు కలిగిన కారులో తరలిస్తున్న రెండు బస్తాలలో వున్నా 50 కేజీల గంజాయిని పట్టుకోవడం జరిగినదని తెలిపారు. దీని విలువ లక్షాయాభై వేల రూపాయలు వుంటుందన్నారు. అరెస్టైన ముద్దాయిల ఆస్లామ్, రిజ్వానా, కొర్రా ఇంద్రాలపై కేసు నమోదు చేసి కోర్టుకి తరలిస్తున్నట్లు తెలిపారు. వీరిలో ఇద్దరు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా ఒకరు ఒడిశా, ఏనుగురే గ్రామానికి చెందిన వారు కాగ అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఏ.ఎస్సై పట్టాభిరామయ్య, రాజేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్ సత్తిబాబు, సోమరాజు రాజురవి చంద్ర కానిస్టేబుల్స్ సన్యాసిరావు మురళి కృష్ణ శివ ప్రసాద్ నరేష్, ఏ.ఆర్.సిబ్బంది పాల్గొన్నారు. రెండు కీప్యాడ్ సెల్ ఫోన్లు, ఒక పల్సర్ బైక్ స్వాధీనం చేసుకున్నారు.

## ఏఎస్ఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, మార్చి 15 ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం 17న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ ఏఎస్ఆర్ నగర్ ఫీడర్ విద్యుత్ మరమ్మతులు చేయు నిమిత్తం ఉదయం 9.30గం.ల నుండి సాయంత్రం 4.30గం. వరకు ఏఎస్ఆర్ నగర్ ఏరియా, వాల్వో ఆఫీస్ వెనుక వైపు వున్న ఏరియా, మైత్రి ఇన్‌ఫ్రా ఏరియా, వుడా చిల్డ్రన్ పార్క్ ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని జోన్-1, ఈఈ జి.సత్యనారాయణ తెలిపారు.

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



విజయనగరం,మార్చి 15 ప్రభాతవార్త : ఇంటర్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి బుధవారం తనిఖీ చేశారు. ఆమె డెంకాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌ను సందర్శించారు. తాగునీరు, తరగతి గదిలో లైట్లు, ఫ్యాన్లు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష నిర్వణకు తీసుకున్న చర్యలను కళాశాల ప్రిన్సిపాల్ వివరించారు. పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని, మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూడాలని, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుతించవద్దని కలెక్టర్ ఆదేశించారు.

**తొలిరోజు 24,389 మంది హాజరు :**

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు పరీక్షకు 19,880 మంది సాధారణ విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 19,140 మంది హాజరయ్యారు. 740 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ కోర్సుకు సంబంధించి 5945 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 5,249 మంది హాజరయ్యారు. 696 మంది గైర్హాజరయ్యారు. మొత్తంమీద తొలిరోజు పరీక్షను 24,389 మంది రాశారు. మాల్ ప్రాక్టీసుకు పాల్పడిన ఇద్దరు విద్యార్థులను డిబార్ చేశారు.

## జనసేనపార్టీ ఆవిర్భావ సభ విజయవంతం

### – పార్టీ నాయకులు వబ్బిన



శృంగవరపుకోట, మార్చి 15 ప్రభాతవార్త : జనసేనపార్టీ ఆవిర్భావ సభ విజయవంతమైందని ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ సీనియర్ నాయకులు వబ్బిన సత్యనారాయణ తెలిపారు.బుధవారం ఆయన "ప్రభాతవార్త"తో మాట్లాడుతూ మచిలీపట్నంలో ఈ నెల 14వ తేదీన జరిగిన జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ సభను అత్యంత ఘనంగా నిర్వహించారని తెలిపారు. ఈ ఆవిర్భావ దినోత్సవం సభకు రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు అయిదు లక్షల మందికి పైగా జనసైనికులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. విజయనగరం జిల్లా నుంచి ఎనిమిది బస్సులు, కార్లతో సుమారు అయిదు వందల మందికి పైగా జనసైనికులు ఆవిర్భావ సభకు తరలివెళ్లారన్నారు.అలాగే ఎస్.కోట నియోజకవర్గం నుంచి సుమారు రెండు వందల మందికి పైగా బస్సులు, కార్లలో జనసైనికులు ఆవిర్భావ సభకు తరలి వెళ్లారన్నారు.ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రసంగంలో అన్ని కులాలను ప్రస్తావించారని నేను ఏఒక్క కులానికి నాయకుడను కాదని ఆయనకు అందరూ సమానమని తెలియజేశారని ఆయన తెలిపారు.దీంతో సభలో ప్రజల నుంచి పెద్ద ఎత్తున జేజేలుతో మద్దత్తు లభించిందని తెలిపారు. మరి వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను అంతమొందించడమే పవన్ కళ్యాణ్ లక్ష్యమని ఆయన ప్రసంగించారని తెలిపారు. మొత్తం మీద జనసేనపార్టీ ఆవిర్భావ సభ విజయవంతమైందన్నారు. ఎస్.కోట నియోజకవర్గంలో జనసేనపార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని పార్టీ ఆవిర్భావ సభతో మాలో పార్టీ పట్ల మరింత విశ్వాసం పోందామని ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ సీనియర్ నాయకులు వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం చేయాలి



పార్వతీపురం, మార్చి 15 ప్రభతవార్త : పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్ అన్నారు. పార్వతీపురం ఐటిడిఎ సమావేశ మందిరంలో బుధవారం విద్యా సంబంధిత అంశాలపై మండలపరిషత్ అభివృద్ధి అధికార్లు, మండల విద్యాశాఖ అధికారులతో ప్రాజెక్టు అధికారి సమీక్షించారు. ఏప్రిల్ 3వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసే విధంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. విద్యార్థులు వెనుకబడి ఉన్న సబ్జెక్టులను గుర్తించి తగిన తర్ఫీదు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో బడి బయట పిల్లలు ఎవరూ ఉండరాదని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండాలని స్పష్టం చేశారు. జగనన్న గోరు ముద్ద క్రింద సంపూర్ణ పోషణ విద్యార్థులకు అందాలని ముఖ్యంగా బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఆయన అన్నారు. రక్త హీనతతో ఉన్నవారి పట్ల నిశిత దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. విద్యా హక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలలలో 25 శాతం సీట్లు పేద వర్గాలకు కేటాయింపుపై పర్యవేక్షణ విధిగా చేయాలని ఆయన ఆదేశించారు. పాఠశాలల్లో బైజూస్ బోధన పరిశీలించాలని, విద్యార్థులకు ప్రామాణిక విద్య అందాలని ఆయన అన్నారు. నాడు-నేడు పనులపై దృష్టి సారించాలని సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, డెప్యూటీ ఈవో పి.బ్రహ్మాజీ రావు, టిపిఎంయు ఏపిడి వై.సత్యంనాయుడు, ఎంపిడిఒలు, ఎపిఎంలు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు



విజయనగరం క్రైం, మార్చి 15 ప్రభాతవార్త : పట్టణ రైల్వేస్టేషన్ వద్ద వాహన తనిఖీలను విజయనగరం ఒకటో పట్టణ పోలీసులు చేపట్టి, గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 20 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు విజయనగరం ఒకటో పట్టణ సి.ఐ బి.వెంకటరావు బుధవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే ఈ నెల 14వ తేదీ రాత్రి రైల్వే స్టేషన్ కూడలిలో వాహన తనిఖీలు చేపట్టారు. బుధవారం ఒడిసా రాష్ట్రంకు చెందిన ముగ్గురు వ్యక్తులు బ్యాగులతో అనుమానస్పదంగా సంచరిస్తుండగా, సి.ఐ వెంకటరావు, సిబ్బంది వారిని ఆపి, బ్యాగులు తనిఖీ చేశారు. వారి బ్యాగుల్లో 20 కిలోల గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. వారిని ప్రశ్నించగా తాము ఒడిసా కోరాపుట్ జిల్లాకు చెందిన వారమని, డబ్బులు సంపాదించుకోవాలనే లక్ష్యంతో తమ రాష్ట్రం నుంచి గంజాయిని తరలిస్తూ పోలీసులకు పట్టుబడినట్లు తెలిపారు. నిందితుల వద్ద 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించినట్లుగా ఒకటో పట్టణ సి.ఐ వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ ఎస్.ఐలు రామగణేష్, బాస్కరరావు, ఎఎస్ఐ మన్మథరావు, హెడ్ కానిస్టేబుల్ ఎ.వి.రమణ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



గుమ్మలక్ష్మీపురం, మార్చి 15 ప్రభాతవార్త : మండల కేంద్రమైన భద్రగిరిలో ఏర్పాటు చేసిన మూడు ఇంటర్ పరీక్ష కేంద్రాలోని పోలీస్ బందోబస్తు మధ్య ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భద్రగిరిలోని పిటిజి బాలికల కళాశాల పరీక్షా కేంద్రంలో 279 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా ఏపీటీడబ్ల్యు బాలుర గురకుల కళాశాల పరీక్ష కేంద్రంలో 325 మంది విద్యార్థులు హాజరు కాగా అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలోని 380 మంది ఇంటర్ ప్రథమ సంవత్సర తెలుగు పరీక్షలు రాశారు.

## దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ద్రోహదం

### – ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మలీల



విజయనగరం, మార్చి 15 ప్రభాతవార్త : ప్రస్తుతం ఎండలు వేడిమి ద్వారా ప్రజలకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.పద్మలీల అన్నారు. నగరంలో కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ, ఏంజెల్ ఎన్‌జివో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆమె బుధవారం ప్రారంభించారు. విజయనగరం పట్టణ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.పద్మలీల మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి ఎండలకు వడ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చల్లని నీరు, చల్లని మజ్జిగ, పళ్ల రసాలు, ద్రవ పదార్థాలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకుందామని పిలుపునిచ్చారు. వేసవి ఎండలు వేడిమికి, వడ దెబ్బకు తట్టుకొనే విధంగా కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ, ఏంజెల్ ఎన్‌జివో వారు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రోగులకు ఈ చలివేంద్రం ద్వారా చల్లని మజ్జిగ, చల్లని మంచి నీరు రోగులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాయుడు, ఆసుపత్రి ఆర్ఎం డిసిహెచ్ డాక్టర్ గౌరీశంకర్ మెప్మా పిడి ఆధ్వర్యంలో సన్యాసిరావు మెప్మాకు చెందిన హెచ్ఆర్‌పి సభ్యులు సంతోషి, అనురాధ, సుధా, శైలు, ఉమా, ఈశ్వరమ్మ, రాధారమణి, లత, శ్యామల, సమాచార శాఖలో పని చేసి పదవి విరమణ చేసిన ఆనంద్ బ్రదర్, గోపాల్స్ పాల్గొని సహాయ సహకారం అందిచడం జరిగిందని కన్స్యూమర్ సొసైటీ, ఏజెంల్ ఎన్‌జివో అధ్యక్షులు ఎం.ఎస్.శ్రీనివాసరావు తెలియజేశారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు



గజపతినగరం, మార్చి 15 ప్రభాతవార్త : నియోజకవర్గ కేంద్రమైన గజపతి నగరంలో ఇంటర్మీడియల్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కొంతమంది విద్యార్థులు కేంద్రం వద్ద పరుగులు తీశారు. గజపతినగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ఎం.వెంకటాపురంలో గల శ్రీకృష్ణ కళాశాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అన్ని గదుల్లోనూ నిఘా కెమెరాలు ఏర్పాటు చేశారు. నిషేదాజ్ఞల నడుమ ఈ పరీక్షలు జరుగుతున్నాయి.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
గురువారం, 16 మార్చి 2023

## ఇంటర్ పరీక్ష రాస్తుండగా గర్భిణీకి పురిటినొప్పులు

### – ఆసుపత్రికి తరలించిన నిర్వాహకులు



పార్వతీపురం, మార్చి 15 ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియల్ మొదటి సంవత్సరం పరీక్షకు హాజరైన రెడ్డి దేవి అనే యువతికి పురిటి నొప్పులు వచ్చాయి. ఇది గమనించిన నిర్వాహకులు 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం పట్టణానికి చెందిన రెడ్డి దేవి అనే యువతి ఇంటర్ బైపీసీ చదివి వెటర్నరీలో శిక్షణ పొందింది. మళ్ళీ దానికి సంబంధించిన కోర్సును అభ్యసిస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటర్ పరీక్ష రాస్తుండగా కడుపులో నొప్పి వచ్చింది. పరీక్షా కేంద్రం నిర్వాహకులు యువతిని 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. దేవికి వైద్యపరీక్షలు నిర్వహించిన ఆస్పత్రి సూపరింటెండెంట్ వాగ్దేవి పురిటినొప్పులు ప్రారంభమైనట్లు నిర్ధారించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమనే నిబంధనతో విద్యార్థులు ఉరకలు పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు రాసేవారిలో పెళ్లి అయిన మహిళలు కూడా ఉన్నారు. అయితే ఓ మహిళ 9 నెలల గర్భిణి పరీక్షకు హాజరైంది. పరీక్షా సమయానికి అందరినీ లోపలికి పంపారు. అంతా హడావుడిగా లోపలికి వెళ్లారు. ప్రశ్నాపత్రం తీసుకుని ప్రశాంతంగా పరీక్ష రాస్తున్న సమయంలో అనుకోకుండా ఆమెకు పురిటినొప్పులు రావడం మొదలయ్యాయి.

**అప్రమత్తమైన కళాశాల సిబ్బంది..**

పురిటి నొప్పులు రావడంతో దేవిని 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రి నుంచి తిరిగి పరీక్ష రాసేందుకు కళాశాలకు వెళదామనుకుంది. కానీ సూపరింటెండెంట్ వాగ్దేవి పరీక్షలు నిర్వహించి పురిటినొప్పులు ప్రారంభమైనట్టు నిర్ధారించారు. తక్షణమే ఆమెను ఆసుపత్రిలో జాయిన్ చేయాలని చెప్పారు. ఆమెతో పాటు భర్త జనసేన నాయకుడు కరుణ కూడా వెంటే ఉండగా వైద్య సిబ్బంది చెప్పినట్లు ఆమెను దగ్గరుండి ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో మహిళా పోలీసు, వైద్య సిబ్బంది ఉన్నారు. ప్రస్తుతానికి ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఆర్ఓను సరెండర్ చేయాలి

### – డీఎంఏకు కమిషనర్ నివేదిక

విజయనగరం కార్పొరేషన్, మార్చి15 (ప్రభాత వార్త) : విజయనగరం నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారి శ్రీనివాసరావును సరెండర్ చేయాలని కోరుతూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (డీఎంఏ)కు కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు నివేదిక పంపినట్లు తెలిసింది. వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్, ఇతర అధికారిక కార్యక్రమాలకు హాజరు కాకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి, క్రమశిక్షణారాహిత్యం, ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం, స్విచ్ ఆఫ్ చేయడం, పన్నుల వసూళ్లలో అలసత్వం వహించడం, షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో అద్దెలు వసూలు చేయకపోవడం, రోడ్డు మార్జిన్ ఆశీల పాట నిర్వహించకపోవడం తదితర కారణాలను దృష్టిలో పెట్టుకొని శ్రీనివాసరావును సరెండర్ చేయాలని డీఎంఏకు నివేదిక పంపినట్లు తెలిసింది. ఈ విషయాన్ని మేయర్ వెంపడాపు విజయలక్ష్మికి కూడా నివేదించినట్లు తెలిసింది.

## నేడు పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలు

### అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జరపాలి – జిల్లా కలెక్టర్ సూర్యకుమారి

విజయనగరం, మార్చి 15 ప్రభాతవార్త : అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను మార్చి 16న జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో గురువారం ఉదయం 10 గంటలకు పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## ఇంటర్ పరీక్షకు 38 మంది గైర్హాజరు



నెల్లిమర్ల, మార్చి 15 ప్రభాతవార్త : నెల్లిమర్లలో రెండు కేంద్రాల్లో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు, బాల యోగి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 435 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 411 మంది మాత్రమే హాజరయ్యారు. మొత్తం 24 మంది గైర్హాజరయ్యారు. అలాగే బాలయోగి గురుకుల కళాశాల కేంద్రంలో 361 మంది హాజరు కావాల్సి ఉండగా 347 మంది హాజరయ్యారు. 14 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షల నిర్వహణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా సంధ్యారాణి పుట్టిన రోజు వేడుకలు



సాలూరు, మార్చి 15 ప్రభాతవార్త : టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుమ్మిడి సంధ్యారాణి పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులు ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా వేడుకగా నిర్వహించారు. బుధవారం ఉదయం సంధ్యారాణి నివాసం వద్దకు తెలుగు దేశం పార్టీ పట్టణ, మండలనాయకులు, కార్యకర్తలు చేరుకుని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం కుటుంబ సభ్యులు, టీడీపీ శ్రేణులు మధ్య ఆమె కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ పుట్టినరోజు వేడుకలలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, గుళ్ల వేణు, బందాపు సతీష్, రమణ, పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోరు బావులకు మరమ్మతులు.. గ్రామస్తులు హర్షం



వేపాడ, మార్చి 15 ప్రభాతవార్త : వేపాడ మండలంలోని నీలకంఠ రాజపురం గ్రామపంచాయతీలో మూడు బోరుబావులకు బుధవారం మరమ్మ త్తులు జరిపారు. భర్తవాని పాలెం గ్రామంలో ఒక బోరు బావి, నీలకంఠ రాజపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఒక బోరుబావి, బోజంకి అమ్మాజీ ఇంటి సమీపంలోని ఒక బోరు బావి మరమతులకు గురికావడంతో గత కొంతకాలంగా మంచినీటి కోసం గ్రామస్తులు ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో బోరుబావులకు మరమ్మతులు జరిపించి మంచినీటి సౌకర్యాన్ని కల్పించినందుకు స్థానిక సర్పంచ్ గోటివాడ దేవికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భేతాళ రాజకీయం..!




### కడుబండికి అసమ్మతి సెగ!

### పొమ్మనుకుండా పొగ పెడుతున్న వైనం!!

విజయనగరం, మార్చి 15 (ప్రభాతవార్త) : జిల్లాలోని శృంగవరపుకోట నియోజకవర్గంలో ఏం జరుగుతోంది.? అధికారపక్షంలో అసమ్మతిసెగ రాజుకుందా? సిట్టింగ్ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు పొమ్మనుకుండా పొగ పెట్టారా? మరి నియోజకవర్గంలో అధికారపక్ష రాజకీయ వ్యూహం ఏమిటి? ఇవి ప్రస్తుతం శృంగవరపుకోట నియోజకవర్గంలో అధికారపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వితీయశ్రేణి నాయకులకు, కార్యకర్తలకు ఉన్నటువంటి పలు సందేహాలు. వీటికి సమాధానం చెప్పేవారు లేరు. ఇవన్నీ భేతాళ ప్రశ్నలే. తెలిసీ సమాధానం చెబితే ఒక తంటా. తెలిసీ సమాధానం చెప్పకపోతే మరో తంటా. తెలిసీ తెలియక ఏదేదో ఊహించుకుంటే అది ఎవరికి వారికే శాపం. ఆ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు వైకాపా నేతలకే అర్థం కావడం లేదు. ఒకటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకు రాజకీయ ప్రతికూల వాతావరణం సర్వత్రా అంతకంతకు విస్తరిస్తోంది. కడుబండి తీరుపై ఏ ఒక్కరిలో సంతృప్తి లేదు. రాజకీయ అసంతృప్తి అలా పెరుగుతూనే ఉంది. చాప కింద నీరులా అసమ్మతి విస్తరించింది. నియోజకవర్గంలో రాజకీయం నివురుగప్పిన నిప్పులా ఉంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని ఒక విచిత్రమైన రాజకీయ అనిశ్చిత పరిస్థితి అధికార పక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది.

**కడుబండి గోబ్యాక్ :**

ప్రస్తుతం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అనూహ్య పరిణామాలను ఎదుర్కొంటున్నారు. సాక్షాత్తూ స్వపక్షంలోనే ఒకింత అసమ్మతిగళం వినిపిస్తోంది. కడుబండి గోబ్యాక్ అన్న నినాదం ఇప్పుడిప్పుడే వినిపిస్తోంది. పార్టీ శ్రేణుల మధ్య గోబ్యాక్ గుసగుసలు వినవస్తున్నాయి. వాస్తవానికి కడుబండి గజపతినగరం నియోజకవర్గానికి చెందిన వారు. ఎన్నికల్లో కడుబండిని శృంగవరపుకోట నుంచి బరిలోకి దింపారు. కడుబండి ఎన్.ఆర్.ఐగా గుర్తింపు పొందారు. అమెరికా నుంచి వచ్చిన కడుబండి ఎస్.కోట ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఇదే ఆయనకు పెనుశాపమైంది. ఓవైపు ప్రజలకు దూరం. మరోవైపు పార్టీశ్రేణులకు దూరం. కేవలం కొంతమంది నేతలకు మాత్రమే కడుబండి అందుబాటులో ఉండటం చివరికి రాజకీయ వివాదంగా మారింది. దాని ఫలితమే ప్రస్తుతం నియోజకవర్గంలో పొమ్మనకుండా పొగపెట్టే పరిస్థితి ఏర్పడింది. కడుబండిని తిరిగి గజపతినగరం పంపించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నట్లు కనిపిస్తోంది.

**సమాలోచనలు!**

కాగా, అసమ్మతి రాగం ఊపందుకుంది. ఒకరు ఇద్దరై, ఇద్దరు నలుగురై, నలుగురు ఎనిమిది మందై అలా విస్తరించింది. కొందరు నాయకులు ఒక అడుగు ముందుకేశారు. ఇటీవల లక్కవరపుకోటలో రహస్య సమావేశం జరిగింది. పార్టీకి చెందిన ఒక నాయకుని పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశానికి పలువురు ఇతర నాయకులు పాల్గొన్నారు. కార్యకర్తలు భాగస్వామ్యం వహించారు. చర్చ తీవ్రంగానే జరిగింది. మొత్తం వ్యవహారమంతా కడుబండి చుట్టూ సాగింది. సమాచారం పార్టీ పెద్దలకు చేరింది. వెంటనే పార్టీ పెద్దలు స్పందించారు. ఉత్తరాంధ్ర సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి దృష్టికి వెళ్ళింది. ఆయన వెంటనే జోక్యం చేసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సంయమనం పాటించాలని హితవు పలికినట్లు సమాచారం. ఎవరూ నోరు మెదపవద్దని చెప్పకనే చెప్పినట్లు భోగట్టా. దరిమిలా ఎవరికి వారు మౌనం వహించినట్లు తెలిసింది. మొత్తంమీద ఎస.కోట నియోజకవర్గం పరిధిలో అధికార పక్షంలోనే ఏదో జరుగుతోందన్న సమాచారం దావానంలా వ్యాపించింది.

కాగా శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో అధికారపక్షానికి చెందిన పలువురు కీలక నాయకులను పదవులు ఇచ్చి అధిష్టానం సంతృప్తి పరిచింది. రాజకీయంగా అందరికీ అవకాశం కల్పించింది. ఎన్నికల సమయంలో టిక్కెట్ ఆశించి భంగపడ్డ పలువురికి పెద్ద పదవులే ఇచ్చారు. శోభాహైమావతి కుమార్తె, జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ శోభాస్వాతిరాణికి గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చారు. నెక్కల నాయుడుబాబుకు వెలమ సంక్షేమ కార్పొరేషన్ పదవి ఇచ్చారు. చిన్నంనాయుడుకు డిసిసిబి పదవి ఇచ్చారు. ఇందుకూరి రఘురాజుకు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చారు. కానీ మరి కొందరు అసమ్మతివాదులు తయారయ్యారు. కడుబండి పార్టీలోని సీనియర్ నేతలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినవస్తున్నాయి. ఈ కారణంగానే లక్కవరపుకోటలో కూరాకుల సూర్యరావు ఆధ్వర్యంలోనే అసమ్మతి వాదుల సమావేశం జరిగినట్లు తెలిసింది. ఈ సమావేశం ఆద్యంతం వాడీగా వేడిగా సాగినట్లు సమాచారం. అయితే వై.వి.సుబ్బారెడ్డి జోక్యంతో తాత్కాలికంగా సద్దుమణిగింది. ఈ అసమ్మతిసెగ కడుబండితో పాటు పార్టీ పెద్దలను కూడా ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ నేపథ్యంలో శృంగవరపుకోట నియోజకవర్గంలోని వైకాపాలో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. ప్రస్తుతం జిల్లాలో ఎస్.కోటలోని అధికారపక్షంలోని రాజకీయాలే చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో పార్టీ పెద్దలు సైతం ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. దీనిపై ముమ్ముందు ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారో, ఎలాంటి రాజకీయ పరిణామాలు జరగనున్నాయో వేచిచూడాల్సిందే.

## పరీక్షా కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ నిశాంత్ కుమార్



**పార్వతీపురం, మార్చి 15 ప్రభాతవార్త :** విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతినకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసే విధంగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షలు జరుగుతున్న తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరును కలెక్టర్ ప్రశ్నించగా కేంద్రంలో మొత్తం 347 మంది విద్యార్థులను కేటాయించగా 281 మంది విద్యార్థులు హాజరయ్యారని, 66 మంది గైర్హాజరయ్యారని చీఫ్ సూపర్డెంట్ బి. రేణుక తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి దృష్ట్యా తాగునీరు, ఓ అర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్లు అనుమతించవద్దని సూచించారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్ కి పాల్పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రత కల్పించాలని సబ్ ఇన్స్పెక్టర్ నీలకంఠంను ఆదేశించారు. ఉప తహాశీల్దార్ షేక్ ఇబ్రహీం, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్, డిఓ డి.తవిటి నాయుడు, గ్రామ సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మీ పూజితకు ఘనసత్కారం



**గజపతినగరం, మార్చి15 (ప్రభాత వార్త) :** నీట్ పీజీ ప్రవేశ పరీక్షలలో ఆల్ ఇండియా 22వ ర్యాంక్ సాధించిన డాక్టర్ లక్ష్మి పూజతన బుధవారం స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం సత్కరించారు. ఈ సందర్భంగా పూజతను అభినందనలతో ముంచెత్తారు. అలాగే పూజిత తల్లిదండ్రులు నాగమణి, సన్యాసిరావులను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కామేశ్వరరావు, విశ్వనాథ్, శివాజీ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియల్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు

**మక్కువ, మార్చి 15 ప్రభాతవార్త :** మండలంలో ఇంటర్మీడియల్ పరీక్షలకు మొత్తం 466 మంది ఉండగా 427 మంది హాజరు కావడం జరిగింది. 39 మంది గైర్హాజరయ్యారు. మొత్తం నాలుగు కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఏపీ మోడల్స్కూల్, కేజీబీవీ, రాజు జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల మక్కువలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

## నెలాఖరులోపు భూముల రీసర్వే పూర్తిచేయాలి

### డెంకాడ, పూసపాటిరేగ పర్యటనలో జిల్లా కలెక్టర్ సూర్యకుమారి



**డెంకాడ/పూసపాటిరేగ, మార్చి 15 ప్రభాతవార్త :** సమగ్ర భూముల రీసర్వేను నెలా ఖరులోగా పూర్తిచేసేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.సూర్యకుమారి రెవిన్యూ అధికారులు, సర్వే సిబ్బందిని ఆదేశించారు. భూముల రీసర్వే జరుగుతున్న తీరును పరిశీలించే నిమిత్తం జిల్లా కలెక్టర్ బుధవారం పూసపాటిరేగ, డెంకాడ మండలాల్లో పర్యటించారు. పూసపాటిరేగ మండలం లంకలపల్లి పాలెం, డెంకాడ మండలం గంట్లాంలో రీసర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అవసరమైన సంఖ్యలో గ్రామ సర్వేయర్లను డిప్యూటేషన్పై రీసర్వే పనుల కోసం నియమించినందున వారి సేవలను వినియోగించుకొని త్వరగా సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు. డెంకాడ మండలంలో రెండు బృందాలతో రీసర్వే జరుగుతున్నట్టు తహాశీల్దార్ ఆదిలక్ష్మి వివరించారు. పది గ్రామాల్లో పూర్తిచేశామని, మరో 16 గ్రామాల్లో పూర్తికావలసి వుందని వివరించారు. పూసపాటిరేగలో రీసర్వే జరుగుతున్న లంకలపల్లి పాలెంను సందర్శించి డిప్యూటీ తహాశీల్దార్ ద్వారా మండలంలో జరుగుతున్న సర్వే గురించి తెలుసుకున్నారు. సర్వేను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## మిథునం చిత్ర నిర్మాత ఆనందరావు మృతి



**రేగిడి, మార్చి 15 ప్రభాతవార్త :** మండలంలోని వావిలవలస గ్రామానికి చెందిన మయిద ఆనందరావు (కోటి) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఇటీవల ఆయన విశాఖపట్నంలో ఓ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఈయన రాజాం ఎఎంఆర్ విజన్ వ్యవస్థాపకునిగా, చిత్ర నిర్మాతగా, పారిశ్రామికవేత్తగా మంచి గుర్తుంపు పొందారు. ఈయన మృతి పట్ల రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి, మండలాల పలువురు నాయకులు జిల్లాలోని పలవురు ప్రముఖులు సానుభూతి వ్యక్తం చేశారు. తన స్వగ్రామం అయిన వావిలవలస గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## నేడు మద్యం దుకాణాలు మూసివేత

**పార్వతీపురం, మార్చి 15 ప్రభాతవార్త :** పట్టభద్రులు, స్థానిక సంస్థల శాసన మండలి సభ్యుల ఎన్నికల లెక్కింపు గురువారం జరుగుతున్న దృష్ట్యా జిల్లాలో మద్యం దుకాణాలు మూసివేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 135సి, ఏపి ఎక్సైజ్ చట్టం సెక్షన్ 20(1) క్రింద మద్యం దుకాణాలు, 2బి బార్లు, కల్లు దుకాణాలలో విక్రయాలు జరగకుండా మూసివేయడం జరుగుతుందని ఆయన వివరించారు. లెక్కింపు ప్రక్రియ పూర్తి అయ్యే వరకు మూసివేత కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ దీనిని విధిగా అమలు చేసి ఎన్నికల లెక్కింపు సజావుగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

# నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు

### – చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలి – ఈ నెల 21న ప్రపంచ జల దినోత్సవం



**విజయనగరం, మార్చి 15 ప్రభాతవార్త :** ఉగాది పండగ తర్వాత పొడి గాలులతో, వేసవి తీవ్రత ఎక్కువగా ఉంటుందని హెచ్చరికలు ఉన్న దృష్ట్యా జిల్లాలో ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి అధికారులకు ఆదేశించారు. ఎన్నికల కోడ్ ఎత్తివేసిన వెంటనే క్రాష్ ప్రోగ్రాం ప్రారంభించి 48 గంటల్లో బోరు బావులను, పైప్ లైన్లను మరమ్మతులను చేపట్టాలని, అందుకోసం యంత్రాంగాన్ని సిద్ధం చేయాలనీ ఆర్.డబ్లు,ఎస్ ఎస్.ఈ ఉమా శంకర్కు ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి సచివాలయం, ఆర్బికెల వద్ద, రైల్వే స్టేషన్ల వద్ద, ఆర్టిసి బస్సు స్టాండ్ల వద్ద, ప్రజలు ఎక్కువగా తిరుగాడే ప్రదేశాల్లో చలి వెంద్రాలను ఏర్పాటు చేయాలనీ అన్నారు. చలివేంద్రాల వద్ద శుద్ధమైన నీటిని ఏర్పాటు చేయాలనీ, పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచాలని, నీడను ఏర్పాటు చేయాలనీ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో పశువులు, పక్షులకు కూడా నీరు అందేలా ఏర్పాటు గావించాలన్నారు. వేసవి సన్నద్ధత చలివేంద్రాల ఏర్పాటు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల హాజరు తదితర అంశాలపై బుధవారం ఎంపిడిఓలు, ఈఓఆర్డి, ఆర్డబ్లుఎస్ ఏఈలు, మున్సిపల్ కమీషనర్లతో వెబెక్స్ ద్వారా సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో పని చేసేవారు ఎండ తీవ్రతకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ నెల 22న ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఆరోజు ఉగాది అయినందున ముందు రోజే జిల్లా అంతటా ప్రపంచ జల దినోత్సవం జరుపుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా నీటి ప్రాధాన్యత, జల సంరక్షణ, నీటిని తిరిగి వినియోగించడంపై అవగాహన కలిగించాలన్నారు. బోరు బావుల వద్ద నీటిని ఇంకింపజేసేలా గ్రౌండ్ వాటర్శాఖ వారు చర్యలు తీసుకొని అవగాహన కలిగించాలన్నారు. వర్షపు నీటిని భూమిలోనికి ఇంకింప జేయడం, ఒడిసిపట్టి గృహాలలో వినియోగించుకోవడంపై అవగాహన పెంచాలని, భవిష్యత్తు తరాలకు నీటి సమస్య ఎలా ఉంటుందో వివరించాలన్నారు.

సచివాలయ సిబ్బంది హాజరు పై సమీక్షిస్తూ తక్కువగా ఉన్న వారికీ కారణాలను అడిగారు. డెప్యుటేషన్పై వేరే చోట పని చేస్తున్న వారికీ ఓడి మార్క్ చేయాలనీ, సచివాలయ సబ్బంది సమయ పాలన తప్పక పాటించాలని అన్నారు. వాలంటీర్లు కూడా హాజరు వేయాలని, సక్రమంగా హాజరు కానీ వారిని తొలగించాలన్నారు. హాజరును ఎంపిడిఓలు స్వయంగా మానిటర్ చేయాలని సూచించారు. ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో స్పందన నిర్వహించి ప్రజల నుండి వినతులను స్వీకరించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కాస్ట్ సర్టిఫికేట్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎలాంటి పెండింగ్ లేకుండా జారీ చేయాలని సూచించారు. 10వ తరగతి, ఇంటర్ వారికీ వెంటనే జారీ చేస్తే కాని తదుపరి అడ్మిషన్స్ లో ఇబ్బంది పడతారని గుర్తుంచుకోవాలన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు, డ్రాప్ ఔట్స్ ను గుర్తించాలని అన్నారు. ఇంటర్ పరీక్ష కు సుమారు 24 వేల మంది హాజరు కావలసి ఉండగా 1500 మంది అబ్సెంట్గా గుర్తించడం జరిగిందని, వీరిని గుర్తించి తదుపరి పరీక్షలకు హాజరయ్యేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను తనిఖీ చేయాలనీ, ఎంత మంది ఉన్నారు, ఎంత వండారు తనిఖీ చేయాలనీ, అదే విధంగా స్కూల్ మెంటేనన్స్ ఫండ్ను ఎలా ఖర్చు చేస్తున్నారని పర్యవేక్షించాలన్నారు. 8వ తరగతి విద్యార్థులతో వేసవి సెలవుల్లో ఇంగ్లీష్ స్టోరీ బుక్స్ చదివించాలని, అప్పుడే వారికీ ఇంగ్లీష్పై పట్టు వస్తుదని అన్నారు. మహిళా పోలీస్ లు సఖి, సహేలి గ్రూప్ సమావేశాల్లో హాజరై గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి, మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన కలిగించాలన్నారు. ప్రతి పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ రాయించాలని తెలిపారు.

**ఆదర్శ పంచాయతీగా నందిగాం : అభినందించిన కలెక్టర్**

భోగాపురం మండలం నందిగాం పంచాయతి జాతీయ స్థాయి లో ఆదర్శ పంచాయతిగా నిలిచినందుకు జిల్లా కలెక్టర్ సూర్య కుమారి అభినందినచారు. ప్రతి ఒక్క అధికారి స్వయంగా ఆ గ్రామాన్ని సందర్శించి అక్కడి అభివృద్ధిని చూసి వారి గ్రామాల్లో చైతన్యం చేయాలని తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా నిలపడంలో ఆ గ్రామ సర్పంచ్ కీలకంగా వ్యవహరించారని, సొంత ఖర్చు తో నారసంచులు కుట్టించి అందరికి అందించారని వారి కృషిని అభినందించారు. జల సంరక్షణ, రీచార్జ్ , ఘన వ్యర్థాల నిర్వహణ, సోలార్ పెనల్స్, వెర్మి కంపోస్ట్ తయారీ, మార్కెటింగ్ చేయడంలో గ్రామం నూతన విధానాలను అవలంభించిదన్నారు. బాల్య వివాహాల నిరోధం, సఖి గ్రూప్ల ఏర్పాటు, చైతన్యం, రహదారులు, డ్రైన్స్, అంగన్వాడీల వద్ద న్యూట్రి గార్డెన్ పెంపకం చేపట్టడంలో ప్రజలను భాగస్వామ్యులను చేయడం లో ఆ గ్రామ సర్పంచ్, అధికార యంత్రాంగం సఫలీకృతులయ్యారని, అందువలనే ఆదర్శ గ్రామంగా మారిందని పేర్కొన్నారు. అనేక మంది సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి ఉత్సాహంగా ఉన్నారని, వారిని గుర్తించి చైతన్య పరచి, గ్రామాలను ఆదర్శంగా దిద్దాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ డా.అశోక్ కుమార్, ఆర్.డబ్లు.ఎస్. ఈ ఉమా శంకర్, మున్సిపల్ కమీషనర్ శ్రీరాములు నాయుడు, పుబ్లిచ్ హెల్త్ ఈ ఈ తదితర అధికారులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అప్రమత్త అవసరం



**రామభద్రపురం/బాడంగి, మార్చి15 (ప్రభాత వార్త) :** క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండడం అవసరమని ఆరికతోట పిహెచ్సి వైద్యాధికారి రత్నదీపక్ తెలిపారు. బాడంగి టిబి యూనిట్ పర్యవేక్షకులు రమేష్ ఆధ్వర్యంలో బుధవారం బూసాయవలస హైస్కూల్ ఆవరణలో ప్రపంచ క్షయ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకి మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, రక్తపు జీరలు కనిపించడం, కపం వంటి లక్షణాలు కనిపిస్తే అది క్షయ వ్యాధిగా భావించి వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ వ్యాధి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రబుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. అనంతరం విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒ మల్లేశ్వరరావు, సిబ్బంది మధు, సరస్వతి, హైమవతి, భవానీ పాల్గొన్నారు.

**బాడంగి :** మానవాళికి పెను శాపంగా పరిణమించే వ్యాధుల్లో క్యాన్సర్ ముందు వరుసలో ఉంటుందని స్థానిక సిహెచ్సి సూపెరడెంట్ రాజా రమేష్ అన్నారు. ఆస్పత్రి ఆవరణలో బుధవారం ప్రపంచ క్షయ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడారు. మరణాన్ని ఆహ్వానించే ఈ వ్యాధిని కాస్త ముందుగానే పసిగడితే జీవిత కాలాన్ని పొడగించే వీలుందని అధ్యయనాలు చెబుతున్నాయ న్నారు. చెడు అలవాట్లుకి దూరంగా ఉండాలని సూచించారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు




**పాచిపెంట, మార్చి 15 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన పాచిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాల, పి.కోన వలస గిరిజన బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పాచిపెంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలకు 193 మంది హాజరు కావలసి ఉండగా 184 మంది మాత్రమే హాజరైనట్లు, 9 మంది గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఎల్.ప్రశాంత్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలిపారు. పి.కొనవలస ప్రభుత్వ గురుకుల గిరిజన బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 331 మంది హాజరై ప్రశాంతంగా పరీక్షలను రాస్తున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఎస్.వి. అప్పల నాయుడు తెలిపారు. బాలికలు 150 మంది, బాలురు 151 మంది హాజరై మొదటి సంవత్సరం తెలుగు పేపర్-1 పరీక్షలను రాసినట్లు కళాశాలకు చీఫ్ సూపరింటెండెంట్ అప్పలనాయుడు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ జగన్ మోహన్ రావు పరీక్షలను ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## తాగునీటి కొరత నివారణకు చర్యలు



**బొబ్బిలి మార్చి15 (ప్రభాత వార్త) :** ఉమ్మడి జిల్లాలో వేసవిలో తాగునీటి కొరతను నివారించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు పబ్లిక్ హెల్త్ ఇఇ దక్షిణమూర్తి అన్నారు. బొబ్బిలి మున్సిపాలిటీకు తాగునీరు సరఫరా చేసే భోజరాజపురం ప్రధాన తాగునీటి సరఫరా కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో రాజాం, పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు, పార్వతీపురం మున్సిపాలిటీలలో తాగునీటి సమస్య లేదన్నారు. మిగిలిన మున్సిపాలిటీలలో తాగునీటి సమస్య ఉందని, నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బొబ్బిలి వేగావతినది ఎండిపోవడంతో బొబ్బిలికు తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు. పెద్దగెడ్డ నీరు విడుదల చేసేందుకు సంబంధిత డిఇతో మాట్లాడినట్లు చెప్పారు.

**నూతన పైపులైన్ కాంట్రాక్టర్తో సమీక్ష :**

బొబ్బిలి పట్టణానికి తాగునీరు సరఫరా చేసేందుకు సువర్ణముఖినది నుంచి నూతన పైపులైన్ కాంట్రాక్టర్తో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా పైపులైన్ మార్చాలని సూచించారు. ఏడాదిలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనతో మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు ఉన్నారు.

## కుక్కల దాడిలో 20 మేకలు మృతి



**రేగిడి, మార్చి15 (ప్రభాత వార్త) :** మండలంలోని సంకిలి గ్రామం గొల్ల వీధికి చెందిన నాగళ్ళ అప్పన్నకు చెందిన 20 మేకలు బుధవారం కుక్కల దాడిలో మృతి చెందాయి. వీటిలో పది మేకలు పెద్దవి, మరో 10 మేకలు చిన్నవి ఉన్నాయి. దీంతో సుమారు మూడు లక్షలు ఆస్తి నష్టం ఉంటుందని అంచనా వేశారు. మేకల శాలలోకి గుంపులుగా వచ్చిన కుక్కలు మేకలపై దాడి చేశాయి. పట్టపగలే కుక్కలు దాడి చేసి మేకలను చంపేయడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరైంది. వైసిపి నాయకుడు మజ్జి శ్రీనివాసరావు వెళ్లి పరిశీలించారు. అధికారులు నష్ట పరిహారం ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు

## మెడికల్ క్యాంపునకు విశేష స్పందన




**కొత్తవలస మార్చి15 (ప్రభాత వార్త) :** మండలంలోని కంటకాపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద శారద అండ్ మెటల్స్ కర్మాగారం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపునకు విశేష స్పందన లభించిందని కంపెనీ హెచ్ఆర్ ఎజిఎం హెచ్.సన్యాసిరావు అన్నారు. బుధవారం నిర్వహించిన శిబిరాన్ని కంటకాపల్లి, కొత్తూరు, సాంబయ్యపాలెం, కొత్త సుంకరపాలెం, కాటకాపల్లి, చిన్నరావుపల్లి, పెదరావుపల్లి, బలిఘట్టం తదితర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. మెడికల్ క్యాంపలో చికిత్స పొందిన వారికి అవసరమైతే శస్త్ర చికిత్సలు కూడా చేస్తామని తెలిపారు. మెడికల్ క్యాంపులు వివిధ రకాల వైద్య నైపుణ్యాలతో, వైద్య సేవలు నిర్వహించి ప్రజలకు అవసరమైన వైద్య సహాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్లో గైనకాలజిస్ట్ ఆర్థోపెడిక్, జనరల్ ఫిజీషియన్, ఇఎన్టి, ఈసీజీ, షుగర్ బీపీ టెస్ట్ చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ సి.హెచ్.ప్రవీణ్ కుమార్, డాక్టర్ తిరుమల, డాక్టర్ అరుణ కుమార్, గ్రామ పెద్దలు బోధల స్వామినాయుడు, మదిన అప్పలరమణ, కాటకాపల్లి సర్పంచ్ కృష్ణ, కాశీ విశ్వనాథ రావు, సారికి వెంకటేశ్వరరావు, తూరుబిల్లి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి అగ్నివీర్ వాయు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

**విజయనగరం, మార్చి 15 (ప్రభాతవార్త) :** అగ్నిపథ్ స్కీంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా యువత త్వరితగతిన జీవితంలో స్థిరపడొచ్చని సెట్విజ్ సీఈవో రామ్గోపాల్ పేర్కొన్నారు. అగ్నివీర్ వాయు రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 17 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. అగ్నివీర్ వాయు పరీక్ష ద్వారా ఎయిర్ ఫోర్స్ లో చేరి తమ సేవలను దేశానికి అందించేందుకు యువతకు ఇదొక సువర్ణావకాశమని అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మార్చి 17 నుంచి 31వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 2002 డిసెంబర్, 26 నుంచి 2006 జూన్, 26 మధ్యలో జన్మించిన స్త్రీ, పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. కేవలం అవివాహిత యువతీ, యువకులు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని స్పష్టం చేశారు. రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించడం ద్వారా ఎంపిక ప్రక్రియ ఉంటుందని, మే 20వ తేదీ నుంచి ఆన్లైన్ పరీక్షలు ఉంటాయని వివరించారు. 10+2 విద్యార్హత ఉండాలని, మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లీషు సబ్జెక్టులు లేదా మూడు సంవత్సరాల డిప్లొమా ఇంజినీరింగ్, రెండు సంవత్సరాల ఒకేషనల్ కోర్సులు చదివిన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# ఆధ్యాత్మిక పరిమళాలతో వికసిస్తున్న వీరఘట్టం

### – నేటి నుంచి కోటదుర్గాదేవి ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్ఠా మహోత్సవాలు

### – ఎస్వీఎల్ఎన్ శర్మయాజీ కృషితో సరికొత్త హంగులు



**వీరఘట్టం, మార్చి 15 ప్రభాతవార్త :** ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజీ... ఈ పేరు వింటేనే ఆధ్యాత్మికతో ఒళ్లు పులకరించిపోతుంది. భక్తిభావాలతో పరవశించు పోతారు. ఆయనను దైవ సమానులుగా భావించి ఈ ప్రాంత ప్రజలకు కానుకగా దాతలు, భక్తుల సహకారంతో సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించి, శ్రీకోట దుర్గాదేవి ఆలయ పునర్నిర్మాణాన్ని చేపట్టి ఈ నెల 16, 17, 18 తేదీల్లో మూడు రోజుల పాటు ప్రతిష్ఠా మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాబోయే తరాలకు అనుగుణంగా పూర్తి హంగులతో సర్వాంగ సుందరంగా నిర్మాణాన్ని చేపట్టారు. ఎక్కడా ఏ విధంగానూ రాజీ పడకుండా, భక్తులు శ్రేయస్సే పరమావధిగా దుర్గాదేవి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఏకశిలతో రూపొందించిన కోట దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న ఈ ఆలయం శిధిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తుల సహకారంతో పునర్నిర్మాంచాలని శర్మయాజీ భావించారు. 2019 అక్టోబర్ 30వ తేదీన భూమిపూజ నిర్వహించి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే అప్పట్లో కరోనా కారణంగా కొంత వరకు జాప్యం జరిగినా తర్వాత అనతి కాలంలోనే చకచకా పనులను వేగవంతం చేశారు. ముందుగా దాతలతో ప్రత్యేక పూజలు ప్రతిష్ట నిర్వహించిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనానికి అనుమతినిస్తారు. ఈ నెల 19వ తేదీ ఆదివారం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ ప్రతిష్ఠా మహోత్సవాలను తిలకించేందుకు విజయనగరం, విశాఖపట్నం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలతో పాటు



ఒరిస్సా రాష్ట్రం నుంచి భారీ సంఖ్యలో హాజరు కానున్నారు. ఎంతో చూడ ముచ్చటగా నిర్మించిన ఈ ఆలయాన్ని తిలకించేందుకు ప్రజలు, భక్తులు క్యూ కడుతున్నారు. వీరఘట్టంలో భక్తి భావాలు పెంపొందించే విధంగా శర్మయాజీ చేస్తున్న కృషికి ఈ ప్రాంత ప్రజలు జేజేలు పలుకుతున్నారు.

## 17, 18 తేదీల్లో ప్రత్యేక ఆయుర్వేద శిబిరం



విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా దీర్ఘకాల రోగాలకు చికిత్స అందించేందుకు మార్చి 17, 18 తేదీల్లో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు కేరళ ఆయుర్వేద కేంద్రం వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినుప్ తెలిపారు. ప్రముఖ కేరళవైద్యులు డాక్టర్ కే యు ఉన్నికృష్ణన్‌నాయర్ రెండు రోజుల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. హైపర్‌టెన్షన్ ఆర్థరైటీస్ నడుం నొప్పి స్పాండిలైటిస్ మానసిక వత్తిడి నిద్రలేమి రుమాటిజం వంటి సమస్యలతో బాధపడే వారికి ప్రత్యేక వైద్యశిబిరంలో డాక్టర్ నాయర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. సంప్రదించాల్సిన నెంబర్లు 9030568264.

## ఎమ్మెల్సీ ఏజెంట్లు నిర్వహించవలసిన కార్యాచరణ తెలియజేసిన పంచకర్ల రమేష్‌బాబు

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త



గురువారం జరగబోయే ఎమ్మెల్సీ కౌంటింగ్ ఏజెంట్‌ల శిక్షణా కార్యక్రమానికి సంబంధించి బుధవారం విశాఖ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి వచ్చి అభ్యర్థులు గురువారం నిర్వహించవలసిన కార్యాచరణను వైసీపీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ఉత్తరాంధ్ర పట్టభ్రదుల ఎమ్మెల్సీ అభ్యర్ధి సీతంరాజు సుధాకర్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చొక్కర శేఖర్, నల్లా రవి, జిల్లా ఐటీ విభాగం అధ్యక్షుడు బొండా ఉమామహేశ్వరరావు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ పేర విజయచంద్ర సీనియర్ మహిళా నాయకురాలు పీలా వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ రావు మృతికి సీపీఐ సంతాపం



విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

రిటైర్డ్ ఐఎయస్ ప్రజా స్పందన అధ్యక్షుడు సియస్ రావు (93) (చాగంటి సుందరరావు) మృతికి సీపీఐ విశాఖ జిల్లా సమితి సంతాపం ప్రకటించింది సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణ మూర్తి, కార్యవర్గ సభ్యులు చలసాని రాఘవేంద్రరావు, మాజీ శాసనసభ్యులు మానం ఆంజనేయులు సిఎస్ రావు మృతి పట్ల సంతాపం తెలిపారు. సిఎస్‌రావు విశాఖపట్నం సెంట్రల్ జైల్ స్థల (ప్రస్తుత వైఎస్ఆర్ పార్కు) పరిరక్షణకు విశేష కృషి చేశారని కొనియాడారు. సిఎస్ఆర్ రావు మృతి విశాఖకు తీరని లోటని పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధికి ఆహర్నిశల తపించి వ్యక్తుల్లో సిఎస్ రావు ఒక్కరిని వారు కొనియాడారు. ఆయన మృతి విశాఖ అభివృద్ధికి తీరని లోటని పేర్కొన్నారు.

## నూకాంభికా అమ్మవారిని దర్శించుకున్న కెఎన్ఆర్

గాజువాక, మార్చి15, ప్రభాతవార్త



గాజువాక పెదనడుపూరు ఆర్‌హెచ్ కాలనీ నూకాంభికా అమ్మవారికి ఈనెల 22న ఉగాది సందర్భంగా 9రోజులు పాటూ నవరాత్రి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బొడ్డు కృష్ణారావు చెప్పారు. బీజెపి గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు దర్శించుకున్నారు. కార్యక్రమంలో కొత్త గాజువాక మండల అధ్యక్షులు గూటూరు శంకర్‌రావు, విశ్వహిందూపరిషత్ నాయకులు జిలకర్ర రమణ, సియాద్రి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పండుగ రోజున, ఉగాది ముందురోజు అమావాస్య సందర్భంగా నూకాంభిక అమ్మవారికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ వచ్చి పూజలో పాల్గొనవల్సిందిగా కోరారు. కమిటీ ఆధ్వర్యంలో జబర్దస్త్ సత్తిపండు టీంతో సాంస్కృతి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ అరాచకాలు ప్రజలు తెలుసుకున్నారు



గాజువాక, మార్చి15, ప్రభాతవార్త

వైసీపీ అధికారంలోకి వచ్చి ఎన్నో అరాచాకాలకు పాల్పడిందని పేదల పాలిట కాలయముడులా ముఖ్యమంత్రి తయారయ్యాడని నిత్యవసర ధరలు పెంచడం, యువతను కార్యక్రమాన్ని అడ్డుకోవడం వంటివి చేసారని విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షురాలు తోట రత్నం అన్నారు. జీవీఎంసీ 63వ వార్డులో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎంతో మంది నేటికీ బాధపడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఓటుతోనే ప్రజలు బుద్ది చెప్పడానికి సిద్ధమయ్యారని అన్నారు. కార్యక్రమంలో వీరబాబు, రాజు, పూర్ణిమ, రాధ, శ్యామల, అనురాధ, మణికుమారి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆరిలోవ, మార్చి 15, ప్రభాతవార్త

విమ్స్ ఇందిరానగర్ 11 కెవి ఫీడర్‌లలో నిర్వహణ, మరమ్మత్తు పనులు, చెట్ల కొమ్మల తొలగింపు నిర్వహిస్తున్న కారణంగా ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని కార్యనిర్వాహక ఇంజనీర్ పి. శ్రీనివాసరావు తెలిపారు. ఇందిరానగర్, రవీంద్రనగర్, బీఎన్ఆర్ నగర్, తోటగరువు, హనుమంతవాక, కొండ పరిసర ప్రాంతాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## జైల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి ఒక లీడర్

### సెమినార్‌లో రిటైర్డ్ అడ్మిరల్ టి.సుధాకర్

ఆరిలోవ, మార్చి 15, ప్రభాతవార్త



విశాఖ కేంద్ర కారాగారంలో స్టేక్ హోల్డర్స్ కో ఆర్డినేషన్ అండ్ లీడర్ షిప్ డెవలప్మెంట్ అనే అంశం పై జరుగుతున్న సెమినార్‌లో భాగంగా మూడవ రోజు బుధవారం 'సైబర్ సెక్యూరిటీ' అనే అంశంపై తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ అడ్మిరల్ టి. సుధాకర్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్టాని ఉల్లంఘించిన నేరస్తులతో ఉద్యోగం చేయడం సాధారణ విషయం కాదని, దానికి ఎంతో నైపుణ్యం ఉండాలని, అందుకే జైల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి ఒక లీడర్ అని తెలిపారు. నేరస్తులను క్రమశిక్షణలో పెట్టి, వారిలో మార్పు తీసుకురావడానికి నిరంతరం కృషి చేసే జైళ్ల శాఖ, అందులోని ఉద్యోగులు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, ఆంధ్రప్రదేశ్ డాక్టర్ ఐ.శ్రీనివాసరావు, పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్, జైల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక, ఇంజనీరింగ్ ఎక్స్ ప్రారంభం

ఆరిలోవ, మార్చి 15, ప్రభాతవార్త



నగరంలో గాది రాజు ప్యాలెస్, బీచ్ రోడ్డు, ఎంవీపీ కాలనీలో మూడు రోజుల పాటు ఇండస్ట్రియల్ అండ్ ఇంజనీరింగ్ ఎక్స్‌పోను బుధవారం ప్రారంభించారు. విశాఖ, ఆంధ్రప్రదేశ్‌లోని పరిశ్రమలకు తాజా సాంకేతికతతో ఈ ప్రదర్శన ప్రయోజనం చేకూరుస్తుందని, ఎంఎస్ఎంఈ - రంగంలో విస్తరణ గొప్ప అవకాశాలు కల్పిస్తుందని, ఈ ఏడాది గ్రీన్ ఎనర్జీ మరియు సోలార్ ఎనర్జీ పైన ప్రత్యేక దృష్టి సారించినట్లు అరుణ్‌కాంత్ బగ్గి, డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విశాఖలో నిర్వహిస్తున్న అతి పెద్ద ప్రదర్శన ఎక్స్‌పో సందు విభిన్న పారిశ్రామిక ఉత్పత్తులకు సంబంధించిన 5వేల యూనిట్లు ప్రదర్శింపనున్నట్లు తెలిపారు.

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంపై అవగాహన



విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ వి ఎస్ కృష్ణ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం పురస్కరించుకొని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నేటి ఆధునిక ప్రపంచంలో తమ వస్తువుల కోనుగోలులో విద్యార్థిని విద్యార్థులు మోస పోకూడదని, మోసపూరిత కార్యక్రమాలు జరిగినప్పుడు ఎలా వినియోగదారుడు రక్షణ చట్టం ఏ విధంగా ఉపయోగినప్పుడు అన్ని విషయాలు విద్యార్థులకు వివరించారు. కామర్స్ విభాగధిపతి డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి వినియోగదారుల హక్కులు బాధ్యతలు చట్టాలను గురించి విద్యార్థులకు వివరించారు. జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ జి రాజశేఖర్ మాట్లాడుతూ వినియోగదారుల వస్తువును కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదు పొందాలని రసీదుతో పాటు నిబంధనలు షరతులు మీద అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కన్స్యూమర్ క్లబ్ కోఆర్డినేటర్ డా.జి రాజ్‌కుమార్ వినియోగదారులు వారి హక్కులు మీద స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితంపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితంపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఓట్లు లెక్కించినా తుది తీర్పునకు లోబడి ఫలితం ఉంటుందన్న హైకోర్టు హైకోర్టు లంచ్‌మోషన్ పిటిషన్ వేసిన అభ్యర్థి న్యాయవాది శ్రీనివాసరావు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక రోజున హైకోర్టుకు సెలవుల ఇచ్చారన్న పిటిషనర్ ఎన్నికలు జరగని చోట హైకోర్టుకు సెలవులు ఇచ్చారని చోట హైకోర్టుకు సెలవులు ఇచ్చారన్న పిటిషనర్ ఉత్తరాంధ్ర 3 జిల్లాల్లోని కోర్టులకు సెలవులు ఇవ్వలేదన్న పిటిషన్‌ను అనుమతించి విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం పిటిషనర్ తరపున వాదనలు వినిపించిన న్యాయవాది మురళీధర్ అభ్యర్థికి లాయర్లు, ఉద్యోగులు ఓటు వేయలేక పోయారన్న న్యాయవాది ఓటు హక్కు అవకాశాన్ని కోల్పోయారన్న న్యాయవాది మురళీధర్ ఓట్లు లెక్కించినా తుది తీర్పునకు లోబడి ఫలితం ఉంటుందన్న హైకోర్టు.

## టిబిని తరమివేద్దామంటూ సైకిల్ ర్యాలీ



ఆరిలోవ, మార్చి 15, ప్రభాతవార్త

జాతీయ క్షయ నిర్మూలణ దినం సందర్భంగా స్థానిక 13వ వార్డు ఆరిలోవ ఆఖరి బస్టాండ్ వద్ద క్షయ వ్యాధిని తరిమి వేద్దామని క్షయ వ్యాధిని నిర్మూలణ చేద్దామంటూ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద వైద్య ఉద్యోగులు జిల్లా వైద్యాధికారి డాక్టర్ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఆరిలోవ ప్రాంతంలో పలు వీధిలు తిరిగి ప్రజలకు టిబి వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని, రెండు వారాలకు మించి దగ్గు వస్తే జ్వరం, బరువుతగ్గుల, ఆకలి మందగించడం ఉమ్మిలో రక్తం పడడం మొదలగు లక్షణాలు ఉన్న వారు వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిసిఒ డాక్టర్ పూర్ణేందరరావు, ఎంఒ డాక్టర్ సుమన్ చంద్రరావు, ఎన్‌టిఈపి స్టాప్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య కార్మిక వ్యతిరేక విధానాలపై ధర్నా

గాజువాక, మార్చి 15, ప్రభాతవార్త



భెల్(హెచ్‌పీవీపీ) మెయిన్ గేటు దగ్గర జరిగిన కార్మిక వ్యతిరేక విధానాలపై ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. అందులో ముఖ్యంగా కార్పొరేట్ మేనేజ్‌మెంట్ సిప్, పీపీపీ ఉదేద్యపూర్వకంగా అమలు చేయడం లేదు. త్వరలో జాయింట్ యాక్షన్ కమిటీ మీటింగ్‌ను ఏర్పాటు చేసి సిప్, పీపీపీ చెల్లించాలని, కర్మాగారంలో అన్ని యూనిట్లతో సమానంగా ఇక్కడ కూడా 8 గంటల పని దినాలు కల్పించాలని అలాగే టౌన్షిప్ వసతులు, రోడ్లు, స్కూల్ ఫీజులు, ఫ్యాక్టరీ లోపల ఆర్వో వాటర్ సౌకర్యాలు కల్పించాలని కార్మిక సంఘాలు మక్తకంఠంతో డిమాండ్ చేయడం జరిగింది. యాజమాన్యం ఎప్రిల్ ఒకటి తర్వాత కార్మిక వ్యతిరేక నిర్ణయాలు మానుకోకపోతే ఏఐటీయూసీ యునైటడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కార్యాచరణ కార్యక్రమాలు చేపడతామని మేనేజ్మెంట్‌కి తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో యునైటడ్ ఫ్రంట్ అధ్యక్షులు అలమండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సాహూ, పీవీఎన్ రాజు, నవీన్, నర్సింగరావు, అలాగే యునైటడ్ ఫ్రంట్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సేవకురాలి పాలనకు రెండేళ్లు

### అభిమానుల నడుమ అంగరంగ వైభవంగా వేడుకలు



గాజువాక, మార్చి15, ప్రభాతవార్త.

నాయకురాలిగా కాకుండా ప్రజా సేవకురాలిగా పేరొందిన 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత కార్పొరేటర్‌గా అఖండ విజయం సాధించి రెండేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆమెకు నియోజకవర్గంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమెను ఘనంగా సత్కరించడమే కాకుండా పెద్ద ఎత్తున ఆనంద వేడుకలు నిర్వహించారు. ఆప్యాయతకు అనురాగానికి నిలువెత్తు నిదర్శనంగా వార్డు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నారు భూపతిరాజు సుజాత. కార్పొరేటర్‌గా రాకముందు ఆమె ఒక సాధారణ గృహిణి అయిన సాటి మనిషి కష్టం తెలుసుకొని భర్త భూపతిరాజు శ్రీనివాసరాజు సహకారంతో ప్రజా సేవలో నిమగ్నమయ్యారు. అనుకోకుండా ఆమెకు కార్పొరేటర్‌గా వైసీపీ అధిష్టానం సీటు ప్రకటించడంతో పదవిలో ఉంటే ప్రజలకు ఇంకా మెరుగైన సేవలందించవచ్చు అనే ఉద్దేశ్యంతో ప్రచారం మొదలు పెట్టారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎంపీ విజయ్‌సాయిరెడ్డి తలపెట్టిన పాదయాత్రలో తాను ప్రత్యక్షంగా పాల్గొనగా అనుకోకుండా తన కాలు విరిగిపోయింది. అయిన ఎక్కడ అధైర్య పడకుండా ప్రజా సేవే లక్ష్యంగా ఇంటింటికి వీలుచైరులోనే ప్రచారానికి వెళ్లేవారు సుజాత. అదే ఆమె విజయానికి తొలిమెట్టుగా చెప్పవచ్చు. అంతే అక్కడ మొదలైన తన



ప్రయాణం రెండేళ్లు పూర్తి చేసుకున్న అదే ఉత్సాహంతో వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తునే ఉంటున్నారు. ఆమె హయాంలో కాలువలు, ఓపెన్ జిమ్‌లు, పార్కుల అభివృద్ధి ఒకటేంటి ఎన్నో కార్యక్రమాలకు నాంది పలికారు. వార్డు ప్రజలచేత శభాష్ అనిపించుకుంటున్నారు. ఈ తరుణంలోనే రెండేళ్లు పాలన పూర్తయిన సందర్భంగా జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి తదితరులు పెద్ద ఎత్తున హాజరయి ఆమెను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆమెమరింత ప్రజాభిమానానికి చేరువకావాలని ఆకాంక్షించారు.

## సంఘ సేవకుడు డి.ఎస్.అగర్వాల్ సంతాప సభ

### పేదలకు అన్నదానం, దుప్పట్లు అందజేత



జగదాంబ, మార్చి 15, ప్రభాతవార్త

ప్రముఖ సంఘసేవకులు, శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సభ్యులు స్వర్గీయ డిఎస్.అగర్వాల్ సంతాపసభను బుధవారం సంస్థ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అగర్వాల్ కుటుంబ సభ్యులు వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, రౌండ్ టేబుల్ సభ్యులు మక్సూద్ అహ్మద్, యువనాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ, అగర్వాల్‌కుటుంబ సభ్యులతో కలిసి అగర్వాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అగర్వాల్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. అనంతరం డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ అగర్వాల్ సంస్థ వృద్ధులు అందరికి ప్రేమను పంచుతూ,వారి యోగక్షేమాలు అడిగి తెల్సుకునేవారని, అంతేకాకుండా వృద్ధులతోను, సంస్థ సభ్యులతో కాశీయాత్ర, రామేశ్వరం తదితర పుణ్యక్షేత్రాలు సందర్శి ంచడంలో ఆయన ఎంతో ఉత్సాహంగా, తోడుగా ఉండేవారని కొనియాడారు. సంస్థ చేపట్టే సేవాకార్యక్రమాలు అన్నింటిలో కూడా చురుగ్గా పాల్గొంటూ, తన సహకారం అందించేవారన్నారు.అటువంటి మంచి వ్యక్తిని కోల్పోవడం భాధాకరంగా ఉందన్నారు.అనంతరం వృద్ధులకు, పేదవారికి దుప్పట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు,అగర్వాల్ తండ్రిజగదీష్‌ప్రసాద్ అగర్వాల్, అగర్వాల్ కుమారుడు కైలాష్ అగర్వాల్, కోడలు వారి కుటుంబ సభ్యులు, ప్రముఖులు, సంస్థ సభ్యులు గజపతిస్వామి,సత్తిబాబు, అప్పలకొండ, దూడరాజు,సోంబాబు,మహిళా సభ్యులు నాగమణి,సుజాత, రత్న, ఉమాదేవి, అచ్యుత తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



అనకాపల్లి/ పరవాడ మార్చి 15, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియేట్ పరీక్షలను జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీటితో సహా అన్ని మౌళిక వసతులు ఉండాలని అధికారులను ఆదేశించారు. పరవాడ, అచ్యుతాపురంలలో జరుగుతున్న పరీక్షలను ఆయన తనిఖీ చేసారు. అన్ని మౌళిక వసతుల కల్పనపై అక్కడి ప్రిన్సిపాల్‌లను అడిగి తెల్సుకున్నారు.నిబంధనలను అనుసరించి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసారు.

## అనకాపల్లి మండల తహాశీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి

అనకాపల్లి, మార్చి 15, ప్రభాతవార్త



అనకాపల్లి మండల తహాశీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి ఆకస్మికంగా తనిఖీ చేసారు. జగనన్న భూరక్ష రీసర్వే పనులను గురించి ఆమె వివరాలు అడిగి తెలుసుకుని , ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రీసర్వే పనులనుచేయాలని ఆమె రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసారు. భూ సమస్యలన్నీ శాశ్వత పరిష్కారానికి రీసర్వే ప్రక్రియ ఎంతగానో ఉపకరిస్తుందని ఆమె చెప్పారు. భూములను పరిరక్షించడంలో అందరూ భాద్యతగా ఉండాలని, ఎవరైనా ఆక్రమిస్తే వారిపై కేసులునమోదుచేసి వాటిని కాపాడాలని ఆమె సూచించారు. అనంతరం కార్యాలయ రికార్డులను తనిఖీ చేసారు.

## వినియోగదారుడు తన హక్కులను క్షుణ్ణంగా తెల్సుకోవాలి



అనకాపల్లి, మార్చి 15, ప్రభాతవార్త

ప్రతి వినియోగదారుడు తన హక్కుల గురించి క్షుణ్ణంగా తెల్సుకోవాలని వినియోగదారుల ఫోరం జడ్జి జస్టిస్ జి.తనుజా రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాలన్ని పురస్కరించుకుని కలెక్టర్‌కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై పలుప్రాంతాల్లోఅవగాహన ఉన్నప్పఇకి గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి అవగాహన లేదన్నారు. ఈ రోజుల్లో ప్రజలంతా వినియోగదారలేనని గుర్తించాలన్నారు.షాపులలో కొన్ని వస్తువులే కాకుండా ఆన్లైన్ కొనుగోళ్ళకు కూడా చట్టం వర్తిస్తుందనిచెప్పారు. కొనుగోలు చేసిన వస్తువు పాడైపోయినా, తాము మోసపోయినట్టు గుర్తించినా వెంటనే ఫోరమ్‌కు ఫిర్యాద చేయాలన్నారు. ప్రతి కొనుగోలుకు బిల్లు తప్పక తీసుకోవాలని, గ్యారంటీ లేదా, వారంటీ పరిమితి,ఎక్స్పైరీ తారీఖు చూసి కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. రూ.50 లక్షల ఖరీదు వరకు ఉన్న వస్తువులపై హక్కులువర్తిస్తాయన్నారు. కొనుగోలుచేసిన సరుకు లేదా వస్తువులో నాణ్యత సేవలలో లోపాలను గుర్తించి నట్లయితే తప్పకుండా అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. విత్తనాలు ఎరువులు,క్రిమి సంహారాలు కూడా హక్కుల పరిధిలోనికి వస్తాయన్నారు. ఇన్‌చార్జి డిఎస్ఒ సిఆర్ కళ్యాణి స్వాగతం పలుకుతూ వినియోగదారుల హక్కులను గురించి వివరించారు. వినియోగదారులు అవగాహన కలిగించుకోవాలని పిలుపునిచ్చారు. వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు కాంద్రేగుల వెంకటరమన మాట్లాడుతూ వినియోగదారుల్లో తమ హక్కుల పట్ల మరింత చైతన్యం వచ్చేందుకు కార్యకర్తలు కృషిచేయాలన్నారు. వినియోగదారులు ఫిర్యాదు చేసేందుకు రాష్ట్రస్థాయిలో 1915 జాతీయస్థాయిలో 1967 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చునాట్నరు. ఔషధ నియంత్రణ ఏడి అభిప్రియ, జిల్లా విద్యాశాఖ అదికారి ఎం.వి.లక్ష్మమ్మ పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీలత అడిషనల్ డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ శారదాబాయి ఆయా శాఖలకు చెందిన వినియోగదారుల హక్కెల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఒ నందకిషోర్, డిటిలు అప్పలనాయుడు, లీల, వినియోగదారుల సంఘాలకు చెందిన కె.జగన్నాధరావు, బి.జగ్గప్పారావు, ఆర్.రాంబాబు, ఎఫ్‌సి షాప్ డీలర్లసంఘం అధ్యక్షుడు కె.శేషుబాబు జిల్లాలో ఉన్న వినియోగదారుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్‌ను వరుసగా రెండవ సంవత్సరం పొందిన వియాట్రిస్ ఇండియా

విశాఖపట్నం మార్చి 15, ప్రభాతవార్త

మైలాన్ లేబరేటరీస్ లిమిటెడ్ గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇనిస్టిట్యూట్ ఇండియా ద్వారా వరుసగా రెండవ సంవత్సరం భారతదేశంలో గ్రేట్ ప్లేస్ టు వర్క్‌గా గుర్తించబడింది. ఉద్యోగులు తాము విలువైన వారిగా భావించబడి సహాయ సహకారాలు పొంది తమ అభిప్రాయాలు విచారాలు గురించి యాజమాన్యం శ్రద్ధ వహిస్తుందని భావించబడే సమీకృత పని వాతావరణం నిమగ్నం చేయడాన్ని ప్రోత్సహించడానికి ఈ ధృవీకరణ వియాట్రిస్ వారి నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. సానుకూలమైన ప్రదేశం సంతృప్తిని కల్పించడంలో కెరీర్ అభివృద్ధి అవకాశాలను కేటాయించడంలో వియాట్రిస్ ప్రయత్నాలకు ఈ విజయం ఒక సాక్ష్యం ధృవీకరణపై వ్యాఖ్యానిస్తూ ఉద్భవ్ గంజూ, హెచ్‌ఆర్ ప్రధాన అధికారి గ్లోబల్ ఆపరేషన్స్ ఇండియా ఎమర్జింగ్ ఏషియా యాక్సెస్ మార్కెట్స్ ఇలా అన్నారు. మా విజయాన్ని ప్రోత్సహించే మేము మా ఉద్యోగులు పట్ల ఎంతో కృతజ్ఞత చూపిస్తాం వారి కోసం ఒక విజయవంతమైన నిమగ్నమయ్యే పని వాతావరణం కల్పించడానికి మేము కట్టుబడి ఉన్నాం.

## ఫోల్డబుల్ ఫోన్‌ల విభాగంలో ఫైండ్ ఎన్ 2 ఫ్లిప్‌ను విడుదల చేసిన ఒప్పో

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

ఒప్పోఫైండ్ ఎన్2ఫిప్ 8జిబిరామ్ 256జీవీ స్టోరేజ్‌తో ఆస్ట్రల్ బ్లాక్ , మూన్‌లిట్ పర్చుల్ అను రెండు వర్ణాలలో అందుబాటులో ఉంది. ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ పరికరాల బ్రాండ్ అయిన ఒప్పో భారతదేశంలో తన ఫ్లాగ్‌షిప్ ఫైండ్ ఎన్2 ఎన్ 2 ఫ్లిప్ రూ. 89,999 ధరలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని ప్రకటించింది. ఇండియా చీఫ్ మర్కెంటింగ్ ఆఫీసర్ దమ్యంత్ సింగ్ ఖనోరియా మాట్లాడుతూ పురోగతులను పరిచయం చేసే ఒప్పోవారసత్వాన్ని కొనసాగిస్తున్నందుకు మేము గర్విస్తున్నాము. సరికొత్త ఆవిష్కరణ అయిన ఫైండ్ ఎన్ 2 ఫ్లిప్ ను విడుదుల చేస్తున్నందుకు సంతోషిస్తున్నాము. కెమెరాలు, అత్యుత్తమ శ్రేణి బ్యాటరీ లైఫ్‌ను కలిగి ఉంది ఇది ప్రతి ఒక్కరికి శైలి కార్యాచరణ మన్నికల విషయంలో సరైన ఎంపికగా చేస్తుంది. ఈ ఫ్లిప్ స్మార్ట్‌ఫోన్ భారత దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ విభాగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తుందని మేము విశ్వసిస్తున్నాము.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ బ్రాంచ్-09551
సెక్టార్-5, ఉక్కునగరం, స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్, విశాఖపట్నం-530031. ఫోన్:0891-2546811

**స్వాధీనత ప్రకటన**

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 15.11.2022వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 11,50,273.80 (అక్షరాల పదకొండు లక్షల యాభై వేల రెండు వందల డెబ్బై మూడు రూపాయలు మరియు ఎనభై పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీ సూరుపల్లి జ్యోతి కుమార్ మరియు శ్రీమతి సూరుపల్లి నిర్మల** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **14-03-2023 వ తేదీన స్వాధీనపరచుకున్నా**రని ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ. 11,50,273.80 (అక్షరాల పదకొండు లక్షల యాభై వేల రెండు వందల డెబ్బై మూడు రూపాయలు మరియు ఎనభై పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడిఉంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**(లంకెలపాలెం ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం. 43/2011 ప్రకారం సూరుపల్లి జ్యోతి కుమార్‌కి చెందిన ఆస్తి):** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక మండలం, అనకాపలి రిజిస్ట్రేషన్ జిల్లా, లంకెలపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, అగనంపూడి గ్రామం, గొల్లవాని పాలెం ఏరియా, 3వ వార్డు, పట్టా నెం.352, సర్వే నెం.39/14 నందు మొత్తం 594.08 చ.గ.ల విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 19.80 చ.గ.లు లేదా 16.55 చ.మీ.ల వాటాతో పాటు "సాయి మాధవ విహార్" రెండవ అంతస్తులో 750 చదరపు అడుగుల విస్తీర్ణం (ఉమ్మడిఏరియాలు కలుపుకొని) కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.ఎస్-6. **స్థలానికి హద్దులు:** తూర్పు: అప్పలనాయుడుకి చెందిన ఇల్లు, దక్షిణం: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ఆదారి ఆది లక్ష్మికి చెందిన స్థలం. **ఫ్లాట్ నెం.ఎస్-6 హద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం. ఎస్-7, దక్షిణం: వరండా, పశ్చిమం: ఫ్లాట్ నెం.ఎస్-5, ఉత్తరం: బహిరంగ ప్రదేశం.

తేది: 14.03.2023
ప్రదేశం: విశాఖపట్నం
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## అనధికార సైరన్లు వాహనాలకు వాడితే చర్యలు



మాధవధార, మార్చి 15 ప్రభాతవార్త

అనధికార సైరన్లను వాడితే చర్యలు తీసుకుంటామని డిటిసి రాజారత్నం తెలిపారు. జిల్లాలో అనధికార సైరన్లను ఉపయోగిస్తూ తనిఖీ అధికారులు ఆపిన సందర్భాలలో కూడా ఆపకుండా వెళ్లిపోతూ, సైరన్లు దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని అనధికార సైరన్లు కలిగియున్న వాహనాలు తనిఖీల్లో పట్టుబడితే ఆ వాహనాన్ని సీజు చేయడంతో పాటుగా ఆ వాహనం యొక్క డ్రైవర్ లేదా యజమాని డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామని, అలాగే వాహనానికి పర్మిట్ ఉన్నట్లయితే పర్మిట్ కూడా తాత్కాలికంగా రద్దు చేస్తామని తెలిపారు. కనుక వాహన యజమానులు, డ్రైవర్లు ఇది గమనించి వాహనానికి అమర్చిన అనధికార సైరన్లను వెంటనే తొలగించాలని ఆయన తెలిపారు.

## పెద్ద గెద్దాడ పిహెచ్‌సిని తనిఖీ చేసిన ఎంపీపీ బంధం శ్రీదేవి



రంపచోడవరం, మార్చి 15 ప్రభాతవార్త

రంపచోడవరం మండలం పెద్ద గెద్దాడ పీహెచ్‌సీని ఎమ్మెల్యే ధనలక్ష్మి సూచనల మేరకు బుధవారం ఎంపీపీ బంధం శ్రీదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్‌తో మాట్లాడుతూ ఆసుపత్రికి వైద్యానికి వచ్చిన ప్రతి ఒక్కరికి సరైన వైద్యం అందేలా చూడాలని అలాగే గర్భిణులను 15 రోజుల ముందుగా ఆసు పత్రిలో చేర్పించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పెద్ద గద్దాడ చుట్టుపక్కల నుండి ఆదివారం రంపచోడవరం సంతకు ప్రజలు బాగా వస్తారని కాబట్టి ఆదివారం అయినా ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులను సూచించారు. రక్త నమోనాలను వెంటనే పరీక్షించి రోగులకు వారి ఆరోగ్య పరిస్థితి గూర్చి తెలియ జేయాలని అన్నారు. నిర్ణీత సమయంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఆస్పత్రి చైర్మన్‌గా పదవి చేపట్టి 18 నెలలు అవుతున్న ఒక్క సమావేశం కూడా నిర్వహిం చకపోవడం సోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంజం వంశీ, మాజీ ఎంపీపీ అరగాటి సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు గంగరాజు, పాల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నివారణ అవగాహన సదస్సు



హుకుంపేట, మార్చి 15 ప్రభాతవార్త

మండల పరిధిలో గల గూడ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు క్షయ నివారణ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని క్షయనివారణ వైద్యాధికారి టి.విశ్వేశ్వరరావు నాయుడు తెలిపారు. ముందుగా కొంతిలి హెల్త్ సెంటర్ తనిఖీ చేసిన ఆయన రికార్డులను పరిశీలించి టీబిసోకిన వారికి మందులు ఏ విధంగా వాడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య అధికారి మాట్లాడుతూ రెండు వారాలకు బాధపడుతున్న, కోపం పడటం రాత్రిపూట జ్వరం రావడం ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య అధికారిని సంప్రదించి పరీక్షలు చేయించుకుని మందులు వాడాలని కోరారు. అలాగే విద్యార్థులు తమ గ్రామాలకు వెళ్ళినప్పుడు తమ ఇంటి పరిసర ప్రాంతంలో ఉన్నవారికి, గ్రామంలో ఉన్నవారికి క్షయ వ్యాధి కోసం అవగాహన కల్పించి మందులు వాడేటట్టు చైతన్యవంతులు చేయాలని సూచించారు. క్రమం తప్పకుండా మందులు వాడితే చేయవలసిన దూరం చేయవచ్చునని ఈ వ్యాధికి తప్పకుండా మందులు వాడేటట్టు చూడాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సదానందం స్వప్న ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ జిల్లా ఉపాధ్యక్షులుగా పూజారి రామారావు నియామకం



హుకుంపేట, మార్చి 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ జిల్లా ఉపాధ్యక్షులుగా పూజారి రామారావును నియమించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి గురునాధరావు, అరుకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాచిపెంట శాంతకుమారి తెలిపారు. గత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తడిగిరి సర్పంచ్‌గా ఎన్నికై ప్రజలకు మంచి సేవలు అందించారని అదీకాక 10సం.ల పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా పని చేసే నిరంతరం కాంగ్రెస్ పార్టీ మండలంలో అభివృద్ధి చెందాలని ఎంతగానో సేవలందించారని వార్తలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర్వుల మేరకు ఈ నియామకం జరిగిందని తెలిపారు. నియామకం పట్ల కిసాన్ జిల్లా అధ్యక్షులు పరుశురాం, అరకు ఇన్‌చార్జ్ జంపరంగి వెంకట్ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

హుకుంపేట, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షలకు మొత్తం 346 మందికి గాను 36 మంది పరీక్షలు హాజరయ్యారని 35 మంది విద్యార్థులు పరీక్షలు కాలేదని కళాశాల ప్రిన్సిపాల్ హెూటల్ సింహాచలనాయుడు తెలిపారు. కళాశాలలో పరీక్షలు రాస్తున్న సమయంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త తీసుకున్నామని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాయడం కోసం గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయించాలి

### రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు



నర్సీపట్నం మార్చి 15 ప్రభాతవార్త

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చేశారు సరే... నిధుల కేటాయింపు మాటేంటని రాష్ట్ర రెల్లిహక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు ప్రశ్నించారు. బుధవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు చట్టం చేశారు కానీ నిధులు కేటాయింపులు జరగలేదన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని 10సం.కు పొడిగిస్తూ చట్టం చేశారని, ఆ చట్టం సవరణ కూడా దళిత సంఘాలు పోరాటాల ద్వారా సాధించుకున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించకపోవడం వల్ల దళిత వాడల్లో మౌలిక వసతుల సదుపాయం లేక దుర్భర పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పంచాయితీలలో గల దళితవాడలలో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్‌లు, తాగునీరు, విద్యుత్ సదుపాయం, పారిశుధ్య పనులకు నిధులు కేటాయింపులు లేదన్నారు. దళిత వాడల అభివృద్ధికి అధికారుల నిర్లక్ష్య వైఖరి కూడా ఒక కారణమన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి దళితవాడలలో మౌలిక వసతులు మెరుగుపరచాలని, లేకుంటే పంచాయితీ కార్యాలయాల వద్ద ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## చెట్టుపల్లిలో తాటాకిల్లు దగ్ధం



నర్సీపట్నం, మార్చి 15 ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో నివసించే ఎస్సీ రెల్లి కులస్థుడైన ఎర్రా శెట్టి కొండబాబు నివాసం ఉంటున్న తాటాకు ఇల్లు బుధవారం ఉదయం దగ్ధమైంది. కూలి పనులు నిమిత్తం వెళ్లిన సమయంలో ఇల్లు, ఇంట్లో సామాన్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఇల్లు కాలిపోయిన సమయంలో ఎవరు లేకపోవడం వల్ల దాయకున్న ద్వాక్రా సొమ్ము, ఫ్రిజ్, బీరువాలో బట్టలు, పిల్లల సర్టిఫికెట్లు కాలిపోయినాయి. ఈ ప్రమాదంతో రెండున్నర లక్షల ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం మేరకు నర్సీపట్నం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. వీఆర్వో నాయుడు వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు పంపించి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా కాన్షీరాం జయంతి



నర్సీపట్నం మార్చి 15 ప్రభాతవార్త

బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరాం 89వ జయంతిని నర్సీపట్నం బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొట్టా నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఈ దేశంలో 85 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు అనగా బహుజనులు రాజ్యాధికారం పొందాలని తన యావత్ జీవితాన్ని ధారపోసిన గొప్ప త్యాగ జీవి కాన్షీరాం అని కొనియాడారు. రాజ్యాధికారం పొందడం ద్వారా మాత్రమే బహుజనులకు అన్ని సమస్యలు పరిష్కారం లభిస్తుందని నమ్మి భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన, అత్యధిక పార్లమెంట్ సీట్లు కలిగిన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాధికారం తీసుకువచ్చి నిరూపించడం జరిగిందన్నారు. కాన్షీరాం బాటలో ప్రయాణిస్తూ బహుజనులకు రాజ్యాధికారమే సకల సమస్యలకు పరిష్కారం అని భావిస్తూ నర్సీపట్నం నియోజక వర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ నీలి జెండాని ఎగరవేయడం ద్వారా ఆ మహనీయునికి ఘననివాళి అర్పించిన వారవుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి నియోజకవర్గ నాయకులు కొల్లి గంగాధర, దిబ్బల అప్పలనాయుడు, మెలిపాక శివ, ఉడతపల్లి చంద్రరావు, గుండాల ఈశ్వరరావు నూకరత్నం, జగదీష్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



నర్సీపట్నం, మార్చి 15 ప్రభాతవార్త

నర్సీపట్నంలో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నర్సీపట్నంలో ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9గం.లు దాటి ఒక్క నిమిషం ఆలస్యమైన విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదన్న నిబంధన మేరకు అనేక పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు అరగంట ముందుగానే చేరుకున్నారు. నర్సీపట్నంలో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాలను డిఎస్పీ ప్రవీణ్ కుమార్, రూరల్ సిఐ రమణయ్య, టౌన్ ఎస్సై గోవిందరావుతో కలిసి సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను సందర్శించారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిఎస్పి



నర్సీపట్నం మార్చి 15 ప్రభాతవార్త

నర్సీపట్నంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో డీఎస్పీ ప్రవీణ్ కుమార్, రూరల్ సీఐ రమణయ్య, టౌన్ ఎస్ఐ గోవిందరావుతో కలిసి పరీక్ష కేంద్రాలను బుధవారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని తీరును ఆయన పరిశీలించారు. మాల్ ప్రాక్టీస్ అవకాశం లేకుండా ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును పర్యవేక్షించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన కనీస సౌకర్యాలను పరిశీలించారు.

## క్షయ వ్యాధిపై అవగాహన అవసరం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ



పీఎం పాలెం, మార్చి 15 ప్రభాతవార్త

క్షయ వ్యాధికి త్వరితగతిన గుర్తించి, సరైన చికిత్స అందించడం ద్వారా వ్యాధి పూర్తిగా నయం అవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగదీశ్వరరావు అన్నారు. బుధవారం తోటగరువులో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా నిక్షయ దివస్‌ని క్షయవ్యాధిపై అవగాహన కల్పించడం కోసం జరిగిన సైకిల్ ర్యాలీలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసగించారు. రెండు వారాల కంటే ఎక్కువ దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఉమ్మిలో రక్తం పడడం లాంటి లక్షణాలు ఉన్నవారు త్వరితగతిన ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కళ్లె పరీక్ష, ఎక్స్‌రే, సీబినాట్ ఆర్థోపిసిఆర్ లాంటి పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని ఆయన తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయితే క్షయ నివారణ కేంద్రాల ద్వారా ఉచితంగా వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు మందులు అందిస్తామన్నారు. వైద్య సిబ్బంది ఇంటింటి సర్వేలో వ్యాధి గ్రస్తులను గుర్తించి, ప్రజల్లో మరింత అవగాహన తీసుకురావాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. జిల్లా క్షయ నివారణ అధికారి డా.సి.హెచ్.పూర్ణేంద్రబాబు మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. విశాఖ జిల్లాల్లో ప్రస్తుతం 4626 క్షయ వ్యాధి గ్రస్తులు ఉన్నారని, వాటితో 2569 ఊపిరితిత్తులకు సంబంధించిన క్షయవ్యాధి, ఇతర భాగాలకు చెందిన క్షయవ్యాధి గ్రస్తులు 2059 ఉన్నారని తెలిపారు. జిల్లాలో క్షయవ్యాధి కోసం గుర్తింపు పొందిన మైక్రోస్కోపిక్ సెంటర్లు 24, అత్యాధునిక పరీక్ష కేంద్రాలైన సీబినాట్ కేంద్రాలు రెండు, ఆర్టీపిసిఆర్ కేంద్రాలు 12 ఉన్నామన్నారు. క్షయ వ్యాధి అని అనుమానం ఉన్న వ్యక్తులు సమీపంలో ఆరోగ్య కార్యకర్తలను ఆషా, అంగన్వాడీ కార్యకర్తలను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ నెల 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ డా.రామిరెడ్డి తోటగరువు అర్బన్ హెల్ సెంటర్ వైద్యాధికారి డా.సుమన్, క్షయ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు అందించాల్సిందే

### రెండేళ్ళు దాటిన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు గతంలో చేయని ప్రాంతానికి బదిలీ -పంచదార, కందిపప్పు సరఫరాకు ఇండెంట్ పెట్టండి -సరుకులు పక్కదారి పట్టినా, కొలతలలో తేడాలున్నా కేసులు బుక్ చేయండి -పౌర సరఫరాల సమావేశంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మార్చి15 ప్రభాతవార్త

లబ్ధిదారులందరికీ సకాలంలో నిత్యావసర వస్తువులు అందించాల్సిందేనని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ డీలర్లను, జిసిసి మేనేజర్లను ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో పౌర సరఫరాలు, జిసిసి మేనేజర్లు, డి.ఆర్. డిపోల డీలర్లతో నిర్వహించిన సమీక్షలో కలక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు, మధ్యాహ్న భోజన పథకానికి, గిరిజన లబ్ధిదారులకు సకాలంలో సరుకులు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు వాహనాలు, అదనపు హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. మొదటి స్టేజ్ వద్ద సరుకులు సకాలంలో చేరే విధంగా చూస్తానని, అక్కడి నుండి రెండు, మూడు రోజులలోగా ఎం.ఎల్.ఎస్ పాయింట్లకు అక్కిడి నుండి డీలర్లకు చేరాలని, డీలర్లు వెంటవెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. రెండేళ్లుగా ఒకే చోట పని చేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లను గతంలో వారు చేయని ప్రాంతానికి బదిలీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా గత కొన్ని నెలలుగా స్టాక్ రికన్సిలేషన్ చేయించని జిల్లా మేనేజర్లపై ఆగ్రహం వ్యక్తపరుస్తూ ఏప్రిల్‌లోగా రికన్సిలేషన్ చేయించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మేనేజర్ల సర్వీసు పుస్తకాలను కార్యాలయానికి పంపాలని, రికన్సిలేషన్ చేయించని వారి సర్వీస్ పుస్తకాలలో మార్కు చేయటం జరుగుతుందని హెచ్చరించారు. సకాలంలో సరుకులు సరఫరా చేయకపోయినా, సరుకులు పక్క దారి పట్టినా, తూనికలలో తేడాలున్నా, అటువంటి వారిపై కేసులు బుక్ చేయాలని పౌర సరఫరాల అధికారులని ఆదేశించారు. కొన్ని ప్రాంతాలలో మరణాలు సంభవించినా, వారి పేరుతో సరుకులు డ్రా చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తన సందర్శనలో ఎక్కడైనా స్టాక్ పంపిణీ కాకుండా పెండింగ్ ఉంటే చర్యలు తప్పవన్నారు. జిల్లాలో పంచదార ఎందుకు సరఫరా చేయటం లేదని, అవసరం మేరకు ఇండెంట్ ఎందుకు పెట్టడం లేదని డీలర్లను కలక్టర్ నిలదీశారు. గిరిజనులకు పంచదార అవసరం లేదా? వారు ఎక్కువ డబ్బు పెట్టి బయట కొనుగోలు చేయాలా అని అసహనం వ్యక్త పరిచారు. ఈ నెల నుండి కంది పప్పు, పంచదారకు ఇండెంట్ పెట్టల్సిందేనని ఆదేశించారు. ఒక వేల లబ్ధిదారులు తీసుకోకపోతే సంబంధిత సర్పంచ్‌లతో మాట్లాడతానని స్పష్టం చేశారు. మేనేజర్లు, తహశీల్దార్‌తో కలసి డీలర్లు, ఎస్‌హెచ్‌జిలతో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించాలన్నారు. స్టాక్ సకాలంలో ఆథరైజ్ చేయాల్సిన బాధ్యత మేనేజర్, తహశీల్దార్లదేనని స్పష్టం చేశారు. తహశీల్దార్లు కనీసం ఐదు డి.ఆర్.డిపోలను తనిఖీ చేయాలన్నారు. హమాలీలకు బీమా బ్యాంకర్లతో మాట్లాడి హమాలీలందరికీ ప్రధానమంత్రి బీమా పథకంలో చేర్పించాలని, తద్వారా వారి కుటుంబాలకు ఆసరా కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.శివ ప్రసాద్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గణేష్, జిసిసి డివిజినల్ మేనేజర్లు పార్వతమ్మ, సింహాచలం, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలి: టీడీపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి



పాడేరు, మార్చి15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ చొరవతో గిరిజన ప్రాంతంలో మంచినీటి సౌకర్యం కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ విడుదల చేసిన కోటి రూపాయల నిధులు విడుదల చేసి మంచినీటి సమస్యలు పరిష్కరించాలని అల్లూరి జిల్లా సి.పి.ఓను తెలుగుదేశం పార్టీ నాయకులు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి కలిసి తక్షణమే స్పందించి ఎంపి నిధులతో పనులు చేపట్టి వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో మంచి నీటి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ చొరవతో గిరిజన ప్రాంతంలో మారుమూల గ్రామాలలో దాహార్తి తీర్చడానికి ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ ఇచ్చిన నిధులతో పనులు చేపట్టాలని దారెల సర్పంచ్ పాండురంగ స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కర్జ అచ్చుబాబు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం ఉద్యోగి నానిబాబుపై జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఫిర్యాదు



పాడేరు, మార్చి15, ప్రభాతవార్త

ఈనెల 13న జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం సుండ్రుపుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సచివాలయ ఉద్యోగి లకే నాని పాత్రుడు వైఎస్సార్ పార్టీకి అనుకూలం గా ప్రచారం చేశాడని టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏజెంట్లుకు వెళ్లిన వ్యక్తులతో కలిసి గురువారం అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లకే నాని పాత్రుడు సచివాలయ ఉద్యోగి వైఎస్సార్ కార్య కర్త అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వ్యక్తి సుండ్రుపుట్టు పోలింగ్ బూతులో ఎందుకు ఉన్నారని, ఉదయం 8గం.లకు ఓటు వెయ్యడానికి వచ్చిన వ్యక్తి 10:30ని.ల వరకు పోలింగ్ జరిగే ప్రాంతంలో ఎందుకు ఉన్నట్లు అలాగే తన ఓటు 154 బూతులో ఓటు వేసి 153 బూతులోకు ఎందుకు వెళ్లినట్లు లకే నాని పాత్రుడు ఓటర్లను వైఎస్సార్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఓటు వేయమని చెప్పడం ఎంతవరకు సమంజసమని కలెక్టర్‌కు గిడ్డి ఈశ్వరి వివరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు, ఎన్నికల అధికారికి కూడా ఫిర్యాదు చేయనున్నామని ఆమె తెలిపారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోడా వెంకట సురేష్ కుమార్, గంగపూజారి శివకుమార్, బుక్క జగదీష్, వర్తన నీలకంతం, బుద్ధ జ్యోతి కిరణ్, గండేరు పారిజాతం (గిరి) కంబిడి శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## వెబ్ కేస్టింగ్ ద్వారా ఇంటర్మీడియట్ పరీక్షలను పర్యవేక్షించిన పిఓ



పాడేరు, మార్చి15, ప్రభాతవార్త

పాడేరు డివిజన్ పరిధిలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా విధానాన్ని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ ఐటిడిఎలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కేస్టింగ్ ద్వారా బుధవారం పర్యవేక్షించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఏడుగురు డిబార్ పాడేరు డివిజన్‌లో 16 పరీక్షా కేంద్రాలకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 4,789 మంది విద్యార్థులను కేటాయించారు. కాగా 362 మంది పరీక్షలకు గైర్‌హాజరయ్యారు. చూసి రాతలకు పాల్పడుతున్న విద్యార్థులను గుర్తించి సీలేరులో ఒకరిని, చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరుగురు విద్యార్థులను డిబార్ చేసినట్లు ప్రాంతీయ తనిఖీ అధికారి ఉమా రాణి తెలిపారు.

## టిబి వ్యాధిపై అవగాహన ర్యాలీ



ఆనందపురం, మార్చి 15 ప్రభాతవార్త

టిబి వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో, బోయపాలెం, లోడగలవానిపాలెం గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రధానమంత్రి టీబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం బోయపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కోరాడ శైలజ మాట్లాడుతూ దగ్గు విపరీతంగా వచ్చిన పరీక్షలు చేయించుకోవాలన్నారు. టీబీ పరిక్షలు మందులు పూర్తిగా ఉచితమని చుట్ట, బీడీ, సిగరెట్ టీబీ జబ్బుకు ప్రధాన కారణాల అన్నారు. కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. టీబి వ్యాధి నివారణపై బోయపాలెం పురవీధులలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, బోయపాలెం స్కూల్ ప్రధానోపాధ్యాయులు వైవి రావు, టీబి ఆరోగ్య పరిరక్షణ రమణ, సిహెచ్‌ఓ ఎన్.సాయి గౌతమి, టీబీ ట్రీట్మెంట్ ఆరోగ్య పర్యవేక్షకులు ఎస్.సురేష్ కుమార్, అరుణ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. లోడగలవారిపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో డా.శాహనజ్, హెల్త్ సూపర్‌వైజర్ ఐ.గోవిందరావు, సెక్రటరీ అనురాధ సి.హెచ్‌ఓ అరుణ, హెల్త్ అసిస్టెంట్ తారకేష్ ఆశా కార్యకర్తలు మంగ, పాపయమ్మ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు.. బందోబస్తు ఏర్పాటు..





నక్కపల్లి, మార్చి 15 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నక్కపల్లి పట్టణంలో ఇంటర్ విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన రెండు పరీక్ష కేంద్రాల్లో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. స్థానిక జూనియర్ కళాశాల, ఏపీ రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సిద్ధమై సకాలంలో చేరుకున్నారు. ఎగ్జామ్ నిర్వాహకులు విద్యార్థులు హాల్ టికెట్లను పరిశీలించి లోపలకు అనుమతించారు. గంట ముందే పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకున్నారు. జాతీయ రహదారి పక్కనే కేంద్రాలు ఉండడం వల్ల ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఎదురు కాకుండా ఎస్ఐ శిరీష బందోబస్తును ఏర్పాటు చేసి చర్యలు చేపట్టారు. గుడి చెర్ల పిహెచ్సి వైద్యాధికారి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. మంచినీటి సౌకర్యాన్ని కేంద్రాల వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మొదటిరోజు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

## ఉపాధి హామీ పనులపై ఎండిఓ సమీక్ష



నక్కపల్లి, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని ప్రతిష్టాత్మక జరుగుతున్న ఉపాధి హామీ పనుల విషయమై వేగవంతంగా జరిగేటట్లు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు బుధవారం తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఏపీఓ ఈశ్వర రావు సమక్షంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బందితో పనులు విషయమై పూర్తిస్థాయిలో సమీక్షించారు. పనిచేసిన ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎక్కువ పని దినాలు ఉండేటట్లు చూసు కోవాలని ఆధార అనుసంధానం చాలా ముఖ్యమని అన్నారు.

## అమలాపురంలో ఆధార్ సేవలు



నక్కపల్లి, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని అమలాపురం పంచాయితీ పరిధిలో ప్రజల అవసరాలు బట్టి రెండు రోజులు పాటు ఆధార సేవలను గ్రామంలోని ఏర్పాటు చేశారు. బుధవారం ఈ సేవలను వేంపాడు పీఏసీఎస్ అధ్యక్షులు సురకాసుల రామలక్ష్మి, వైకాపా మండల నాయకులు సురకాసుల గోవిందులు సచివాల సిబ్బందితో చర్చించి చర్యలు చేపట్టారు. ఈ సేవలను రెండు రోజులు పాటు గ్రామాల్లో కొనసాగిస్తామని ఆధార్ అనుసంధానం భూములు సంబంధించిన పలు విషయాలు పరిష్కరించే విధంగా ఈ సేవలు వినియోగించుకోవాలని వారు కోరారు. సచివాల సిబ్బంది ఉన్నారు.

## కందూరు కుటుంబానికి పలువురు పరామర్శ



ఎస్.రాయవరం, మార్చి 15 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజవర్గ ప్రెస్ క్లబ్ ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు కుందూరు రానా కుటుంబాన్ని పలువురు ప్రముఖులు, పాత్రికేయులు, ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు బుధవారం పరామర్శించారు. యలమంచిలి మండలం ఏటికొప్పాకలో ఉన్న రానా ఇంటికి వెళ్లిన పలువురు ఇటీవల మరణించిన రానా తల్లి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. రానాకు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో ప్రెస్ క్లబ్ నాయకులు కోరాడ చంద్రరావు, బి.శ్రీనివాస్ కుమార్ ముద్దా రాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు మూర్తి, ప్రసాద్, మాజీ ఎంపీపీ బొద్దపు, గోవిందు బిజెపి నక్కపల్లి మండల అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా నాయకులు ఎం.అప్పలరాజు, ఎం.సత్యనారాయణలు ఉన్నారు.

## విజయవంతమైన వైద్య శిబిరం



మాడుగుల మార్చి 15 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరాపల్లి మండలం వాలాబు పంచాయితీ, సర్పంచ్ పోడెల వెంకటలక్ష్మి బుజ్జి ఆధ్వర్యంలో బుధవారం విశాఖ అనిల్ నీరుకొండ ఆసుపత్రి ప్రోత్సాహం, రాపేటి రామకొండల రావు మాస్టారు సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ఈ శిబిరాన్ని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోడెల వెంకట లక్ష్మి బుజ్జి, పోడెల బుజ్జి, పోడెల జగన్నాధం దొర, పోడెల చిన్నబ్బాయి, కిమిడి అర్జునరావు, చలుగు వరహాలనాయుడు, గుల్లి శ్రీరామ దొర, తేడా చిన్న, దేవరాపల్లి పైలా యువసేన అధ్యక్షులు గ్రటిడ్డి కొండలరావు, వారాధి అప్పారావు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

మాడుగుల మార్చి 15 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొత్తం నాలుగు తరగతి గదుల్లో 289 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కావాల్సిందిగా తొలి రోజు 14 మంది హాజరు కాకపోవడంతో 275 మంది పరీక్షలు రాశారు. రక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు తరగతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిర్వహించారు. 15 రోజులు పాటు ఈ పరీక్షలు జరుగుతాయి.





## మేక మాంసం తిని 9మంది గిరిజనులకు అస్వస్థత

### అదే గ్రామంలో మరో చిన్నారి మృతి

**అరకులోయ, మార్చి 15 ప్రభాతవార్త:** అరకులోయ మండలంలోని గన్నెల పంచాయితీ తడక గ్రామంలో విషాదం నెలకొంది. చనిపోయిన మేక మాంసం తిని 9 మంది గిరిజనులు అస్వస్థతకు గురయ్యారు. అలాగే అదే గ్రామానికి చెందిన మరో చిన్నారి అనారోగ్యంతో మృతి చెందింది. చనిపోయిన మేకను తినడం వలన ఒకే కుటుంబానికి చెందిన 9 మంది అస్వస్థత గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే అరకులోయ మండలం, గన్నెల పంచాయితీ, తడక గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది మేక మాంసాన్ని తినడం వల్ల అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. తొమ్మిది మంది ఒకే కుటుంబానికి చెందిన వారు కాగా అదే గ్రామానికి చెందిన 5 ఏళ్ల బాలిక మామిడి మీనాక్షి మరణించినట్లు వైద్యులు తెలిపారు. అయితే చిన్నారి ఏ కారణం చేత మృతి చెందిందో తెలియాల్సి ఉందన్నారు. మంగళవారం ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది అస్వస్థతతో హాస్పిటల్లో చేరినట్లు వారికి ప్రథమ చికిత్స అందజేసినట్లు ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఐతే చిన్నారి మాత్రం మాంసం తినడం వల్ల చనిపోలేదని, వేరే ఇతర కారణాలు ఉండొచ్చని డా.కమల విలేకరులకు తెలిపారు. అస్వస్థతకు గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా గన్నెల పంచాయితీలోని తడక గ్రామంలో మేక మాంసం తిని 9 మంది గిరిజనులు అస్వస్థతకు గురయ్యారన్న వార్త మండలంలో చర్చనీయాంశం అయ్యింది.

# అభివృద్ధిలో ఎపి అగ్రస్థానం

≫పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను రూపొందించామన్నారు. ఆరు పోర్టులున్నా మరో నాలుగు పోర్టులు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.బుధవారం శాసనసభలో సిఎం జగన్ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఉద్వేగంగా మాట్లాడారు. ఎన్నికల ప్రణాళికనే పవిత్ర గ్రంథమని నిరూపించామన్నారు.నాకు పారిశ్రామిక రంగమంటే ఎంత ముఖ్యమో, వ్యవసాయం అంతే ప్రాధాన్యమన్నారు.నాకు ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు ఎంత ముఖ్యమో అవ్వతాతలు అంతే ముఖ్యమన్నారు. గత ప్రభుత్వాలన్నీ గాలి మాటలేనన్నారు. గత ప్రభుత్వం గాల్లో నడిస్తే తాను నేలపై నడుస్తున్నానన్నారు. నా యుద్దం పెత్తందారులతోనే అన్నారు.నా లక్ష్యం పేదరిక నిర్మూలనేనన్నారు.ఇదే నా ఎకనామిక్స్, ఇదే నా పాలిటిక్స్,ఇదే మా నాన్న చూసి తాను నేర్చుకున్న హిస్టరీ,ఇవన్నీ కలిపితేనే మీ జగన్ అన్నారు.పాలనలో పారదర్శకత తీసుకుని వచ్చే విధంగా నాలుగేళ్ళ పాలన సాగించామన్నారు.ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు 98.5శాతం అమలు చేసామన్నారు.కులం,మతం,ప్రాంతం,పార్టీని చూడకుండా పథకాలు అమలు చేసామన్నారు.అందరికి మంచి చేసామన్నారు.విలువలు,విశ్వసనీయతే పునాదులుగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు.ఇది తాను మనస్ఫూర్తిగా చెప్పగలుగుతున్నానన్నారు.లంచాలకు,అవినీతికి తావులేకుండా నేరుగా లబ్దిదారులకు మేలు జరుగుతుందన్నారు,నిన్నటి కంటే నేడు,నేటి కంటే రేపు బాగున్నప్పుడే అభివృద్ధి అన్నారు.డిబిటి ద్వారా రూ.1,97,473 కోట్లు లబ్దిదారులకు అందించామన్నారు.గడప, గడపకు వెళ్లి మేం చేసిన మంచిని చెప్పుకున్నామన్నారు,చేసేం కాబట్టే చెప్పగలుగుతున్నాం,ఇంకా చేయాల్సిన,కావాల్సినవి అడుగుతున్నామన్నారు.

రాష్ట్రంలో జిల్లాల పెంపుతో సేవలు మరింత చేరువయ్యాయన్నారు.సచివాలయాల్లో దాదాపు 600 సేవలను అందుతున్నాయన్నారు.ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ సేవలందిస్తున్నారన్నారు.15004 గ్రామ/వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసామన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో 1.34లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ప్రతి ఇంటికి 2.60లక్షల మంది వాలంటీర్లు మంచి చేస్తున్నారన్నారు. రైతన్నలకు అండగా గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాలు తీసుకుని వచ్చిన ఘనత మనదన్నారు.దేశంలో తొలిసారిగా 10,778 ఆర్బీకేలు ఏర్పాటు చేసామన్నారు.ఇంత మంది అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్లు రైతులకు తోడుగా ఉన్నారన్నారు.విత్తనం నుంచి పంట కొనుగోలు దాకా రైతన్నకు తోడుగా ఆర్బీకేలున్నాయన్నారు.రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు, సూచనలు ఇస్తునే ఆర్బీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు.విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు,ఎరువుల ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విత్తనంగాని,ఎరువుగాని,పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ-క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు.తద్వారా కల్తీలేని విత్తనాలు,పురుగుమందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకేల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఈ-క్రాపింగ్ విధానం ఇక్కడ నుండే జరుగుతుందన్నారు.

ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్లో లభిస్తున్నాయనే అంశాన్ని అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టర్ అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటే, మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు 98.8శాతం విజయాలను అందించారన్నారు.చంద్రబాబు కుప్పంలోనూ ప్రజలు తమను గెలిపించారన్నారు. ప్రతిపక్షాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. దేవుని దయ, ప్రజల దీవెన తమకు ఎప్పటికీ తమకు ఉండాలని కోరుకుంటున్నానన్నారు,రైతన్నలను చేయి పట్టుకుని నడిపించే వ్యవస్థ గ్రామ స్థాయిలో ఉందన్నారు.వైఎస్ఆర్ జలకళ కింద 18లక్షల మందికిపైగా రైతులకు లబ్ధి చేకూరిందన్నారు.రూ.2,340 కోట్ల ఆర్థిక వ్యయంతో నాలుగు సంవత్సరాల వ్యవధిలో రెండు లక్షల ఉచిత బోరు బావులను వేయడానికి ప్రణాళిక రూపొందించబడిందని వెల్లడించారు.2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.188.84 కోట్ల వ్యయంతో ఇప్పటి వరకు 6,931 బోరు బావులను తవ్వడం జరిగిందన్నారు,తద్వారా 9,629 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారని వివరించారు.పోలవరం,పూలసుబ్బయ్య, వెలిగొండ ప్రాజెక్టు,రాయలసీమ కరువు నియంత్రణ ప్రాజెక్టు,ఇతర ప్రాజెక్టులు పురోభివృద్ధిలో ఉన్నాయని గవర్నర్ వివరించారు.జలయజ్ఞం కింద తలపెట్టిన నీటి పారుదల ప్రాజెక్టుల్లో 14 ప్రాజెక్టులు పూర్తయినట్లు తెలిపారు.రెండు ప్రాజెక్టులు పాక్షికంగా పూర్తయ్యాయన్నారు,.రాబోయే నాలుగు ఏళ్లలో దశలవారిగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.పోలవరం నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు.ప్రధాన డ్యాం పనులతో పాటు,కాలువ పనులు జరుగుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఇప్పటి వరకు అమ్మఒడి కింద రూ.19,617 కోట్లు మొత్తాన్ని వ్యయం చేసిందని తెలిపారు.అమ్మఒడి కింద తల్లులకు ఇస్తున్న రూ.15000లో రూ.1000 పాఠశాల నిర్వహణకు రూ.1000 టాయిలెట్ నిర్వహణకు తీసుకుంటున్నట్లు తెలిపారు.జీఎస్డీపీలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఉన్నామన్నారు.పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నామన్నారు.డిబిటీ ద్వారా నేరుగా లబ్దిదారులకే నగదు అందిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు.విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హాస్టల్,మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు.ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్దులకు రూ.3,366కోట్లు పంపిణీ చేసామన్నారు. కడపలో డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్శిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు చేస్తామన్నారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేసామన్నారు.విజయనగరంలో జెఎన్టీయూ- గురజాడ.ఒంగోలులో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏర్పాటుచేసామన్నారు. కర్నూలులో కస్టర్ యూనివర్శిటీ, ఉన్నత విద్య కోసం 14 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.వైద్యశాఖ ద్వారా 1.4కోట్ల హెల్త్కార్డులు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేస్తామన్నారు. వారం రెండు రోజుల వైద్యులు ఇంటికి సమీపంలోని విలేజీ క్లినిక్కు వస్తారన్నారు.పీహెచ్సీలో కచ్చితంగా ఇద్దరు డాక్టర్లు ఉంటారన్నారు.వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్లు ఇస్తామన్నారు.

మహిళల పేరిట 30.65లక్షల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేస్తామన్నారు.వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు,81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీ, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరాపథకం అమలు,జగనన్న చేదోడు ద్వారా 3,36లక్షల మందికి రూ.927,49 కోట్లు పంపిణీ చేసామన్నారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు,నామినేషన్ పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు,మహిళలు భద్రత కోసం దిశ యాప్ ప్రారంభించామన్నారు. ఆపదలో ఉన్న మహిళల వద్దకు నిమిషాల్లో పోలీసులు అక్కడికి వస్తారన్నారు.రాష్ట్రంలో 56 కొత్త బీసీ కార్పోరేషన్లు ఏర్పాటు, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు 4 డిప్యూటీ సిఎం పదవి ఇచ్చామన్నారు. ఎస్సీల కోసం మూడు,ఎస్టీల కోసం ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు.137 కార్పోరేషన్ చైర్మన్ పోస్టుల్లో 58 శాతం పోస్టులను ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు ఇచ్చామన్నారు.15.14 లక్షల ఎస్సీ 4.5 ఎస్టీ కుటుంబాలకు జగ్జీవన్ కింద200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నా మన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్లో ఎపి ముందంజలో ఉందన్నారు. వ్యర్ధరహిత, చెత్తరహిత గ్రామాలే లక్ష్యంగా ఎపి ముందుకు వెళ్తుంది. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తూ ఆర్దికంగా ఎదురవు తున్న అడ్డంకులను క్రమంగా అధిగమిస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో సంక్షేమం అందని పేద కుటుంబాలు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సుమారు 32లక్షలమందికి ఉచితంగా నివేశన స్థలాలు,వారికి రెండు దశలో ఇళ్ల నిర్మాణం చేస్తున్నామన్నారు.కోవిడ్ను సమర్దవంతంగా ఎదుర్కొన్న రాష్ట్రాల్లోను ఏపీ ముందంజ నిలిచామన్నారు.దిశయాప్తో మహిళల్లో ఆండగానిలిచామన్నారు.1.30కోట్లమందికిపైగా ఈ యాప్ డౌన్లోడ్ చేసుకున్నారన్నారు.ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం సభను స్పీకరు తమ్మినేని రేపటికి వాయిదా వేసారు.



బుధవారం హైదరాబాద్లో విజయరామారావు అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిగిన దృశ్యం

## అధికార లాంఛనాలతో విజయరామారావు అంత్యక్రియలు

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** మాజీ మంత్రి, సిబిఐ మాజీ డైరెక్టర్ విజయరామారావు అంత్య క్రియలు బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో పూర్తయ్యాయి. విజయరామారావు కుమారుడు ఆయన చితికి నిప్పుఅంటించి అంత్యక్రియలు పూర్తిచేశారు. అంతకుముందు గౌరవ సూచికంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. ఈసందర్భంగా పోలీసులు విజయరామారావు పార్థివ దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. విజయరామారావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈసంద ర్భంగా విజయరామారావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నిజాయతీగల ఆధికారి మంచి పరిపాలనా దక్షకుడని కొనియాడారు. ఈ కార్య క్రమంలో నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ,దైవజ్ఞ శర్మ, కుటుంబసభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## భార్యను నరికి చంపిన కసాయి

### నెలన్నర బాబు సంపులో పడవేత

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్మెట్), మార్చి 15 ప్రభాతవార్త:** అనుమానం, మన స్పర్థలతో ఓ వ్యక్తి తన భార్యను గొడ్డలితో అతి కిరా తకంగా హతమార్చి, నెలన్నర పసికం దును సంపులోపడవేసి హత్య చేసిన సంఘ టన నగర శివారులోని అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.



పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్మెట్ మండలం అనా జ్పూర్ గ్రామానికి చెందిన ఏర్పుల ధనరాజ్ నాలుగు సంవత్సరాల క్రితం బండరా విరాల గ్రామానికి చెందిన లావణ్య (23)తో వివాహమైంది. కాగా వారికి రెండు న్నర సంవత్సరాల ఆద్యతోపాటు ఇటీవలే బాబు జన్మించాడు. గత నెల బాబు బారసాల అనాజ్పూర్లో జరిపి వారి అమ్మగారింటికి బండరావిరాలకు పంపిం చాడు. కాగా బుధవారం ధనరాజ్ తన భార్య ఇద్దరు పిల్లలను అనాజ్పూర్ లోని వారి నివాసానికి తీసుకువచ్చారు. మధ్యాహ్నం 1.30 నుండి 2 గంటల మధ్య సమయంలో గొడవపడి కోపోద్రిక్తుడైన ధనరాజ్ గొడ్డలితో భార్య లావణ్య మెడను నరికి హతమార్చాడు. పడుకుని ఉన్న నెలన్నర వయస్సు ఉన్న బాబును బయట సంపులో పడవేసాడు. అమ్మనాన్న గొడవ పడుతుం డడం చూసిన చిన్నారి ఆద్య ఏడ్చుకుంటూ బయటకు వెళ్లడంతో పక్కింటివారు ఏమైందని వాకబు చేయగా అప్పుడే ఇంట్లోనుండి ధనరాజ్ హెల్మెట్ పెట్టుకుని వచ్చి ఏమి కాలేదంటూ ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయాడు. పాప ఏడ్వడం చూసి స్థానికులు ఇంట్లోకి వెళ్లి చూడగా లావణ్య రక్తంమడుగులో పడి ఉండ డం వారుగమనించారు. బాబు కనపడకపోవడంతో చుట్టుపక్కల వెతికి, సంపు మూతతీసిచూడగా సంపులో పడిఉండడం చూసి వారు పోలీసులకు సమాచా రం అందజేశారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలను సేకరించి నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసారు.

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో సిబిఐ,ఇడి దాడులు ఎందుకు జరగవు?

### ఎమ్మెల్సీ కవితకు మద్దతుగా నేడు ఢిల్లీలో అంబేద్కర్ విగ్రహం వద్దదీక్ష

### ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ గజ్జెల కాంతం

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వేతర రాష్ట్రాల్లో ఈడీ,సిబిఐ దాడులు చేస్తున్న కేంద్రం బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరుగుతన్న అవినీతిపై ఎందుకు విచారణ చేయడం లేదని తెలంగాణ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నేతలపై ఈడి,సిబిఐ దాడులు అంటూ బిజెపి నేతలు బెదింపులకు పాల్పడుతున్నారని ప్రజాసం ఘాల జేఏసీ చైర్మన్ మండిపడ్డారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో "దేశంలో జరుగుతున్న అరాచకాలు -రాష్ట్రాలకు చేస్తున్న అన్యాయాలపై భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం "అనేఅంశంపై వివిధ కుల సంఘాల సమావేశం నిర్వహించారు. దీనికి బిసి సంఘాల జేఏసీ చైర్మన్ ఓరుగంటి వెంకటేష్గౌడ్ తోపాటు వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా కాంతం మాట్లాడుతూ మోదీ అమిత్షాలు రాముని వారసులు కారని ..రావణాసురుడి వారసులన్నారు. దేశసంపదను ఆదానీ,అంబానీలాంటి వారికి అప్పగించి లక్షలకోట్లు వాటాను వెనకేసుకుం టున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రం గుజరాత్లో సిఎం, ఆర్థిక,రవాణా శాఖ మంత్రుల ఆధ్వర్యంలో వేలకోట్లు కుంభకోణం జరిగిన ఆరోపణలు ఉన్నా యని అలాంటివారిపై ఎందుక దాడులు జరగడంలేదని ప్రశ్నించారు. తెలంగాణాలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేక సిఎం కుటుంబసభ్యులపై సిబిఐ,ఈడీ దాడులు అంటూ వేధిస్తున్నా రని కవితను జైలుకు పంపిపితే ఈదేశం నుంచి బిజెపి ,ఆర్ఎస్ఎస్లను తరిమే పరస్థితి ఖాయమని అన్నారు. ఎమ్మెల్యే కవితకు మద్దతుగా ఛలోఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి గురువారం ఏపీ భవన్వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్ష చేపట్ట నున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గందం రాములు, ఎంబిసిసంఘం కోల శ్రీనివాస్, విజయేంద సాగర్, చిందం పాండు వంశరాజ్, టిబిసి జాగృతి తంగడ పల్లవి, తలారి చైతన్య,ఎంఎంహుస్సేన్, ఎస్.రమాదేవి,బత్తుల శంకర్లు పాల్గొన్నారు.

## రూ.200 కోట్ల విలువైన బతుకమ్మ చీరల ఆర్డర్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ఈ ఏడాది బతుకమ్మ పండుగకు సంబంధించి నేత కార్మికులకు 200 కోట్ల రూపాయల విలువైన చీరలకు రాష్ట్ర జౌళి శాఖ ఆర్డర్ ఇచ్చింది. ఇందులో 95.90 లక్షల చీరలు, జాకెట్ పీసులను సెప్టెంబరు 15వ తేదీ లోగా అందించాలని స్పష్టం చేసింది. ఈ చీరలు 21 రంగులు, 25 డిజైన్లలో ఉండాలని నిర్దేశించింది. దీనికి సంబంధించి 5.54 కోట్ల మీటర్ల వస్త్రాన్ని ఉత్పత్తి చేయాలని సూచించింది. కాగా చీరలకు ఒక్కో మీటరుకు 35.50 రూపాయల చొప్పున 196 కోట్ల రూపాయలు, 68 లక్షల మీటర్ల బ్లౌజ్ల కోసంమీటరు 27 రూపాయల చొప్పున 18 కోట్ల రూపాయలకు పైగా చెల్లించనున్నారు. సిరిసిల్ల తదితర ప్రాంతాల్లోని 139 మ్యాక్స్ సంఘాలు, 126 ఎస్ఎస్ఐ యూనిట్లు చీరల ఉత్పత్తిని చేపట్టనున్నాయి.

## శ్రీకర్ ఆర్గానిక్స్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

## ఇద్దరు కార్మికులకు గాయాలు

### 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు అగ్ని ప్రమాదం పట్టించుకోని యాజమాన్యం



**పటాన్చెరు, మార్చి 15 ప్రభాతవార్త:** జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీకర్ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం తెల్లవారు జామున 1.00 గంటలకు ఒక్కసారిగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదస మయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన వారు సృజలాల్ సింగ్ (19), సందీప్ సింగ్ (19)గా గుర్తించారు. వీరు మధ్య ప్రదేశ్కి చెందని వ్యక్తులు. వారిని వెంటనే నిజాంపేట లోని ఎస్ఎల్జీ ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుని ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. కాగా ఇటీవలే 15రోజుల క్రితం ఇదే పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటుచేసుకొని 5గురు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. ఇలా 15 రోజులవ్యవధిలో రెండు ప్రమాదాలు చోటుచేసుకున్నా కార్మికులరక్షణకై పరిశ్రమ యాజమాన్యం చర్యలు తీసుకోకపోవడంపట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?

### నిరుద్యోగుల పక్షాన ఆందోళన చేస్తున్న బిజెవైఎం కార్యకర్తల అరెస్టుపై బండి సంజయ్ ఫైర్

### కేసును నీరుగార్చేందుకు సిట్కు అప్పగింత



**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** టిఎస్పీఎస్సీ ఎదుట ఆందోళన చేసిన బిజెవైఎం కార్యక ర్తలపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజ య్కుమార్ తీవ్రంగా ఖండించారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న వాళ్లను వదిలేసి న్యాయం కోసం పోరాడుతున్న బిజెవైఎం కార్యకర్తలను అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. అరెస్టులు, జైళ్లు బిజెపి కార్యకర్తలకు కొత్తకాదని స్పష్టం చేశారు. సమ్మిత సిద్దాం కోసం, ప్రజల పక్షాన ఎంతకైన పోరాడతామని ఉద్ఘాటిం చారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలు ప్రమాదంలో పడ్డాయని, అందుకు కారకులైన వారికి వదిలేసి పోరాడుతున్న వారిపై కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. తక్షణమే అరెస్టు చేసిన బిజెవైఎం బేషరుతుగా కార్యకర్తలం దరికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం తీవ్ర పరిణామాలపై ఎదుర్కొవాల్సిన ఉంటుందన్నారు.

ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ను ఏర్పాటు చేయడాన్ని బండి సంజయ్ తప్పుపట్టారు. సిట్కు అప్పగించిన కేసులన్ని నీరుగారి పోయాయని గుర్తు చేశారు. నయీంకేసు, డ్రగ్ కేసు, డేటా చోరీ సహా సిట్కు అప్పగించిన కేసులన్నీ నీరుగారిపోయా యయని విషయాలన్ని గుర్తుచేశారు. టిఎస్పిఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసును సైతం రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చేందుకు యత్నిస్తోందన్నారు. అందులో భాగంగానే సిట్కు అప్పగించారని ధ్వజమెత్తారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి దోషు లను శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు.

### టిఎస్పిఎస్సి ప్రశ్నాపత్రం లీకేజిపై బిజెపి టాస్క్ఫోర్స్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీకేజీల వ్యవహారంపై బిజెపి ఒక టాస్క్ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలు వెలుగుచూసిన నేపథ్యంలో వాస్తవ విషయాలను అధ్యయనం చేసిన తగిన కార్యాచరణ రూపొందించేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్కుమార్ టాస్క్ఫోర్స్ కమిటీని నియమించారు. ఈ కమిటీకి టిఎస్పి ఎస్సీ మాజీ సభ్యులు సిహెచ్ విఠల్ కన్వీనర్గా ఉండగా, మరో ఎనిమిది మందితో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ టాస్క్ఫోర్స్ కమిటీ సభ్యులుగా మర్రిశశి ధర్రెడ్డి(మాజీ మంత్రి), బూరనర్సయ్యగౌడ్(మాజీ ఎంపీ), రాంచం దర్రావు (మాజీ ఎమ్మెల్సీ ), చంద్రవదన్(మాజీ ఐఏఎస్),కృష్ణ ప్రసాద్(మాజీ ఐపిఎస్), దుగ్యాల ప్రదీప్ కుమార్(బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ఎస్ కుమార్(ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి), కరుణా గోపాల్(మహిళా మోర్చా జాతీయ పాలసీ రీసర్చ్ కన్వీనర్)ను నియమించారు.

## లీకేజి దోషులను వదిలేసి తమవారిపై కేసులా?

### ఇదెక్కడి న్యాయం: డికె అరుణ



**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** టిఎస్పిఎస్సి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై నిరుద్యోగుల పక్షాన ఆందోళన చేస్తున్న బిజెవైఎం కార్యకర్తలపై నాన్బెయిలబుల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జాతీయ ఉపాధ్యక్షు రాలు డికె అరుణ ఖండిచారు. ప్రభుత్వ తప్పిదాల వల్ల లక్షలాది మంది నిరుద్యోగులకు జరుగుతున్నన నష్టాన్ని ఎత్తిచూపుతూ నిరసన తెలపడం ప్రజాస్వామిక హక్కు అన్నారు. ఆ హక్కును కాలరాసేలా కెసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. గ్రూప్ 1 పేపర్ సైతం లీక్ అయిందని, దీని వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు జరిపి చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా తప్పులను ఎత్తిచూపుతున్న వాళ్లపై అమానుషంగా వ్యవహరిస్తూ నిరసన కారుల గొంతు నొక్కుతుండటం సిగ్గుచేటు అన్నారు. ఈవిషయంలో కెసిఆర్ ఖాసి రజ్వీని మించిపోయారన్నారు. అరెస్టు చేసిన బిజెవైఎం కార్యకర్తలను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**తొమ్మిదేళ్లుగా నియామకాలు ఏవి? కొండా విశ్వేశ్వర్రెడ్డి**

నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడ్డ తెలంగాణలో తొమ్మిది సంవత్స రాలుగా ఉద్యోగ నియామకాలు లేక లక్షలాది మంది యువత అల్లాడుతుందని బిజెపి నేత కొండా విశ్వేశ్వర్రెడ్డి అన్నారు. కెసిఆర్ పాలనలో జారీ చేసిన అరకొక నోటిఫికేషన్లు సైతం తప్పుల తడక, ప్రశ్నాపత్రాల లీకేజీ పేరుతో అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుతున్నారు. లక్షలాది మంది నిరుద్యోగుల పక్షాన బిజెపి కార్యకర్తలు ఆందోళన చేస్తే అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. లీకేజీ దోషులను వదిలేసి తప్పులను ఎత్తిచూపుతున్న వారిపై కేసులు పెట్టడం కెసిఆర్ ఆరాచక పాలనకు నిదర్శనం. తక్షణమే బిజెవైఎం కార్యకర్తలను భేషరతులు విడుదల చేయాలి.

## గూగుల్ మ్యాప్ కారణంగా పరీక్ష రాయలేని విద్యార్థి

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి 15 ప్రభాతవార్త:** ఓ ఇంటర్ విద్యార్థి గూగుల్ మ్యాప్ను నమ్ముకుని బోల్తా పడ్డాడు. ఆ గూగుల్ మ్యాప్ ఆ విద్యార్థి జీవితాన్నే చిన్నాభిన్నం చేసింది. ఈ ఘటన ఖమ్మంలో బుధవారం చోటు చేసుకుంది. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన మొదటిరోజు వినయ్ అనే విద్యార్థి ఖమ్మం నగరంలోని ఎన్నెస్పీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా సెంటర్లో ఆ విద్యార్థి పరీక్ష రాయాల్సి ఉంది. గంట ముందే పరీక్షా సెంటర్కు చేరుకోవాల్సిన ఆ విద్యార్థి గూగుల్ మ్యాప్ను నమ్ముకొని ఎన్నెస్పీ పరీక్ష సెంటర్ లోకేషన్ ఆధారంగా బయలుదేరాడు. అప్పటికే సమయం మించిపోయింది. తనకు చూపించిన లోకేషన్ మరో ప్రాంతంలో ఉండడంతో కంగారు పడి తీరా పరీక్షా కేంద్రానికి చేరుకోవడా నికి 25 నిముషాలు ఆలస్యంగా వచ్చాడు. దీంతో పరీక్షా కేంద్రానికి సకాలంలో రాలేక పోవడం వలన అధికారులు ఆ విద్యార్థిని పరీక్షా హాల్లోకి అనుమతించలేదు. ఎంత ప్రాథేయపడినా ఫలితం దక్కలేదు. దీంతో చేసే దీమీ లేక ఆ విద్యార్థి వెనుతిరగాల్సి వచ్చింది. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు గత వారం రోజులుగా విస్తృత ప్రచారం చేపట్టారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని, పరీక్షా కేంద్రానికి గంట ముందే విద్యార్థులు చేరుకోవాలని, ఉదయం 8.30 నిముషముల నుండి 9 గంటల వరకు హాల్లోకి అనుమతిస్తామని ప్రచారం చేశారు.

ఆ విద్యార్థి గతంలో 10వ తరగతి పరీక్ష రాసిన అనుభవం కూడా ఉంది. ఏడాదిపాటు విద్యనభ్యసించి పరీక్షలకు సిద్ధమై తీరా పరీక్షా కేంద్రానికి చేరుకునేందుకు గూగుల్ మ్యాప్ను నమ్ముకోవడం గమనార్హాం. ఒకరోజు ముందే పరీక్ష సెంటర్ను చూసుకోవాలని, ట్రాఫిక్ సమస్య ఏమైనా ఉందా అని, తాను వచ్చే మార్గాన్ని పరిశీలించుకోవాలని అధికార యంత్రాంగం పత్రికల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఇదిలా ఉండగా పరీక్షా హాల్లోకి సెల్ఫోన్ అనుమతి లేనప్పటికీ గూగుల్ మ్యాప్ ద్వారా తాను పరీక్ష రాసే సెంటర్కు ప్రయత్నం చేసి విఫల యత్నం కావడం విశేషం.ఇప్పటికైనా విద్యార్థులు ఇటువంటి ఘటనలను పరిగణ లోకి తీసుకుని మరల ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరంఉంది. గూగుల్ మ్యాప్ జీవితాన్నే మార్చేస్తుం దంటే ఇలాగ కూడా ఉంటుందా అని పలువురు చర్చించుకోవడం విశేషం.

## రాజస్థాన్‌లో వెకేషన్ టూర్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ఏమాత్రం తీరిక సమయం దొరికినా వెంటనే ఫ్యామిలీతో కలిసి విదేశాల్లో వెకేషన్లు ప్లాన్ చేస్తుంటారనే సంగతి తెలిసిందే.. ఇటీవలే ఆయన పుష్ప2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. హైదరాబాద్ షెడ్యూల్ ముగించి వెంటనే ఫ్యామిలీతో చిన్నపాటి వెకేషన్ ప్లాన్‌చేశారు.. వేసవి కాలం పెరగటానికి ముందుగానే ఆయన రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లారని తెలిసింది.. బన్నీ తన సతీమణి స్నేహారెడ్డి పిల్లలు ఆయాన్, అర్హలతో కలిసి చిన్నపాటి ట్రిప్‌కు వెళ్లారు. ప్రస్తుతం రాజస్థాన్-బర్వారాలో వెకేషన్‌ని ఆస్వాదిస్తున్నారు. బర్వారాలోని సిక్స్ సెన్సేస్‌ఫోర్ట్ ముందు ఫ్యామిలీతో దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా అది వైరల్‌ఆ అయ్యింది.. ఈ ఫొటోతో ఒక క్యాప్షన్ ను పెట్టారు. ఇక్కడ చాలా అందమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆస్వాదించేందుకు కావాల్సిన సమయముంది. కుటుంబంతో ఒక చిన్న స్వీట్ బ్రేకన..'అని క్యాప్షన్ పెట్టారు. కాగా బన్నీ ఈనెలాఖులో పుష్ప2 చిత్రీకరణను పున:ప్రారంభించనున్నారు. ఈచిత్రాన్ని సుకుమార్ తెరకెక్కిస్తున్నారు.

## 'ఫలానా అబ్బాయి ..ఫలానా అమ్మాయి' నుంచి మరో సాంగ్

యువ హీరో నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి...పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. టీజీ విశ్వప్రసాద్, దాసరి పద్మజ నిర్మాతలు. ఈనెల 17న విడుదల



కానుంది.. ఈచిత్రంనుంచి వివేక్ సాగర్ సంగీతం అందించిన 'కఫీఫీ' పాటను విడుదల చేశ్శారు. ఈ లిరికల్ వీడియోను బుధవారం విడుదల చేశారు. ఈ పాట అందరినీ ఉత్సాహంలో నింపేసింది.. ఇందులో హీరోహీరోయిన్ల డ్యాన్స్ ఆకట్టుకుంది..

## కామెడీ డ్రామాగా 'భువన విజయమ్'

సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిశోర్, ధనరాజ్, యలమంద చరణ్ హిమాలయా స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా కామెడీ డ్రామా భువన విజయమ్.. టీజర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి విడుదల చేశ్శారు.. టీజర్ ఒక ఆసక్తికరమైన వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమైంది.. ఒక హీరో,, అతని కథేంటో అతనికే తెలియదు.. ఒక ప్రొడ్యూసర్.. తనకి జాతకాల పిచ్చి.. ఒకరంటే ఒకరికి పడదు.. ఎనిమిది మంచి రచయితలు, చనిపోయినా కూడ ఇంకా మనసుల మధ్య



తిరుగుతున్న ఓ ఆత్మ. చావు బతుకుల మధ్య ఉన్న కూతురిని బతికించుకోవటానికి ఓ తండ్రి పడే వేదన.. పది లక్షలు.. ఎనిమిది మంది. ఏడు కథలు. నాలుగు గోడలమధ్య మూడు గంటల కాలంలో ఇద్దరు చావాలి... ఈ కథ తేలాలి.. అంటూ సాగిన వాయిస్ ఓవర్.. ఒక్కొక్కపాత్రను పరిచయం తీరు ఆకట్టుకుంది.. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.. శ్రీమతి లక్ష్మి సమర్పిస్తున్న ఈచిత్రంలోగోపరాజు రమణ, రాజన తిరందాసు, రాఘవ, ఆనంద్ తదితరులు నటిస్తున్నారు.. వేసవిలో ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

## చెంగారెడ్డి క్యారెక్టర్‌లో జోజు జార్జ్



పంజా వైష్ణవ్‌తేజ్ హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంయు క్తంగా నిర్మిస్తున్న చిత్రం నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశకు చేరుకున్నాయి.. వైష్ణవ్‌తేజ్ కెరీర్‌లో నాలుగో సినిమాగా రూపొందుతోంది..ఈచిత్రం ద్వారా శ్రీకాంత్ ఎన్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని నిర్మాతలు ఎస్.నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర సమర్పకులుగా వ్యవహరిస్తోంది.. వైష్ణవ్ ఈచిత్రంలో మాస్ అవతార్‌లో కన్పించనున్నారు. ఈచిత్రం నుంచి విలన్‌పాత్రధారి పాత్రను పరిచయం చేశారు.. తాజాగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశ్శారు. ప్రముఖ మలయాళ నటుడు జోజు జార్జ్ ఈచిత్రంలో చెంగారెడ్డి అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు.. పూర్తిస్థాయి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. త్వరలో చిత్రం టైటిల్, మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.

## 'విల్లా 369' ఫస్ట్‌లుక్ విడుదల




విగన్ క్రియేషన్స్ సమర్పణలో విజయ్, శీతల్‌బట్ హీరో, హీరోయిన్లుగా సురేష్ ప్రభు దర్శకత్వంలో విద్య గణేష్ నిర్మాతగా, డాక్టర్ రాకేష్ సహనిర్మాతగా కలిసి చేస్తున్న చిత్రం విల్లా 369.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు తేజ విడుదల చేశారు.. దర్శకుడు మంచి కథను ఎంచుకున్నారని ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. నిర్మాత మాట్లాడుతూ,మంచి టీంను ఎంపిక చేసుకోవటం జరిగిందన్నారు. అందరూ చక్కటి అవుట్‌పుట్ ఇచ్చారన్నారు.. మహావీర్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు.. త్వరలోఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు సురేష్ ప్రభు తదితరులు మాట్లాడారు.

## అందాల భామ బిజీబిజీ



కృతిశెట్టి.. తెలుగులో ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిందీ కన్నడ భామ.. తొలి సినిమాతోనే హిట్ అందుకుంది.. అంతేకాదు ఏకంగా 100 కోట్ల క్లబ్‌లో ఆచిత్రం జాయిన్ అయ్యింది.. తర్వాత ఆమె చేసిన రెండు సినిమాలు హిట్‌లుగా నిలిచాయి.. ప్రస్తుతం ఈభామ నాగచైతన్య హీరోగా చేస్తున్న 'కస్టడీ'లో నటిస్తోంది.. ఈ మూవీ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఆపై శర్వానంద్-శ్రీరామ్ ఆదిత్య కాంబినేషన్‌లో సినిమాను స్టార్ చేయనుంది.. ఇందులో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇదిలా ఉంటే తమిళంలో సూర్య హీరోగా తెరకెక్కనున్న పాన్‌ఇండియా మూవీలో కృతి ఇప్పటికే హీరోయిన్‌గా ఫిక్స్ అయ్యింది. అంతేకాకుండా శివ దర్శకత్వంలో చేస్తున్న సినిమా కూడ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మలయాళంలో ట్వినో థామస్ హీరోగా తెరకెక్కనున్న పాన్‌ఇండియా మూవీలో కృతిశెట్టి హీరోయిన్‌గా కన్ఫర్మ్ అయ్యింది. ఈ మూవీతోనే మైత్రీ మూవీ మేకర్స్ మలయాళంలోకి ఎంట్రీ ఇస్తోంది..మొత్తంగా చూస్తే కృతిశెట్టి రెండు పాన్‌ఇండియా సినిమాలు, మూడు సౌత్ ద్విభాషా చిత్రాల్లో నటించనుండటం విశేషమే.

## వెయ్యినొక్క జిల్లాల వరకు..



రవితేజ తాజా మూవీ 'రావణాసుర'.. తాజాగా టీజర్ ఈచిత్రంపై క్యూరియాసిటీని పెంచేసింది.. ఇందులో రవితేజ డిఫరెంట్ లుక్స్‌లో కన్పిస్తున్నారు. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. మూడవ సింగిల్ వేయినొక్క జిల్లాల వరకు.. ప్రోమోతో ఆసక్తిని పెంచిన మేకర్స్ తాజాగా లిరికల్ వీడియోతో ముందుకు వచ్చారు. రెట్రో స్టయిల్‌లో ఈ పాట సాగింది.. రవితేజ క్రేజీ డాన్సులు ఆకుట్టుకున్నాయి.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు.. ఏప్రిల్ 7న వేసవి స్పెషల్‌గా ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

## దిల్‌రాజుసార్ సపోర్ట్ మర్చిపోలేను: వేణు



దిల్‌రాజు సారధ్యంలో శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత నిర్మించిన చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్ జంటగా నటించారు.. ఈ చిత్రాన్ని వేణు ఎల్దండి తెరకెక్కించారు. ఇటీవల విడుదలైన ఈచిత్రం మంచి హిట్‌ను అందుకుంది. ఈసందర్భంగా దర్శకుడు వేణు మీడియాతో మాట్లాడారు ఆయన మాటల్లోనే.. 20ఏళ్లుగా నటిస్తు న్నాను. రెండు వందల సినిమాలు చేశాను.. మంచి కమర్షియల్ సక్సెస్ రాలేదు.. ఎపుడొస్తుందో తెలియదు. అప్పటి వరకు ఖాళీగా ఉండటం ఎందుకని రాయటం మొదలుపెట్టాను.. కొన్ని సినిమాలకు రాశాను.. నేను రాసిన డైలాగులు, సీన్స్ అన్ని స్క్రీన్‌పై వర్కవుట్ అవుతున్నాయి.. నన్నునేను ప్రమోట్ చేసుకుందామని, రెండు, మూడు కథలను తయారుచేసుకున్నాను.. తర్వాత రెగ్యులర్‌గా అన్పించాయి.. రొటీన్‌కు భిన్నంగా వెళ్లాలనిపించింది. మరాఠీ, మలయాళ సినిమాలు, తమిళ రా మూవీసన నాపై ఎక్కువ ప్రభావం చూపాయి.. అలా మనం ఎందుకు చేయకూడదనే ప్రాసెస్‌లోనే బలగం కథను తయారు చేసుకున్నాను.తెలంగాణ కల్చర్‌లో చేదు నోరు అనేది ఉంది. బలగం సినిమాలో చూపించిన కొమరయ్య క్యారెక్టర్ మా పెద్దనాన్న.. నేను యాక్టర్‌ను కాబట్టి నాకోసం రాసుకున్న కథ..అయితే నాపై నాలుగు కోట్ల బడ్జెట్ ఎవరుపెడ్తారు కాబట్టి నా కంటెంట్‌గా 50-60 లక్షల్లో సినిమా తీసేద్దామనుకున్నా.. ఆ సమయంలో నా స్నేహితుడు నిర్మాత ప్రదీప్ చిలుకూరి కలిసినపుడు కథ చెప్పాను.. సరదాగా చెప్పాను.. ఆ తర్వాత దీని వాల్యూ ఏంటో నీకు తెలుసా? అని అన్నాడు..కథ మామూలు యవ్వారంగా లేదు..వేరే రేంజ్‌లో ఉందన్నాడు.. అపుడు శివరాంగారు కథ గురించి మాట్లాడుతూ, ఈ కథ పెద్దవ్యక్తి చేతుల్లోఉంటే మరో స్థాయిలో ఉంటుందని దిల్‌రాజు గారి దగ్గరకు తీసుకొచ్చారు. ఆయనకు కూడ కథ నచ్చటంతో ఈసినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఇకపై నేను చేయబోయే సినిమాల్లో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. అయితే ఏ ఏమోషన్స్ ఉంటాయని ఇపుడే చెప్పలేం..యూనివర్సల్‌గా కథను చెప్పాల్సి ఉంది.. దిల్‌రాజుగారికి ఆల్‌రెడీ ఓ లైన్ చెప్పాను. ఇది కాస్త పెద్దస్పాన్‌లోనే ఉండొచ్చు..

## మోస్ట్ వాచ్డ్10వ నాన్‌ఇంగ్లీష్ సిరీస్‌గా రానా నాయుడు రికార్డు

రానా నాయుడు నెట్‌ఫ్లిక్స్‌లో అనూహ్య స్పందన రాబట్టుకుంటోంది.. అంతేకాదు ఓ అరుదైన ఘనతను సాధించింది.. గ్లోబల్ టాప్ 10 సిరీస్ జాబితాలో స్థానం దక్కించుకుంది. ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసుకుంది.. ఈసిరీస్ గణనీయ సంఖ్యలో వాచ్ అవర్స్ పొందింది.. తప్పకుండా చూడాల్సిన సిరీస్‌గా నిలిచింది.. ముఖ్యంగా రానా నాయుడు తెలుగు మార్కెట్ నుంచి ఇద్దరు ప్రముఖ స్టార్స్ కలిగిన ఉన్న మొదటి నెట్‌ఫ్లిక్స్ సిరీస్.. వీరిస్టార్ పవర్ ప్రేక్షకులను అమితంగా ఆకర్షించింది.. మొదటివారంలో రానానాయుడు 8,070, 000 వాచ్ అవర్స్ పొంది అత్యధికంగా వీక్షించిన నాన్ ఇంగ్లీష్ సిరీస్‌ల్లో 10వ స్థానంలో నిలిచింది.




## ఆస్కార్ పార్టీ ఇచ్చిన రాజమౌళి..

ఆస్కార్ వేడుక ముగిశాక దర్శకధీరుడు రాజమౌళి లాస్‌ఏంజిల్స్‌తో ఆయన అద్దెకు తీసుకున్న నివాసంలో సక్సెస్‌పార్టీ ఇచ్చారు.. ఈ పార్టీలో ఎంఎం కీరవాణి పియానో వాయిస్తూ ఆహ్లాదం నింపారు.. ఇక ఈ సెలబ్రేషన్స్‌లో ఆర్‌ఆర్‌ఆర్‌కు వచ్చిన అవార్డులు అన్నింటినీ కూడ ఒకే చోట పెట్టారు. వాటి మధ్యలో ఆస్కార్ అవార్డులను ఉంచారు.. ఇక నాటు నాటు.. సాంగ్ బెలూన్స్



ఆర్‌ఆర్‌ఆర్ బెలూన్స్‌తో ఇల్లు మొత్తం డెకరేట్ చేశారు. దీంతో ఈ ఆస్కార్ సెలబ్రేషన్స్‌ను యూనిట్ చాలా గ్రాండ్‌గా చేసుకుందని తెలిసింది.. ఇక ఇండియాకు వచ్చాక కూడ వారికి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పటాఇనకి ఆయా స్టార్లు, అభిమానులు సిద్ధం అవుతున్నారు.. అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం కూడ ఆర్‌ఆర్‌ఆర్ టీంకు ప్రత్యేకంగా అభినందించి సత్కరించాలని అందుకు సిద్ధమైందని తెలిసింది.

## నా కల నిజమైంది: సమంత

సౌత్‌స్టార్ భామ సమంత రూత్‌ప్రభు ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'శాకుంతలం'. గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ చిత్రంలో సమంత టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.. ఈచిత్రాన్ని ఏప్రిల్ 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. గుణ టీమ్ వర్క్స్ పతాకంపై నీలిమ గుణ నిర్మించారు. ఈచిత్రంలోదేవ్ మోహన్, మోహన్‌బాబు,



అనన్య నాగళ్ల తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం రిలీజన డేట్ దగ్గర పడటంతో యూనిట్ ప్రమోషన్స్‌ను వేగవంతం చేసింది.. కాగా ఈచిత్రం విజయం కోరుకుంటూ బుధవారం పెద్దమ్మతల్లి ఆశీస్సులు తీసుకున్నారు. సినిమాపై ఎంతో ఎగ్జయిటింగ్‌గా ఉన్న సమంత మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశ్శారు. ఏప్రిల్ 14న శాకుంతలం రిలీజ్ అవుతుందని, నాలో ఉన్న చిన్న పిల్ల సంతోషంతో కేకలు వేస్తోందని, నా జీవితాంతం డిస్నీ సినిమాలను ఇష్టపడతానని, అలా చివరకు అలాంటి దానిలో భాగం అయ్యానని పేర్కొన్నారు. కల నిజమైంది అంటూ పేర్కొన్నారు. సమంత చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.. ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

## 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'

బిగ్ బెన్ సినిమాస్ బ్యానర్‌లో వస్తున్న 6వ చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో.. చైతన్య రావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రం నుంచి ఫస్ట్‌లుక్‌ను సీనియర్ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలనికోరు కుంటున్నా





నని అన్నారు. దర్శకుడు చెంచు ముద్దు మాట్లాడుతూ, యష్ గంగినేనిగారు నా కథ నచ్చి ఈ అవకాశం కల్పించారన్నారు. యంగ్ టీంతో పనిచేయటం జరిగిందన్నారు. 1980 బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందన్నారు. స్వచ్ఛమైన ప్రేమకథగా ఉంటుందన్నారు. కొన్ని ట్విస్టులు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడ ఉంటాయన్నారు. సహజమైన నేటివిటీతో ఉండటం వల్ల చాలా మందికి వారి పాతజ్ఞాప కాలు గుర్తుకొస్తాయన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ లావణ్య, హీరో చైతన్యరావు, నిర్మాత యష్ రంగినేని తదితరులు మాట్లాడారు. షూటింగ్ పూర్తిచేసుకుని విడుదలకు ఈచిత్రం రెడీ అవుతోంది.

## ఆడియెన్స్‌కు కొత్తఅనుభూతి: అవినాష్ కొల్లా



నాని తాజాపాన్‌ఇండియా మూవీ దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదొకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ఆర్ట్‌డైరెక్టర్ అవినాష్ కొల్లా మాట్లాడారు. ఆయన మాటల్లోనే..దసరా కథా నేపథ్యం పూర్తిగా భిన్నమైంది.. తెలంగాణలోకి ఒక ఊరికి సంబందించిన కల్చర్ , అలవాట్లు, కట్టుబాట్లు ఉంటాయి.. ఆ ఊరికి కోల్‌మైన్ దగ్గరగా ఉంటుంది.. దీంతో పెద్దపెద్ద వాహనాలు ఊరి నుంచే వెళ్తాయి.. దానికారణంగా సహజంగానే రస్టిక్ టోన్ వచ్చింది. నానిగారితో జర్నీ చాలా బాగుంది.. నాకుపేరు వచ్చే కంటెంట్ ఉన్న సినిమాలు నానిగారి వల్లే వచ్చాయి.. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నా వంతు న్యాయం చేస్తున్నాను.. ఈసినిమా కథకు విధమైన ఊరు కావాలి... దాని కోసం అడవిలాంటి ఒక ఖాళీ ప్రదేశం తీసుకుని భారీ విలేజ్ సెట్ వేశాం... ఇల్లు, స్కూలు, ఒక మైదానం, బార్ ఇలా ఒక ఐదు వందల మంది నివసించే గ్రామాన్ని నాచురల్‌గా క్రియేట్ చేశాం.. 98శాతం షూటింగ్ సెట్‌లోనే జరిగింది. ఒక కొత్త దర్శకుడికి ఇంత మంచి స్పెషాలిటీ ఇవ్వటం నిర్మాతల గొప్పతనం.. ఈ కథ అంత గ్రాండ్‌నెస్‌ను కోరుతుంది.. ఇంత మంచి కథకి ఖర్చు చేయటం అవసరమే.. రాత్రిళ్లు ఎక్కువ షూటింగ్ ఉండేది.. దాదాపు 800పైగా పనిచేశారు. బుల్‌డూజర్, క్రెయిన్ ఎపుడూ సెట్‌లోనే ఉండేది. దాదాపు 23 ఎకరాల్లో సెట్ వేశాం.. కొత్తగా చేయబోయే సినిమాలు ఉన్నారు. శంకర్, రామ్‌చరణ్ గారి సినిమా, నాని 30, ఏజెంట్ చిత్రాలు జరుగుతున్నాయి.

## దళితులను హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కొత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో జిల్లాలో దళితులపై జరుగుతున్న వరుస దారుణ హత్యలు గురించి కొత్తూరు మండల దళిత మహాసభ సభ్యులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన కొత్తూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దళిత మహాసభ నేతలు మాట్లాడుతూ జిల్లాలో సంచలనం రేపిన బూర్జ మండలం నీలంపేట గ్రామానికి చెందిన జమ్మాన సుదర్శన్, అలాగే ఎచ్చెర్ల మండలం చిలకపాలెం గ్రామవాసి లింగాల నరేంద్రకుమార్ల వరుస హత్యలు గురించి అందరికీ తెల్సిందే. ఇదిలా ఉండగా హత్యలకు సంబంధించి ప్రధాన కారకులైన వారిని తక్షణమే అరెస్ట్ చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కొత్తూరు దళిత మహాసభ నేతలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత మహాసభ అధ్యక్షులు తొంపల తిరుపతిరావు, కన్వీనర్ పడాల నాగభూషణరావు, కోశాధికారి బొడ్డేపల్లి రామకృష్ణ, ఉపాధ్యక్షులు నౌపడ జగజ్జీవనరావులతో పాటు గుడివాడ రామారావు, నాస బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖాదీ పరిశ్రమకు పునర్జీవం చేయండి : జెడ్పీటీసీ



సంతబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త

ఒకప్పుడు సంతబొమ్మాళిలో వేలాది మందికి ఉపాధి కల్పించే ఖాదీ పరిశ్రమ నేడుమూలన పడి ఉంది. దీనిన మరల పురర్జీవం చేయమని జెడ్పీటిసి పాల వసంతరెడ్డి కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో ఖాదీ సంస్థ డైరెక్టర్ గొండు ప్రసాదరావును బుధవారం ఆయన కలిసి సంతబొమ్మాళిలో చేనేత కార్మికులు సమస్యలు వివరించారు. సంతబొమ్మాళి ఖాదీ సెంటర్ ద్వారా ప్రత్యేకంగా, పరోక్షంగా జిల్లా వ్యాప్తంగా వేలాది మంది కార్మికులకు ఉపాధి దొరికేదని ఇది గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పూర్తిగా కనుమరుగు అయిపోయి అందులో పని చేసే వారంతా వీధిన పడ్డారన్నారు. ప్రస్తుతం ఖాదీ బోర్డు అధికారులు దీన్ని మళ్లీ పునరుద్ధరణ చర్యలు చేపడితే గ్రామీణ ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు బాగుపడతాయని జెడ్పీటిసి కోరారు. కార్యక్రమంలో ఎండయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా తక్షణ సాయం పంపిణీ

సంతబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త



మండలంలోని రుంకు గ్రామంలో ఇటీవల మరణించిన చిగురువలస ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద బుధవారం పది వేల రూపాయలు సర్పంచ్ ఎన్ని మన్మథరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి హెచ్.శశిభూషణరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ వర్జిన్ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర, వైస్ సర్పంచ్ టంకాల సుజాత మోహనరావు, గ్రామపెద్దలు టంకాల చిరంజీవి గ్రామ ప్రజలు, గ్రామ వాలంటీర్ సుంకర భారతి పాల్గొన్నారు.

## క్షేత్ర సహాయకులకు సమీక్ష సమావేశం

సారవకోట, మార్చి 15 ప్రభాతవార్త



మండల కంప్యూటర్ సెంటర్లో ఎపిడి శైలజ, ఎంపిడిఓ డి.విశ్వేశ్వరరావు, ఎపిఓ జె.సత్యమూర్తి సమక్షంలో క్షేత్ర సహాయకుల సమీక్ష సమావేశం జరిగింది. మార్చి నెలాఖరుకు వేతనదారులందరికీ వంద రోజుల పని కల్పించడం, గరిష్ట వేతనం 257 రూపాయలు వచ్చేటట్టు వేతనదారులతో పని చేయించడం, వేతనదారులు పని ప్రదేశంలో ఖచ్చితంగా ఆరు గంటలు పని చేసేలా మార్కింగ్ ఇచ్చి పని చేయించడం, జాబ్కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపాధిహామీ పనికి వచ్చేటట్లు అవగాహన కల్పించడం, పని ప్రదేశంలో క్షేత్ర సహాయకులు అందరూ పూర్తిస్థాయిలో ఉండి నాణ్యమైన పని చేయించడం తదితర అంశాలు చర్చించారు.

## మెట్టూరు బిట్ 1లో విద్యార్థులకు ప్రాణహాని ఉందంటూ తల్లిదండ్రుల ఆందోళన

కొత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామ పంచాయతీ మెట్టూరు బిట్ 1లోని నేరడికి వెళ్లే రోడ్డు మార్గంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఎదురుగా కొబ్బరిపీచుతో తాళ్లు తయారుచేసే పరిశ్రమను ఏర్పాటు చేయు నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం దృష్ట్యా స్థానిక సర్పంచ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. తాళ్ల పరిశ్రమకు సంబంధించి నూతనంగా విద్యుత్ శాఖ సిబ్బంది పాఠశాల పక్కనే 11 కెవి లైన్ ఏర్పాటుకు ప్రత్యేకంగా డిపి ఏర్పాటు చేస్తుండడం పట్ల పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తాళ్ల ఫ్యాక్టరీ వలన శబ్ద కాలుష్యం, గాలి కాలుష్యంతో పాటు డిపి ప్రాంతంలో ఖాళీ ప్రదేశం ఉండడం వలన చిన్ని పిల్లలు ఆడుకునే సమయంలో పొరపాటున ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో విద్యార్థులు తల్లిదండ్రులు భయాందోళనలు చెందుతున్నారు. మా పిల్లలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ విద్యుత్ శాఖ ఎడి తిరుమలరెడ్డిని మహిళలు నిలదీశారు. ప్రజలకు చిన్న పిల్లలకు ప్రమాదం పొంచి ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోకుండా ఫ్యాక్టరీకి ఎలా అనుమతులు ఇచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. ప్రజలు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే హక్కు ఎవరిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాక శంకరరావు వద్ద ప్రభాతవార్త ప్రస్తావించగా కనీసం పంచాయతీ దృష్టికి కూడా తీసుకు రాకుండా ఫ్యాక్టరీ నిర్మాణం జరుపడం ఎంత వరకు సమంజసమని సంబంధిత అధికారులు తెలపాలని కోరారు. తాళ్ళ ఫ్యాక్టరీ నిర్మాణం పట్ల గ్రామస్తులు అభ్యంతరం మీడియాకు తెలిపారు. ఇదే విషయమై విద్యుత్ శాఖ ఏఈ తిరుమలరెడ్డికి ఫ్యాక్టరీ నిర్మాణం వలన జరిగే అనర్థాలు విన్నవించగా తనకు ఏమీ పట్టనట్టు పట్టించుకోలేదని సర్పంచ్ శంకరరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు తీరు పట్ల సర్పంచ్ శంకరరావు తీవ్ర అభ్యంతరాన్ని వెలిబుచ్చారు. భవిష్యత్తులో గ్రామ ప్రజలకు గానీ, విద్యార్థులకు గానీ ప్రమాదాలు జరిగితే విద్యుత్ శాఖ అధికారులతో పాటు సంబంధిత అధికారులు భారీ మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం కలిగించుకొని ఫ్యాక్టరీ నిర్మాణ పనులను నిలిపివేయాలని సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్కు జిల్లా మరియు మండల విద్యాశాఖాధికారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు సర్పంచ్ శంకరరావు తెలిపారు. అంతవరకు తాళ్ల పరిశ్రమకు విద్యుత్ సరఫరా ప్రక్రియను నిలుపుదల చేయాలని స్థానిక సర్పంచ్ విద్యార్థుల తల్లిదండ్రుల అభ్యంతరాన్ని తెలుపుతూ నిరసన తెలియజేశారు. నిరసన కార్యక్రమంలో మెట్టూరు బిట్ 1 సర్పంచ్ అదపాక శంకరరావు పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు డి.మాధవి, ఆర్.స్వాతిలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్ పరీక్షలు

జలుమూరు, మార్చి 15 ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం నుంచి నిర్వహిస్తున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ దొంపాక వేణుగోపాలరావు తెలిపారు. ఈ కళాశాలలో ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షకు 290 మంది విద్యార్థులకు గాను285 మంది పరీక్షలు రాసినట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంను స్థానిక తహశీల్దార్ బి.సత్యం, జిల్లా హైపవర్ టీమ్ (స్పెషల్ స్క్వాడ్) పరిశీలించారు. ఈ కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్నట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పరీక్షలు మార్చి 15వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీన వరకు జరుగుతాయని వేణుగోపాలరావు తెలిపారు. ఈ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, విజ్ఞాన్ దుర్గా జూనియర్ కాలేజ్, కెజీబివి, మోడల్ కాలేజీ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ అధికారిగా ఐ.మాధవరావు, సెంటర్ ఎస్సై పారినాయుడు తమ సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

## అగ్నికి ఆహుతైన ఆటో

బూర్జ, మార్చి 15 ప్రభాతవార్త



మండలంలోని కేకే రాజపురం గ్రామానికి చెందిన గొర్లె వెంకటరావుకి సంబంధించిన ఆటో మంగళవారం అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఆటో పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. దీంతో ఆటో డ్రైవర్ లబోదిబో మంటూ బోరున విలపిస్తున్నారు. 8 సంవత్సరాలుగా ఆటో నడుపుతూ తన కుటుంబ పోషణ చేస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆటో పూర్తిగా కాలి బూడిద కావడంతో ఇక ఎలా బ్రతకాలని వాపోయారు. గత రెండు రోజుల కిందట అర్ధరాత్రి సమయంలో ఇదే ఆటోకు దుండగులు నిప్పంటించారు. ఆ రోజు కొద్ది గా మాత్రమే కాలిందని పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. రెండవసారి మరో ప్రమాదం జరగడంతో ఏమి చేయాలో తోచక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై ఆశోక్బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఒడిశా మద్యంను తరలిస్తున్న బస్సును పోలీస్స్టేషన్కు తరలింపు

పాతపట్నం, మార్చి 15 ప్రభాతవార్త

ఒడిశా మద్యంను మెళియాపుట్టి మండల కేంద్రంలో ఓ ప్రైవేటు బస్సులో అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో ఎడిషనల్ ఎస్పీ టీం ముందస్తు సమాచారంతో పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే ఒడిశా రాష్ట్రంలోని పర్లాకిమిడి నుంచి మద్యంను పర్లాకిమిడి-పలాసకు వెళ్తున్న గాయత్రి బస్సులో తరలిస్తుండగా ముందస్తు సమాచారంతో మాటు వేసి మెళియాపుట్టి మండల కేంద్రంలో పట్టుకుని బస్సును స్థానిక పోలీస్స్టేషన్కు తరలించారు. అనంతరం మద్యంను స్వాధీనపర్చుకుని టెక్కలిలోని ఎస్ఈబి కార్యాలయానికి తరలించినట్లు సమాచారం. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఈబి సిఐ అనిల్కుమార్ తెలిపారు.

## తోటి ఉద్యోగి కుమారునికి ఆర్థికసాయం

కంచిలి, మార్చి 15 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న తోటి ఉద్యోగి కుమారునికి ఉద్యోగస్తులందరూ ఆర్థిక సాయం అందజేశారు. కంచిలి ఉపాధిహామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న అరుణ్ కుమారునికి కొద్ది రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో వెన్నుపూసకు గాయమైంది. దీంతో ఆయనకు చాలా వరకు డబ్బులు ఖర్చయ్యాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న తోటి ఉద్యోగస్తులంతా తమకు తోచిన విధంగా ఒకరికొకరు 4 లక్షల రూపాయల వరకు వసూలు చేసి ఉద్యోగికి అందజేశారు. ఈ 4 లక్షల రూపాయలను ఎంపీపీ దేవదాసురెడ్డి చేతుల మీదుగా అరుణ్కు అందజేశారు. దీంతో ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్రెడ్డి, తోటి ఉద్యోగస్తులందరూ పాల్గొన్నారు.

## గణిత మేధావికి సన్మానం



సోంపేట, మార్చి 15 ప్రభాతవార్త

సోంపేట మండలం ఎర్రముక్కాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.రమేష్కుమార్ ఆధ్వర్యంలో గణిత మేధావి శిష్టు చిరంజీవిని సన్మానం చేశారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, గణితం పట్ల మక్కువ, విలువలు పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత చిరంజీవి విద్యార్థులను ఉద్దేశించి అనేక మెళుకవలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శిష్టు చిరంజీవి శిష్యులు, ఆయన ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.రమేష్, టి.రామారావు, టి.ఎర్రన్న మరియు స్థానిక సర్పంచ్ ఈశ్వరి కామేష్, ఎంపీటీసీ ప్రతినిధి కూర్మారావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగచంద్రికకు టీటీడీ ఆధ్వర్యంలో సన్మానం

సోంపేట, మార్చి 15 ప్రభాతవార్త



మండలం ఎకువూరు వాస్తవ్యులు సురపతి వెంకటరావు రత్నం దంపతుల పుత్రిక, కళా సరస్వతి, సంగీత కళాపూలవనంలో వికసించిన కళాకుసుమం, చిరంజీవి సురపతి నాగ చంద్రిక తన ఐదవ ఏటనే కీర్తిశేషులు సంగీత గురువు స్వర్గీయ ఎర్ర గున్నయ్య వద్ద సంగీత అక్షరాభ్యసము ప్రారంభించి గురువు ఆశీస్సులతో ఆయన ప్రోత్సాహక ఆధ్వర్యంలో ఏడవ ఏటనే చుట్టుప్రక్కల గ్రామాల్లో చిన్న చిన్న కచేరీ విభావరి, కార్యక్రమాలలో పాల్గొని ఆ తర్వాత తన తండ్రి వెంకటరావు ఉద్యోగరీత్యా కారణాల వలన హైదరాబాద్ వలస వెళ్లిపోయారు. అక్కడ 6వ తరగతిలో ప్రవేశం పొంది, అటు చదువుకుంటూ మంచి గాత్ర సంగీతం నేర్పించే గురువు కోసం వెతికే ప్రయత్నం చేస్తున్న సమయంలో వీణా వాద్య అధ్యాపకురాలు వసంతలక్ష్మి ఎదురవ్వడం, ఆమె వద్ద వీణా వాద్య విద్య అభ్యసిస్తూ ఇంటర్మీడియెట్ వరకు హైదరాబాద్లో చదువుకున్నారు. చిన్నప్పటి నుంచి సంగీతం అంటే మక్కువ ఉండడం వలన శ్రీపొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయంలో సర్టిఫికేట్ కోర్సు పూర్తి చేశారు.

## నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు

పాతపట్నం, మార్చి 15 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం సుందరాడ గ్రామానికి చెందిన నివగాన పాపారావు మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ తమ పిల్లలకు పాతపట్నం విక్టరీ స్కూల్లో ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఉన్నత చదువులు చదివించారు. ఇంటర్మీడియెట్ శ్రీచైతన్య కాలేజీలో చదివి నీట్ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి ఆంధ్రా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన మా విద్యార్థులు ఎన్.నీలిమ పోస్టు గ్రాడ్యుయేషన్ నీట్పరీక్షల్లో కూడా ఉత్తమ ప్రతిభను కనబర్చి 600 ర్యాంక్ను సాధించారు. నీలిమ అన్నయ్య ఎన్.కిరణ్ కూడా పోస్టు గ్రాడ్యుయేషన్ నీట్ పరీక్షలో 8296 ర్యాంకు సాధించిన సందర్భంగా మా ఇరువురు విద్యార్థులకు మా విక్టరీ స్కూల్ యజమాన్య సభ్యులు పెద్దింటి అప్పారావు టి.తారకేశ్వరరావు సిబ్బంది తరపున విక్టరీ స్కూల్ ప్రిన్సిపాల్ శంకర్నాయుడు నీలిమ, కిరణ్కు అభినందనలు తెలిపారు.

## అభివృద్ధికి ఆమడదూరంలో పాతపట్నం షిరిడినగర్ వాసులు

పాతపట్నం, మార్చి 15 ప్రభాతవార్త



పాతపట్నం మేజర్ పంచాయతీ షిరిడీ నగర్ వాసులు నానా పాట్లు పడుతున్నారు. పంచాయతీకి 100 అడుగుల దూరంలో, మార్కెట్కి 50 అడుగుల దూరంలో ఉన్న వీధికి రోడ్డు గాని, డ్రైన్ గాని, తాగునీరు గాని లేవు. ఈ వీధి ప్రజలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు. రహదారి బురదతో అధ్వాన్నంగా ఉంది. కనీసం నడవలేని పరిస్థితి నెలకొంది. ఈ బురద రహదారి గుండా విద్యార్థులు, స్కూల్కి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గం గుండా వెళ్లే ద్విచక్ర వాహనాల నుంచి కింద పడి ప్రమాదాలు జరిగిన ఘటనలున్నాయి. కనీసం ఇటువంటి సమయంలో అధికారులు, పాలకులు స్పందించి మురుగునీరు నిల్వ ఉండిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడిచి కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలు లేక అందరి ఇళ్ల నుంచి వచ్చే నీరు రోడ్డుపై నిలిచి ఉండిపోవడంతో దోమలు, విష పురుగులు వ్యాప్తి చెందుతున్నాయని దుర్వాసన వస్తోందని చాలా మంది వీధివాసులు చిన్నారులు విష జ్వరాలకు బలై ఆసుపత్రి పాలౌతున్నారని చెబుతున్నారు. డ్రైనేజీలు లేక నీరు నిల్వ ఉండిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. రోడ్డు పక్కన పాదచారులు నడిచే సమయంలో టూవీలర్లుస్పీడుగా వస్తే మురుగునీరు ఒంటిపై పడుతోంది. వీధుల్లో రోడ్లపై ఉన్న నీటిని డ్రైనేజీలు కట్టి నీటిని కాల్వలలోకి మళ్లించే ప్రయత్నం చేయడం లేదు. ఎన్నాళ్లకు చేస్తారో తెలియదు. నియోజకవర్గం ప్రధాన కేంద్రంలోనే ఇలా ఉంటే గ్రామాల్లో పరిస్థితులు ఎలా ఉంటాయో చెప్పక్కరలేదు. అధికారులు గాని నాయకులు గాని పట్టించుకోరు. ఎన్నికల టైంలోమాత్రం అరచేతిలో వైకుంఠం చూపిస్తారు. అన్ని పార్టీల నాయకులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నా పంచాయతీ అధికారులుపట్టించుకోవడం లేదని వీధివాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎమ్మెల్యే అయినా మా మొర ఆలకించి మాకు న్యాయం చేయాలని వీధి ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు

కొత్తూరు, మార్చి 15 ప్రభాతవార్త



ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన ఇంటర్పరీక్షల్లో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ స్థానిక విలేకర్లకు తెలిపారు. ఇదిలా ఉండగా మొదటి రోజు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు జరిగిన పరీక్షలకు హాజరు కావలసిన 228 మంది విద్యార్థులకు గాను 30మంది విద్యార్థులు గైర్హాజరు అయి 198 మంది విద్యార్థులు మాత్రమే హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ తెలిపారు.

## సదాశివ సేవా ఫౌండేషన్ సేవలు విస్తరించాలి

కోటబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త



సదాశివ సేవా ఫౌండేషన్ ద్వారా చేపట్టనున్న సేవలు మరింత విస్తరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. బుధవారం కోటబొమ్మాళిలో దివంగత సదాశివ ప్రథమ వర్ధంతి పురస్కరించుకుని ఆయన కుమారుడు గంగారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఆధ్యాత్మిక చింతనలో ఆయన ఉన్నారని సత్యసాయి సేవాసమితి ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని ఎదుటవారికి సహాయపడే గుణం ఆయనకు మెండుగా ఉండేదని ఆయన కోరారు. సేవా ఫౌండేషన్ సేవలకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. అంతకు ముందు టీడీపీ శ్రేణులతో ఘన నివాళులు అర్పించారు. సదాశివ ఫౌండేషన్ను ప్రారంభించారు. సదాశివ ఫౌండేషన్ ప్రతినిధి ఎస్.గంగారావు మాట్లాడుతూ సదాశివ సేవా ఫౌండేషన్ చట్టబద్ధతకు అన్ని అనుమతులు పొందామని సేవలు అందివ్వడానికి మావంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. నాన్న అంటే అమితమైన ప్రేమ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, కింజరాపు అచ్చెన్నాయుడు (న్యాయవాది), కల్లి లక్ష్మణరెడ్డి, ఎస్.రాంకుమార్, కోరాడ గోవిందరావు, విశ్రాంత ఎక్సైజ్ సిఐ పి.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. చేసిన సేవలే మనిషికి గుర్తింపునిస్తాయి:మనిషి మరణానంతరంతాను చేసిన సేవలే గుర్తింపునిస్తాయని కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. సదాశివ సేవా ఫౌండేషన్ ద్వారా సేవలు అందివ్వడానికి ముందుకు వచ్చిన ఆయన కుమారుడు గంగాధరరావు మంచి ఆలోచన చేశారని ఆయన అన్నారు. సదాశివతో వ్యక్తిగత పరిచయాలు లేనప్పటికి కోటబొమ్మాళి గ్రామంలో ఆయన చేసిన సేవలు గురించి విన్నామన్నారు. అనంతరం పేదలకు వస్త్రదానం చేశారు. సహచర ప్రతినిధులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, సీనియర్ వైసీపీ నాయకులు అన్నెపురామారావు, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, చిన్నసాన ఎంపీటీసీ నంబాళ్లరాజశేఖర్, ఎస్.వినోద్, నందిగాం మండలం నుంచి వచ్చిన పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు ఉన్నారు.

## నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

మెళియాపుట్టి, మార్చి 15 ప్రభాతవార్త

ఇంటర్మీడియెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వం ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించింది. మెళియాపుట్టి మండలానికి సంబంధించి స్థానిక దుక్క రాజన్నరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, చాపర ఎస్కెకె కళాశాల సెంటర్లను ఏర్పాటు చేశారు. మెళియాపుట్టి ప్రభుత్వ కళాశాలలో 257 మంది పరీక్షలురాయాల్సి ఉండగా 9 మంది గైర్హాజరై 240 మంది పరీక్షలకు హాజరయ్యారు. చాపర ఎస్కె జూనియర్ కళాశాలలో 207 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 187 మంది హాజరయ్యారు. 21 మంది గైర్హాజరయ్యారు.



శ్రీకాకుళం వార్త

## ఉషోదయ అధ్యక్షునిగా చంద్రశేఖర్

### -కార్యదర్శునిగా వెంకటరమణ

కవిటి, మార్చి15ప్రభాతవార్త:



మండలంలోనే కాక జిల్లాలో మూడుపర్యాయములు ఉత్తమ యువజనసంఘంగా గుర్తింపు పొందిన కవిటి మండల కేంద్రంలోగల ఉషోదయ యువజనసంఘం నూతన అధ్యక్షునిగా పాండవ చంద్రశేఖర్ అలానే కార్యదర్శిగా పులకల వెంకటరావులు ఏకగ్రీంగా ఎన్నికాబడి బుధవారంనాడు ఉదయం ప్రమాణ స్వీకారం చేసారు. మార్చి 2వతారీఖున ఉషోదయ నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులు బెండాళం చిట్టిబాబు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికాబడింది. ఈ కార్యవర్గంలో అధ్యక్ష, కార్యదర్శులుగా పాండవ చంద్రశేఖర్, పులకల వెంకటరమణ అలానే ఉపాధ్యక్షులుగా బెండాళం హరి, సహాకార్యదర్శిగా తెప్పల మోహనరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జన్ని లోకనాథం, కోశాధికారిగా మెర్రి ఆదినారాయణలతోపాటు పాటు తొమ్మిదిమంది కార్యవర్గ సభ్యులుగా బుధవారంనాడు ప్రమాణస్వీకారం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, అలానే ఉషోదయ మాజీ అధ్యకు ్షలు బెండాళం రంగారావు, పొల్లాయి లక్ష్మణమూర్తి, ఆరంగి త్రివిక్రమరావు, బెండాళం బాలబాస్కరరావు, ప్రతినిధులు ఆరంగి క్రిష్ణారావు, పొల్లాయి ఉమామహేశ్వరరావు, మెగులిపురి డిల్లేశ్వరరావులతోపాటు పలువురు ఉషోదయ ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

## అభిమానం చాటుకున్న సాయిరాజు

### -జగతి మాజీ సర్పంచ్ రమణ మృతి-పాడి మోసిన సాయిరాజు

కవిటి, మార్చి15ప్రభాతవార్త:



రాజకీయాల్లో ఆరంగేట్రం చేసిననాటినుంచి నేటి వరకు పిరియా సాయిరాజును నమ్ముకుంటూ గత రెండేళ్ళుగా అనారోగ్యంతో రాజకీయాలకు దూరంగా ఉన్న జగతి మాజీ సర్పంచ్ పిరియా వెంకటరమణ(కర్రి బాబు)బుధవారంనాడు ఉదయం అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఇచ్చాపురం నియోజకవర్గం సమన్వయకర్త పిరియా సాయిరాజు హుటాహుటిన జగతి గ్రామానికి చేరుకొని పిరియా వెంకటరమణ మృతదేహానికి నివాలర్పించి కన్నీరు కార్చి తన అభిమానాన్ని చాటుకున్నారు. అంతేకాక ఆయన మృతదేహంతో ఉన్న పాడిని మోసారు. మాజీ సర్పంచ్ వెంకటరమణను అందరూ నాటినుంచి నేటివరకు కర్రిబాబుగా పిలుస్తుంటారు. జగతి సర్పంచ్గా ఆయన మూడుపర్యాయములు అలానే భార్య ఒక పర్యాయం విధులు నిర్వహించి చక్కటి పరిపాలన అందించి అందరినోట శబాష్ అనుకున్న సంఘటనలు కోకొల్లలు. ఈ సందర్భముగా సాయిరాజు మాట్లాడుతూ రాజకీయాల్లో ఇటువంటి వ్యక్తులు కొంతమంది ఉంటారని అటువంటి వ్యక్తులలో రమణ(కర్రిబాబు)ఒకరంటూ కొనియాడారు. కర్రిబాబు మృతితో జగతి గ్రామమంతా విషాదచాయలు అలుముకున్నాయి. ప్రాణస్నేహితులు బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్పి నారాయణస్వామి, జగతి మాజీ సర్పంచ్ ప్రస్థుత మండలపరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజిలు ఆయన మృతదేవాన్ని భుజంపై వేసుకుంటూ ఒక మంచి స్నేహితుడుని కోల్పోయానంటూ బోరున విలపించిన సంఘటన అందరికి కన్నీరు కార్చే విధంగా చేసింది.

## ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభం

కోటబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో కోటబొమ్మాళిలో రెండు పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియెట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 153 మంది విద్యార్థులకు గాను 5గురు గైర్హాజరయ్యారు. చీఫ్ సూపరింటెండెంట్గా ఎం.ఇందిరాకుమారి, డిఓగా జి.రమణమూర్తిలు వ్యవహరించగా వంశధార ప్రైవేటు కళాశాలలో 230 మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. చీఫ్ సూపరిటెండెంట్గా గిరిబాబువ్యవహరించారు. డివిఓ ప్రకాశరావు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

## ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షకు 18మంది గైర్హాజరు

ఆమదాలవలస, మార్చి 15 ప్రభాతవార్త

ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సర పరీక్షలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల తొగరాం, టి.ఎస్.ఆర్.కాలేజీ పరీక్షా కేంద్రాల్లో 605 మంది విద్యార్థులకు గాను 587 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, 18 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారని ఆయా కేంద్రాల సూపరింటెండెంట్లు తెలిపారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం పరీక్షలు రాయవల్సిన మొత్తం విద్యార్థులు 372 కాగా 367 మంది పరీక్షకు హాజరు కాగా 5 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ ఎస్.వి.ఎల్.నారాయణ తెలిపారు. ఆమదాలవలస మండలం తొగరాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి ఏడాది చదివిన విద్యార్థులు 97 మంది వుండగా పరీక్షలకు హాజరై విద్యార్థులు 94 మంది, గైర్హాజరైన విద్యార్థులుముగ్గురు అని చీఫ్ సూపరింటెండెంట్ భారతి తెలిపారు. ఆమదాలవలస టిఎస్ఆర్ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో మొత్తం విద్యార్థులు 136 మంది, పరీక్షకు 126 మంది హాజరు కాగా 10మంది గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ పద్మావతి తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించగలిగామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వివరించారు.

## ఆస్తి పన్ను బకాయిలు నెలాఖరులోగా చెల్లించండి



ఇచ్ఛాపురం, మార్చి 15 ప్రభాతవార్త

మున్సిపాలిటీ ఆస్తిపన్ను బకాయిలను నెలాఖరులోగా చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ నల్లి రమేష్ కోరారు. ఆర్థిక సంవత్సరం గడువు ముగుస్తుండడంతో వసూళ్లను వేగవంతం చేశారు. స్థానిక వికేపేట స్టేట్బ్యాంక్ భవనంకు సంబంధించి ఆస్తిపన్ను 2.80లక్షల రూపాయలు వసూలు చేశారు. యజమాని ప్రకాష్కుమార్ సాహు ఈ మొత్తాన్ని ఆర్ఐ అమరేశ్వరరావుకు అందజేశారు. వసూళ్ల విభాగంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొంటున్నారు.

## కస్వా కోటవీధి శిథిల కమ్యూనిటీ హాలును తొలగించండి

ఇచ్ఛాపురం, మార్చి 15 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 11వ వార్డు కస్వాకోటవీధి జంక్షన్లో ఉన్న శిథిల కమ్యూనిటీ హాలును తక్షణమే తొలగించాలని వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి కోరారు. ఈ మేరకు తురకవీధి సచివాలయం కార్యదర్శి షేక్ జీనత్కు కమ్యూనిటీ భవనాన్ని చూపించి సమస్య వివరించారు. గతంలో మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు. ప్రమాదకర పరిస్థితిలో ఉండడంతో వార్డు ప్రజల అభ్యంతరం మేరకు తొలగించాలని కోరారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియెట్ పరీక్షలు



ఇచ్ఛాపురం, మార్చి 15 ప్రభాతవార్త

ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 218 మందికి గాను 211 మంది హాజరైనట్లు సెంటర్ సూపరింటెండెంట్ పలికల రజనీకుమారి, డిపార్ట్మెంటల్ అధికారి ఎ.రామానాయుడు చెప్పారు. బాలుర జూనియర్ కళాశాలలో 326 మందికి గాను పది మంది గైర్హాజరు అయినట్లు చెప్పారు. సూపరింటెండెంట్ డి.శంకర్ప్రసాద్, డిపార్ట్మెంటల్ అధికారి విష్ణుమూర్తి వ్యవహరించారు. స్వర్ణభారతి కేంద్రంలో 326 మందికి గాను 314 మంది హాజరయ్యారు. ఆదిత్యజూనియర్ కళాశాలలో 251 మందికి గాను 236 మంది హాజరయ్యారు. సెంటర్ సూపరింటెండెంట్గా బబులా సాహు, డిపార్ట్మెంటల్ అధికారిగా అరుణ్కుమార్, ఎడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్గా జీరు శేఖర్ వ్యవహరించారు. సిఐ ఆర్.ఈశ్వర్ప్రసాద్ ఆదేశాల మేరకు టౌన్ ఎస్సై కె.గోవిందరావు, పోలీస్ సిబ్బంది, సచివాలయం మహిళా పోలీసులతో ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించి పర్యవేక్షించారు.

16-03Pg10exHR:Layout 1 3/16/23 1:03 AM Page 1



## తొలి వన్డేకు కెప్టెన్ హార్దిక్ పాండ్యా?

### బావమరిది పెళ్లికి వెళుతున్న రోహిత్‌శర్మ



**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో తొలివన్డేకు కెప్టెన్ రోహిత్‌శర్మ దూరం కానున్నాడు. శుక్రవారం నుంచి ఈ సిరీస్‌ప్రారంభం అవుతోంది. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో జరిగే తొలి వన్డేకు రోహిత్‌శర్మ రాలేకపోవచ్చని బిసిసిఐ ప్రకటించింది. తన బావమరిది వివాహం కారణంగా తొలివన్డేలో పాల్గొనలేదని తెలుస్తోంది. రోహిత్ స్థానంలో హార్దిక్ పాండ్య టీమిండియా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

ఫిబ్రవరి 19న జట్టునుప్రకటించిన సమయంలో బిసిసిఐ ఈ సమాచారం వెల్లడించింది. టి20 ప్రపంచకప్‌ముగిసాక పొట్టి ఫార్మాట్లలో హార్ధిక పాండ్య భారత జట్టుకు కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. రోహిత్‌శర్మ రెగ్యులర్‌కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఫిట్‌నెస్ సమస్యలు ఇతర కారణాలతో అనేక సందర్భాల్లో మ్యాచ్లకు దూరం అయ్యాడు. దీనితో ఏడాదికాలంలో టీమిండియాకు ఏడుగురు కెప్టెన్లు వచ్చారు. 2023లో మాత్రం ఇప్పటివరకూ రోహిత్, హార్ధిక్‌లు మాత్రమే కెప్టెన్లుగా ఉన్నారు. ఈ ఏడాదిచివరిలో వన్డే వరల్డ్ కప్‌ఖ జరగనుండటంతో రోహిత్ అన్ని మ్యాచ్‌లు ఆడాలని, అప్పుడే జట్టుకూర్పు, సన్నద్ధత బాగుంటుందని అజిత్ అగార్కర్ లాంటిమాజీలు సూచిస్తున్నారు. ఆసీస్‌తో వన్డేముగిసాక ఐపిఎల్ ప్రారంభం అవుతున్నది.



## ఐసిసి బౌలింగ్ ర్యాంకుల్లో అశ్విన్ టాప్

### 13వ స్థానానికి పడిపోయిన విరాట్‌కోహ్లీ

**దుబాయి:** ఐసిసి విడుదలచేసిన టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ టాప్‌లో నిలిచాడు. ఆస్ట్రేలియాతో ఇటీవల అహ్మదాబాద్ వేదికగా ముగిసిన నాలుగో టెస్టులో 6/91తో సత్తా చాటిన అశ్విన్‌నంబర్‌వన్ స్థానాన్ని పదిలంచేసుకున్నాడు. రెండోస్థానంలో ఉన్న ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్‌కి అశ్విన్‌కి కేవలం పది పాయింట్లు మాత్రమే వ్యత్యాసం. చిటీవల ఇద్దరూ సంయుక్తంగా నంబర్‌వన్‌స్థానంలో నిలిస్తే ప్రస్తుతం అశ్విన్ 869 పాయిట్లతో సోలోగా టాప్‌లో నిలిచాడు. ఆండర్సన్ 859 పాయింట్లతో రెండోస్థానానికి పరిమితమయ్యాడు.

భారత్‌నుంచి జస్‌ప్రీత్‌బుమ్రా 780 పాయింట్లతో ఏడోస్థానంలో నిలవగా రవీంద్రజడేజా 753 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలో నిలిచాడు. ఐసిసి టెస్టుబ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆసీస్‌క్రికెటర్ మార్కస్ లబుషేన్ 915 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలోనిలవగా భారత్‌ఖుంచి రిషబ్‌పంత్ 766, రోహిత్‌శర్మ 739, వరుసగా తొమ్మిది పదిస్థానాల్లో నిలిచాడు. అయితే అహ్మదాబాద్ వేదికగాజరిగిన నాలుగో టెస్టులో విరాట్‌కోహ్లీ 186 పరుగులరూపంలో భారీ శతకం బాదినా టాప్‌పదిలోమాత్రం చోటు దక్కించుకోలేదు.

ఒకప్పుడు టాప్‌లో ఉన్న కోహ్లీ 1205 రోజులపాటు సెంచరీచేయలేకపోవడంతో ర్యాంకింగ్స్‌లో దిగువకు పడిపోతూ వచ్చాడు. సెంచరీతర్వాత 8స్థానాలు పైకి వచ్చినా 13వ స్థానానికి మాత్రమే కోహ్లీచేరాడు. రిషబ్‌పంత్ యాక్సిడెంట్‌కారణంగా గత ఏడాది డిసెంబరునుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఆల్‌రౌండర్‌ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా 431 పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాత స్థానంలో 359 పాయింట్లతో అశ్విన్ నిలిచాడు. మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ కూడా 316 పాయింట్లతోనాలుగోస్థానంలోనిలిచాడు. ఈ ముగ్గురు క్రికెటర్లు ఆస్ట్రేలియాతోముగిసిన నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆడి సత్తాచాటిచూపించారు.

## కంగారూలతో తొలి వన్డేకు టీమిండియా రెడీ





**ముంబయి:** భారత గడ్డపై టెస్టుసిరీస్‌లో ఆస్ట్రేలియాజట్టునిఓడించిన టీమిం డియా శుక్రవారంనుంచి వన్డేసిరీస్ ఢీకొనేందుకు సిద్ధం అవుతోంది. ముగిసిన నాలుగు టెస్టుల సిరీస్‌ని 2:1తో భారత్‌జట్టు కైవసంచేసుకున్న సంగతి తెలిసిం దే. ఈనెల 17నుంచి వరుసగామూడు వన్డేలను కంగారూలతో టీమిండియా ఆడుతోంది. ఈమేరకు ఇప్పటికే బిసిసిఐ షెడ్యూలు విడుదలచేసింది. భారత్‌ఆస్ట్రేలియా మధ్య 2ఈనెల 17న ముంబయి వాంఖడే స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగుతుంది. తర్వాత 19న విశాఖలో రెండో వన్డే, 22న చెన్నైలో మూడో వన్డేజరుగుతుంది. మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం అవుతాయి. ఈనెల 31నుంచి ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లుప్రారంభం కానున్న నేపథ్యంలో ఈవన్డే సిరీస్‌లో భారీ స్కోర్లు నమోదయ్యే ఛాన్స్ ఉంది. ఇరుజట్ల ఆటగాళ్ల ఫామ్ అందుకోడానికి హిట్టింగ్ ప్రాక్టీస్‌కోసం ఈసిరీస్‌ని ఉపయోగించకుంటారని మాజీ క్రికెటర్లు జోస్యం చెపుతున్నారు. భారత్ వన్డే జట్టులో కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్‌పాఒడ్య, రవీంద్రజడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్, కుల్దీప్‌యాదవ్, యుజ్వేం దర్‌చాహల్ మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్‌మాలిక్, శార్దూల్‌ఠాకూర్, జయదేవ్ ఉనద్కత్‌లు ఉన్నారు. ఇక ఆస్ట్రేలియా వన్డేజట్టులో డేవిడ్‌వార్నర్; స్టీవ్‌స్మిత్, ట్రావిస్ హెడ్, మార్కస్ లబుషేన్; గ్లెన్‌మాక్స్‌వెల్, మిచెల్‌మార్ష్, మార్కస్ స్టొయినిస్, కామెరూన్‌గ్రీన్, ఆస్టన్ ఆగర్, సీన్ అబ్బాట్, అలెక్స్‌క్యారి, జోష్ ఇంగ్లిస్, మిచెల్‌స్టార్క్, నాథన్ ఎలిస్, ఆడమ్‌జంపాలు కొనసాగుతున్నారు.

## ముంబయి వీధుల్లో వార్నర్ గల్లీక్రికెట్!

**ముంబయి:** భారత్‌తో తొలివన్డేకోసం ఆస్ట్రేలియా జట్టు ఇక్కడే మకాంవేసింది. ఈలోపే ఆస్ట్రేలియా ఓపెనర్ తనదైన శైలిలో ముంబయి వీధుల్లో గల్లీక్రికెట్ ఆడుతూ కనిపించాడు. ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా శుక్రవారం భారత్ ఆసీస్‌జట్లమధ్య తొలి వన్డేమ్యాచ్‌జరుగుతుంది. దాంతో ఇప్పటికే ఆసీస్‌జట్టు ముంబయికి చేరుకోగా గాయంతో ఇటీవల స్వదేశానికివెళ్లిన వార్నర్ కోలుకుని రీఎంట్రీ ఇచ్చాడు. భారత్ అంటే అమితంగా ఇష్టపడే వార్నర్ ముంబయి వీధుల్లో చక్కర్లుకొడుతూ వీదుల్లో గల్లీక్రికెట్ ఆడుతూ కనిపించాడు. వార్నర్ కారులో వెళుతుండగా అక్కడ ఓ వీధిలో పిల్లలు క్రికెట్ ఆడుతూ కనిపించారు. దాంతో వారి దగ్గరకువెళ్లిన వార్నర్ కాసేపు వారితోకలిసి బ్యాటింగ్‌చేసాడు. ఆ విడియోను సోషల్‌మీడియాలోను షేర్ చేసాడు. నాలుగుటెస్టుల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లకు గాయం కారణంగా వార్నర్ దూరం అయ్యాడు. అయితే వార్నర్ ఫిట్‌నెస్ సాధించినట్లుకనిపిస్తున్నా తొలివన్డేలో ఆడటం అనుమానమేనంటున్నారు. మార్చి 31నుంచి ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. ఈమెగా టోర్నీముంగిటఫామ్ అందుకోవాలని వార్నర్ ఆశిస్తున్నాడు. భారత్ ఆసీస్ మధ్య మొత్తంమూడు వన్డేలున్నాయి. ఇటీవలముగిసిన టెస్టుసిరీస్‌లో వార్నర్ బ్యాటింగ్‌లో విఫలం అయ్యాడు. ఐపిఎల్ 2023లో ఢిల్లీక్యాపిటల్స్‌కు వార్నర్ ఆడుతున్నాడు.

## స్విమ్మింగ్‌పూల్‌లో రిషబ్‌పంత్ నడక



**న్యూఢిల్లీ:** టీమిండియా యంగ్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ తన రికవరీపై మరో అప్‌డేట్ ఇచ్చాడు. గతేడాది డిసెంబరు చివరిలో సొంతూరికి కారులో వెళుతుండగా రిషబ్ పంత్‌కి యాక్సిడెంట్ అయింది. దాంతో తీవ్రంగా గాయపడిన రిషబ్‌పంత్‌కి వైద్యులు సర్జరీలుచేసారు. ఈ నేపథ్యంలో కొన్ని రోజులు బెడ్‌కే పరిమితమైన పంత్ కొద్దికొద్దిగా రికవరీ అవుతున్నాడు. ప్రనమాదం కారణంగా ఇప్పటికే ఐపిఎల్ 2023కి దూరం అయిన రిషబ్‌పంత్ ఈ ఏడాది అక్టోబరు నవంబరులో జరిగే వన్డే ప్రపంచకప్‌నాటికి టీమ్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వాలని ఆశిస్తున్నాడు. ఈ ఏడాది భారత్ గడ్డపైనే ఈమెగా టోర్నీ జరగనుంది. కొన్నిరోజులనుంచి తన రికవరీపై అప్‌డేట్స్ ఇస్తున్న పంత్ స్విమ్మింగ్‌పూల్‌లో నెమ్మదిగా నడుస్తూ ఉన్న విడియోను షేర్‌చేసాడు. స్విమ్మింగ్‌పూల్‌లో నెమ్మదిగా నడుస్తున్నప్పటికీ ఆతని ఎడమచేతికి మాత్రం సపోర్ట్ స్టిక్ కనిపించింది. యాక్సిడెంట్‌లో రిషబ్‌పంత కారులో ఇరుక్కుపోగా ఓలారీ డ్రైవర్ ఆతడిని బయటికి తీసాడు. ఆ తర్వాత నిమిషాల్లోనే కారుపూర్తిగా మంటల్లో కాలిపోయింది. తొలుత డెహ్రాడూన్‌లో చికిత్స తీసుకున్న పంత్‌ని ఆ తర్వాత బిసిసిఐ ముంబయికి మార్చి చికిత్స అందించింది.

## డగౌట్‌లో అలీస్‌పెర్రీ క్లీన్ అండ్‌గ్రీన్!




**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబీ తరపున ఆడుతున్న ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ ఎల్లీస్ ఫెర్రీపై భారత్ ఫాన్స్ అభినందనలు కురిపిస్తున్నారు. అందం ఆటతోనేకాకుండామైదానంలో తన చర్యలతో పెర్రీస్ ఆకట్టుకుంటున్నది. స్టార్‌ప్లేయరన అయిన ఎల్లిస్ పెర్రీమ్యాచ్‌పూర్తయిన వెంటనే తన డగౌట్ పరిసరాలను శుభ్రం చేస్తోంది. డగౌట్‌లో సహచర ఆటగాళ్లు ఉపయోగించిన వాటర్ బాటిల్స్, కూల్ డ్రిం గ్స్ ఇతర తినుబండారాలు, వారుపడేసిన చెత్తను మ్యాచ్‌ముగిసిన వెంటనే గార్బేజ్‌కవర్‌పట్టుకుని సేకరిస్తూ శుభ్రంచేసింది. ఫెర్రీ సామాజిక సేవలపై నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. ఇలాడగౌట్‌క్లీన్‌చేయడం తొలిసారికాదు. గతంలోకూడా ఆమె ఇలా మ్యాచ్‌ముగిసిన తర్వాత చెత్తను ఏరిపారేసింది. మనం ఆడిన చోటును మనం గౌరవించాలని ఆమె అడిగినమీడియాకు బదులిచ్చింది. ఆటతప్ప చుట్టుపక్కల పరిస్థితులు పట్టించుకోని క్రికెటర్లు ఉన్న ఈరోజుల్లో ఆలీస్‌ఫెర్రీ పరిశుభ్రత కార్యాచరణ ఎంతోమందికి స్పూర్తినిస్తుందని క్రికెటర్లతోపాటు నెటిజన్లుకూడా అభినందిస్తున్నారు.

# వాణిజ్యం


## వడ్డీరేట్ల పెంపుపై ఆర్‌బిఐ దూకుడు!

**ముంబై, మార్చి 15:** వచ్చే నెల మొదటి వారంలో రిజర్వ్ బ్యాంకు ఎంపిసి సమావేశం శక్తికాంత దాస్ నేతృత్వంలో జరగబోతోంది. ఏప్రిల్ 3, 5, 6 తేదీల్లో జరగనున్న ఈ ద్రవ్య పరపతి కమిటీ సమావేశంలో ఎలాంటి సంచలన నిర్ణయాలు ఉంటాయోనని వ్యాపారులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఆర్‌బిఐ గత యేడాది కాలంగా రెపోరేటును నిరంతరం పెంచుతూ వచ్చింది. దీంతో వడ్డీరేటు ఏకంగా 6.50శాతానికి చేరుకుంది. ఆర్‌బిఐ 2022లో వడ్డీరేట్లను ఏకంగా 5 సార్లు పెంచింది. కొత్త యేడాది ఈ పెంపులు ఒక కొలిక్కి వస్తాయని అందరూ భావించినప్పటికీ అలా జరిగే అవకాశం ఇప్పట్లో కనిపించడం లేదని తెలుస్తోంది. ఇటీవల ఫెడ్ చైర్మన్ పావెల్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. చిత్రంలో ఎన్నడూ లేని విధంగా అమెరికాలో ఫెడ్ వడ్డీరేట్లను పెంచినందున అక్కడి బ్యాంకింగ్ రంగం తీవ్రంగా ప్రభావితమైంది. ఈ క్రమంలో ఇటీవల సిలికాన్ వ్యాలీ బ్యాంకు, సిగ్నేచర్ బ్యాంకు కుప్ప కూలడంతో ఫెడ్ తన రేట్ల పెంపును నిలిపివేయవచ్చని అందరూ భావిస్తున్నారు. రేట్లపెంపు విషయంలో అమెరికాను అనుకరించడం సరికాదని ఇటీవల రిజర్వ్ బ్యాంకు సభ్యులు ఒకరు వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో వచ్చే నెల ఎంపిసి సమావేశం చాలా కీలకంగా మారనుంది. ఇలాంటి పరిస్థితుల్లోనూ ఆర్‌బిఐ 25 బేసిస్ పాయింట్ల మేర రేటు పెంపును ప్రకటించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది రుణాలు తీసుకునే వారిలో, ఇప్పటికేహౌసిం గ్ లోన్స్ తీసుకున్న వారిలో భయాన్ని పెంచుతోంది. అమెరికా వెనక్కి తగ్గిన నేపథ్యంలో ఇండియా ముందుకు సాగాలనుకోవడం ఆందోళనను పెంచుతోంది.





## వేదాంతా రుణాలు చెల్లింపు

**న్యూఢిల్లీ, మార్చి 15:** అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంతా రిసోర్సెస్ తన రుణ భారాన్ని తగ్గించుకుంది. సింగపూర్‌కు చెందిన స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకుకు 100 మిలియన్ డాలర్ల రుణాన్ని తిరిగి చెల్లించినట్లు తెలిపింది. మార్చి 10నే ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీకి సమాచారం ఇచ్చింది. వేదాంతా రిసోర్సెస్ ఆర్థిక పరిస్థితిపై ఇన్వెస్టర్లలో నెలకొన్న భయాల నేపథ్యంలో ఈ రుణ చెల్లింపు చేయడం విశేషం. 2022 సెప్టెంబరు 9న వేదాంతా రిసోర్సెస్‌కు చెందిన ట్విన్ స్టార్ హోల్డింగ్ లిమిటెడ్ స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకు నుంచి రుణం తీసుకుంది. వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్, వెల్టర్ ట్రేడింగ్ లిమిటెడ్ ఈ రుణానికి గ్యారెంటేటర్లుగా వ్యవహరించాయి. ఇందుకోసం షేర్లను తనకా పెట్టారు. ఈ మొత్తాన్ని తాజాగా తిరిగి చెల్లించడం ద్వారా తన షేర్లను వేదాంతా విడిపించుకుంది. గడచిన 11నెలల్లో సుమారు 2 బిలియన్ డాలర్ల రుణాన్ని వేదాంతా రిసోర్సెస్ తిరిగి చెల్లించింది. 2023 జూన్‌తో ముగిసే త్రైమాసికం వరకు నిధులు సమీకరించుకోగలమని ధీమా వ్యక్తం చేసింది. వేదాంతా రిసోర్సెస్ అప్పుల్లో కూరుకుపోయినట్లు ఇటీవల తెలిసింది. తనకున్న రుణాలను గత కొన్ని నెలలుగా ఈ కంపెనీ క్రమంగా తగ్గించుకుంటూ వస్తోంది. తద్వారా రుణాలను 7.7 బిలియన్ డాలర్లకు పరిమితం చేసుకుంది. 2023 సెప్టెంబరు వరకు ఈ సంస్థ చెల్లించాల్సిన రుణాలకు ఇబ్బందేమీ ఉండబోదనీ ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇంక్ ఇటీవలే అభిప్రాయపడింది. సెప్టెంబరు నుంచి 2024 జనవరి వరకు తీర్చాల్సిన రుణ, బాండ్ల కోసం 150 కోట్ల డాలర్ల నిధుల సమీకరణ కోసం అగర్వాల్ చేస్తున్న ప్రయత్నాలకు ఎదురవుతున్న అడ్డంకులే ఆందోళకరమని తెలిపింది. ఈ నేపథ్యంలో 100 మిలియన్ డాలర్ల రుణ చెల్లింపు చేయడం విశేషం.




## ఖర్చులకు చెక్ పెడుతున్న ఆపిల్

**వాషింగ్టన్, మార్చి 15:** ప్రపంచవ్యాప్తంగా కంపెనీల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రోజులు గడచినా కొద్దీ అన్నీ సర్దుకుంటాయి అనుకునే తరుణంలో ఇప్పుడు అమెరికాలో రెండు బ్యాంకులు కుప్పకూలడం, ఇప్పుడు వ్యాపార సంస్థలు మరింత అప్రమత్తం అవుతున్నాయి. మాంద్యం భయాలు సుదీర్ఘంగా కొనసాగడంతో గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఉద్యోగులను తగ్గించుకుంటూపోతున్న విషయం విదితమే. ఖర్చులను తగ్గించుకునే క్రమంలో కంపెనీలు ఈ చర్యలు చేపడుతున్నాయి. అయితే ఇదే క్రమంలో ఆర్థిక వ్యవస్థల్లో డిమాండ్ తగ్గడంతో ఆపిల్ సంస్థ కూడా అప్రమత్తమైంది. తన నిర్వహణ ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తోంది. ఖర్చులను తగ్గించే ప్రయత్నాలను వీలైనంత విస్తరిస్తోందని కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఖర్చుల మదింపు కోసం ఆపిల్ సంస్థ చేస్తున్న చర్యలు ఉద్యోగులను నిరుత్సాహపరుస్తున్నాయి. చర్యల్లో భాగంగా సంస్థ తన కార్పొరేట్ వర్క్‌ఫోర్స్‌లో కొంత భాగానికి బోనస్‌ల ఫ్రీక్వెన్సీని తగ్గించనుంది. అలాగే కొత్త ఉద్యోగుల నియామకాలను తాత్కాలికంగా నెమ్మదింప చేసింది. ఖాళీ అయిన స్థానాలను నింపడాన్ని ప్రస్తుతానికి హోల్డ్‌లో ఉంచింది. కుపెర్టినో ప్రధాన కార్యాలయం కలిగిన టెక్ దిగ్గజం డివిజన్ ఆధారంగా సంవత్సరానికి ఒకటి, రెండుసార్లు బోనస్‌లు, ప్రమోషన్‌లను అందచేసింది. కొన్ని డివిజన్లలోని ఉద్యోగులకు ఏప్రిల్, అక్టోబర్‌లో యేడాదికి రెండుసార్లు బోనస్‌లు గతంలో అందాయి. కానీ కొత్త ప్లాన్ ప్రకారం, గ్రూప్ వచ్చే నెలలో బోనస్‌లు లేదా ప్రమోషన్‌లను ఇచ్చేఉద్దేశంలోలేదని తెలుస్తోంది. ఇవివార్షిక షెడ్యూల్‌కి మారి అక్టోబరులో జరుగుతాయని సమాచారం.



## మూసివేత దిశగా క్రెడిట్ స్యూయిస్!

**వాషింగ్టన్, మార్చి 15:** అమెరికాలో సిలికాన్ వ్యాలీ బ్యాంకు, సిగ్నేచర్ బ్యాంకు పతనంతో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మార్కెట్లలో కలవరం మొదలైంది. 2008 తర్వాత ఈ స్థాయిలో బ్యాంకులు కుప్పకూలిపోవడంతో ఇన్వెస్టర్లు తమ డిపాజిట్లను తిరిగి వెనక్కి తీసుకుంటున్నారు. ఈ తరుణంలో అంతర్జాతీయ పెట్టుబడుల బ్యాంకింగ్ సంస్థ క్రెడిట్ స్యూయిస్ కూడా మూసివేసే పరిస్థితి నెలకొందంటూ ప్రముఖ రిచ్ డాడ్ పూర్ డాడ్ బుక్ రైటర్, వాల్ స్ట్రీట్ అనలిస్ట్ రాబర్ట్ కియోసాకి అభిప్రాయం వ్యక్తంచేశారు. 2008 అమెరికా బ్యాంకింగ్ రంగంలో అతిపెద్ద సంక్షోభం నెలకొంది. ఆ సంవత్సరం బ్యాంకింగ్ సంస్థ లెమాన్ బ్రదర్స్ దివాలా తీసింది. ఆ బ్యాంకు పతనం కాబోతుందంటూ రాబర్ట్ కియోసాకి ముందే చెప్పారు. ఆయన చెప్పినట్లే జరిగింది. బ్యాంక్‌ను మూసివేయడం, అమెరికాతో సహా ప్రపంచం మొత్తం ఆర్థిక మాంద్యం ఏర్పడడం ఇలా అనిశ్చితిలు ఒకేసారి జరిగాయి. ఇప్పుడు అదే తరహాలో క్రెడిట్ సూయిస్ కూడా చిన్నాభిన్నం కాబోతుందంటూ కియోసాకి చేసిన వ్యాఖ్యలతో ఇన్వెస్టర్లలో కలవరం మొదలైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాండ్ మార్కెట్ స్టాక్ మార్కెట్ కంటే చాలా పెద్దది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు చివరికి నష్టాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 344.29 పాయింట్లు క్షీణించి 57,555.90 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 71.10 పాయింట్లు నష్టపోయి 16,972 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.59గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ల సానకూల సంకేతాలతో బుధవారం దేశీయ మార్కెట్లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 58268 పాయింట్ల వద్ద 300 కుపైగా లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ ఓ దశలో 58,473 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. అమ్మకాల ఒతిత్తడితో మధ్యాహ్నం తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## పసిడి మార్కెట్‌పై డాలర్ ఫోకస్

**ముంబై, మార్చి 15:** భారతదేశంలో అత్యధికంగా ప్రజలందలూ ఇష్టపడి కొనుగోలు చేసే బంగారం ధరలు ఊగిసలాడుతున్నాయి. అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న పరిస్థితుల నేపథ్యంలో దేశీయంగానూ బంగారం ధరలలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. మళ్లీ బంగారం ధరలు 60వేలకు చేరుకుంటాయన్న భావన కూడా నిపుణులు వ్యక్తంచేస్తున్నారు. ఇక అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి మారకం విలువ మార్పు, ద్రవ్యోల్బణం, వాణిజ్య యుద్ధాలు, యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు, అంతర్జాతీయంగా బంగారం నిల్వలు ఇలా అనేక అంశాలు బంగారం పెరుగుదలకు కారణంగా మారుతున్నాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.100 తగ్గి 53,050 వద్ద ఉండగా, 24 క్యారెట్లు రూ.110 తగ్గి రూ.57,980



గా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,200లుగా ఉండగా, 24 క్యారెట్లు 58,020 రూపాయలుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.53,050 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,870గా ట్రేడవుతోంది. ఇక విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,050 రూపాయలుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్లు బంగారం ధర 57,870 రూపాయలుగా ఉంది.

## అదానీ-హిండెన్‌బర్గ్ వల్ల నో ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, మార్చి 15:** భారత మార్కెట్లు మరింత బలంగా, వైవిధ్యంగా మారాయని ఆర్‌బిఐ ఎంపిసి సభ్యురాలు అషిమా గోయల్ అన్నారు. ఇవి అదానీ గ్రూపు అంశాన్ని సాఫీగా సర్దుబాటు చేసుకున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇతర సంస్థలకు వ్యాపించలేదని లేదా సంక్షోభంగా మారలేదని గుర్తుచేశారు. నియంత్రణ సంస్థలు కార్పొరేట్ గవర్నెన్స్‌ను కఠినతరం చేశాయని, అవకతవకలపై దర్యాప్తు చేస్తున్నాయని చెప్పారు. విడిగా గ్రూపులకు సంబంధించి ప్రభుత్వానికి ఆందోళన లేదన్నారు. జనవరి 24న అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా ఓ నివేదిక విడుదల చేసింది. విదేశాలకు అక్రమ మార్గాల్లో డబ్బులు తరలించి, షెల్ కంపెనీల ద్వారా ఇక్కడ అదానీ గ్రూపు షేర్ల ధరలను కృత్రిమంగా పెంచినట్లు ఆరోపిం చింది. ఖాతాల్లోనూ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు చేసింది. వీటిని అదానీ గ్రూపు ఖండించింది. భారత్‌కు చెందిన బడా కార్పొరేట్లు విదేశీ నిధులు సమీకరిస్తుండడంతో విదేశీ అనలిస్టుల వైపు నుంచి వాటి ఖాతాలపై సునిశిత పరిశీలన ఉంటుందని గోయల్ అన్నారు. భారతీయ సంస్థలు ఇప్పటికీ సంక్లిష్టమైన నిర్మాణాలను కలిగి ఉన్నాయి. దీంతో పారదర్శకత లోపిస్తోంది. ఫలితంగా హిండెన్‌బర్గ్ వంటి సంస్థలకు అవకాశాలు కల్పిస్తోంది అని గోయల్ అభిప్రాయపడ్డారు.



## రిలయన్స్ మెట్రో డీల్ ఓకే

**న్యూఢిల్లీ, మార్చి 15:** మెట్రో క్యాష్ అండ్ క్యారీ ఇండియాని రిలయన్స్ రిటైల్ వెంచర్స్ సొంతం చేసుకునేందుకు కాంపిటిషన్ కమిషన్ ఆమోదం తెలిపింది. జర్మనీకి చెంది మెట్రో ఎజి భారత్‌లోని తన హోల్‌సేల్ కార్యకలాపాలను విక్రయించేందుకు రిలయన్స్‌తో ఈ ఒప్పందం చేసుకోవడం విశేషం. మెట్రోక్యాష్ అండ్ క్యారీలో 100 శాతం వాటాలను రూ.2,850 కోట్లతో కొనుగోలు చేసేందుకు రిలయన్స్ తప్పనిసరి ఒప్పందంపై సంతకాలు చేసింది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్, మెట్రో క్యాష్ అండ్ క్యారీ కొనుగోలు ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు ట్విట్టర్‌లో సిసిఐ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.